వాకిలి
గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 7, పేజీలు : 10+6 వెల : 6.50

**మోడీ బడ్జెట్ పేదలపై నిశ్శబ్ద దాడి: సోనియా** 5లో

**ఇంధన రంగంలో భారత్ అవకాశాలు పుష్కలం: ప్రధాని**

# భూ విలయం!



## టర్కీ, సిరియాలో 2000 మందిపైనే మృతి



టర్కీలో భూకంపం ధాటికి చీలిపోయిన రోడ్డు

- రెండు వేలు పైగా ఇళ్లు నేలమట్టం
- రిక్టర్ స్కేలుపై 7.8గా భూకంపం నమోదు
- ఏ క్షణంలో ఏ భవనం కూలుతుందోనని కాలి సత్తువ కొద్దీ పరిగెడుతున్న ప్రజలు
- వరుస భూకంపాలతో వణికిపోతున్న జనం

**అంకారా, ఫిబ్రవరి 6:** టర్కీతోపాటు సిరియాలో ప్రకృతి బీభత్సం సృష్టించింది. సోమవారం తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించి పలు నగరాల్లో వందలాది భవనాలు కుప్పకూలాయి. ఈ విలయం కారణంగా రెండు దేశాల్లో ఇప్పటి వరకు కనీసం 2300 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. వరుసగా సంభవించిన భారీ ప్రకంపనలతో మరికొన్ని వేలమంది గాయపడ్డారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం తెల్లవారుజామున 4.17 గంటలకు ఈ భూకంపం సంభవించింది. భూకంప లేఖినిపై దీని తీవ్రత 7.8గా నమోదైనట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. టర్కీలోని గాజియాన్‌తెప్ ప్రాంతానికి 33 కిలోమీటర్ల దూరంలో 18 కిలోమీటర్లలోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూకంపం సంభవించిన పావుగంట ≫2



భవనాలు కూలి క్షతగాత్రులైన ప్రజలు

# పంట కాల్వగట్ల ఆధునీకరణ

## పర్యాటకులను ఆకర్షించేట్లుగా అభివృద్ధి

### విశాఖ, విజయవాడ నగరాల్లో కాల్వల సుందరీకరణ

### ఉమ్మడి గోదావరి, కృష్ణా, గుంటూరు, పులివెందుల, విశాఖలో కాలుష్యరహిత కెనాల్స్ : సిఎం జగన్



**విజయవాడ.ఫి బ్రవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పంట కాల్వలన్నింటిని పూడికతీతలు, కరకట్టల అభివృద్ధి చేసేదిశలో ప్రభుత్వం చర్యలను చేపట్టింది. ఇదే సందర్భంలో ప్రతి కాల్వకట్టను విస్తరించి, వాటిపై బాటలను నిర్మించి ఉద్యానవనాలను అభివృద్ధిచేసే దిశలో చర్యలు తీసుకుంటుంది. కాల్వలపై నుంచి నడక దారులతో పాటు,ఆ సందర్భంలో ఆహ్లాదకర, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. కాల్వలున్న నగరాలు, పట్టణాల్లో కరకట్టలతో పాటు,అవి పర్యాటక ఆకర్షితంగా ఉండాలని సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకున్నారు.కాలుష్య రహితంగా కాల్వలు ఉండటంతో పాటు,వాటి నీటిని శుద్ధికరించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. విద్యా సంస్థలను,ఆస్పత్రులను నాడు,నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేస్తున్నట్లుగానే కాల్వలను తీర్చిదిద్దాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.ఇప్పటికే ఈ మేరకు రూపొందించిన కార్యచరణను సత్వరం అమలు చేయాలన్నారు. కాల్వల కాలుష్యంపై అధికారులకు ఖచ్చితమైన దృష్టిని అధికారులు పెట్టాలన్నారు.

10 వేల కిలో మీటర్లు గోదావరి డెల్టా పరిధిలోని కాలువలు,9800ల కృష్ణా డెల్టా పరిధిలోని కాలువలున్నాయన్నారు. ముందుగా 1344 కిలో మీటర్లు, 36 మేజరు కెనాల్స్‌లో పనులు చేపడతున్నట్లు అధికారులు సిఎంకు వివరించారు.కాల్వల సుందరీకరణ విషయంలో లైనింగ్ లేని చోట గ్రీనింగ్ చేయాలన్నారు. కాల్వల కట్టలపై సిమెంట్ కాంక్రీటును వినియోగించకుండా పాత్ వేలు రాళ్లతో ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీలు ఈ కార్యక్రమంలో కాల్వకట్ల అభివృద్ధి, సుందరీకరణ భాగస్వామ్యం కావాలన్నారు. టాస్క్‌పోర్సు ఏర్పాటు చేసి ఇరిగేషన్, పొల్యూషన్ కంట్రోలు బోర్డు, పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎన్‌జీవోలను భాగస్వామ్యం చేస్తూ కాల్వగట్ల ఆధునీకరణ జరుగాల్సి వుందన్నారు.ఒక్కో కాలువతో ఎంత మురికి నీరువస్తుంది.దాన్ని నివారించేందుకు ఎంత ఖర్చు అవుతుందన్నారు. ఎస్టీపీల నిర్మాణం వివరాలు, మెయిటెనెన్స్ వివరాలను అధికారులు నుంచి సిఎం జగన్ తెలుసుకున్నారు. ఔట్‌లెట్ పాయింట్లు వద్ద అకౌంటబులిటీ ఉండాలన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు.ఎస్టీపీ ప్లాంటు నడిపేందుకు సొంత నిధులు సిద్ధం చేసుకోవాలన్నారు,సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ వివరాలు,సుందరీకరణ ≫2

## మూడోరోజూ పార్లమెంటు వాయిదా 5లో

# అదానీ అంశంపై చర్చకు పట్టు




## 23న 'సుప్రీం'లో రాజధాని విచారణ

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతిపై దాఖలైన పిటిషన్ల విచారణం అంశం సుప్రీం కోర్టులో సోమవారం ప్రస్తావనకు వచ్చింది. పిటిషన్లను త్వరగా విచారించాలని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టు రిజిస్ట్రార్‌కు లేఖ పంపించారు. విచారణ ఈ నెల 7న జరుగుతుందనుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వ న్యాయవాది నిరంజన్‌రెడ్డి సుప్రీం కోర్టు ధర్మాసనం ఎదుట ఈ కేసును తొందరగా విచారించే అంశాన్ని ప్రస్తావించారు. దీనిపై అమరావతి ప్రాంత రైతులు, ఇతర ప్రతివాదుల న్యాయవాదులు ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చిన నోటీసులు జనవరి27న అందినట్లు ధర్మాసనానికి తెలిపారు.ఆ రోజే తాము ఈ విషయాన్ని ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికి విచారణ జరుగనందున తమకు ఇప్పటి నుంచి రెండు వారాల సమయం ఇస్తే కౌంటర్ దాఖలు చేస్తామన్నారు. రైతుల తరపు న్యాయవాదులకే ఇతర ప్రతివాదుల తరపు న్యాయవాదులు సమర్థించారు. ఇరు పక్షాల ప్రస్తావించిన అంశాలపై చర్చించిన అనంతరం ఈ కేసు తదపరి విచారణను ఫిబ్రవరి 23కు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.ఎం జోసెప్,జస్టిస్ నాగరత్న ధర్మాసనం స్పష్టం చేసింది.ఆ లోపు ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలన్నారు. మరో వైపు ప్రభుత్వం కుడా ఆలోపుగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

### ప్రభుత్వం కళ్లు తెరిపించడానికే

# 'యువగళం' పాదయాత్ర

## దళితులతో ముఖాముఖిలో లోకేష్



ఎస్సీ, ఎస్టీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్న నారా లోకేష్

**చిత్తూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దళిత ద్రోహిగా పేరు ప్రఖ్యాతులు గడిస్తున్నారని జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో సోమవారం 11వ రోజు యువగళం పాదయాత్రలో భాగంగా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలుగుదేశం ఎస్సీ,ఎస్టీ నాయకులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోషల్ ఇంజనీరింగ్ పేరిట మంత్రి వర్గంలో దళితులకు సముచిత స్థానం కల్పిస్తున్నామని చెప్తున్నారని, అయితే దళితులకు మంత్రి పదవులు ఇచ్చిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వారిని బహిరంగంగా అవమాన పరుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో దళిత మహిళలపై అరాచకాలు జరుగుతున్నా హోమ్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తానేటి వనిత నోరు మెదపడం లేదని ఆరోపించారు.

అలాగే చిత్తూరు జిల్లా నుండి డిప్యూటీ సిఎంగా నారాయణస్వామిని ఎంపిక చేశారని అయితే ఆయనను సైతం బహిరంగ వేదికల్లోనే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు అవమానం చేసిన దృశ్యాలు కన్పిస్తుంటాయన్నారు. ఓ వేదికపై సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రక్కన కూర్చొని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతుంటే డిప్యూటీ సిఎం నారాయణస్వామి నిల్చుని వున్నారని ఇదేనా డిప్యూటీ సిఎంకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చే మర్యాద అని ఆయన నిలదీశారు. తనపై, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్నారని తమపై ఒత్తిడి పెరదడంతో ఆ మేరకు కేసులు నమోదు చేస్తున్నామని పోలీసులే తమకు చెప్తున్నారన్నారు. పోలీసులకు సైతం టిఎ, డిఎ, మెడికల్ చెకప్ బిల్లులు ఇవ్వని పరిస్థితిలో ప్రభుత్వం వుండి వారితోవూడిగం చేసుకొంటుందని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోలే ≫2

07-02Pg2exHMNWJQE:Layout 1 2/7/23 12:10 AM Page 1







భూకంపాలకు గురైన టర్కీ, సిరియాలోని పలు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిబ్బంది

# భూ విలయం!

≫ తర్వాత 6.7 తీవ్రతతో మరోసారి శక్తిమంతమైన ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత కూడా దాదాపు 20 సార్లు భూమి కంపించినట్లు తెలిపారు.

తెల్లవారుజామున ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఈ విలయం చోటు చేసుకోవడంతో మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఇప్పటివరకు టర్కీలో 1500 మందికిపైగా మృతి చెందగా, మరో 8500 మందికి పైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. టర్కీలో కనీసం 3000 భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయినట్లు తెలిపారు. ఇక సిరియాలోని ప్రభుత్వ అధీన ప్రాంతాలతోపాటు రెబల్స్ అధీనంలో ఉన్న ప్రాంతాల్లో కలిపి మొత్తం 810 మరణాలు సంభవించినట్లు ఆ దేశ అధికారులు వెల్లడించారు. మరికొన్ని వందలమంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

టర్కీలోని మొత్తం 10 ప్రావిన్సుల్లో భూకంపం విలయం సృష్టించింది. మలట్యా, ఉర్ఫా, ఒస్మానియా, దియర్‌బకీర్ ప్రాంతాల్లో భూకంప ప్రభావం అధికంగా ఉంది. సిరియాలోని అలెప్పో, హమా,లటాకియాలో అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇళ్లు నేలమట్టమైన ఫొటోలు భూకంప తీవ్రతను తెలియజేస్తున్నాయి. టర్కీలోని దియర్‌బకీర్ ప్రాంతంలో ఓ భవనం పేకమేడలా కుప్పకూలిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక పలు ప్రాంతాల్లో భూకంప తీవ్రతకు సహజవాయువు గ్యాస్ పైప్‌లైన్ పేలడంతో భారీగా మంటలు చెలరేగాయి. టర్కీలో తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. 2020 జనవరిలో ఇలాజిగ్ ప్రాంతంలో 6.8 తీవ్రతతో భూకంపం సంభవించి 40 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అదే యేడాది అక్టోబరులో 7.0 తీవ్రతతో సంభవించిన భూకంప విలయంలో 114 మంది మృత్యువాత పడ్డారు. ఇక 1999లో టర్కీ చరిత్రలోనే అత్యంత భీకర ప్రకృతి విపత్తు సంభవించింది. ఆ యేడాది 7.4 తీవ్రతతో భూకంపం సంభవించి 17వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..**

భూకంప విలయంపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విపత్కరపరిస్థితుల్లో తుర్కియేకు అండగా ఉంటామని తెలిపారు. ఆ దేశానికి అవసరమైన సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతితెలిపిన మోదీ, క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. అటు భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కూడా విచారం వ్యక్తం చేశారు.

## అఫిడవిట్ సమర్పించాలని

# భారతీ సిమెంట్స్‌కు 'సుప్రీం' ఆదేశం

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీ సిమెంట్ ఆస్తులను అటాచ్‌మెంట్ వ్యవహారంపై భారత అత్యున్నత న్యాయ స్థానంలో సోమవారం విచారణ జరిగింది. బ్యాంకు గ్యారెంటీలు, ఎఫ్‌డీ విడుదల విషయంలో భారతీయ సిమెంట్స్‌కు అనుకూలరీతిలో హైకోర్టు ఇచ్చిన తీర్పును నిలిపివేయాలంటూ ఈడీ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ రామ సుబ్రహ్మణ్యం, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ధర్మాసనం అఫిడవిట్ దాఖలు చేయాల్సిందిగా భారతీ సిమెంట్స్‌ను ఆదేశించింది. దాని తరువాతనే తదుపరి విచారణ చేపడతామని స్పష్టం చేసింది.

భారతీ సిమెంట్స్ తరుపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. బ్యాంకు గారెంటీ తీసుకుని ఆస్తులు,ఎఫ్‌డీలను విడుదల చేయాలని హైకోర్టు తీర్పునిచ్చిందని ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్లారు. బ్యాంకు గ్యారెంటీ తీసుకుని ఆస్తులు,ఎఫ్‌డీలను విడుదల చేయాలని హైకోర్టు తీర్పు నిచ్చిందని తెలిపారు.

బ్యాంకు హామీ తీసుకున్న తరువాత కూడా రూ.150 కోట్ల విలువైన ఎఫ్‌డీలను ఈడీ జప్తు చేసుకుందని కోర్టుకు వివరించారు.ఎఫ్‌డీలను జప్తు చేసుకోలేదని ఈడీ తరుపు వాదించిన అదనపు సొలిసిటర్ జనరల్ సంజయ్ జైన్ కోర్టు ట్లో తెలిపారు.

దీనిపై సమగ్ర అఫిడవిట్‌ను భారతీ సిమెంట్స్ ఇవ్వాలని భారతీ సిమెంట్స్‌ను సుప్రీం కోర్టు ఆదేశించింది.

ప్రతివాదిగా ఉన్న భారతీ సిమెంట్స్ అఫిడవిట్‌ను సమర్పించిన తరువాతే తదుపరి విచారణ చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది.



జాతీయ క్రీడా కారిణి ఆశా మాలవ్యతో సిఎం జగన్

# జాతీయ క్రీడా కారిణి ఆశా మాలవ్యకు సిఎం జగన్ రూ.10లక్షల నగదు ప్రోత్సాహం

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ క్రీడాకారిణి, పర్వతారోహకురాలు ఆశా మాలవ్యను సిఎం జగన్ సోమవారం కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమెను సిఎం జగన్మోహన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.10లక్షల నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు.మహిళా భద్రత,సాధికారిత జాతీయ సమగ్రత,పర్యావరణ పరిరక్షణ,సాంస్కృతి,చారిత్రక అవగాహన కోసం ఆశా మాలవ్య తన స్వరాష్ట్రం మధ్యప్రదేశ్‌లోని రాజ్‌ఘర్‌జిల్లాలోని నతారామ్ గ్రామం నుంచి సైకిల్‌పై దేశ పర్యటన ప్రారంభించారు. ఈ పర్యటనలో ఆమె లక్ష్యం 26 రాష్ట్రాల్లోని 25వేల కిలో మీటర్లు.అందులో ఆమె ఇప్పటికి ఏపీతో సహా 8 రాష్ట్రాల్లో 8,555 కిలో మీటర్ల సైకిల్ పర్యటన పూర్తి చేసారు.ఈ పర్యటనలో భాగంగా సిఎం జగన్‌ను ఆశా మాలవ్య కలుసుకున్నారు.ఆమె పర్వాతారోహకురాలిగా సాధించిన విజయాలు గురించి వివరించారు.దేశ వ్యాప్తంగా మహిళల్లో భద్రతా భావం, సాధికారత, సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా మహిళల్లో ఆత్మ నిబ్బరాన్ని కల్పించేందుకు సైకిల్ యాత్రను నిర్వహిస్తున్నట్లు సిఎం జగన్‌కు వివరించారు. జగన్ ఆమెను మాటలు విని ఆనంద పడ్డారు. యువతులు, విద్యార్థినిలు ధైర్యంగా ముందుకు సాగాలన్నారు.రాష్ట్రంలో యువతుల్లో నిర్భయతను కలిగించేందుకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. దిశ చట్టాల గురించి వివరించారు. వీరిలో ఆశ తన సైకిల్ యాత్రలో ఈ విషయాలను వివరించాలని కోరారు.తమ రాష్ట్రానికి చెందిన పివి సింధుతో సహా అనేక మంది యువతులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తు న్నారని తెలిపారు. వారికి తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.సదాశయంతో ముందు సాగే క్రీడాకారిణులకు సహకారం అందిస్తామన్నారు. ఆమె లక్ష్యం నేరవేరాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. సిఎంకు ఆశామాలవ్య ధన్యవాదాలు తెలిపారు.

# జగన్ ప్రభుత్వం కంటే బిజెపి సంక్షేమ పథకాలు ఎక్కువ: సోము వీర్రాజు



సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సోము వీర్రాజు

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** జగన్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు కంటే దేశంలో బిజెపి ప్రభుత్వం ఎక్కువ సంక్షేమ పథకాలు చేపడుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ ప్రభుత్వంలో నవరత్నాలు అందజేసినట్లే అందించి తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఎక్కువగా సంక్షేమ పథకాలు ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులు క్షీణించి పోయాయన్నారు. అందులో భాగంగా ఉద్యోగులకు జీతాలు తదితర వాటిని సక్రమంగా ఇవ్వడంలేదన్నారు. కర్నూలు జిల్లాకు బిజెపి ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తోందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం, నెల్లూరు, కర్నూలు ఈ మూడు ప్రాంతాల్లో బిజెపి కైవశం చేసుకుంటుందన్నారు. బిజెపి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాఘువేంద్రను ఎంపిక చేసినట్లు, ప్రస్తుతం ఆదోని, ఆలూరులో ఇంటింటికి వెళ్లి బీజేపీ చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించి బీజేపీకి ఓటు వేయాలని కోరడం జరిగిందన్నారు. మంగళవారం పత్తికొండ, ఎమ్మిగనూరు, 8, 9వ తేదీన నంద్యాలకు వెళ్తున్నట్లు తెలిపారు. పట్టణంలో జగనన్న కాలనీల్లో ఇల్లు కట్టుకోవడానికి బీజేపీ ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇస్తోందన్నారు. భూమి విషయంలో పట్టణంలో ఒక ఎకరా రూ.6 లక్షలు ఉండేదానిని రూ.30 లక్షలకు తీసుకున్నట్లు దోపిడీ చేశారని ఆరోపించారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:06/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 348462
2nd Prize Rs.7000/- 63082
3rd Prize Rs.3500/-
01283 28568 38177 42409 56778
58364 75459 87009 87428 87511
4th Prize Rs.200/-
1954 2530 2768 3388 3422 4134 5389
5906 6380 8204
5th Prize Rs.100/-
0096 0409 1068 3962 4103 5481 6043
9213 9595 9738
6th Prize Rs.50/-
0043 1216 2575 3921 5155 7068 9559
0048 1253 2946 4336 5179 7192 9600
0345 1407 2971 4390 5332 7251 9662
0438 1428 2990 4412 5360 7282 9770
0507 1528 3064 4437 5373 8142 9810
0572 1681 3120 4488 5511 8202 9852
0663 1950 3139 4524 5618 8291 9865
0813 1967 3141 4564 5778 8506 9885
0898 1993 3272 4606 5996 8737 9930
0972 2020 3582 4806 6254 8812 9969
0987 2299 3641 4924 6419 9010
1018 2372 3671 4934 6429 9039
1056 2386 3678 4999 6668 9053
1124 2506 3800 5003 6828 9084
1146 2547 3855 5146 6888 9347

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 826249
2nd Prize Rs.7000/- 73427
3rd Prize Rs.3500/-
13438 24064 54205 54429 59201
61433 69128 77214 91314 98016
4th Prize Rs.200/-
0111 0462 1074 1958 2317 5441 5668
5986 6150 8399
5th Prize Rs.100/-
0755 2134 2363 2453 3302 4490 7050
7397 9378 9582
6th Prize Rs.50/-
0015 1465 2991 4592 6009 7768 9035
0163 1623 3027 4768 6069 7865 9075
0236 1657 3294 5073 6122 8119 9275
0386 1992 3305 5153 6176 8225 9330
0410 2157 3372 5187 6359 8246 9597
0739 2292 3463 5248 6401 8263 9750
0747 2407 3654 5255 6435 8315 9760
1069 2442 3662 5285 6507 8355 9796
1071 2594 3720 5326 6650 8367 9836
1091 2639 3762 5349 6860 8397 9944
1248 2780 3768 5446 6884 8498
1272 2785 3899 5455 6935 8600
1300 2822 4097 5579 6969 8752
1332 2832 4534 5726 7003 8945
1364 2891 4554 5967 7718 9018

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:06/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 269126
2nd Prize Rs.7000/- 96629
3rd Prize Rs.3500/-
03936 05133 08456 28196 31822
50359 59027 75376 85647 93822
4th Prize Rs.200/-
2106 3346 4320 5377 6118 6129 6210
6610 7036 9916
5th Prize Rs.100/-
1880 1981 2334 2441 3451 3584 5589
6260 8877 9151
6th Prize Rs.50/-
0089 1559 3010 5224 6614 8167 9123
0128 1578 3199 5228 6670 8259 9159
0332 1615 3271 5260 6765 8268 9196
0343 1657 3358 5300 6834 8394 9201
0438 1673 3576 5359 7262 8403 9293
0468 1800 3688 5390 7306 8405 9544
0622 2199 3923 5437 7388 8485 9568
0654 2219 4167 5503 7596 8498 9718
0748 2434 4365 5602 7668 8503 9912
0925 2459 4466 5837 7857 8622 9919
1110 2471 4547 5985 7878 8628
1164 2531 4937 6016 7952 8756
1274 2614 4992 6343 7999 8763
1493 2872 5021 6427 8075 8780
1533 2987 5122 6489 8097 8843

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 472975
2nd Prize Rs.7000/- 48395
3rd Prize Rs.3500/-
02065 18235 21841 29354 48777
57299 59487 61000 68657 86937
4th Prize Rs.200/-
1216 2295 3409 5386 5741 7461 7543
8236 8289 9241
5th Prize Rs.100/-
0015 0491 1360 1612 3419 5573 6469
8209 9554 9667
6th Prize Rs.50/-
0006 1796 3251 5235 6383 7529 8789
0045 1845 3345 5287 6472 7587 8926
0101 2057 3422 5351 6479 7691 9012
0237 2072 3620 5391 6510 7761 9019
0472 2123 3836 5438 6628 7785 9139
0647 2166 3862 5646 6662 7879 9493
0721 2429 3905 5707 6748 8239 9595
1065 2447 4070 5853 6767 8280 9669
1156 2555 4113 5862 6836 8343 9747
1316 2723 4124 5864 7067 8389 9845
1371 2816 4197 6051 7225 8464
1482 2997 4213 6099 7281 8489
1621 3123 4433 6231 7313 8496
1663 3124 4630 6307 7330 8546
1752 3214 4753 6351 7359 8728

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:06/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 693764
2nd Prize Rs.7000/- 94516
3rd Prize Rs.3500/-
14274 30548 31668 50535 51323
67347 71418 89259 97427 97706
4th Prize Rs.200/-
0703 1731 2495 3583 4344 4446 7228
7575 8923 9788
5th Prize Rs.100/-
0077 1234 4564 4909 5286 6563 8021
8149 8211 8414
6th Prize Rs.50/-
0037 1923 3029 4641 5747 7159 8722
0188 1924 3077 4683 5763 7198 8818
0252 2011 3100 4855 5783 7280 8894
0294 2019 3228 4934 5914 7310 8896
0297 2121 3244 4967 5985 7369 8975
0375 2182 3720 4974 6012 7382 9500
0569 2297 3786 4986 6093 7406 9514
0605 2526 3891 5155 6235 7443 9723
0694 2584 4018 5567 6249 7606 9727
1140 2709 4188 5572 6378 7823 9918
1199 2723 4254 5597 6472 7883
1241 2726 4377 5626 6544 8090
1348 2810 4386 5673 6566 8249
1519 2855 4561 5691 6668 8453
1528 2889 4569 5701 6918 8512

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 571638
2nd Prize Rs.7000/- 10746
3rd Prize Rs.3500/-
00619 29449 37154 48654 51867
52333 60734 63862 68424 84607
4th Prize Rs.200/-
1917 2036 2943 4973 5532 6179 7333
8356 8701 9988
5th Prize Rs.100/-
0673 0785 1398 2366 3938 4164 4824
4907 5318 7561
6th Prize Rs.50/-
0057 1687 3026 4644 6061 7459 9080
0081 1700 3071 4705 6086 7657 9140
0086 1828 3085 4763 6096 7663 9311
0157 1883 3295 4783 6185 7785 9451
0325 1936 3311 4835 6339 7807 9500
0381 1987 3315 4848 6363 7873 9509
0396 2051 3386 4865 6474 7876 9627
0468 2096 3393 4880 6504 7894 9628
0659 2208 3455 5229 6541 7956 9852
0789 2279 3639 5252 6614 8003 9900
0883 2420 3869 5330 6648 8148
1087 2486 4076 5605 6957 8239
1120 2487 4180 5779 7069 8550
1219 2632 4407 5900 7110 8680
1572 2777 4478 6023 7278 8960

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:06/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 384360
2nd Prize Rs.7000/- 80745
3rd Prize Rs.3500/-
05415 27608 31833 60759 61334
66061 83262 86479 92789 92877
4th Prize Rs.200/-
0451 0465 2407 2702 3199 3672 4432
5266 7752 9045
5th Prize Rs.100/-
0123 0532 1039 3125 4730 6119 6728
7250 8247 8379
6th Prize Rs.50/-
0245 2055 3416 4347 6126 7792 9195
0456 2345 3515 4460 6220 7808 9231
0495 2507 3521 4786 6964 7886 9284
0504 2526 3579 4807 6995 7998 9342
0537 2561 3593 4855 7122 8114 9458
0622 2653 3651 4860 7158 8125 9653
0828 2692 3657 4994 7317 8148 9692
0875 2849 3699 5148 7396 8234 9979
0889 2976 3702 5483 7485 8444 9982
0949 2985 3726 5520 7522 8477 9990
0974 3006 3828 5688 7531 8505
1000 3074 3920 5691 7615 8659
1354 3097 4046 5959 7650 9015
1392 3126 4110 6024 7766 9051
2013 3338 4125 6103 7787 9132

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 591875
2nd Prize Rs.7000/- 45965
3rd Prize Rs.3500/-
02281 13843 17317 26885 29679
30271 31299 51223 58674 89445
4th Prize Rs.200/-
0076 0603 0855 0914 2019 3026 5154
8180 8295 8961
5th Prize Rs.100/-
1571 1799 2337 2779 3572 3821 3883
4307 6230 9313
6th Prize Rs.50/-
0026 1526 2810 4550 5786 7104 9105
0111 1543 2832 4562 5820 7112 9135
0178 1617 2875 4669 5849 7149 9140
0353 1822 2938 4696 5853 7150 9187
0426 1965 3040 4795 5891 7298 9193
0575 2011 3304 4807 6137 7623 9392
0648 2204 3453 4878 6245 7741 9632
0718 2301 3621 5048 6256 7849 9649
0751 2354 3702 5340 6577 8105 9657
0917 2366 3733 5371 6618 8262 9967
0962 2466 4079 5467 6622 8303
0990 2472 4169 5572 6744 8890
1162 2489 4335 5625 6843 8932
1178 2534 4392 5691 6929 8940
1415 2583 4456 5716 6957 8974

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:06/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 833714
2nd Prize Rs.7000/- 24991
3rd Prize Rs.3500/-
02479 09265 21857 36772 42084
43445 50731 58932 78560 88561
4th Prize Rs.200/-
1363 2525 3037 4211 5433 5692 5879
6482 8214 8260
5th Prize Rs.100/-
0805 3186 4105 4730 4962 6008 7307
9790 9797 9859
6th Prize Rs.50/-
0226 2669 4129 5682 6407 7481 8974
0304 2680 4265 5744 6430 7710 9037
0590 2692 4328 5863 6490 7731 9221
0779 2919 4413 5886 6633 7792 9329
0850 3159 4419 5937 6667 7871 9618
1492 3216 4556 5939 6686 7938 9717
1597 3282 4667 5997 6816 8269 9752
1599 3371 4714 6065 6824 8288 9926
1885 3503 4856 6107 6878 8404 9934
2022 3587 4921 6150 6983 8512 9986
2113 3709 5014 6174 7060 8632
2208 3720 5184 6226 7121 8653
2333 3864 5378 6305 7268 8665
2516 3867 5609 6336 7420 8742
2640 3954 5660 6359 7428 8753

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 732609
2nd Prize Rs.7000/- 43201
3rd Prize Rs.3500/-
10927 19348 29658 34152 59383
68915 79573 82100 93783 97361
4th Prize Rs.200/-
0551 1960 2106 3187 4356 5753 5846
7337 7687 9335
5th Prize Rs.100/-
1732 1835 2666 3113 3934 5451 5567
6853 8190 8230
6th Prize Rs.50/-
0047 1431 3272 4725 6575 7365 9366
0111 1563 3296 4850 6583 7643 9406
0145 1589 3298 4956 6643 7784 9533
0209 1621 3486 5008 6811 8066 9581
0236 1915 3511 5029 6858 8505 9698
0269 2163 3530 5249 6903 8525 9722
0274 2185 3676 5398 7064 8584 9788
0281 2244 3729 5445 7085 8693 9813
0662 2288 3869 5491 7089 8764 9816
0678 2369 4091 5773 7158 8771 9918
0789 2474 4168 5962 7177 8948
0922 2525 4328 5990 7208 8949
0940 2915 4406 6223 7242 8962
0976 2970 4475 6299 7319 8970
1239 3148 4545 6532 7330 9045

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:06/02/23

DAY - SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 347812
2nd Prize Rs.7000/- 69412
3rd Prize Rs.3500/-
14114 25236 36438 47313 58536
69630 71137 71730 82917 93927
4th Prize Rs.200/-
0316 0700 0788 2454 3586 6173 6250
8760 9111 9233
5th Prize Rs.100/-
0030 0798 1108 1198 2231 3068 4043
5505 5942 9735
6th Prize Rs.50/-
0089 1677 3342 5175 6287 7622 9345
0126 1973 3421 5736 6646 7671 9453
0230 1988 3466 5792 6674 7686 9476
0268 2124 3481 5840 6756 7743 9539
0344 2161 3492 5845 6915 7841 9617
0415 2162 3498 5937 6946 8091 9657
0506 2277 3611 5955 7008 8134 9727
0670 2407 3949 6003 7143 8253 9775
0838 2550 3985 6018 7153 8633 9821
0983 2613 4443 6029 7226 8929 9887
0987 2640 4610 6038 7359 9096
1022 2665 4741 6103 7383 9105
1025 3021 4913 6109 7422 9181
1082 3100 4914 6159 7455 9267
1259 3193 5071 6241 7599 9333

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 513943
2nd Prize Rs.7000/- 68826
3rd Prize Rs.3500/-
13719 24684 35527 46141 57160
68468 79535 79723 81577 92340
4th Prize Rs.200/-
0122 2986 3370 4290 4531 5432 6968
6979 7334 8087
5th Prize Rs.100/-
2272 2706 5824 6220 6500 6548 7130
7279 9104 9179
6th Prize Rs.50/-
0071 1644 2886 4543 6211 7798 8863
0104 1846 2974 4784 6320 7944 9325
0117 1908 3013 4906 6370 7957 9403
0273 1962 3087 4936 6411 8243 9431
0387 2003 3145 5020 6475 8291 9472
0433 2128 3378 5087 6502 8380 9598
0437 2136 3592 5145 6743 8442 9662
0526 2150 3650 5223 6770 8461 9851
0847 2345 3732 5266 6865 8469 9923
0926 2419 3870 5597 6929 8488 9937
1047 2432 3886 5920 6983 8501
1123 2474 3931 5952 7173 8581
1156 2671 3977 6042 7249 8699
1470 2773 4087 6131 7305 8711
1637 2825 4466 6176 7495 8755

# 'యువగళం' పాదయాత్ర

≫ దని, రాష్ట్రం ఓడిపోయిందని ఆయన వాఖ్యానించారు. యువగళం పాదయాత్రలో మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు ఫోటోను ఇచ్చిన తనతో షేక్‌హ్యాండ్ తీసుకొన్న ఓ ఆర్టీసీ డ్రైవర్‌ను ప్రభుత్వం విధుల నుండి అప్పటి కప్పుడే తొలగించిందని ఆరోపించారు. దళితులపై దాడులు జరుగుతున్నప్పటికీ హోమ్ మంత్రి తానేటి వనిత నోరుమెదపడం లేదన్నారు. నారా లోకేష్ పాదయాత్ర చేస్తే తమకు భయం లేదని చెప్పిన ఆమె మరుసటి రోజే తమపై రెండవ కేసు నమోదు చేశారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తే పోలీసులు ఎంత మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తారో చూద్దామని ఆయన సవాల్ విసిరారు. దళితుల ముఖాముఖి కార్య క్రమంలో ఓ దళిత మహిళ మాట్లాడుతూ తనకు ఈ ప్రభుత్వం వస్తున్న పెన్షన్‌ను నిలుపుదల చేసిందని పెన్షన్ పునరుద్దరణ కోసం అధికార పార్టీ నాయకులు, అధికారుల చుట్టూ ప్రదిక్షిణలు చేస్తున్నా ఫలితం లేదని ఫిర్యాదు చేశారు. తనకు వెయ్యి అడుగుల ఇంటి స్థలంవుందని చెప్పి పెన్షన్‌ను నిలుపదల చేశారని, తనకు వెయ్యి అడుగుల స్థలం వుంటే ఎందుకు పెన్షన్ కోసం కాళ్ల అరిగేలా తిరుగుతానని, తనపై ఎవరు కరుణించడం లేదని ఆమె వాపోయింది. దీనిపై నారా లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం 6 లక్షల పెన్షన్లను కుంటి సాకులు చెప్పి నిలుపుదల చేసిందన్నారు. పెన్షన్ మొత్తంను 3 వేల రూపాయలకు పెంచుతామని చెప్పిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు ఆ పని చేయలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వం అధికారులకు టార్గెట్‌లు ఫిక్స్‌చేసి ఒక ఏడాదిలో 6లక్షల పెన్షన్లను నిలుపుదల చేసేలా చేయాలని ఆదేశించడంతో అధికారులు ఆ మేరకు కుంటి సాకులు చెప్పి అర్హులైన వారి పెన్షన్లను సైతం తొలగిస్తున్నారన్నారు.

గుడిపాల మండల దేశం ఎస్సీ నాయకుడు మాట్లాడుతూ దళితులకు ఈ ప్రభుత్వంలో ఎలాంటి ఆర్థిక ప్రయోజనం అందడం లేదని ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో దళితులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తే వారికి ఆర్థిక అండ లభించేదని ప్రస్తుత ప్రభుత్వంలో సబ్సిడీ రుణాల పేరునే దళితులు మరచిపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు చెందాల్సిన 32 వేల కోట్ల రూపాయల నిధులను ప్రక్కదారి మళ్ళించిందని ఆయన ఆరోపించారు. ఈ ముఖా ముఖి కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పులివర్తినాని, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ మేయర్ కఠారి హేమలత, జిల్లా దేశం ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ, తెలుగు యువత నాయకులు వసంత్‌కుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సప్తగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పంట కాల్వగట్ల ఆధునీకరణ

≫ కయ్యే వ్యయం తదితరంశాలపై సిఎం జగన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్, మెయింటైనెన్స్‌పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. 18 మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్‌ల పరిధిలో కార్య క్రమం చేపట్టాలన్నారు. ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు నాలుగు ఉమ్మడి జిల్లాలతో పాటుగా, పులివెందుల, విశాఖపట్టణంలను కాలుష్యరహిత కాల్వల అభివృద్ధి పరిధిలో చేర్చాలన్నారు. సెల్ఫ్ సస్టైనబిలిటీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు.కాలవ కట్టలనుఆధునీకరించే సందర్భంలో వాటిపై తాత్కలిక నిర్మాణాల్లో నివాశముంటున్న వారికి ప్రత్యామ్నయ స్థలాలు కేటాయించాలన్నారు. అంతేకాకుండా వారు ఇళ్లు కట్టుకోవడానికి వీలు కల్పించాలన్నారు.ఇళ్లను ఖాళీ చేయించి కాల్వగట్ల ఆక్రమితులకు ప్రత్యామ్నయ స్థలాలు నివాసయోగ్యంగా ఉండాలన్నారు.వారికి ఇళ్ల నిర్మాణం జరిగి అక్కడకు వెళ్లేంతవరకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు ఎస్టీపీలు ఎక్కడ పనిచేయకపోయినా తెలుసుకునే విధంగా కంట్రోలు రూమ్ ఉండాలన్నారు. అవసరమైతే కాలువల మెయింటెనెన్స్ డివిజన్ ఏర్పాటుచేసి వాటికి అవసరమైన విద్యార్థులకు తగిన శిక్షణను ఇవ్వాల న్నారు. ఎక్కడ ప్లాంటు ఫెయిల్ అయినా వెంటనే తెలిసే విధంగా చర్యలుండాలన్నారు. జిల్లా ఉన్నతాధికారులను కుడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు, కృష్ణాజిల్లాలో రైవస్ కెనాల్, గుంటూరు జిల్లాలో వెస్ట్రన్ కెనాల్, పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు కెనాల్, తూర్పుగోదావరి జిల్లాలో జీఈ మెయిన్ కెనాల్, పులివెందుల, విశాఖపట్టణం పైలెట్ ప్రాజెక్టులుగా చేయాలన్నారు. ఈ కార్యక్రమాలన్నీ నాడు,నేడు కార్యక్రమాల పరిధిలో నిర్వహిస్తున్నందున ప్రస్తుత స్థితిలో ఫోటోలు తీయాలన్నారు. కాల్వలపై పార్కులు,పార్కింగ్ నిర్మాణానికి ముందుకు వచ్చే దాతల పేర్లలతో వాటిని ఏర్పాటు చేయాలన్నారు.మిషన్ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కార్యాల అధికారి ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు.అవసరాన్ని బట్టి ఈ అధికారి కావాల్సిన సహకారం అందజేస్తారన్నారున.సాలిడ్ వేస్ట్ కలెక్షన్, డిస్పోజల్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు,ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై ఇందుకు అవసరమైన కార్య చరణ ప్రణాళికను అధికారులు రూపొందించాల న్నారు. జకాల్వలను ఆధునీకరించడం వలన ఆయా ప్రాంతాలు ఆకర్షణీయంగా మారడానికి వీలు చేకూరుతుందని స్పష్టం చేసారు.ఆయా కాల్వలు అభివృద్ధికి జరుగుతున్న చర యలు,పనులు ఏ దశలో ఉన్నాయనే అంశంపై సీఎం జగన్ తన కార్యాలయం నుంచే సీఎంవో అధికారుల ద్వారా సంబంధిత శాఖల అధికారులనుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. విశాఖ,విజయవాడ నగరాల్లో కాల్వల సుందరీకరణ,అభివృద్ధి పనులను తక్షణం చేపట్టాలన్నారు.కాల్వలను కాలుష్యరహితంగా ఉండే విధంగా నీటిశుద్ధిని చేయాలన్నారు.కాలుష్యానికి గురైన పంట కాల్వలన్నింటి కాలుష్య రహితంగా తీర్చిదిద్దే కీలక ఉద్దేశంలో మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు.మంచినీటి అవసరాలను తీర్చిదిద్దే విధంగానే కాల్వలను వినియోగించుకోవాలన్నారు. మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ కార్యక్ర మంపై ముఖ్యమంత్రి జగన్ అధికారులకు పలు అంశాలపైకీలక ఆదేశాలు జారీ చేసారు. సాగుకు, మంచినీటికి స్వచ్ఛమైన నీటిని అందించడంతో పాటు కృష్ణా,గోదావరి నదులపై ఉన్న అన్ని నగర, గ్రామీణ ప్రాంతాల్లోని కాలువలను శుద్ధి చేయడమే లక్ష్యంగా వున్నయన్నారు,కాలవల గట్టుపై ప్రజలకు ఉపయోగపడే రీతిలో వాకింగ్ ట్రాక్‌లు,పార్కులుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన మిషన్ ఏర్పాటు చేయాల న్నారు. ఇందులో వివిధ ప్రభుత్వ సంస్థలను భాగస్వామ్యం చేసే విధంగా మిషన్ రూపుదిద్దుకో వాలన్నారు. ఈ మిషన్‌కు చెందిన వెబ్‌సైట్‌ను పనితీరును పరిశీలించారు.

## కాపు సామాజిక వర్గానికి 5శాతం

# రిజర్వేషన్‌పై హైకోర్టులో పిటిషన్

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఈడబ్ల్యూఎస్ కోట కింద కాపు సామాజిక వర్గాని చెందిన వారికి 5శాతం రిజర్వేషన్ ఇవ్వాలంటూ మాజీ మంత్రి, కాపు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య ఎపి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. కాపులు నేటికి ఆర్ధికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని ఆయన పిటిషన్‌లో వివరించారు.అనేక ఇబ్బందులను ఆర్ధిక కాపులకు ఉన్నందున వారు బాధలు పడుతున్నారని తెలిపారు.కాపుల ఇబ్బందులు విద్యా,సామాజిక,ఆర్ధికంగా విస్తరించి వున్నాయని తెలిపారు.ఈ పరిస్థితుల్లో కాపులకు ఈడబ్ల్యూఎస్ కోటా కింద రిజర్వేషన్ కల్పించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని తన పిటిషన్‌లో హైకోర్టును హరిరామజోగయ్య కోరారు. జోగయ్య పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగే అవకాశం ఉంది.కాపులకు ఈ ఈడబ్ల్యూఎస్ కోటా కింద ప్రత్యేక రిజర్వేషన్ కోసం హరిరామ జోగయ్య ఆందోళనచేస్తున్నారు.ఇటీవల ఆయన నిరాహార దీక్షకు దిగారు. ప్రస్తుతం న్యాయపోరాటం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**7-2-2023 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
విదియ రా.02-55; మఖ సా.04-45
వర్జ్యం రా.01-26 ల 03-10
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**వృషభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. కుటుంబంలో మనస్పర్థలుంటాయి.

**మిథునం:** చిరు వ్యాపారులకు సామాన్యం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**కర్కాటకం:** అకారణంగా మానసిక వేదనకు లోనవుతారు. ధన లాభం.

**సింహం:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. ప్రముఖులతో పరిచయం.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ వార్తలు వింటారు. కళాకారులకు సన్మానం.

**తుల:** ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు.

**వృశ్చికం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.దేశాంతర ప్రయాణ సూచన.

**ధనుస్సు:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** క్రీడాకారులకు సన్మానం. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**కుంభం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆదాయానికి తగిన ఖర్చులు.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

07-02Pg3exHMNWJQE:Layout 1 2/7/23 12:12 AM Page 1



### జనబాహుళ్యంలోకి

# అన్నమయ్య సంకీర్తనలు

### - కొత్తగా బాణీలు కట్టిన సంకీర్తనలు నాదనీరాజనంపై గానం



**తిరుమల,ఫిబ్రవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమాచార్య సంకీర్తనలు అందరికీ అర్థమయ్యేలా జనబాహుళ్యంలోనికి తీసుకెళ్ళేందుకు టిటిడి చేస్తున్న కృషికి సహకారం అందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కోరారు. కొత్తగా 270 అన్నమయ్య సంకీర్తనలను స్వరపరిచిన గాయకుల చేత తిరుమల నాదనీరాజనం వేదికపై ఆ సంకీర్తలను గానం చేయించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సంకీర్తనలన్నీ టిటిడి వెబ్‌సైట్స్‌తో బాటు అన్ని సామాజిక మాధ్యమాలు,యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జనంనోట అన్నమయ్యసంకీర్తనలు అనే అంశంపై కొత్తగా బాణీలు కట్టిన సంకీర్తనలు నాదనీరాజనంపై గానంచేయించే విషయంగా సోమవారం పద్మావతి విశ్రాంతిభవనంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామిపై తాళ్ళపాక అన్నమాచార్యులు రచించిన వేల సంకీర్తనల్లో జనబాహుళ్యంలో లేనివాటిని జనంనోట పలికించేందుకు విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు.

సంకీర్తన ప్రసారంతోబాటు టెక్స్ కూడాడిస్‌ప్లే అయ్యే ఏర్పాట్లుచేస్తామని ఇఒ తెలిపారు. రెండవ విడతగా 340 సంకీర్తనలను స్వరపరిచే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమీక్షలో ఎస్వీబిసి ఛైర్మన్ సాయికృష్ణయాచేంద్ర, జెఇఒ సదాభార్గవి, అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు విభీషణశర్మ, పలువురు గాయకులు,స్వరకర్తలు పాల్గొన్నారు.

# దేశం ముందుకు వెళ్లడానికి ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలి

### రాష్ట్రస్థాయి పోటీలకు పది ఎంపిక

### - తిరుపతి జిల్లా కలెక్టర్



సైన్సు ప్రదర్శనలో మాట్లాడుతున్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** భారతదేశం ముందుకు వెళ్లాలంటే ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తలుగా ఎదగాలిని అప్పుడే దేశ ప్రతిష్ట పెరుగుతుందని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తిరుపతి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంకు ఆయన విచ్చేశారు. ముఖ్యఅతిథులుగా ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి, ఎంఎల్‌సి విఠపుబాలసుబ్రమణ్యం, శ్రీకాళహస్తి ఆర్డీవో కెఎస్.రామారావు, డిఈవో డాక్టర్ వి.శేఖర్‌లు విచ్చేశారు. ఈసందర్భంగా జ్యోతివెలిగించి అతిథులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నేడు విద్య, వైద్యరంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని వాటిలో అనేక పథకాలను నిబద్ధతగా అమలుచేస్తోందన్నారు. ఎంతో మంది రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి మంచి నాణ్యమైన రుచికరమైన పౌష్టికాహారం అందిస్తోందని రోజుకొక మెనుతో జగనన్న గోరుముద్ద పథకాన్ని ఖచ్చితంగా అమలుచేయాలని లేకంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలికల్లో రక్తహీనతపై ముఖ్యమంత్రి జగన్ రెండువారాలకోసారి రివ్యూ చేస్తున్నారని ఇది గమనించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో ఏమవుతారని కలెక్టర్ ప్రశ్నించగా ఐఎఎస్, ఐపిఎస్, ఇంజనీర్, టీచర్‌లు చెప్తారని అయితే శాస్త్రవేత్తలవుతామని చెప్పడం ఎంతో అరుదుగా ఉంటుందన్నారు. శాస్త్రవేత్తలు వివిధ రంగాల్లో వినూత్నమైన వాటని భవిష్యత్తు ప్రయోజనాలకు అందించే గొప్పవారన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలంటే యువశాస్త్రవేత్తలను తయారుచేయాల్సిన అవసరం ఎంతో ఉందని, పర్యావరణ పరిరక్షణకు అవసరమయ్యే ప్రదర్శనలపై పరిశోదనలుచేయాలని పిలుపునిచ్చారు. దేశంలోఎక్కడా లేని విధంగా అన్ని విద్యా ప్రమాణాలతో కూడిన విద్యనుఅందిస్తున్నది ప్రభుత్వం ఒక్కటే అన్నారు. సైన్సును మొక్కుబడిగా కాకుండా ఇష్టంతో చదివితే ఎంతో మంచిదని అభిప్రాయపడ్డారు. గత డిసెంబర్ నెలలో 14,15తేదీల్లో మండలస్థాయిలో అన్ని పాఠశాలల నుంచి మండల స్థాయి ఎగ్జిబిట్లను ఎంపికచేయడం జరిగిందన్నారు. వీటిలో ఐదు సబ్‌థీమ్స్ నుంచి ఎంపిక చేసిన వాటిని 34 మండలాల నుంచి మొత్తం 170 ప్రదర్శనలు ఉంచడం జరిగిందన్నారు.

ఎంఎల్ఏ బియ్యపుమధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే ఉన్నతమైన పదవులు పొందవచ్చని విద్యతోనే ఏదైనా సాధ్యం అని రాష్ట్ర ప్రభుత్వం రూ.6వేలకోట్లుపైగా ఖర్చుసి విద్యావ్యవస్థకు మౌళిక వసతులు, ఆంగ్ల విద్యాబోధన బైజూస్ ట్యాబ్‌లు అందించి ధనవంతులకు అందుబాటులో ఉండే నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత సిఎం జగన్‌దే అన్నారు. ఎంఎల్‌సి విఠపుబాలసుబ్రమణ్యం మాట్లాడుతూ తాను కూడా ఏర్పేడు మండలంలోని వ్యాసాశ్రమ పాఠశాలలో చదివానని తెలిపారు. నిజజీవితంలో వాతావరణ, పంటలలో జరుగుతునన మార్పులను గమనించి నూతన గోధుమ, వరి వంగడాలకు నాంది పలికి కోట్లమంది ఆకలితీర్చారన్నారు. సైన్సును బోధించడం విద్యార్థులకు హృదయానికి హత్తుకునేలా ఉండాలని విద్యార్థులో ఆలోచనలు పెంచేలా ఉండఆలని అన్నారు.ఆర్డీవో రామారావు మాట్లాడుతూ నేడు పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రతి ఒక్కరు పోటీతత్వాన్ని అలవరచుకుని ముందుకెళ్ళాలని సైన్సులేకపోతే ప్రపంచం లేదన్నది గుర్తించుకోవాలన్నారు. విద్యార్థి తన మేధస్సుకు పదును పెడితే వారే శాస్త్రవేత్తలుగా తయారవుతారన్నారు. అనంతరం ఎంఎల్‌సి, డిఈవోలతో కలసి వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించి పరిశీలించారు. ఇందులో పర్యావరణ అనుకూల సంబందిత ప్రదర్శనలు 34, ఆరోగ్యం మరియు పరిశుభ్రత ప్రదర్శనలు 34, సాఫ్ట్‌వేర్ అండ్ యాప్స్ ప్రదర్శనలు 34, పర్యావరణ మరియు వాతావరణ మార్పులు ప్రదర్శనలు 34, గణితనమూనా ప్రదర్శనలు34 కలిపి మొత్తం 170 ప్రదర్శలు ఏర్పాటుచేయగా వీటి నుంచి 10 అత్యుత్తమ నమూనాలను ఎంపికచేసి రాష్ట్ర స్థాయి ప్రదర్శనలకు ఎంపికచేశారు. కార్యక్రమంలో డిప్యుటీ డిఈవో రఘురామయ్య, జిల్లా సైన్సు అధికారి భాను, ఎంఈవో భువనేశ్వరి, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, పిఈటిలు కిషోర్, హేమకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



## శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆదివారం వ్యాస పౌర్ణమి పక్కనే సోమవారం కావటంతో కావటంతో పూజలు చేయించుకోవటానికి భక్తులు కిట కిట లాడారు. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్ట దైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఓ వైపు శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాటు మరో వైపు ఉత్సవాలు ఇంకోవైపు భక్తుల సదుపాయాల్ని పర్యవేక్షించారు.అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు 40వేల మంది దర్శనం చేసుకున్నారు. సోమవారాల్లో సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజుగా భక్తులు భావిస్తారు.పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపం లోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులను స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపు దుకాణం దారులు విచ్చల విడిగా దోపిడి చేస్తున్నారు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపు లేదు. ఎవరికి తోచిన విధంగా వారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది. బస్సు దిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు. దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉంది.లేకుంటే ఇంకా భక్తులు దోపిడికి గురౌతూ దేవస్థానం అభాసు పాలయ్యే ప్రమాదం ఉంది. ఆలయానికి సంబం ధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. స్పీడ్ యుగంలో త్వర త్వరగా దర్శనం చేసుకొని వెళ్ళాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణేమో సూపర్ కానీ ఫలితం మాత్రం శూన్యం .

## ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** :ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణాన్ని జిల్లాలో మేటి పట్టణంగా అభివృద్ధి పనులు నిర్వహించి తీర్చిదిద్దుతున్నట్లు ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ప్రకటించారు. సోమవారం పట్టణంలోని చెర్వుబజార్‌లో అల్ట్రాటెక్ సిమెంట్స్ వారు ఏర్పాటుచేసిన ఆరో వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ అభివృద్ధి పనులను నియోజకవర్గంలో నిర్వహిం చటంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తేలేదన్నారు. అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళుగా ప్రగతిపథంలో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. రూ.5 కోట్లతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మాదిరిగా ఖమ్మంలోని లకారం పార్కువలే పట్టణంలోని చెరువును కేంద్రంగా సుందరీకరిస్తున్నామన్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, బోటు షికారు, విద్యుదీకరణ తదితర హంగులతో సుందర వనంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీవారు సిఎస్‌ఆర్ నిధుల నుండి చెరువు అభివృద్ధికి రూ.1 కోటి, అలాగే ఆర్వో వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు రూ.7 లక్షలు అందించటం అభినందనీయమన్నారు. అలాగే స్థానిక జెడ్‌పి బాలుర హైస్కూలులో రూ.17 లక్షలు వ్యయంచేసి భోజనశాల ఏర్పాటుచేవారని, తొర్రగుంటపాలెంలో రూ.6 లక్షలతో మరొక ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటుచేశారని ప్రశంసించారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, పఠాన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, వార్డు కౌన్సిలర్ తన్నీరు నాగమణి నగేంద్ర, అల్ట్రాసిమెంట్స్ యూనిట్ హెడ్ డాక్టర్ కె శ్రీధర్, హెచ్‌ఆర్‌హెడ్ ఏవిఎస్ సతీష్‌కుమార్, సిఎస్‌ఆర్ ఇన్‌ఛార్జి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం దుంగల వేలానికి గ్లోబల్ టెండర్లు

### ఎర్రబంగారంతో ఖజానాకు వందల కోట్ల ఆదాయం

### ఫిబ్రవరి 23న ఇ-టెండర్ కం ఇ-వేలం



**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం దుంగలను విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు అంతర్జాతీయ బిడింగ్‌ను ఆహ్వానించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఎపి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సోమవారం టెండరు ఉత్తర్వులను జారీ చేసింది. ఎపిఎఫ్‌డిసిఎల్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.రేవతి ఎర్రచందనం విక్రయానికి సంబంధించి టెండరు ప్రక్రియ ఆదేశాలను వెలువడించింది. ఈ ఉత్తర్వుల ప్రకారం మొదటి విడత 417.851 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలను ఈ-యాక్షన్ ఈ-టెండరు ద్వారా విక్రయించే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ వేలం పాట ద్వారా ఫిబ్రవరి 23న మొదటి విడత ఎర్రచందనం విక్రయించనున్నారు. మరలా రెండో విడత మార్చి 2న నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎపిఎఫ్‌డిసిఎల్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా గతంలో రాష్ట్రం నుంచి ఎర్రచందనం దుంగలు కొనుగోలు చేసిన ఆయా దేశాల్లోని వ్యాపార సంస్థలకు తెలిసేలా అంతర్జాతీయ బిడింగ్ చేపట్టింది. వివిధ ఏజెన్సీల ద్వారా ఎర్రచందనం వేలం విక్రయ ప్రచారాన్ని చేపట్టింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనంకు విఫరీతమైన గిరాకి ఉంది. ప్రధానంగా చైనా, జపాన్ దేశాలతో పాటు ఇంకా పలు దేశాల్లో ఎర్రచందనంకు భలే గిరాకి ఉంది. రాష్ట్రంలోని తిరుపతి, రాజంపేట, పీలేరు, బాకరాపేట, కడప గోడౌన్‌లలో నిల్వ ఉన్న ఎర్రచందనం దుంగలను ఇప్పటికే తిరుపతికి తరలించారు. గ్లోబల్ టెండర్లు పిలిచిన నేపథ్యంలో ఇప్పటికే ఎర్రచందనం దుంగల గ్రేడింగ్ చేస్తున్నారు. ఏ గ్రేడ్ ఎర్రచందనం దుంగలు అంతర్జాతీయ మార్కెట్‌లో కోట్ల విలువ పలుకుతోంది. అటవీశాఖ అధికారులే టన్ను ఏ గ్రేడ్ ఎర్రచందనం దుంగల విలువ 6 నుంచి 10 కోట్లు పలుకుతోందని చెబుతున్నారు. దీన్నిబట్టి చూస్తే రాష్ట్రంలో అందుబాటులో ఉన్న 417 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగల విక్రయంతో రాష్ట్ర ఖజానాకు వందల కోట్ల ఆదాయం లభించే అవకాశం ఉంది.

అసలే రాష్ట్ర ఖజానా నిధులలేమితో నిండుకుని ఉంది. ప్రపంచంలోనే అరుదైన ఎర్రచందనం వృక్ష సంపద కడప, చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, కర్నూలు జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది.

ఏగ్రేడ్‌తో పాటు బి, సి గ్రేడ్‌ల ఎర్రచందనాన్ని కూడ అధికారులు విక్రయించనున్నారు. మార్చి నెలాఖరు నాటికి రాష్ట్ర ప్రభుత్వం అన్నీ అనుకున్నట్లు జరిగి బయ్యర్లు తరలివచ్చినట్లయితే వచ్చే నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి కానుంది.

# పెద్దారెడ్డికి పార్టీ పెద్దల సంఘీభావం

### మెజారిటీ మరింత మెరుగుపడనుందన్న మంత్రి పెద్దిరెడ్డి



**తాడిపత్రి, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే పరమావధిగా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దవడుగూరు మండలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్రకు మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ పెద్దలు సోమవారం తమ సంఘీభావాన్ని ప్రకటించారు. పెద్దవడుగూరు మండలంలోని వీరన్నపల్లి గ్రామం వద్ద యాత్ర సాగుతుండగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అయిన గనులు,అటవీ, విద్యుత్తు శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, అనంతపురం, రాయదుర్గం ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య,అహుడా చైర్మన్ మహాలక్ష్మీ శ్రీనివాస్ తదితరులు చేరుకొని ఎమ్మెల్యే పెద్దారెడ్డితో కలిసి ముందుకు సాగారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పెద్దారెడ్డి ప్రజా సంక్షేమ యాత్ర చేపట్టడం అభినందనీయమని మంత్రి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల వారీగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, ఇది పార్టీ ప్రయోజనాలను, ఎమ్మెల్యే ప్రతిష్టను పెంచే విధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో వైసీపీ గెలుపు ఖాయమని ప్రజల స్పందన చెబుతోందని, ఈ పాదయాత్ర మరింత మెరుగైన మెజారిటీ సాధనకు ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా శాసన సభ్యులు ప్రజల్లో తిరుగుతూ కష్టపడుతున్న తీరు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు మా పార్టీ గెలుపును సునాయాసం చేస్తాయని నమ్ముతున్నట్లు ఆయన అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపిస్తున్నట్లు ఫోన్ ట్యాపింగ్ అనేది ఏదీ జరగలేదని, ఓ పథకం ప్రకారం పార్టీని వీడాలనే ఉద్దేశంతోనే అతను ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు. పాదయాత్ర 9వ రోజులో భాగంగా చిట్టూరు, గంజికుంట పల్లి, నాగలాపురం, వీరన్నపల్లి వరకు కొనసాగింది. పెద్దారెడ్డి పాదయాత్రకు జగన్ ప్రజా సంక్షేమ సంఘం(జేపీఎస్ఎస్) సభ్యులు తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెంట తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, ఏడీసీసీ చైర్మన్ వీరాంజినేయులు, నాయకులు శరభారెడ్డి, చిదంబరరెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, సజ్జలదిన్నె రాజు, వెంకటస్వామి గౌడ్,రంగస్వామి యాదవ్, దేవునుప్పలపాడు రవి తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ మంచి జరగాలని దేవుడ్ని ప్రార్థించా

### తిరుమలలో మంత్రి బొత్స



**తిరుమల,ఫిబ్రవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలం దరికీ మంచి జరగాలని దేవుడ్ని ప్రార్థించినట్లు రాష్ట్ర విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. కుటుంబ సభ్యులతో కలసి ఆయన తిరుమలకుచేరుకుని విఐపి బ్రేక్ దర్శన సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విభజన హామీలపై పార్లమెంట్‌లో నిలదీస్తాం

### వైఎస్సార్సీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు

**సచివాలయం. ఫిబ్రవరి 6. ప్రభాతవార్త.** రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర రాష్ట్రానికి ఇస్తామని ప్రకటించిన హామీలను నెరవేర్చాలని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో గట్టిగా ప్రశ్నిస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. న్యూఢిల్లీలోని ఏపీ భవన్‌లో ఉన్న గురజాడ హాలులో ఎంపి శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రైల్వే పరంగా బడ్జెట్‌లో రాష్ట్రానికి ఈ సారి రూ.8500 కోట్లు కేటాయించామని గణాంకాల్లో చెబుతున్నా వాటిని ఏ విధంగా ఖర్చు చేయబోతుందో రైల్వే శాఖ సవివరంగా చెప్పాలని కోరుతున్నామని తెలిపారు. రాష్ట్రం వైపు నుంచి భూసేకరణకు మేము డబ్బులివ్వడం లేదని రైల్వే సాకులు చెబుతుందన్నారు. అయితే ఇవన్నీ 2014కు ముందు మంజూరయిన వాటి గురించి కేంద్రం చెబుతుంది తప్ప రాష్ట్ర విభజన తరువాత వచ్చిన మార్పులు, రాష్ట్ర ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకుని మాట్లాడడం లేదన్నారు. తిరిగి చర్చలు జరిపి, రాష్ట్ర వాటా విషయంలో మార్పులు చేయాలని కోరారు. రానున్న రెండు మూడు రోజుల్లో దీనిపై పార్లమెంటులో గట్టిగానే ప్రశ్నిస్తామన్నారు. జాతీయ రహదారుల విషయంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జాతీయ రహదారిపైకి అరగంటలో చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సూచించారన్నారు. దీని కనుగుణంగానే ఎక్కువ జాతీయ రహదారులను మంజూరు చేయించుకోగలిగామన్నారు. సీఎం జగన్ ఆశయసాధన కోసం త్వరితంగా ఈ పనులు పూర్తి చేయిస్తామని స్పష్టం చేశారు. నడికుడి- శ్రీకాళహస్తి ప్రాధాన్యమైన రైల్వే లైను కేంద్ర రాష్ట్రాల మధ్య 2014 కు ముందు కుదిరిన ఒప్పందాన్నే ఇప్పుడూ కొనసాగించాలనడం సరికాదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అప్పటి ఆర్థిక స్థితి వేరు, విభజన తరువాత రాష్ట్ర పరిస్థితి వేరుగా ఉందన్నారు. బీహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లోనే ఇలాంటి ఒప్పందాలు మార్చుకున్న ఉదాహరణలు ఉన్నాయన్నారు. మన రాష్ట్ర వాటా విషయంలో తగ్గించాలన్నది మా విన్నపమని, దీనిపై పార్లమెంటు సమావేశాల్లో గట్టిగా పట్టుబడతామని ఎంపి శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పది సైన్స్ ప్రదర్శనలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు సోమవారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిర్వహించారు. ఈ ప్రదర్శనలకు 170 ప్రదర్శనలు ఏర్పాటు చేయగా పదింటిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడినట్లు నిర్వాహకులు వివరించారు.ఇక్కడ ఏర్పాటు చేసిన పలు ప్రాజెక్టులు అధికారులు, పాలకులు,సందర్భకులను ఆకట్టుకున్నాయి. కొన్ని ప్రదర్శనలను నిత్యం మనం ఉపయోగించి పడేసిన వేస్ట్‌తో తయారు చేసినారు విద్యార్థులు,ఎకో ఫ్రెండ్లి మెటీరియల్స్‌లో భాగంగా నీటిపై తేలియాడు వ్యర్థాలను శాస్త్ర సాంకేతికతతో తొలగించే విధానాన్ని గార్బేజి క్లీనింగ్‌రోబోట్ అనే ప్రయోగ నమూనా సందర్భకులను బాగా ఆకర్షించింది. ఇందులోనే సోలార్ రూఫింగ్ అనే తార్ రోడ్స్ అనే ప్రాజెక్టు, ఆటోమేటిక్ సర్వీసింగ్‌రోబోట్, ఆటో సెలైన్ ఇండికేటర్, స్మార్ట్ హైజీన్ టాయిలెట్ మొదలగునవి ఆకట్టుకున్నాయి.ఈ ప్రదర్శనల్లో శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులు సందర్శించారు. ఈ నెల 28న జరిగే రాష్ట్ర స్థాయిప్రదర్శనలకు పది ప్రదర్శనలు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.మినరల్ వాటర్ క్యాన్ క్లీనింగ్ మిషన్ (జిల్లా పరిషత్ పాఠశాల తడుకు. విద్యార్థి ఆర్ఎస్ విద్యార్థి ప్రియాంక, టీచర్ గజరాజన్. ఏకో ఫ్రేండ్లి కంటైనర్ పర్ సీడ్ లింక్, జిల్లా పరిషత్ పాఠశాల ముచ్చివోలు విద్యార్థి ధర్మతేజ టీచర్ డాక్టర్ సుబ్రమణ్యం శర్మ. రేణిగుంట జిల్లా పరిషత్ విద్యార్థి యోగేంద్ర టీచర్ మోహన్‌బాబు పర్యవేక్షణలో రూపొందించిన హైజిన్ టాయిలెట్, భాను ప్రసాద్ ఉపాధ్యాయుడు తన విద్యార్థి పార్థవవర్మచే రూపొందించబడిన షోల్డర్ పెయిన్ (తడుకు) మెట్టు పాఠశాల ఉపాధ్యాయుడు రవి సారథ్యంలో విద్యార్థి చక్రధర్ రూపొందించిన స్మార్ట్ బ్లైండ్ స్టిక్,నారాయణ వనం జిల్లా పరిషత్ ఉపాధ్యాయుడు శ్యామలత తన విద్యార్థిజ్యోత్సచే రూపొందించిన స్మార్ట్ డస్ట్‌బిన్, బుచ్చినాయుడు కండ్రిగ ఉపాధ్యాయుడు గౌరి సారథ్యంలో తన విద్యార్థి పుష్కల్ సారథ్యంలో రూపొందించిన సిఒ 2 క్యాప్చరింగ్ మిషన్, ఎస్ వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు షకీనా తన విద్యార్థి భార్గవిచే రూపొందించిన ఎఫెక్టివ్ గ్లోబల్ వార్మి,నెల్లూరు జిల్లా పరిషత్ ఆధ్యాపకుడు రమేష్ సారథ్యంలో విద్యార్థి హారిక రూపొందించిన క్లినోమీటర్ విత్ లేజర్ లైట్, ఎస్ ఆర్ ఎస్ జి హెచ్ టీచర్ లత పర్యవేక్షణలో విద్యార్థి గౌతమ్ రూపొందించిన త్రీడిహాలో గ్రామ్‌లను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసారు. విజయవాడలో ఈ నెల 28న జరిగే ప్రదర్శనలకు ఎంపిక చేసారు. కార్యక్రమాల్లో ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి, ఎంఎల్‌సి విఠపుబాలసుబ్రమణ్యం, ఆర్డీవో రామారావు, డిఈవో డాక్టర్ వి.శేఖర్, ఎంఈవో భువనేశ్వరి పలుపాఠశాలల ప్రధానోపాధా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ రుణయాప్‌లను రద్దు చేయడంపై

### హార్షం వ్యక్తం చేసిన బిజెపి ఒబిసి మోర్చా పట్టణాధ్యక్షుడు వడ్డే రమేష్

**గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** 232 చైనా యాప్‌ల్లో 94 ఆన్‌లైన్ రుణయాప్‌లను కేంద్ర హోంశాఖామంత్రి రద్దు చేయడంపై బిజెపి ఒబిసి మోర్చా పట్టణాధ్యక్షులు వడ్డె రమేష్ సోమవారం హార్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణయాప్‌ల ద్వారా ప్రధానంగా విద్యార్థులు, అమాయకప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాలు తీసుకున్న సంఘటనలు వున్నాయన్నారు. ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని రుణ యాప్‌ల నిర్వాహకులు తీవ్ర మానసికవత్తిడికి గురిచేసేవారన్నారు. దీంతో యువత యాప్ నిర్వాహకుల వత్తిళ్లను తట్టులేక చాలా మంది బలయ్యారన్నారు.ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆన్‌లైన్ రుణయాప్‌లను రద్దు చేయడం హార్షనీయమని ఆయన పేర్కొన్నారు.

7-2Pg4:Layout 1 2/7/23 12:13 AM Page 1



మూర్ఖత్వానికి వ్యతిరేకంగా దేవుళ్లు వేసిన పోరాటం కూడా విఫలమయింది.

-స్కిల్లర్

# ఎన్నికల బడ్జెట్!

ధ భారత రాష్ట్రసమితిగా అవతరించిన తర్వాత తొలిసారిగా ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు పెద్దపీటవేశారు. ఈ ప్రభుత్వానికి ఇది చివరి బడ్జెట్ కావడంతో సంక్షేమ పథకాలు, నిర్మాణాత్మక కార్యక్రమాలకు అని వర్గాలను ఆకర్షించేవిధంగా ఆచితూచి కేటాయింపులు చేశారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇచ్చారనే చెప్పొచ్చు. అలాగే వ్యవసాయరంగానికి, పంచాయతీరాజ్ శాఖకు, విద్య వైద్య రంగాలకు భారిగానే ప్రతిపాదించారు.. బడ్జెట్ ప్రసంగంలో విత్తమంత్రి కేటాయింపుల గూర్చి, తమ ప్రభుత్వ ప్రాధాన్యతల గూర్చి వివరిస్తూనే అవకాశం దొరికనప్పుడు కేంద్రప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ప్రగతిపథంలో దూసుకుపోతూ దేశంలోనే ప్రత్యేకస్థానం సంపాదించుకున్న తెలంగాణ పట్ల కేంద్రం వివక్షతో వ్యవహరిస్తున్నదని ఆరోపణాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి 19వేల2800కోట్లు, మిషన్ కాకతీయ పథకానికి ఐదువేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసినా ఒక్కపైసా కూడా ఇవ్వలేదని మంత్రి విమర్శలు చేసారు. అలాగే పదేళ్లపాటు సుస్థిర అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 13వ షెడ్యూల్ కేంద్ర ప్రభుత్వాన్ని నిర్దేశించింది. కానీ అందులో చాలా అంశాలను పరిష్కరించకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్రంలో కాజీపేట రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ప్లాంట్, గిరిజన యూనివర్సిటీ స్థాపించాలని పునర్వ్యవస్థీకరణ చట్టం స్పష్టంగా పేర్కొన్నా హామీలు ఇప్పటివరకు నెరవేరలేదు. అంతేకాదు మంజూరైన ఐటిఐఆర్ ప్రాజెక్టును రాష్ట్రానికి రాకుండా మోకాలొడ్డిందని విమర్శించారు. కేంద్రం సహకరించకపోయినా తెలంగాణరాష్ట్రంలో వివిధ రంగాల్లో దూసుకుపోతున్నదని మంత్రి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు దశాబ్దకాలంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు అప్పటి ప్రభుత్వం కేవలం ఎనిమిదివేల కోట్ల రూపాయలు కూడా ఖర్చుచేయలేకపోగా, రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత మొన్న జనవరి వరకు తెలంగాణ ప్రభుత్వం లక్షా91వేల 612 కోట్ల రూపాయలు కేటాయించినట్లు వెల్లడించారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో 65లక్షల మంది రైతులకు అరవైఐదువేల కోట్ల రూపాయల భారీ మొత్తాన్ని పంట పెట్టుబడి సహాయం కింద అందించిన ఒకేఒక ప్రభుత్వమన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.2లక్షల 90వేల 396 కోట్లు కాగా రెవెన్యూ వ్యయం రూ.2లక్షల 11వేల 685 కోట్లు, మూలధనవ్యయం రూ.37వేల 525 కోట్లుగా ప్రతిపాదించారు. పంచాయతీరాజ్ పాతరోడ్ల మరమ్మత్తుల నిర్వహణకు బడ్జెట్లో రెండువేల కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి బడ్జెట్‌లో పంచాయతీరాజ్ శాఖకు రూ.31వేల426 కోట్లు ప్రతిపాదించారు. ఇక విద్యా శాఖకు రూ.19వేల93కోట్లు ప్రతిపాదించారు. అలాగే పోలీసుశాఖకు ఈ బడ్జెట్‌లో రూ.9వేల599 కోట్లు ప్రతిపాదించారు. వైద్యఆరోగ్య రంగానికి రూ.12వేల161 కోట్లు కేటాయించారు. కంటిపరీక్షలు, కళ్లద్దాల పంపిణీ లాంటి కార్యక్రమాలకు కూడా ఈ బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చారనే చెప్పొచ్చు. ఇక కళ్యాణలక్ష్మి లాంటి పథకాలకు రూ.3వేల 210 కోట్లు కేటాయించారు. ఈ పథకం కింద తెలంగాణ ప్రభుత్వం దాదాపు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నది. మాతాశిశు సంక్షేమానికి రూ.2వేల 130 కోట్లు, బిసి సంక్షేమానికి రూ.6వేల 229 కోట్లు ప్రతిపాదించారు. ఇక ప్రభుత్వం ప్రతిష్టాకరంగా చెపట్టిన దళితబంధు కోసం రూ.17వేల 700 కోట్లు, ఆసరా పింఛన్ల కోసం రూ.12వేల కోట్లు ప్రతిపాదించారు. అయితే ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.3వేల 117 కోట్లు మాత్రమే కేటాయించారు. 24గంటలపాటు నిరంతరాయంగా వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమేనంటూ విద్యుత్ శాఖకు ఈ బడ్జెట్‌లో రూ.12వేల 727 కోట్లు కేటాయించారు. అయితే సాధించిన దానికి సంతృప్తిచెందకుండా సరికొత్త లక్ష్యాలను నిర్దేశించు కుంటూ ముందడుగు వేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక మంత్రి ప్రకటించారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు బడుగు, బలహీనవర్గాల ప్రజలు అగ్రవర్ణాల పేదలు అందరి జీవితాల్లో సంపూర్ణమైన వికాసానికి సాధించేవరకు పరిశ్రమిస్తుంటామని ప్రగతిప్రస్థానాన్ని కొనసాగిస్తుంటా మని మంత్రి ప్రకటించారు. మొత్తం మీద అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా బడ్జెట్ రూప కల్పనలో పెద్ద ఎత్తున కసరత్తు చేశారనే చెప్పొచ్చు. అయితే నిరుద్యోగ భృతి గురించి మాత్రం మంత్రి ప్రసంగంలో ప్రస్తావించక పోవడం నిరుద్యోగుల్లో కొంత నిరాశ కలిగిస్తుండగా రుణ మాఫీ విషయంలో ఆర్థికమంత్రి స్పష్టత ఇవ్వక పోవడం రైతుల్లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతున్నది. అయిత గత బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో ఏమేరకు ఖర్చుపెట్టారో చెప్పకపోవడం లోపంగా కనిపిస్తుంది. ఇక ఇపుడేమో నిధులేమో భారీ ఎత్తునే ప్రతిపాదించారు. ఇప్పటికే అప్పుల వూబిలోఉన్నరాష్టం ఆ స్థాయిలో నిధులు సమ కూర్చుకోవడం కోసం మరింత అప్పులు చేయడమో లేక పన్నులు వేయడమో జరపక తప్పదేమో! కేటాయింపుల లెక్కలు కాగితాలకే పరిమితం కాకుండా చూడాల్సి ఉంది.

> మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

> అనివార్య యుద్ధం అంటూ ఉండదు. యుద్ధం వచ్చింది అంటే మానవ మేధస్సు విఫలమైందన్నమాట.



బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### రాష్ట్రంలో పెండింగ్ కేసుల మాటేమిటి?

**అమరావతి** కేసును త్వరగా చేపట్టాలని, అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. అయితే అసలు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిస్థితి ఏమిటి? కోర్టు తీర్పుల ఉల్లంఘన కేసులే నాలుగువేల పై చిలుకు ఉన్నాయి. రాష్ట్ర హైకోర్టులో అత్యధికంగా రెండు లక్షల నలభై వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సబార్డినేట్ కోర్టులలో పరిస్థితి మరింతదయనీయంగా ఉంది. ప్రభుత్వమే ప్రతి అంశాన్ని వివాదాస్పదం చేయడం వలనే కోర్టులపై మరింత భారం పెరుగుతుంది. న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కోర్టు తలుపు తట్టడం పాలకులకు సిగ్గుచేటు. రాష్ట్రంలో హైకోర్టు నుంచి కింది కోర్టుల వరకు న్యాయమూర్తులు, సిబ్బంది ఖాళీలను అత్యవసరంగా భర్తీ చేయాల్సి ఉంది. రాష్ట్ర పాలకులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జంట గ్రామాలను అభివృద్ధి చేయాలి

**తెలంగాణ** రాష్ట్రంలో ఉన్న ముఖ్యపట్టణాలు, నగరాలు, జిల్లా కేంద్రాలు కొన్ని మున్సిపాలిటీలు జంట నగరాలుగా ఉన్న వాటిని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయడం జరుగుతుంది. అదే తరహాలో రాష్ట్రంలో ఉన్న 12.769 గ్రామ పంచాయతీలలో కొన్నిగ్రామాలు జంట గ్రామాలుగా ఉన్న వాటిని కూడా ఆయా పరిధిలోని సర్పంచులు, ఎంపిటిసీలు, జెడ్పిటిసీలు సహకారంతో సంయుక్తంగా ఐక్యతతోజంట గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. రవాణా సౌకర్యాలు, రోడ్లు,డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం, విద్యాసౌకర్యం, వైద్య సౌకర్యం పారిశుద్ధ కార్యక్రమాలు, ఇతరసంక్షేమ పథకాలలో జంటగ్రామాల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కొన్ని నిధులు కేటాయించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### పేపర్ల పద్ధతే మేలు

ఇటీవల రాష్ట్రంలో పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఆరుపేపర్ల పద్ధతి ప్రవేశపెట్టారు. అందువలన విద్యార్థులకు పరీక్షా సమయం సరిపోదు. చదువుకోవడానికి సమయం సరిపోదు. అందువలన పూర్వ పద్ధతే మంచిది. 11 పేపర్ల పద్ధతే మంచిది. పదకొండు పేపర్లు పెట్టినప్పుడే విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉండేది. ఇప్పుడు ఆరు పేపర్ల పద్ధతి ప్రవేశపెడితే ఉత్తీర్ణత శాతం మరింత తగ్గుతుంది. అంతేకాక ఏడవ తరగతి పబ్లిక్ పరీక్షగా తిరిగిమార్చాలి. బోర్డు పరీక్షలు రాసే అనుభవం విద్యార్థిని, విద్యార్థులకు కలు గుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాలను గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### చట్టాలు అమలవుతున్నాయా?

**ఉద్యోగుల** వేతనాల చెల్లింపులకు చట్టం చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరుతున్నారు.అయితే అసలు చట్టాలు సరిగా అమలు అవుతున్నాయా? న్యాయస్థానం తీర్పులే అమలు కాని దుస్థితిఉంది.గతంలోలేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది? వేలకోట్లరూపాయల అప్పుతీసుకువస్తున్నా వేతనాల చెల్లింపులు సక్రమంగా జరగడం లేదంటే అది పాలకుల లోపం కానీ చట్టాలలోపంకాదు. బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటేనే పాలన సజావుగా సాగుతుంది. రెండు చేతులతో ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చామని నర్మగర్భంగా చెప్పిన ఉద్యోగ నేతలు ఒసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. దురాశ దుఃఖానికి చేటు అనేది ఉద్యోగుల విషయంలో మరోసారి రుజువైంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వారసత్వం లేనిదెక్కడ?

**తమ తండ్రుల** ద్వారా పరిచయమైన హీరోలు సినిమా రంగంలో చాలా మంది ఉన్నారు. ఆ రకంగా వచ్చిన హీరోలు తెలుగు సినిమా రంగంలో నిన్నమొన్నటి వరకు నటించారు. ఇప్పటికి అడపాదడప నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉన్నారు. అలానే రాజకీయ రంగంలో నెహ్రూ కుటుంబానికి చెందిన వారుదేశాన్ని చాలా సంవత్సరాల పాటు పాలించారు. ఇప్పటికికూడా నెహ్రూకుటుంబానికి చెందిన వారు రాజకీయాలలో ఉన్నారు. వారిలానే ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో కెటిఆర్, జగన్, ఒడిశాలో నవీన్ పట్నాయక్‌లు మరికొన్ని రాష్ట్రాలలో ఇలాంటి వారు ఉన్నారు. అయితే వీరంతా తండ్రుల ద్వారా ఆయా రంగాలకు పరిచయమయ్యారు. కాని మంచి పేరు సంపాదించుకున్నది ప్రజల అభిమానాన్ని చూరగొన్నది మాత్రం తమ ప్రతిభ సమర్థతలతోనే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### తాగునీటి ఎద్దడి పట్టని పాలకులు!

**రాష్ట్రంలో** వేసవి రాకముందే పల్లెల్లో, నగరాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చాలా ప్రాంతాల్లో బోరుబావులు పనిచేయడం లేదు. చేతిపంపులు మరమ్మత్తులకు నోచుకోలేదు. గ్రామ పంచాయతీల్లో చిల్లిగవ్వ లేని పరిస్థితి. ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి తాగునీటి ఎద్దడి సమస్యను తీర్చాలి.ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఉన్న కొద్దిమంది గ్రామాలను వదిలిపోవాల్సిందే.వలసల ప్రభావం పట్టణాలపైఎక్కువగా చూపుతుంది.పట్టణాలు, నగరాల్లో కూడా తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కనుక ఈ సమస్యను వేసవి రాకముందే పరిష్కరించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఓటర్లపై ప్రలోభాలను నిరోధించలేమా?

**సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమైన ఓటర్ల ప్రలోభాలకు సంబంధించిన వార్తలు, వీడియోలు న్యాయవ్యవస్థ సుమోటోగా స్పందించి తగు ఆదేశాలివ్వడానికి సరిపోవా?వందలకోట్లపై చిలుకు ఖర్చుచేసి ఎవరికివారు ఎంతో వ్యూహాత్మకంగా సదరు మొత్తాన్ని రూ.30 లక్షల లోపుకి కుదించి ఎన్నికల యంత్రాంగానికి సమర్పించిన వైనం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిన సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్య వ్యవస్థ విజయానికి, సామాజిక న్యాయానికి అవరోధంగా మారుతున్న రాజకీయ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించాల్సిందే.**



నీలం సంపత్

ప్రపంచంలో అతిగొప్ప పాలనావ్యవస్థగా పేరుగాంచిన మనదేశ ప్రజాస్వామ్య ఫలాలు ప్రజలకు అందుబాటులోకి రావాలంటే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తొలి విధియైనటువంటి ఓటర్ల జాబితాల తయారీ నుండి చివరిదైన పోలైన ఓట్ల లెక్కింపు వరకు తన విధులను ఎన్నికల కమిషన్ ఏ రాజకీయ ఒత్తిళ్లకు లోనుగాకుండా పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన రాజ్యాంగసంస్థగా, త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. కానీ ఆచరణలో ఎలక్ట్రోరల్ ఫొటో ఐడెంటిటీతో కూడిన ఓటర్లజాబితాల తయారీ అమలులోకి వచ్చిన తర్వాత సైతం ఆయా రాష్ట్రాలలో వివిధ అసెంబ్లీ సెగ్మెంట్ల ఎన్నికల సమయంలో వేలాది మంది ఓటర్లు తమ పేర్లు ఓటర్ల జాబితాలో కనపడడం లేదని ఆవేదన వెళ్లగక్కుతున్న వైనమే ఓటర్ల జాబితాల తయారీలోని లోపాలకు నిదర్శనంగా భావించకతప్పదు. ఆతర్వాత ఎన్నికల నిర్వహణలో ప్రతి దశలో ఎన్నికల నియమాలలో లొసుగులను ఆధారంగా చేసుకొని అనేక అవకతవకలకు ఆస్కారమిస్తూ చివరకు ఓట్ల లెక్కింపులో కూడా పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తూ గెలుపు ఓటములను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణతో ఎన్నికల అధికారులపై వ్యాజ్యాలతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నవైనంగమనార్హం. సాధారణంగా ఉపఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఆ నియోజకవర్గం ఏజిల్లా పరిధిలో ఉంటుందో ఆ జిల్లాలోని సివిల్, రెవెన్యూ, పోలీసు యంత్రాంగాన్ని ఎన్నికల నియమాల ప్రకారమే ఈ బదలీ చేస్తున్నామని ప్రవచిస్తూ అధికారంలో ఉన్నవారు తమకు అనుకూలమైన అధికారులతో భర్తీ చేసుకుంటున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తుండడం గమనార్హం. ఈ క్రమంలో వారె ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత వివిధ ఎన్నికల అధికారుల హోదాలో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా తమతమ ఎన్నికల విధులను నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ అధికారుల బృందం నుండే ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూట్‌ఆఫీసర్లు, జోనల్ ఆఫీసర్లు, మాడల్ కోడ్ మానిటరింగ్ ఆఫీసర్లు, స్ట్రాటజిక్ సర్వేయలెన్స్ అధికారులు, ప్రిసైడింగ్ ఆఫీసర్లూ, పోలింగ్ సిబ్బందితో పాటు పోలీసులూ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో కెమెరా కళ్లను జతచేసి మొబైల్‌టీమ్‌ల ఏర్పాట్లు ఎన్నికల నియమావళినను సరించి అనివార్యంగా జరుగుతాయి. వీటికి అదనంగా ఎన్నికల ఖర్చులను అంచనా వేయడానికి ఏర్పాటు చేసి షాడో టీమ్‌లూ, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతోపాటు ఎక్కడికక్కడ చెక్‌పోస్టుల ఏర్పాటుతో పాటు ప్రజాస్వామ్యానికి నాలుగో మూలస్తంభమైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు తమ మీడియా సంస్థల తరపున ప్రత్యేక నిఘా కమిటీలు వేసి రేయింబవళ్లూ తమ కెమెరాల డేగ కళ్లతో ఉప ఎన్నికల నిర్వహణ ప్రక్రియను పరిశీలిస్తుంటాయి. ఫ్రీ అండ్ ఫేర్ పోల్ కోసం ఎన్నికల కమిషన్ తీసుకునే ఇన్ని పకడ్బందీ చర్యల తర్వాత కూడా ఎన్నికల నిర్వహణలో అనేక అవకతవకలు తలెత్తుతున్నాయని, డబ్బు రూపంలో ప్రలోభాలు వరదలా ముంచెత్తుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతుండడం పట్ల స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన ఎన్నికల కమిషన్ తన పనితీరుని పునఃపరిశీలించుకోవాల్సిందేననే మేధావుల అభిప్రాయం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. సాధారణ ఎన్నికల నిర్వహణలో అక్కడక్కడ కొద్దోగొప్పో ఎన్నికల అవకతవకలు జరిగితే సర్దుకుపోవచ్చేమోకానీ కేవలం రాష్ట్రంలో జరిగే ఒకేఒక ఉప ఎన్నికను ఎన్నికల కమిషన్ ఎలాంటి ఎన్నికల ప్రలోభాలకు, అవకతవకలకు తావులేకుండా నిర్వహించలేకపోవడం దాని చిత్తశుద్ధినిప్రశ్నార్థకంగా మార్చేదేనని బుద్ధిజీవులనుకుంటున్నారు. నిజానికి మెజార్టీ ఉప ఎన్నికలు పార్టీల రాజకీయ ప్రయోజనాల పరిరక్షణకోసం అనివార్యంగా ప్రజలపై బలవంతంగా రుద్దబడుతున్నవే. సదరు ఉప ఎన్నికల్లో గెలుపుకోసం వందలకోట్ల రూపాయల విలువైన ప్రలోభాల వరదలో ఓటర్లను ముంచెత్తుతున్న వైనాన్ని పత్రికలూ,



ప్రసార మాధ్యమాలు చివరకు సోషల్ మీడియా కోడై కూయడం ద్వారా తేటతెల్లమవుతూనే ఉంది. ఎన్నికల ప్రచార సమయంలో పార్టీల జెండాలు, కండువాలతోసహా కొన్ని రాజకీయపార్టీల సొమ్మును పెద్దమొత్తంలో నిఘాసంస్థలు సీజ్ చేసినా, సాక్షాత్తూ ఓటర్లే ఏయే రాజకీయపార్టీల దగ్గర ఎంత నగదు తీసుకొని ఓట్లు వేశామో వివిధ ఎలక్ట్రానిక్ మీడియా ఛానెళ్ల ద్వారా బహిరంగ పరచడమే కాదు మాప్రాంతానికి ఇంకా డబ్బులు రాలేదని, డబ్బులిచ్చాకే తమ ఓట్లు వేస్తామని ధర్నాలకు దిగడాన్ని ప్రలోభాల రూపంలో డబ్బుల పంపిణీ ఎంతపెద్ద మొత్తంలో జరిగిందో సులభంగానే ఊహించవచ్చు. ఈ వార్తలకు బలంచేకూర్చే విధంగా ప్రధాన రాజకీయ పార్టీలు మీరు వందల కోట్లు ఖర్చు చేస్తున్నారంటే మీరే వందలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపణలూ, ప్రత్యారోపణలతో మీడియా ముందు అక్కసు వెళ్లబోసుకున్నప్పటికీ నిజాయితీగా తమ ఆరోపణలను సాక్ష్యాధారాలతో ఎన్నికల కమిషన్ దృష్టిలోకి తీసుకోకపోవడానికి కారణం వారూ,వీరూ ఒకే తాను ముక్కలుగా కోట్ల రూపాయల ఖర్చుతో ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నం చేస్తుండడమేననే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. ఫలితంగా హుజురాబాద్, మునుగోడు ఉపఎన్నికలు ఖర్చులపరంగా దేశంలోనే అత్యంత ఖరీదైన ఉప ఎన్నికలుగా అపఖ్యాతిని మూటగట్టుకోవడం దురదృష్టకరంగా అభివర్ణించకతప్పదు. ఉప ఎన్నిక సమయంలో మంత్రులూ, శాసన సభ్యులూ నెలరోజుల పాటు అక్కడే తిష్టవేసి పసందైన విందులతో ఓటర్లను అలరించినా, వందలాది వాహనాలతో ఊరేగింపులు జరిపినా, వేల మందితో బహిరంగ సభలు నిర్వహించినా, రెండు నెలల పాటు మూడు వందల కోట్ల రూపాయల విలువైన మద్యాన్ని సదరు నియోజకవర్గాల్లో విక్రయించారని సర్కార్ లెక్కలే తేల్చి చెప్పినా, మటన్, చికెన్, భోజనాల రూపంలో కోట్ల రూపాయలు ధారబోసిన దృశ్యాలు టీవీల్లో, సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడమే కాకుండా పౌల్ట్రీ ఇండస్ట్రీ రెండు నెలల కాలంలో కోట్ల రూపాయలు చికెన్‌అమ్మకాల లెక్కలు విప్పిచెప్పినా, మటన్ మార్కెట్‌లో డిమాండ్ ఆల్‌టైమ్ రికార్డులను చెరపేసిన వైనంతోపాటు ఓవరాల్‌గా ఉప ఎన్నిక సమయంలో ఆ నియోజకవర్గం ప్రజల జీవన ప్రమాణాల స్థాయి పెరుగుదలతో కూడిన ఈ పెనుమార్పు విస్తుగొలుపేదేనని అంగీకరించక తప్పదు. మరీ ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే ఇన్ని కోట్ల రూపాయలను స్వచ్ఛందంగా నియోజకవర్గ ప్రజలే ఖర్చుపెట్టారా? కానప్పుడు ఆ అజ్ఞాత దాతలెవరో తేల్చాల్సిన బాధ్యతెవరిది? సదరు ఉపఎన్నికల వ్యయం బ్రిటన్ లాంటి ఓ దేశ సాధారణ ఎన్నికల నిర్వహణ ఖర్చు కన్న ఎక్కువ కావడం బాధాకరమే. ఎన్నికల సంస్కరణల నిపుణుల అభిప్రాయం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఈనేపథ్యంలో ప్రధానరాజకీయ పార్టీలు అధికార బలంతో కోట్ల రూపాయల ఎన్నికల నిధులను వసూలు చేస్తున్నాయి. సదరు దాతల వివరాలు రహస్యంగా ఉంచడం అభ్యంతరకరమే. ఆ రాజకీయ పార్టీలే తాయిలాల పేరుతో కోట్ల రూపాయలను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేసి ఓటర్లను ప్రలోభాల వరదలో ముంచెత్తి రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్న వైనం ఫ్రీ అండ్ ఫేర్ పోల్ నేతి బీరకాయలో నెయ్యిచందంగా మారుతోంది. ఇకపోతే ఏతావాతా సదరు లెక్కలకు సహకరిస్తూ అవి సక్రమమైనవేనని ధృవీకరించి ఎన్నికల రికార్డుల్లో నిక్షిప్తంచేసిన ఎన్నికల అధికారుల తీరు బుద్ధిజీవులనే కాదు చైతన్యవంతులైన సామాన్య ప్రజలను సైతం ఆశ్చర్యచకితులను చేస్తోంది. ఒకవేళ అదే నిజమైతే ఉప ఎన్నికలలో భాగంగా చేసిన వందలకోట్ల ఖర్చులు ఎవరు చేసినట్లు? సదరు ఎన్నికల ఖర్చులను నిజాయితీగా రికార్డుచేయాల్సిన ఎన్నికల అధికారయంత్రాంగం నిమ్మకు నీరెత్తడానికి కారణమెవరు? తెలంగాణ బుద్ధిజీవులు, చైతన్యవంతులైన ప్రజలను ఉద్దేశించి ప్రశ్నించే మీ గొంతుకలకేమైంది? ప్రశ్నించండనే రాజకీయపార్టీల నేతలు ఈ ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదా? సాక్ష్యాలు, ఆధారాలు లేకుండా చర్యలుతీసుకోవడం అసాధ్యమని చెప్పే న్యాయస్థానాలకు సాక్ష్యాలు సమర్పించాల్సిన బాధ్యతెవరిది? సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమైన ఓటర్ల ప్రలోభాలకు సంబంధించిన వార్తలు, వీడియోలు న్యాయవ్యవస్థ సుమోటోగా స్పందించి తగు ఆదేశాలివ్వడానికి సరిపోవా?వందలకోట్లపై చిలుకు ఖర్చుచేసి ఎవరికివారు ఎంతో వ్యూహాత్మకంగా సదరు మొత్తాన్ని రూ.30 లక్షల లోపుకి కుదించి ఎన్నికల యంత్రాంగానికి సమర్పించిన వైనం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిన సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్య వ్యవస్థ విజయానికి, సామాజిక న్యాయానికి అవరోధంగా మారుతున్న రాజకీయ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. ●

# నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్లతో హైటెక్ మోసం!

సి.హెచ్.ప్రతాప్

ప్రపంచంలో ఎక్కడ చూసినా మినరల్ వాటర్ హవా నడుస్తోంది. మినరల్ వాటర్, ప్యాకేజ్డ్ వాటర్, ఆల్కలైన్ వాటర్ అంటూ వివిధ కంపెనీలు ఆకర్షణీయమైన ప్యాకేజీలలో నీరు అమ్ముతూ అధిక లాభాలు గడిస్తున్నారు. ఇక అనేక కంపెనీలు వాడవాడలా నీటిశుద్ధిప్లాంట్లు ఏర్పాటు చేసి ఇరవై లీటర్లక్యాన్ నలభై నుంచి అరవై రూపాయలకు అమ్ముతున్నారు.ఆల్కలైన్ వాటర్ అయితే క్యానుధర నూరు నుండి నూట ఇరవై రూపాయలు పలుకుతోంది.మినరల్ వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేయాలంటే బ్యూరోఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారి అనుమతి తప్పనిసరి. అలాగే క్యాన్‌పై వారి బ్రాండ్ పేరుతోపాటు బిఐఎస్ వారి సర్టిఫికెట్ వివరాలను తప్పనిసరిగా ముద్రించాల్సి ఉంటుంది. బిఐఎస్ వారి నాణ్యతా ప్రమాణాలు కఠినతరంగా ఉంటాయి.పైగా ప్రతీ ఆరునెలలకు ఒకసారి బిఎస్ఐ వారి ఆమోదం పొందినా పరీక్షాశాలలో నీటినాణ్యత పరీక్షలు చేయించి ఆ వివరాలు బిఐఎస్‌కు సమర్పించాల్సి ఉంటుంది.ప్లాంట్‌లో మైక్రో బయాలజీ, కెమిస్ట్రి నిపుణులు పరీక్షలు చేసిన తర్వాత ప్రజలకు నీటినిసరఫరా చేయాలి.పిహెచ్‌స్థాయి పదికంటేతగ్గకుండా చూడాలి. ప్రతిరోజూ నీటిని సరఫరా చేసిన డబ్బాలను పొటాషియం ఫార్మాంగనేట్‌తో శుభ్రంచేయాలి. నీటిలో లవణ ఖనిజాలు వంటి మినరల్స్‌ఎంత ఉన్నాయో పరీక్షించిన తరువాత నీటిని విక్రయించాలి. వాటర్ ప్లాంట్‌లలో ప్రతి పదివేల లీటర్ల నీటిని ఒకసారి ఫిల్టర్లు మర్చాలని ప్రభుత్వ నిబంధనల ఉంది. కాని సింహభాగం మినరల్ వాటర్‌ప్లాంట్లు ఈ ప్రమాణాలను,నియమ నిబంధనలు గాలికొదిలేసి, ఎలాంటి అనుమతులు లేకుండా మినరల్ వాటర్‌ప్లాంట్లను నడుపుతున్నాయి. వీరు సరఫరా చేసే నీటి నాణ్యత అధమంగా ఉండి తాగడానికి కూడా పనికిరాదు. శరీరానికి మంచిచేసే ఖనిజాలను నీటిశుద్ధి ప్రక్రియద్వారా తీసివేయబడటం వలన ఈ నీటిని సేవించేవారికి పలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. కాల్షియం, మెగ్నీషియం లోపం వలన ఎముకలు గుల్లబారిపోవడం,జాయింట్ నొప్పులు వంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఒకప్పుడు చేదబావి నీటిని తాగి వందేళ్లు నిండైన ఆరోగ్యంతో బతికిన ప్రజలు ఈనకిలీ మినరల్ నీటిని సేవించాక ముప్పైఏళ్లకే వివిధ రోగాల పాలవుతున్నారు. క్యాన్‌లను శుభ్రం చేయకుండానే నాణ్యత లేకుండా తయారు చేసిన నీటిని ప్రజలకు చేరవేస్తున్నారు. నిబంధనలు పాటించని ప్లాంట్లపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. పలువాటర్ ప్లాంట్ల నిర్వాహకులు నీటిని నామమాత్రంగా శుద్ధిచేసి ప్రజలకు సరఫరా చేస్తున్నారు.ప్రజలు కూడా మినరల్ వాటర్‌కు అలవాటుపడడంతో మోసం చేయడం వ్యాపారుల వంతు అయింది.ఐఎస్ఐ ముద్ర ఉన్న కంపెనీ బాటిల్స్ లీటర్ రూ.20అమ్ముతుంటే ఎలాంటి నాణ్యత లేని ప్రమాణాలు పాటించని కంపెనీల వాటర్ బాటిల్స్‌ను రూ.20కు విక్రయిస్తున్నారు.ఇంత జరుగుతున్నా ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఆరోగ్యశాఖ అధికారులు చర్యలుతీసుకోవడం లేదు. నీటిని ఎలాంటి ప్రోసెసింగ్ చేయకుండానే నేరుగా తయారైన వాటర్ బాటిల్స్‌పై అధికమొత్తంలో మార్జిన్ ఇస్తున్నారు. దీంతో దుకాణాదారులు కూడా నాసిరకం నీటి ఉత్పత్తులపైనే ఆసక్తి చూపుతున్నారు.ఫిర్యాదులు వచ్చినప్పుడుఅధికారులు తూతూ మంత్రంగా విచారణచేసి చేతులు దులుపుకుంటున్నారు. తర్వాత యధావిధిగా వ్యవహారం కొనసాగుతోంది.ప్రమాణాలు పాటించకుండా తయారైన నీటిని తాగితే కిడ్నీల్లో రాళ్లుఏర్పడుతాయని వైద్యులంటున్నారు. జీర్ణవ్యవస్థ దెబ్బతిని ఆహారనాళంపై పొక్కులు ఏర్పడుతాయంటున్నారు.తక్కువ పిహెచ్ ఉన్ననీటినితాగితే రక్తపోటుపై ప్రభావం చూపుతుందని, ఫ్లోరైడ్ అవశేషాలు ఉన్నట్లయితే జుట్టు,నాడీమండలం, కంటిచూపుపై ప్రభావంచూపే అవకాశముంటుందని డాక్టర్లు చెబుతున్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా ఈ మినరల్ వాటర్ ప్లాంట్ల పనితీరుపై నిఘా, నియంత్రణా వ్యవస్థను ఏర్పాటు చేసి నిబంధనలు నాణ్యత ప్రమాణాలను గాలికొదిలేసిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ●

# విపక్షాలకి అందివచ్చిన అదానీ అస్త్రం

శ్రీరామ్

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో మార్కెట్ ఆర్థికవ్యవస్థలలో అమలుచేస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలతో కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ బిజినెస్ టైకూన్‌లు రాత్రికిరాత్రే బిలియనీర్ల జాబితాలో చేరిపోయి వేలకోట్ల రూపాయల సంపదను పోగేసుకుంటున్నారు. భారతదేశంలో కూడా సరళీకరణ ఆర్థికసంస్కరణలు ప్రారంభమైన తర్వాత ఎంఆర్‌టిపి ఫెరా లాంటి నియంత్రణ చట్టాలు రద్దుచేసిన తర్వాత భారతదేశం అమెరికా,చైనాల తర్వాత ప్రపంచంలో మూడవ అతిపెద్ద కుబేరులు ఉన్నదేశంగా ఎదిగింది అనేది గణాంకాలు చెప్తున్నాయి.2020లో భారతదేశంలో102మంది కుబేరులు ఉంటే 2022 నాటికి వారిసంఖ్య 166 పెరగడమే కాదు టాప్ 100మంది కుబేరుల సంపద 54.12 లక్షల కోట్లకి పెరిగింది. ఇది భారతదేశ బడ్జెట్ కంటే ఎక్కువఅని ఆక్స్‌ఫామ్ నివేదిక ఇటీవల వెల్లడించింది. 2022 మధ్యకాలంలో భారతదేశంలోని కుబేరుల ఒకరోజు సంపద 3608 కోట్లుగా ఉంది. అంటే వారి సంపద ఏస్థాయిలో వృద్ధి చెందిందో అర్థం అవుతుంది. ప్రపంచంతోపాటు భారతదేశం కూడా కొవిడ్ కష్టకాలంలో సామాన్య ప్రజలు ఉపాధి ఉద్యోగాలు ఆదాయాలు కోల్పోతే గౌతమ్ అదానీ మాత్రం ఈ మూడు సంవత్సరాల కాలంలో తన సంపదని 25 బిలియన్ డాలర్ల నుండి 125 బిలియన్ డాలర్లకి పెంచుకోవడమే కాదు ప్రతిరోజూ ఈ గుజరాతీ కార్పొరేట్ దిగ్గజం సంపద 1612 కోట్ల రూపాయలకు చేరటానికి ప్రపంచంలోనే మూడో కుబేరుడుగా ఎదగటానికి మోడీ ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలు రాయితీలు ప్రభుత్వ ద్రవ్యసంస్థలు ఇచ్చిన రుణాలే అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రెండు కలిసి లక్ష కోట్ల రూపాయలకుపైగా అదానీగ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కి అప్పులుగా ఇచ్చాయని చెబుతున్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు ఎనర్జీ ప్రాజెక్టులు, బొగ్గు గనులు, విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు అదానీకి కట్టబెట్టడం వలన ప్రపంచ కుబేరుల జాబితాలో చేరిపోయాడు. టాటా, బిర్లా, అంబానీ, కిర్లోస్కర్, జిందాల్ హిందూజాల కుటుంబానికి బిలియనీర్ల జాబితాలో చేరటానికి దశాబ్దాల కాలంపడితే అనతికాలంలోనే గౌతమ్ అదానీ బిలియనీర్ల జాబితాలో చేరటమే కాదు ప్రపంచంలో మూడో అతిపెద్ద కుబేరుడుగా ఎదిగిన క్రమాన్ని అమెరికాకి చెందిన పెట్టుబడుల పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ రెండు సంవత్సరాల తన అధ్యయనం తర్వాత 88 ప్రశ్నలతో తన నివేదికను బయటపెట్టింది. గౌతమ్ అదానీ కంపెనీలో కీలక భాగస్వామి అయిన తన సోదరుడు వినోద్ అదానీ సహకారంతో 38 డొల్ల కంపెనీలు ఏర్పాటుచేసి అకౌంటింగ్‌లో మోసాలకు




పాల్పడడం ద్వారా వేల కోట్ల రూపాయలు ఆర్జించాడని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆరోపిస్తుంది. మారిషస్ సైప్రస్ లాంటి దేశాలలో డొల్లకంపెనీలు ఏర్పాటు చేసి మోసాలకు పాల్పడినవారు అనే ఆరోపణలను అదానీ గ్రూప్ ఎదుర్కొంటుంది. 1992లో హర్షద్ మెహతా హవాలా కుంభకోణం 2001లో కేతన్ ఫరేక్ మోసాలు లాగే అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలు మోసాలకు పాల్పడుతున్నాయని హిండెన్‌బర్గ్ సంస్థ ఆరోపణల నేపథ్యంలో లక్షల కోట్ల రూపాయల అదానీ సంపద ఆవిరవటమే కాదు ఆ ప్రభావం భారతీయ స్టాక్ మార్కెట్లపై కూడా పడింది. హిండెన్‌బర్గ్ అదానీ గ్రూప్ సంస్థలకి సంధించిన 88ప్రశ్నలకు 413 పేజీలతో సమాధానం ఇస్తూ అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ భారతదేశంపై చేసినదాడిగా అభివర్ణించింది. కానీ జాతీయవాదం ముసుగులో తమ తప్పిదాలను మోసాలను కప్పిపుచ్చుకోలేరని ఘాటైన స్పందన హిండెన్‌బర్గ్ ఇవ్వటం విశేషం. యూపిఏ పరిపాలనా కాలంలో 2జి స్పెక్ట్రమ్ బొగ్గు కుంభకోణాలతో అప్పటి ప్రభుత్వం తన ప్రతిష్టను కోల్పోయి అధికారానికి దూరమైంది. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్షాలు రఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో కుంభకోణం జరిగింది అనే ఆరోపణలతో పాటు మరికొన్ని ఆరోపణలు చేసినా అదానీ లాంటి కార్పొరేట్ సంస్థలు వేలాది కోట్లరూపాయలు ఆర్జిస్తున్నా అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు, కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్నా దేశంలో మోడీప్రభ మసకబారలేదు. తాము అవినీతి రహిత పాలన అందిస్తున్నామని మోడీ గర్వంగా అనేక సందర్భాలలో ప్రకటించారు. కానీ శీతాకాల బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో అదానీ గ్రూప్ కంపెనీలు అక్రమాలకు పాల్పడటానికి మోడీ సహాయసహకారాలు అందించారనే ఆరోపణలను పార్లమెంటు సాక్షిగా ఎదుర్కోవల్సి ఉంటుంది. ప్రతిపక్షాలు అదానీ అస్త్రాన్ని ఉపయోగించి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతూ నిజాలని నిగ్గుతేల్చడానికి జెపిసి( జాయింట్ పార్లమెంటరీ కమిటీ)ని వేయాలని డిమాండ్ చేస్తున్నాయి. తొమ్మిది రాష్ట్రాలకు ఎన్నికలు 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఆరోపణలు ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేసి ఇరుకునపెట్టే అవకాశం ఉంది కాబట్టి అదానీ వ్యవహారం దేశ ఆర్థికవ్యవస్థను దెబ్బతీయంగా చర్యలు తీసుకోవడంతోపాటు ఈవ్యవహారం ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీయకుండా మోడీప్రభుత్వం చర్యలుచేపట్టాలి. ప్రతిక్షాలు అడుగుతున్నాయని కాదు ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా అదానీ వ్యవహారంపై పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలి. అదేవిధంగా కార్పొరేట్ శక్తుల సంపదను లాభాలను కూడా ప్రజాప్రభుత్వాలు నియంత్రించాలి.చైనా జాతీయతను సవాల్ చేసేస్థాయికి ఎదిగిన యాంట్ అధినేత జాక్‌మాని చైనా తన నియంత్రణలోకి తీసుకుంది. భారత ప్రభుత్వం కూడా విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడే వారు చెబుతున్న జాతీయ వాదాన్ని వారి దేశభక్తిని ప్రజలు విశ్వసిస్తారు. ●

# ఇంధన రంగంలో భారత్ అవకాశాలు పుష్కలం

## బెంగళూర్‌లో 'ఇండియా ఎనర్జీ వీక్ 2023'ను ప్రారంభించిన ప్రధాని మోడీ

**బెంగళూర్, ఫిబ్రవరి 6:** ప్రధాని నరేంద్రమోడీ సోమవారం బెంగళూర్‌లో ' ఇండియా ఎనర్జీ వీక్ 2023'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. బెంగళూర్ నగరం సాం కేతికతకు, టాలెంట్‌కు, నవకల్పనలకు నిలయ మని అన్నారు. జి 20 అధ్యక్ష బాధ్యతలు స్వీక రించిన తర్వాత ఎనర్జీపై మొదటి భారీ కార్యక్రమం ఇదేనన్నారు. ఇం డియా ఎనర్జీ వీక్‌కు ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నానని ప్రధాని అన్నారు. ఎనర్జీ సెక్టార్‌లో భార త్‌కు అపారమైన అవకాశాలున్నా యన్నారు. బయటి పరిస్థితులు ఎలా ఉన్నా..అంతర్గతంగా భారత్ అన్ని సవాళ్లనూ అధిగమించిందని ప్రధాని అన్నారు. నిర్ణయాత్మక ప్రభుత్వం వల్లనే సుస్థిరమైన సంస్కరణలతో స్థిరంగా ముందుకు వెళ్తున్నామని ప్రధాని అన్నారు. సామాజిక,ఆర్థిక సాధికారతను కిందిస్థాయి వరకూ తీసుకువెళ్తున్నామన్నారు.

**పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ దిశగా ముందుకు..** పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను కలిపి వాడే లక్ష్యం దిశగా భారత్ ముందుకు వెళ్తోందని ప్రధాని అన్నారు. హరిత హైడ్రోజన్, సౌరశక్తి, రోడ్డు సెక్టార్ల కోసం 2023..24 బడ్జెట్‌లో రూ.10 లక్షల కోట్లు కేటాయించినట్లు ప్రధాని తెలిపారు. 21వ శతాబ్దం లో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ దేశానికి నూతన మార్గాన్ని చూపుతుందని ప్రధాని అన్నారు. బెంగళూర్‌లో ఇండియా ఎనర్జీ వీక్‌ను ఈ నెల 6 నుంచి 8 వరకు నిర్వహిస్తారు. ఈ కార్యక్ర మంలో కేంద్ర పెట్రోలియం, సహజవాయు వుశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ, కర్నాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, సిఎం బసవరాజ్ బొమ్మై పాల్గొన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న కర్నాటకలో ప్రధాని మోడీ నెల రోజుల్లోగానే మూడోసారి పర్యటించారు. జనవరి 12న హుబ్బలిలో జాతీయ యువజన ఉత్స వాన్ని ప్రారంభించిన ప్రధాని, జనవరి 19న యాదగిరి, కాలబురగి జిల్లాల్లో పర్యటించారు.

# మూడోరోజూ పార్లమెంట్ వాయిదా

## అదానీ అంశంపై చర్చకు పట్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** హిండెన్‌బర్గ్ సంస్థ నివేదిక, అదానీ కంపెనీల షేర్ల భారీ పతనం అంశాలపై చర్చ జరపాల్సిందేనని విపక్షాలు పట్టుబట్టడంతో వరుసగా మూడోరోజు పార్లమెంట్ స్తంభించింది. ప్రతిపక్షాల ఆందోళనలతో ఎలాంటి చర్చ జరగ కుండానే మరో రోజుకు వాయిదా పడింది. సోమ వారం ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభం కాగానే ఈ అంశాలపై చర్చించాలం టూ ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. అందు కోసం వాయిదా తీర్మానాలు ఇవ్వగా, ఉభయ సభల సభాధ్యక్షులు తిరస్కరిం చారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరిపేం దుకు విపక్షాలు సహరించాలని సభాపతులు సూచించారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళ నలకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినా దాలు చేశారు. విపక్షాల ఆందోళనలతో ఎటువంటి చర్చ లేకుండానే లోక్‌సభ, రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత ఉభయ సభలు తిరిగి ప్రారం భమైనప్పటికీ, పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదు. వాయిదా తీర్మానాలపై చర్చ జరపాల్సిందేనని విపక్షాలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. దీంతో వరుసగా మూడోరోజూ పార్లమెంట్‌లో ఎలాంటి కార్యకలాపాలు సాగలేదు. ఆందోళనల నేపథ్యంలో ఉభయ సభలను మంగళ వారానికి వాయిదా వేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను అదానీ వ్యవహారం కుదిపేస్తోంది. ఫిబ్రవరి 1వ తేదీన ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత, 2వ తేదీ నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జర పాల్సి ఉంది. అయితే అదానీ షేర్లపతనం అం శంపై చర్చ చేపట్టాల్సిం దేనని విపక్షాలు డిమాండ్ చేయడంతో గత మూడు రోజులుగా ఉభయ సభలు దద్దరిల్లుతున్నాయి. అదానీ సంస్థ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతా ల్లో మోసాలు చేస్తోందంటూ గత వారం అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్ బర్గ్ రీసెర్చ్ ఇచ్చిన నివేదిక మార్కెట్ వర్గాల్లో తీవ్ర దుమారానికి దారితీసిన విషయం విదితమే. ఈఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. అయితే ఈ మొత్తం వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# మోడీ బడ్జెట్..పేదలపై నిశ్శబ్దదాడి

## కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ఇటీవల కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్..పేదలపై మోడీ ప్రభుత్వం చేసిన నిశ్శబ్ద దాడి అని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ విమర్శించారు. యుపిఎ హయాంలో అందరికీ చేరువయ్యేలా తెచ్చిన హక్కుల చట్టాలను మోడీ ప్రభుత్వం నాశనం చేసిందని ఆమె మండిపడ్డారు. మరోవైపు తమ ప్రియమైన వ్యాపారవేత్తలపై ఆర్థిక కుంభకోణం ఆరోపణలు వస్తున్నప్పటికీ..విశ్వగురు, అమృత్‌కాల్ అంటూ ప్రధాని మోడీ, ఆయన మంత్రులు నినాదాలు చేస్తూ పొంగి పోతున్నారని ఆమె విమర్శించారు. పేదలు, మధ్యతరగతి ప్రజల డబ్బుతో కొందరు మిత్రుల ప్రయోజనం కోసం రూపొందిస్తున్న విధానాలు క్రమంగా దెబ్బతీస్తున్నాయన్నారు. నోట్ల రద్దు నుంచి మొదలు, అత్యంత చెత్తగా రూపొందించిన జీఎస్‌టీ వల్ల చిన్న వ్యాపారులకు నష్టం జరిగిందన్నారు. మూడు వ్యవసాయ చట్టాలు విఫలం కావడంతోపాటు వ్యవసాయ రంగం అభివృద్ధికి గురైందన్నారు. ప్రైవేటీకరణ పేరుతో జాతీయ సంపదను కొందరు ప్రైవేట్ వ్యక్తులకు చౌకగా కట్టబెడు తున్నారు. దాంతో, నిరుద్యోగం పెరగడంతోపాటు ఎస్సీ, ఎస్టీల పరిస్థితి మరింత దిగజారుతోంది అంటూ సోనియా విమర్శించారు. కోట్లాది పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎల్ఐసీ, ఎస్బీఐలలో పొదుపు చేసుకున్న నగదును సన్నిహితుల కంపెనీల్లో పెట్టుబడిగా పెట్టారు. ప్రధానికి సన్నిహిత ఆయన ప్రియ మిత్రుల ఆర్థిక కుంభకోణాలు బయట పడుతున్నప్పటికీ..ప్రధాని, ఆయన మంత్రులు మాత్రం విశ్వగురు, అమృత్‌కాల్ అంటూ నినాదాలు చేస్తున్నారని అని సోనియా ఎద్దేవా చేశారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, సంపాదన తగ్గిపోవడంలాంటి సమస్యలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు. 2004..2014 మధ్య కాలంలో యుపిఎ ప్రభుత్వం రూపొందించిన చట్టాలను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలపై పడిన పిడుగు అని ఆమె అభివర్ణించారు.

# ఐఎన్ఎస్ విక్రాంత్‌పై మొదటిసారి ఓ యుద్ధ విమానం ల్యాండింగ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** భారత మొదటి స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ కీలక మైలురాయి చేరుకుంది. నౌకాదళానికి చెందిన స్వదేశీ తేలికపాటి యుద్ధ విమానం(ఎల్‌సీఏ) ఒకటి ఐఎన్ఎస్‌పై తొలిసారి ల్యాండ్ అయింది. ఓ ఫిక్స్‌డ్ వింగ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఈ నౌకపై ల్యాండ్ కావడం ఇదే మొదటిసారి అన్నది గమనార్హం. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై తేలికపాటి యుద్ధ విమానాన్ని నావికాదళ పైలట్లు విజయవంతంగా ల్యాండ్ చేశారు. దీంతో, ఆత్మనిర్భర్ భారత్ దిశగా నౌకాదళం మరో చారిత్రక మైలురాయి దాటింది అని భారత నౌకాదళం ఓ ప్రకటనలో తెలిపింది. స్వదేశీ విమాన వాహక నౌకలు, యుద్ధ విమానాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ విషయంలో భారత్ సామర్థ్యాన్ని ఇది ప్రదర్శిస్తుందని ఆ ప్రకటన పేర్కొంది. రూ.20 వేల కోట్ల వ్యయంతో నిర్మించిన ఐఎన్ఎస్ విక్రాంత్‌ను గతేడాది సెప్టెంబర్‌లో నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు. 262 మీటర్ల పొడవు, 62 మీటర్ల వెడల్పుతో 45,000 టన్నుల బరువున్న ఐఎన్ఎస్ విక్రాంత్..భారత్‌లో నిర్మించిన అతిపెద్ద యుద్ధ నౌక. మిగ్..29కె ఫైటర్ జెట్లు, హెలికాప్టర్లతోసహా 30 యుద్ధ విమానాలను ఇది మోసుకెళ్లగలదు. ప్రస్తుతం ఈ యుద్ధ నౌకపై ఏవియేషన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు.

# ఢిల్లీ మేయర్ ఎన్నిక మూడోసారి వాయిదా

## ఇంత ఆలస్యం ఢిల్లీ చరిత్రలో మొదటిసారి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ఢిల్లీ మేయర్ ఎన్నికకు సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీకి భంగపాటు తప్పడం లేదు. ఎన్నికల్లో గెలిచినా మేయర్ పదవి ఊరిస్తూనే వస్తోంది. తాజాగా మేయర్ ఎన్నిక జరగకుండానే ఎంసిడి హౌస్‌ను సోమవారం వాయిదా వేస్తున్నట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ ప్రకటించారు. దీంతో ముచ్చటగా మూడోసారి ఎన్నిక వాయిదా పడినట్లయింది. ఢిల్లీ చరిత్రలోనే మేయర్ ఎన్నిక ఆలస్యం కావడం ఇదే తొలిసారి. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (డీఎంసీ) యాక్ట్ 1957 ప్రకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఫలితాలు వెలువడిన నెలలోపే అదీ తొలి సెషన్‌లోనే జరిగిపోవాలి. అది జరుగుతూ వస్తోంది కూడా. కానీ ఈ సారి ఆ ఆనవాయితీకి బ్రేక్ పడినట్లయింది. ఫలితాలు వెలువడి రెండు నెలలు గడుస్తున్నా ఇంకా మేయర్ ఎన్నికపై సస్పెన్స్ కొనసాగుతోంది. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా నామినేట్ చేసిన పది మంది కౌన్సిలర్లను మేయర్ ఓటింగ్‌కు ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్య శర్మ అనుమతించారు. దీంతో సోమవారం హౌస్ ప్రారంభమైన కాసేపటికే సభలో గందరగోళం నెలకొంది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ ప్రకారం, నామినేటెడ్ సభ్యులుగాని, పెద్దల కోటాలో ఎన్నికైన సభ్యులు గాని మేయర్ ఎన్నికలో ఓటు వేసేందుకు వీల్లేదు. కానీ ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్య శర్మ మాత్రం ఎల్జీ నామినేట్ చేసిన పది మందిని ఓటింగ్‌కు అనుమతించడం ద్వారా బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ ఆప్ సభ్యులు మండిపడ్డారు. ఈ తరుణంలో ఆప్, బీజేపీ సభ్యుల మధ్య తోపులాట, పోటాపోటీ నినాదాలతో వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో సభను వాయిదా వేస్తున్నట్లు సత్య శర్మ ప్రకటించారు. ఇదిలా ఉండగా, జనవరి 6, జనవరి 24వ తేదీల్లో సభల్లో ఆందోళనల వల్ల సెషన్లు గందరగోళం నేపథ్యంలో రెండుసార్లు మేయర్ ఎన్నిక వాయిదా పడింది. సోమవారం మూడోసారి కూడా వాయిదా పడింది. పదిహేనేళ్ల తర్వాత బీజేపీ ఢిల్లీ మేయర్ ఎన్నికల్లో ఓడిపోగా, విజయం సాధించిన ఆప్ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులపై గంపెడాశలు పెట్టుకుంది. ఢిల్లీ మేయర్‌ను ఎన్నికల్లో నెగ్గిన మున్సిపల్ కౌన్సిలర్లు, ఢిల్లీ జనరల్‌లోని ఏడుగురు లోక్‌సభ ఎంపీలు, ముగ్గురు రాజ్యసభ ఎంపీలు, వీళ్లతో పాటు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేసే 14 మంది ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు. తొలిదఫాలో ఏ పార్టీ అయినా సరే మహిళా అభ్యర్థికే ఢిల్లీ మేయర్ పీఠం కట్టబెడుతుంది. ఢిల్లీ మేయర్ పదవి, ఐదేళ్లలో ఏడాదికి ఒక్కసారి మారుతుంటుంది. మొదటి యేడాది మహిళలకు రిజర్వ్ చేశారు. రెండో యేడాది ఓపెన్ కేటగిరీ కింద అభ్యర్థిని ఎంపికచేస్తారు. మూడో యేడాదిలో రిజర్వ్ కేటగిరీ కింద, ఆ తర్వాత రెండేళ్లు ఓపెన్ కేటగిరీ కింద మేయర్ అభ్యర్థిని ఎన్నుకుంటారు.

# యాత్ర దరఖాస్తుకు రుసుము లేదు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ముస్లింల పవిత్ర స్థలం మక్కా యాత్రకు హజ్‌కు వెళ్లేందుకు ఈ యేడాది దరఖాస్తు చేసుకునే వారికి శుభవార్త. ఈ సంవత్సరం హజ్ యాత్రికుల దరఖాస్తుతో ఎటువంటి ఫీజు చెల్లించనవసరం లేదని మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది. అలాగే ఈసారి యాత్రికుల బయలు దేరే ప్రదేశాలను 10 నుంచి 25కు పెంచారని ఆ వర్గాలు తెలిపాయి. తాము బయలుదేరే ప్రదేశాలను ఎంపిక చేసుకునేందుకు హజ్ యాత్రికులకు రెండు ఆప్షన్లు ఇవ్వనున్నారు. అయితే గత యేడాది.. దేశంలోని హజ్ కమిటీ హజ్ యాత్రకు వెళ్లే వారు 65 యేళ్ల లోపు ఉండాలని నిబంధన విధిస్తూ సర్క్యులర్‌ను విడుదల చేయ డంతో వేలాది మంది దరఖాస్తుదారులు హజ్‌యాత్రకు వెళ్లలేకపోయారు. అయితే ఈ యేడాది.. 2023 హజ్ సీజన్ కోసం కోవిడ్ నిబంధనలను తొలగించాలని సౌదీ అరేబియా నిర్ణయించింది. ఈ మేరకు గత నెలలో హజ్ కింగ్‌డమ్ మంత్రిత్వ శాఖ, ఉమ్రాహ్ ప్రకటించింది. అయితే కోవిడ్‌కు ముందు సంవత్స రం.. 2.6 మిలియన్ యాత్రికులు హజ్ యాత్ర చేయగలిగారు. గత సంవత్సరం మళ్లీ విదేశీ యాత్రికులను సౌదీ అరేబియా దేశం స్వాగతం పలికింది. సాలీనా హజ్‌ను సందర్శించే యాత్రికుల సామర్థ్యం 30 మిలి యన్లకు పెంచాలనేది సౌదీ అరేబియా రాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఉద్దేశం. తద్వారా 2030 నాటికల్లా దేశానికి 50 బిలియన్ రియాల్స్ ఆదాయం సమకూర్చుకోవాలని నిర్ణయించారు. ఈ సారి హజ్ యాత్ర సీజన్ జూన్ 26 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ వర్గాలు తెలిపాయి.

# గిరిజన ప్రాంతం అభివృద్ధే సీఎం ధ్యేయం : ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



గిరిజన ప్రాంత అభివృద్ధే ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. సోమవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి పంచాయతీ వంచంగి, బలిజిపాడు గ్రామాల్లో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం సర్పంచ్ కూంట్రు కాంతం అద్యక్షతన జరిగింది. బలిజిపాడు గ్రామంలో వీది రోడ్లుకు ఇరుప్రక్కల డ్రైనేజీలు పూడుకుపోయాయని, త్రాగునీటి సమస్య, విద్యుత్ స్థంబాలు కావాలని, మరుగుదొడ్ల సమస్య, వాల్మీకి కులధ్రువపత్రాలు లేక పించను కూడా లేకుండా పోతుందని మహిళలు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. మరుగుదొడ్ల గత ప్రభుత్వ పాలనలో నిర్మించకుండా లబ్ధిదారులు సొమ్ములను డ్రాచేసి కాజేసారని ఎమ్మెల్యే వివరించారు. కేసు విచారణ జరుగుతుందన్నారు. డ్రైనేజీల్లో పూడుకు తీత పనులు ఉపాధిహామీ పనుల్లో చేయించాలని ఏపిఓ సురేష్‌కుమార్‌ను ఆదేశించారు. ఇదే గ్రామంలో స్కూల్‌కు వెళ్ళే రహదారి వర్షాకాలంలో జలమయంగా ఉండి ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు ఎమ్మెల్యేకు తెలిపారు. వెంటనే రోడ్డు నిర్మానానికి ఎస్టిమేట్లు వేయాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి పథకం నూతనంగా మంజూరైందన్నారు.గతంలో వాల్మీకి కులధ్రువపత్రాలు లేక పథకాలకు ఇబ్బందులు పడుతుండటంతో సెల్ఫ్ అఫిడవిట్‌తో పథకాలు అందేలా చూసామన్నారు. ఇప్పుడు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళామన్నారు. ఇదే గ్రామానికి చెందిన మహిళ వివరాల్లో పురుషుడు గానమోదు కావడంతో చేయూత పథకాన్ని కోల్పోయినట్లు ఎమ్మెల్యేకు తెలిపారు. కుంతీదేవి మకాల్లో మహిళలు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి హారతులను ఇచ్చారు. పథకాల వివరాలను ఇంటింటా అందుకున్న లబ్ధిని ఎమ్మెల్యే వివరించారు. వంచంగి వాల్మీకి పేట లో విద్యుత్, త్రాగునీరు సమస్య, వీధి రోడ్లు, వాల్మీకి కులధ్రువపత్రాలు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వీధిలో చేతిపంపు ఏర్పాటుకు జియాలజిస్టును చూపించాలని ఆర్‌డబ్ల్యు యస్ ఏఇ మణికంఠను ఆదేశించారు. జలజీవన్ మిషను పనులు పూర్తి కాకుండా బిల్లులుపై ఏవిధమైన సంతకాలను చేయవద్దని సర్పంచ్ కాంతంకు ఎమ్మెల్యే సూచించారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేష్‌రాజు, వైస్ యంపిపిలు జుర్రా రాజేశ్వరి, సప్పా సత్యచంద్రరాణి, యంపిటిసిలు కోసూరి చిన్నాలమ్మ, కనిగిరి గంగాదుర్గ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు. తొంటా ఆదిరాజు, సవిరాల చంద్రుడు, యంపిడిఓ బాపన్నదొర, డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారా యణ,హౌసింగ్ ఏఇ చలపతి, వైయస్ఆర్ నేతలు జుర్రా జాన్‌బాబు, దూరిపల్లి రత్న రాజు, మాదాసు అబ్బులు, చవల జయబాబు, కోసూరి ధర్మరాజు, జర్తా నాగేశ్వర రావు, పాతగొలుసుల రమేష్‌బాబు, కనిగిరి దుర్గాప్రసాద్, వీరబాబు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు. జెడ్డంగి ఎస్ఐ షరీప్ ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.



# అటవీశాఖ ముఖ్య కన్జర్వేటర్ మాచ్‌ఖండ్ సందర్శన

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



ఆంధ్ర ఒడిశా రాష్ట్రాల ఉమ్మడి నిర్వహణలో ఉన్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రాన్ని ఒడిశా ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ సుశాంత్ నందా సందర్శించారు. మొట్టమొదట వచ్చిన ఆయన మొదటి వించ్ మార్గంలో విద్యుత్ కేంద్రానికి చేరుకున్నారు. వింత అనుభూతిని కలిగించే వించ్ ప్రయాణంను ఆస్వాదిస్తూ వించ్ నిర్మాణం వాటి బాగోగుల విషయం ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్ కేంద్రానికి చేరుకుని విద్యాత్పాదా వివరాలు ఈ ప్రాంతంలో వర్షపాతం ఎలా ఉంటుందో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యంత పురాతన విదు త్ కేంద్రాన్ని సందర్శించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. విద్యుత్ కేంద్రం నిర్వహణ అద్భుతంగా ఉందని అన్నారు. బలిమెల వద్ద నిర్మించనున్న 60 మెగావాట్ల విద్యుత్ కేంద్రం నిర్మాణంకు కావలసిన అనుమతులు త్వరలో రానున్నాయని అన్నారు. డుడుమ జలపాతం వద్ద అభివృద్ధి పనులను పంచాయితీల ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నామని డుడుమ ఏ విధమైన పనులు చేపట్టాలనే అంశంపై జిల్లా యంత్రాంగం నుంచి నివేదిక తెప్పించి పనులు చేపడతామని అన్నారు. అటవీశాఖ అధికారితో పాటు వచ్చిన ఒడిశా విద్యుత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆపరేషన్ ఆశిత్‌కుమార్ మహంతి మాట్లాడుతూ ఇప్పటికే మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం ఆధునీకరణకోసం చెరిసగం వాటాలపై అగ్రిమెంట్లు పూర్తి అయ్యాయని, సర్వే పనులు కూడా చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. త్వరలో కోరాపుట్ మినీ హైడల్, లోయర్ మాచ్‌ఖండ్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాలకు అడ్డంకులు తొలగి పనులు చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాచ్‌ఖండ్ ఎస్‌ఈ కెవి నాగేశ్వరరావు ఈఈ జనరేషన్ బి.గోవిందరాజులు, ఈఈ సివిల్ అదత్యసామంత్రయ్, ఈఈ కొల్లబ్ కె.రమేష్, ఎడిఈలు రాజ్‌కుమార్, అమరేంద్ర త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ గృహ సారధులకు శిక్షణ

పరవాడ,ఫిబ్రవరి6, ప్రభాతవార్త



వైఎస్ఆర్ పార్టీ తరుపున నియమించిన సచివాయ గృహసారధులు ప్రభుత్వ పథకాలు, వాటి వలన లబ్ధిపొందిన వారికి తెలపడానికి వారికి శిక్షణ నరినిస్తున్నట్లు పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తెలిపారు. సోమవారం మండలంలోగల వెన్నలపాలెం కళ్యాణమండపంలో సచివాలయ గృహసారధులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్ మాట్లాడుతు తన నియెజకవర్గంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. నియెజకవర్గంలో పార్టీ నాయకులు, అధికారులు సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.సచివాలయ పరిధిలో మరిన్ని మంచి కార్యక్రమాలు చయేయడానికి అమలు పర్చడానికి వాలెంటీర్ల వ్యవస్థకు మరింత బలం చేకూర్చడానికి సచివాలయ గృహ సారధులను పార్టీ పరంగా నియామకం జరిగిందని అన్నారు. గృహ సారధులు వారికి కేటాయించిన సచివాలయాల పరిధిలో ఈనెల11వ తేది నుండి ప్రారంభం కానున్న మా నమ్మకం నువ్వె జగన్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వారు ప్రభుత్వం నుండి పొందుతున్న లబ్ధిపై వివరించి జగనన్న సంక్షేమ ఫలాలుపై ప్రచారం నిర్వహించాలని తాను కోరుతున్నానని అన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న గృహసారధులకు పార్టీ పరంగా వారు వ్యమవహరించాల్సిన పనులకు కావల్సిన ప్రత్యేక కిట్‌లను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీను వాసరావు,పెందుర్తి నియెజకవర్గ వైసిపి ఇన్‌చార్జి అజయ్‌రాజ్, ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి,వైసిపి నాయకులు చుక్కరామునాయుడు, వెన్నలసన్యాసిరావు,సర్పంచ్‌లు సిరపురపు అప్పలనాయుడు, చింతకాయల సుజాత ముత్యాలు, పెదిశెట్టి పూజ శేఖర్,చేపల మషేను, కూంద్రపు వరలక్ష్మి, బొండా కనకారావు, ఉపసర్పంచ్ బండారు రామారావు,పిఎసియస్ యస్ డైరెక్టర్ బురద రాజు, వైయస్ ఎంపిపి వైసిపి నాయకులు కూంద్రపు సీతారామయ్య,పల్లా అప్పారావు, యమహా నాయుడు,పైల అప్పలనాయుడు జూనియర్ ,తాతాజి,బొద్దపు చిన్నారావు,మడక సూరిబాబు, శ్రవణ్,సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారధులు,గ్రామ వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి డా. వేపాడ చిరంజీవిరావును గెలిపించండి

అనకాపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త




ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి చిరం జీవి రావును గెలిపించాలని మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి కోరారు. పార్లమెంట్ అధ్యక్షులు బుద్ద నాగ జగదీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు, మాడుగుల ఇన్‌చార్జి కుమార్, మళ్ళ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చంద్రాయిన్‌పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి, మరో ఇద్దరి పరిస్థితి విషమం

**మాడ్గుల,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని చంద్రాయిన్‌పల్లి సమీపంలో ఘోరరోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ముగురు అక్కడికక్కడే మృతి చెందగా ఒక్కరు తీవ్రగాయాల పాలయ్యారు.సిఐ కృష్ణమోహన్ కథనం ప్రకారం సంద్రాలగడ్డతాండ గ్రామ పంచాయితీ చెందినవారు ఆమన్‌గల్లు లో ఓశుభకార్యంలో పాల్గొని తిరుగు ఆటో ప్రయాణంలో చంద్రాయిన్‌పల్లి సమీపంలో ట్రాక్టర్ అటోను ఢీకొంకని ఆమన్‌గల్లు మండలంలోని నుచ్చుగుట్టకు చెందిన విదిత్య శాంతి(45) సంద్రాలగడ్డ తాండకు చెందిన నేనవత్ పత్య (35) నేనవత్ అభి(6) అక్కడికక్కడే మృతి చెందారు.మృతి చెందిన శాంతి భర్త బిక్కు సంద్రాలగడ్డ తాండకు చెందిన శారధల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పుత్రికి తరలిచినట్లు తెలిపారు. గాయపడిన వారిన హైదరాబాద్‌కు తరలిచారు.

# ఆకట్టుకున్న కోలాటాలు

నక్కపల్లి,ఫిబ్రవరి6,ప్రభాతవార్త



పద్మశాలీల కులదైవం శ్రీ భావనాఋషి శూళాల సంబరం సందర్భంగా భక్తమార్కెండేయ కమిటీ ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయంలో మహోత్స వాన్ని పురస్కరించుకొని భజన మండలి మహిళా సభ్యులు అలరించిన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఇదిలా ఉండగా, చలువ పందిరి క్రింద భక్తమార్కెం డేయ స్వామి, భావనాఋషిస్వామి రూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పురవీధుల్లో మహిళల కోలాటాలు భక్తులను ఆనందభరితులను చేసింది.

# భావనాఋషి స్వామిని దర్శించుకున్న వైకాపా నేత వీసం

నక్కపల్లి,ఫిబ్రవరి6,ప్రభాతవార్త



పద్మశాలీల కులదైవం శ్రీ భావనాఋషి స్వామిని రాష్ట్ర కాపుకార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ దర్శించుకున్నారు. పలివెల వీధిలో ఉన్న ఆలయం వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొడుగుల బంగా ర్రాజు, సొసైటీ అధ్యక్షుడు గిడుతూరి నాగబాబు, మార్కెండేయ కమిటీ సభ్యులు మాడెం రాజు, మాజీ సర్పంచ్ మీసాల బాబులు, యువ నాయకుడు మేడేటి శంకర్‌లతో పాటు సంఘ పెద్దలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భావనాఋషిస్వామిని దర్శించుకున్న వీసం రామకృష్ణ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉపసర్పంచ్ వీసం రాజు, సీనియర్ పాత్రికేయులు దేవవరపు వెంకటరమణలకు ఆలయ నిర్వాహకులు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. వైద్యులు కిషోర్‌కుమార్, పలివెల శ్రీనివాస్, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, తదితరులు దర్శించుకొనగా, పూజారి మాడెం రాజు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శూళాల మహోత్సవ సంబరంలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా

# భావనా ఋషి - భద్రావతి కళ్యాణం

- కోలాటాలతో కళకళలాడిన పురవీధులు
- పత్రితో ఊరేగింపు - శూలాలు ధరించిన భక్తులు
- భారీగా అన్నసమారాధన - మొక్కుబడులు చెల్లించుకున్న భక్తులు

నక్కపల్లి,ఫిబ్రవరి6,ప్రభాతవార్త



పద్మశాలీల కులదైవం భావనాఋషి శూళాల సంబరం వేలాది మంది భక్తుల నడుమ అంగరంగ వైభ వంగా జరిగింది. ముందుగా పట్టణం లోని పలివెల వీధిలో ప్రభ ఊరేగింపు నిర్వహించారు.పత్రి తెచ్చి పూజించారు. ఈ సంబ రంలో ఆకర్షణగా నిలిచే శక్తులు నాలుకపై శూళాలు వేసి శరభ శరభ అంటూ మాఢవీధుల్లో చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు స్వావివారిని దర్శించి విశేషంగా మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద భక్తు లు బారులు తీరారు. ఈ సంబరం సందర్భంగా శక్తి వేషాలు, మహిళల కోలాటాలు విశేషంగా భ క్తులు ఆకట్టుకున్నాయి. స్వామివారిని పట్టణానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు దర్శి చుకున్నారు. భక్తమార్కెడేయ భావనా ఋషి సేవాసంఘం పలు చర్యలు చేపట్టింది, వారుచేసిన ఏర్పాట్లుపై భక్తులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇదిలా ఉండగా, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వేలాదిమంది భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నసమారాదన కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణమంతా శరభ శరభ అంటూ మారుమ్రోగింది. పలివెలవీధి, అవ్వారు వీధి, అద్దాల వీధి, విద్యుత్ కాంతులతో భక్తులను ఆకట్టుకొనగా, ఆలయకమిటీ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు తిలకించారు. పెద్దఎత్తున సాగిన ఈ శులాల సంబరం జయప్రదం చేసిన భక్తులకు పద్మశాలీకుల సంఘం పెద్దలు, ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వానికి పేరు తెద్దాం : వెదుర్ల పాపారావు

నక్కపల్లి,ఫిబ్రవరి6,ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలలో మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రతీ ఒక్కరం కృషిచేద్దామని మాజీ సర్పంచ్ సచివాలయ కన్వీనర్‌గా ఎన్నికైన వెదుర్ల పాపారావు అన్నారు. సోమవారం సర్పంచ్ వెదుర్ల వరలక్ష్మి ఆధ్వర్యంలో గృహసారధులు, వార్డు వాలంటీర్‌లతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముందుగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. వెదుర్లపాలెం గ్రామాన్ని ఉత్తమమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరం కలసికట్టుగా పనిచేద్దామని అన్నారు. వెదుర్ల వెంకటరమణ ఉన్నారు.

# హాథ్ సే హాథ్ జోడో యాత్రలో మేడేటి



నక్కపల్లి,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:

పిసిసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన హత్ సే హత్ జోడో పాదయాత్రలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడేటి శంకర్, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజుతో పాల్గొన్నారు. అనకాపల్లి నియోజక వర్గంలో ప్రారంభమైన ఈ జోడో యాత్రలో శంకర్ పాల్గొన్నారు. ఆయనతో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

# పల్లెలకు పక్కా రహదారులు: ఎమ్మెల్యే గొల్ల

నక్కపల్లి,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ శివారు గ్రామానికి పక్కా రహదారులు నిర్మించడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషిచేస్తుందని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు అన్నారు. సుదీర్ఘకాలం పాటు ఎదురుచూస్తున్న ఉపమాక శివారు కొత్రవానిపాలెం గ్రామానికి పక్కారహదారి పనులకు ఎమ్మెల్యే చేతులమీదుగా సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు గ్రామస్థులు స్వాగతం పలికారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కొత్రవానిపాలెం గ్రామస్థుల కోరికను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో నెరవేర్చానని ఎమ్మెల్యే అన్నారు. 289 కోట్ల రూపాయలతో రహదారులు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, జెడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఎంపిటిసి కొల్నాటిపార్వతి, బుజ్జి, సర్పంచ్ గొలగాన అప్పలనర్స, ఎంపిటిసి దేముడు, ఉప సర్పంచ్ ప్రగడ వీర్రాజు, మాజీ ఎంపిటిసి కొప్పిశెట్టి హరిబాబు, సీనియర్ వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు తదితరులు ఉన్నారు.

## పెద్దేరు ఎడమ కాలువ పనులు పూర్తిచేయాలి.. గిరిజన భూములకు సాగునీరు ఇవ్వాలి



మాడుగుల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మాడుగుల మండలంలో అసంపూర్తిగా నిలిచి పోయిన పెద్దేరు ఎడమ కాలువ పనులకు బడ్జెట్లో నిధుల కేటాయించి గిరిజనులు భూములకు సాగు నీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇ.నరసింహమూర్తి వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కె.భవాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఓంద్రువీధి ఎల్.గవరవరం క్రిష్ణంపాలెం గ్రామాల్లో పర్యాటించి వారిసమస్యలు అడిగి తెలుసుకున్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన పెద్దేరు ఎడమ కాలువ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. పాలకులకు అనేక సం.గా మొరపెట్టుకున్నా కాని ప్రతిపాదనలు పంపించామని కాలయాపన చేసుకుంటూ వస్తున్నారని కాలువ పనులు పూర్తి చేసి సాగునీరు అందిస్తే బీడు వారుతున్న భూములకు సాగునీరు అందుతుందని కాని ఎన్నికల సమయంలో మాత్రం హామీలు ఇస్తున్నారని నిధులు మాత్రం కేటాయించడం లేదని గిరిజనులు సిపిఎం నాయకులు దృష్టికి తీసుకోచ్చారు. పెద్దేరు ఎడమ కాలువ ద్వారా ఎల్.గవరవరం ఓంద్రివీధి ఎల్.క్రిష్ణపురం గదబ వీధి పాతగవరవరం కామకోటం, కోండ్లపాడు కొండవీధి, గ్రామాల్లో మూడు పంచాయితీలకు 1500 ఎకారాలకు సాగునీరు అందించాలని ఉద్దేశ్యంతో అప్పటి ప్రభుత్వం కాలువ పనులకు భూసేకరణ చేసి రైతులకు డబ్బు కూడ చెల్లించి పనులు మొదలు పెట్టి అసంపూర్తిగా పనులు చేసి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గిరిజనులు అప్పటి నుండి దశల వారీగా అందోళన చేయడం జరిగిందన్నారు. దీంతో అధికారులు గత ప్రభుత్వానికి ఎంత ఖర్చు అవుతుందో ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించడంతో ప్రభుత్వ స్పందించి నిధులు మంజూరు చేసి, సర్వే కూడా నిర్వహించడం జరిందన్నారు. కాని నిధులు సరిపోవని ప్రభుత్వం కావాలనే గిరిజనులు పట్ల వివక్షతో తొక్కి పెట్టిందన్నారు. ఈకాలువ పనులు పూర్తి చేస్తే గిరిజనులకు పదిహేను వందల ఎకారాలు వరకు సాగునీరు అందించవచ్చునని తెలిపారు. గిరిజనులు భూములకు సాగునీరు అందిస్తె రెండు పంటలు పండించు కోవడంతో పాటు వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఉపముఖ్యమంత్రి ఎడమ కాలువ ద్వారా సాగునీరు అందిస్తామని గిరిజనులకు హామి ఇచ్చారని చెప్పారు. ఇప్పుడు నాలుగు ఎళ్ళు అవుతున్న పట్టించు కోలేదన్నారు. దీనివలన గిరిజనులు భూములు బీడు వారుతున్నాయని అన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన పెద్దేరు ఎడమ కాలువ పనులకు బడ్జెట్లో నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని మంత్రి మాట నిలబెట్టుకోవాలని గిరిజనులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కె.అప్పారావు, జి.పోతురాజు, ఎరుకునాయడు, కె.సత్తిబాబు, కె.లోవరాజు, కె.అర్జున పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు శ్రీకారం.. ఈనెల 16 నుంచి శివరాత్రి ఉత్సవాలు



చోడవరం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

చోడవరం స్వయంభూ శ్రీ గౌరీశ్వర స్వామి వారి కళ్యాణ మహాశివరాత్రి ఉత్సవాలకు సోమవారం శ్రీకారం చుట్టారు. స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి 21 వరకు శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా సోమవారం ఉదయం 8.20ని.కు ఉత్సవరాట వేశారు. ఉత్సవ ప్రోత్సాహకులు పి.జయదేవ్, ఆలయ చైర్మన్ గునూరు సత్యనారాయణ, ధర్మకర్తలు మండా శ్రీరామూర్తి అత్తిలి జగన్ లకుందాసు సూర్యకుమారి కన్నమ్మ వద్దాది నరసింహమూర్తి పంతులు, రాంనాథ్ చౌదరి, అంజనా చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఉప్పల బాబు, ఒరుగంటి నెహ్రూ, కలిదిండి సుందరరాజు, గునూరు సురేష్, కర్రి జోగినాయుడు, లక్ష్మీ, వెంపలి ఆనంద్, కందర్ప గౌరీశంకర్, వేచలపు ప్రకాష్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని దేవాలయాల కమిటీలు చైర్మన్‌లు సభ్యులు, అర్చకులు కొడమంచిలి చలపతిరావు, శ్రీనివాస్ భక్తులు సేవకులు పాల్గొన్నారు. దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారి ఎస్‌వి. సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



## నేడు గోవాడలో పరదేశమ్మ వారి జాతర

చోడవరం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

చోడవరం మండలం గోవాడ గ్రామంలో వేంచేసి యున్న గ్రామ దేవత శ్రీ పరదేశమ్మ వారి జాతర మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సోమవారం తెలిపింది. ఈ ఉత్సవాలు గత నెల 30నుంచి ప్రారంభమయ్యాయి. ఈ నెల 8వ తేదీ వరకు జరుగను న్నాయి. అయితే అమ్మవారి ప్రధాన పండుగ మంగళవారం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు, మహిళల వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. అలాగే జాతర రోజు జిల్లా స్థాయి ఎడ్ల బండ్లు పోటీలు కూడా నిర్వహించనున్నారు. వీటితో పాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. ఉత్సవాలను జయప్రదం చేయాలని కమిటీ కోరుతుంది.

## వైఎస్సార్ బీమా అందజేత



మాడుగుల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మాడుగులలో అంబేద్కర్ కాలనీకి చెందిన జలగాని నారాయణరావు అనే వ్యక్తి మృతి చెందడంతో ఆ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా రూ.10 వేలు ఆయన నామిని భాగ్యలక్ష్మికి సోమవారం ఎంపీపీ వీ.రామ ధర్మజా ఆధ్వర్యంలో మిగిలిన 90వేలు బ్యాంకు ఖాతాలో జమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపీటీసీ పీ విజయలక్ష్మి, వార్డు సభ్యుడు ఎస్ సత్తిబాబు, గ్రామ కార్యదర్శి సిహెచ్ నాయుడు, వైసీపీ నాయకుడు పి.చిన్నారావు పాల్గొన్నారు.

## ఈఈఎఫ్ఐ వర్కింగ్ కమిటీ సభ్యులుగా వేపాడ



చోడవరం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వర్కింగ్ కమిటీ సభ్యునిగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చోడవరం విద్యుత్ లైన్ వేపాడ సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఆదివారం మహారాష్ట్రలో అమరావతి పట్టణంలో జరిగిన సమావేశంలో దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలు నుండి విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు హాజరయ్యారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వ్యవహరిస్తున్న వేపాడ సత్యనారాయణ వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుదర్శన రెడ్డి సోమవారం తెలిపారు. ఈఈఎఫ్ఐ అధ్యక్షులు ఎలమరీ కరీం (పార్లమెంట్ సభ్యులు) మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలే విద్యుత్ సంస్థల నష్టాలకు ప్రధాన కారణమని కేవలం కార్పొరేట్ల ప్రయోజనాలకే ఈ సంస్కరణలు అమలు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను విశాల, విస్తృత ఐక్య ఉద్యమాలతో ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. సత్యనారాయణ ఎన్నిక పట్ల పలువురు వర్షం వ్యక్తం చేశారు. కాగా ఆల్ ఇండియా విద్యుత్ ఉద్యోగుల ఫెడరేషన్, సభ్యులుగా ఎన్నికైన కామ్రేడ్ వేపాడ సత్యనారాయణకు అధికారులు, యూనియన్ సీనియర్ నాయకులు కే.భాస్కరరావు, ఏపీ ఈపీడీసీఎల్ డిస్కం యుఈఈయు అధ్యక్షులు జే.శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి పివిడి ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు అప్పలసూరి (విజయనగరం), విశాఖ జిల్లా రీజియన్ అధ్యక్షులు ప్రేమ చంద్రశేఖర్, ప్రధాకార్యదర్శి అర్.సత్యారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ దార అప్పారావు, అనకాపల్లి ప్రెసిడెంటు ఎల్ నూకరాజు (జమీలు) కార్యదర్శి పి.శ్రీనివాస్, నర్సీపట్నం డివిజన్‌లోని నాయకులు, కార్మికులు, అన్ని సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

## 18న వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవాలు

చోడవరం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

చోడవరం గ్రామంలో వెలిసిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణాన్ని విజయవంతం చేయాలని అనకాపల్లి జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దిమిలి రాజేష్ కోరారు. చోడవరం లో సోమవారం శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి శ్రీ కామాక్షి కార్పెంటర్స్ విశ్వబ్రాహ్మణ సంఘం తరపున జిల్లా అధ్యక్షుడు దిమిలి రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈనెల 18న జరుగు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ గోడపత్రికను విడుదల చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 18న జరగబోయే శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వామివారి కళ్యాణ మహోత్సవం విజయవంతం చేయాలని కోరారు. రాజేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామాల్లోనూ చేతి వృత్తులు చేసుకున్న విశ్వబ్రాహ్మణులు ఐక్యంగా ఉండి సంఘాలుగా ఏర్పడాలని ఆయన కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు కాకుండా ప్రత్యేక రాయితీలు తీసుకురావడానికి కలిసికట్టుగా పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దిమిలి రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నాల బ్రహ్మానందం, చోడవరం మండల అధ్యక్షుడు పాల తీర్థం దుర్గాప్రసాద్, మండల కన్వీనర్ నాని, కమిటీ సభ్యులు సూరిబాబు, హరిబాబు, సత్యరావు, చంద్రరావు, గనివాడ నానాజీ, లక్ష్మణ్, చుక్కా సత్యనారాయణ, పొన్నాడ శ్రీను, సంఘ ఉపాధ్యక్షులు నాగోజి ప్రసాదు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ వారికే పథకాలు : జడ్పిటిసి రంగారెడ్డి



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో, అధికార పార్టీకి చెందిన వారికే, పదకాలు, పరిహారాలు దక్కే పరిస్థితి నెలకొందని, గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, జడ్పిటిసి సభ్యులు వాళ్ళ రంగారెడ్డి తీవ్ర స్వరంతో ఆరోపించారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం సోమ వారం మండలంలోని తమ్మాయిపేట గ్రామంలో సాగింది. గ్రామంలోకి వెళ్ళిన ఆ పార్టీ శ్రేణులను తమ్మాయిపేట ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. టిడిపి నాయకులకు గ్రామాల్లోని ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. టిడిపి అధ్యక్ష, కార్యాదర్శులు ఆచంట శ్రీనివాస్‌రావు, బురకా కన్నారావులు మాట్లాడారు. సమస్యల పట్ల పోరాడాలని, పోరాటానికి ప్రజలు కదిలిరావాలని వారు పిలుపు నిచ్చారు. టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, బీరకా సూర్యప్రకాష్‌రావు, పెందుర్తి సుధ, ముత్యాల చంద్రశేఖర్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండేళ్ళు గడుస్తున్నా రోడ్డు నిర్మాణం.. ఎక్కడవేసిన గొంగళి అక్కడే: ఎంపిపి



విఆర్ పురం, ఫిబ్రవరి 6, ప్రభతవార్త

రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి రెండేళ్ళు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా గుల్లేటి వాడ రోడ్డు దుస్థితి నెలకొందని, ఎంపిపి కారం లక్ష్మి ఆరోపించారు. సోమవారం ఎంపిపి లక్ష్మి, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు గుల్లేటివాడ గ్రామంలో పర్యటించారు. తెల్లవారిగూడెం గ్రామం నుండి గుల్లేటివాడ గ్రామం వరకు సుమారు 3.కిమీ మేర రూ.లక్షల రూపాయలతో మంజూరైన రహదారి నిర్మాణ పనులను గుత్తేదారు రెండేళ్ళ క్రితం ఉన్న రోడ్డును తవ్వేసి పనులు చేపట్టాడు. అయితే రెండేళ్ళు గడుస్తున్నా రోడ్డు నిర్మాణ పనులను నేటికి 50% మైనా పూర్తి చేయకపోవడంతో రహదారి గుండా అత్యవసర వేళల్లో మండల కేంద్రం వి.ఆర్.పురం వచ్చే అవకాశం లేక గుల్లేటివాడ గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపిపి సంబంధిత రహదారిని సందర్శించారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయించాలని లేకుంటే బాధిత గ్రామస్తులతో, మండల కేంద్రంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పంకు సత్తిబాబు లక్ష్మణరావు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎగువమండివాలో రగ్గుల పంపిణీ



జి.మాడుగుల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

నుర్మతి ఏఓపి యందు సిఆర్పీఎఫ్ అల్లూరి సీతారామరాజు పోలీస్ వారి ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనిలో ఎగుమండివా, దిగుమండివా, తోకగరువు, ప్రతి ఇంటికి రగ్గులు పంచారు. జి.మాడుగుల సిఐ సత్యనారాయణ వారి గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని మాట ఇచ్చారు. వారి సమస్యల్లో ముఖ్యంగా మెడికల్ క్యాంపు కావాలని చెప్పగా దాన్ని ఒక వారంలో ఎగుమండిబా గ్రామంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యఅతిథిగా సెకండ్ ఇన్ కమాండ్ నేవల్ కిషోర్ చౌదరీ, జి.మాడుగుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఎస్సై శ్రీనివాస్ ఏఓపీ పోలీస్ సిబ్బంది ఉదయ్, అప్పలరాజు, సత్యారావు సిఆర్పిఎఫ్ సిబ్బంది ఊరి పెద్దలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను తరిమి కొడదాం : సీఆర్పీఎఫ్ జిల్లా కన్వీనర్ బాక లవకుశ



అనంతగిరి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

బాల్య వివాహాలను తరిమి కొట్టడంలో విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కన్వీనర్ డా.బాకా లవకుశ అన్నారు అనంతగిరి మండలం కొత్తూరు పంచాయితీ తుమ్మనవలస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో సోమవారం బాల్య వివాహాలు అరికట్టడంలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లవకుశ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ బాల్య వివాహాలు అవగాహన లేమి వల్లే జరుగుతున్నాయని అన్నారు. వీటిని అరికట్టేందుకు ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తనదైన శైలిలో అన్ని జిల్లాల్లో సంబంధిత జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తోందని అన్నారు. ఇదే స్ఫూర్తితో అల్లూరి సీతారామరాజు జిల్లాలోను వీటిపై ఎక్కువ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే అన్ని చక్కని మిశ్రమ ఫలితాలు సాధించవచ్చని అన్నారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కమిటీ నుండి తాము ఈ వ్యవస్థను అరికట్టేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ వివాహాల వల్ల జరిగే అనర్థాలు, చట్టాలు, శిక్షలు, అపరాధ రుసుములు తదితర వాటిపై గ్రామ స్థాయి నుండి కళా జాతలతో జాగ్రత్త పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ పి.లావణ్య, ఉపాధ్యాయురాలు బి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి పోస్టర్ ఆవిష్కరణ



పాడేరు, ఫిబ్రవరి6,ప్రభాతవార్త

పాడేరు మండలం ఇరడపల్లి పంచాయితీ ఎస్.బొడ్డపుట్టు గ్రామంలో ఉన్న శివరాత్రి పండుగని పురస్కరించుకొని శ్రీ రామలింగేశ్వర స్వామి పండుగ ఈ నెల 16,17,18 తేదీల్లో నిర్వహించనున్నామని ఉత్సవ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ పోస్టర్‌ను ఎమ్మెల్యే నివాసంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, వ్యవసాయశాఖ కమిటీ పర్సన్ సరస్వతి సోమవారం విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారికీ పట్టు వస్త్రాలు సమర్పిస్తానని, పూజా సామాగ్రికి ఆర్థిక సహాయం చేశారు. ఎమ్మెల్యేని శివరాత్రి పండుగకి ముఖ్య అతిథిగా రావాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గల్లెలి లింగమూర్తి, వైస్సార్సీపీ నాయకులు ముదిలి సత్యనారాయణ, సీదారి చిట్టిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు మాసడి సత్యనారాయణ, పాంగి రాజారావు, గల్లెలి అప్పలకొండ, కోర్రు ఉమా మహేష్, పల్లిబోయిని చిన్నవాడు, గోవింద్, రామన్న, సింహాచలం పాల్గొన్నారు.

## ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు మాతృమూర్తి కొండమ్మకి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నర్సింగ రావు ఘన నివాళులు



పాడేరు, ఫిబ్రవరి6,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు మాతృమూర్తి కొండమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సుకురుపుట్టు గ్రామంలో ఆమె స్వగ్రామంలో నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొటగుల్లి భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్బ నర్సింగరావు పాల్గొని కొండమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అధైర్య పడొద్దంటూ బుల్లి బాబుకి ధైర్యం చెప్పారు. అలాగే కొండమ్మ చిత్రపటానికి నేను సైతం చారిటబుల్ వ్యవస్థాపకుడు శివప్రసాద్, వివిధ వర్గాలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు హాజరై స్వర్గీయ కొండమ్మకు నివాళులు అర్పించారు.

## వంతాల లవరాజును పరామర్శించిన దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



పాడేరు, ఫిబ్రవరి6,ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ మాలిపుట్టు గ్రామానికి చెందిన వంతాల లవరాజు ప్రయాణిస్తున్న ఆటో పెదపేట సమీపంలో ఆటో బోల్తా పడి వంతాల లవరాజు కాలు విరిగింది. పాడేరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని విషయం తెలుసుకున్న దారెల సర్పంచ్ పాండురంగ స్వామి హుటాహుటిన హాస్పిటల్‌కు చేరుకుని లవరాజును పరామర్శించి దగ్గరుండి డా.కృష్ణరావుతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని దారెల సర్పంచ్ పాండురంగ స్వామి కోరారు.


## నూతన వైద్య సిబ్బందికి శిక్షణ



పాడేరు,ఫిబ్రవరి6,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ పరిధి 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నూతనంగా నియమితులైన 2వ బ్యాచ్ ఏం.ఎల్.హెచ్.పి (సి.హెచ్.ఓ)లకు హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాలలో వైద్యం కొరకు వచ్చే రోగులకు అందించే వైద్య సేవల గూర్చి ఐ.టి.డి.ఏ మీటిం హాల్ నందు ట్రైనింగ్ నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సి.జమాల్‌భాషా తెలియజేశారు. మాతృ, శిశు మరణాల నివారణకై వైద్య ఆరోగ్య శాఖ ద్వార తీసుకోవలసిన చర్యలను వివరించారు. గర్భిణులకు సకాలంలో జరుపు తనిఖీలు, బాలింతలకు, శిశువులకు అందిస్తున్న పౌష్టికాహారం గూర్చి అవగాహన కల్పించుట, కాన్పుకు సిద్ధంగా ఉన్న గర్భిణులను బర్త్ వెయిటింగ్ హెూమ్‌లలో చేర్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖప్రసవాలు జరుగునట్లు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి, తల్లి పాలు పట్టే విధానం గూర్చి, వ్యాక్సినేషన్ల గూర్చి అవగాహన కల్పించారు. వ్యాధుల నిర్ధారణ కొరకు జరిపే 14 రకాల పరీక్షలు, కన్ను, ముక్కు, చెవి, మానసిక వ్యాధులు, కాలిన పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, గాయాలు, అత్యవసర వైద్య చికిత్సలు, బి.పి, షుగర్ టి.బి, దీర్ఘకాలిక వ్యాధులకు పర్యవేక్షణలు మందుల నిర్వహణ మున్నగు వాటిపై చికిత్సలు, విస్తృత నైపున్యాభివృద్ధి తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. హెడ్ క్వార్టర్‌లో ఉంటూ గిరిజనులకు వైద్యసేవలు అందించాలని, వ్యాధులతో వచ్చే రోగులను గుర్తించుట చికిత్సలు అందించుట గూర్చి వారం రోజుల పాటు ట్రైనింగ్ నిర్వహించడం జరుగునని తెలిపారు. వైద్యాధికారులు డా.సింధూరం పడాల్, డా.విష్ణుష్, జిల్లా గణాంకాధికారి జె.కైలాస్, జిల్లా టి.బి పర్యవేక్షకులు వి.కిరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మినుములూరు పిహెచ్‌సిని సందర్శించిన డిఎం అండ్ హెచ్‌ఓ



పాడేరు, ఫిబ్రవరి6,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మినుములూరును సందర్శించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సి జమాల్ భాషా తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. పి.హెచ్.సిలో జరుగుతున్న సుఖప్రసవాల గూర్చి ఆరా తీసారు. పి.హెచ్.సిలో సుఖ ప్రసవాలు అధికంగా జరుగునట్లు వైద్యాధికారి, క్షేత్ర స్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వార్డును, రికార్డులను తనిఖీచేయడం జరిగిందని ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్ శిబిరాల విధులలో ఉండవలసిన వైద్యాధికారులు, సిబ్బంది విధిగా హాజరై రోగులకు సేవలందించాలని, సెలవులను పెట్టరాదని హెచ్చరించారు. పరిధి ప్రోగ్రాం అధికారి ద్వారా సెలవును గ్రాంట్ చేసుకున్న తర్వాతనే సెలవులను వినియోగించుకో వాలని తెలిపారు. పి.హెచ్.సి వైద్యాధికారి డా.గోపాలకృష్ణ, జిల్లా టి.బి పర్యవేక్షకులు వి.కిరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సుకన్య సంవృద్ధి యోజన ఖాతాలు తెరుచు మేళా

పాడేరు, ఫిబ్రవరి6,ప్రభాతవార్త

పోస్టల్ పొదుపు పథకాలపై కేంద్రప్రభుత్వం పెంచిన వడ్డీరేట్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీక్ అనకాపల్లి డివిజన్ వారి ఆదేశాల మేరకు ఈ నెల (ఫిబ్రవరి) 8 నుండి ఫిబ్రవరి 10వ తేదీ వరకు అన్ని తపాలా కార్యాలయాలతో సుకన్య సంవృద్ధి యోజన ఖాతాలు తెరుచు మేళాలను నిర్వహిస్తున్నారు. 10సం.రాల లోపు ఆడపిల్లలు అందరుకి సుకన్య సంతృప్తి యోజన తెరిచే వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వెయ్యవచ్చని సుకన్య సంవృద్ధి యోజన ఖాతాను కేవలం 25రూ.లకు మాత్రమే ప్రారంభించవచ్చని ప్రజలందరు ఈ సుకన్య సంవృద్ధి యోజన మేరాను సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుచున్నామన్నారు. పాడేరు, జి.మాడుగుల, వేలకుంపేట, పెదబయలు, అరకు సబ్ పోస్టాఫీస్‌లో ప్రత్యేక కౌంటకాలలో ఏర్పాటు చేస్తున్నామని పాడేరు సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ మురళి, అరకు సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ బి.ఉపేంద్ర తెలియజేశారు.

## గోతులు పూడ్చిన స్థానికులు... పట్టించుకోని అధికారులు



యలమంచిలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

యలమంచిలి మండలం జాతీయ రహదారి పులపర్తి జంక్షన్ వద్ద నుండి ఏటికొప్పాక వెళ్లే మార్గంలో ప్రధాన రోడ్డు మార్గం అధ్వాన స్థితిలో గోతులు మయంగా ఉండడంతో స్థానికులు కొందరు గోతులను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రధాన రోడ్డు చాలా అధ్వాన్నితిలోనూ, ద్విచక్ర వాహనం మీద వెళ్తే ఏ గోతులో పడిపోతామో తెలియని పరిస్థితి ఉంది. ఈ రోడ్డు మార్గాన్ని గోతులు పూడ్చి రోడ్లు వేయాలని అధికారులను ఎన్నిసార్లు ఆ ప్రాంత వాసులు విజ్ఞప్తి చేసిన పట్టించుకోకపోవడంతో స్థానికులు కొందరు ముందుకు వచ్చి గోతుల్లోని రద్దును వేసి గోతులను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. దీనివల్ల కొద్దిలో కొద్దిగా అయినా రోడ్డు మీద ప్రయాణం చేసే ద్విచక్ర వాహనదారులకు కొంత ఉపశమనం లభిస్తుందని ఆ ప్రాంత వాసులు తెలియజేశారు.

## వ్రతాలు భారతీయ విజ్ఞాన చైతన్య సౌరభాలు : బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ



మాధవధార, ఫిబ్రవరి6 ప్రభాతవార్త

ప్రాచీన ఋషులు అందించిన యజ్ఞ యాగాది క్రతువులు, వ్రతాలు భారతీయ విజ్ఞాన సౌరభాలని, 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ అన్నారు. ఎంవిపి కాలనీ, సెక్టార్-6లోని ఎబిసి పార్క్ ప్రాంగణంలో సౌందర్యలహరి ప్రవచన మహోత్సవాలలో ఆయన సోమవారం ప్రసంగించారు. కె.వి.ఎస్.శ్యామ్, అరుణాగాయత్రీ దంపతుల నేతృత్వంలో నిర్వాహకులు వి.వి.ఆదినారాయణమూర్తి, దొంతకుర్తి శ్రీనివాస్ పర్యవేక్షణలో సామూహిక శ్రీ రామదేవుని వ్రతంలో 108మంది దంపతులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. శ్రీ వేదభాస్కరం బృందం తమ భక్తి సంగీతంతో అహుతులను అలరించారు. ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డా.వి.కృష్ణమోహన్, గుడిలోవ విజ్ఞాన విహార్ డైరెక్టర్ దూసి రామకృష్ణ, ఉప్పలపాటి ప్రవీణ్, మాస్టర్ ఇ.కె జనకులం- శ్రీవారి సేవాబృందం కో-ఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాసరాజు వందలాది భక్తులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం



ఎస్.రాయవరం,ఫిబ్రవరి6 ప్రభాతవార్త

మండలంలోని సోముదేవపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూరిల్లు దగ్ధమయ్యింది. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన బంగారి రమణమ్మ వై/ఆ.అప్పారావు (లేటు) తన ముగ్గరి కుమారులతో కలిసి జీవనం సాగిస్తుంది. రమణమ్మ అచ్యుతాపురంలో గల బ్రాండిక్స్ పరిశ్రమలో కూలి పని చేసుకుంటుండగా పెద్ద కుమారుడు గంగరాజు (22) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మిగతా ఇద్దరు కుమారులు చదువుకుంటున్నారని గ్రామస్తులు తెలిపారు. సోమవారం యధావిధిగా ఎవరి పనుల్లోకి వారు వెళ్ళిపోగా మధ్యాహ్నం సుమారు రెండుగంటల ప్రాంతంలో ఇంటికి మంటలు అంటుకోగా పక్క ఇంటి మహిళ చూసి గ్రామస్తులకు తెలపగా వచ్చి మంటలను ఆర్పి వేశారని అప్పటికే మొత్తం ఇంటిలో ఉన్న బట్టలు, టివి, తదితర వస్తువులతో పాటుగా, ఎనభై వేల రూపాయల నగదు కాలి బూడిదయ్యాయని ఈ ప్రమాదంలో సుమారు రెండు లక్షల ఎనభై వేల రూపాయల ఆస్తినష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నామని వీఆర్వో అప్పారావు తెలిపారు. విషయం తెలుసుకున్న రమణమ్మ హుటాహుటిన వచ్చేటప్పటికి కట్టుబట్టలు తప్ప ఏమి మిగల్లేదని ఇల్లు కట్టుకోవడానికి డ్వాక్రా సంఘంలో శనివారం ఎనభై వేల రూపాయలు అప్పు తెచ్చానని అవి కూడా మంటలకు ఆహుతి అయ్యాయని భోరున విలపించింది. ఆ కుటుంబం కష్టాన్ని చూసి పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నేడు చంద్రంపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు మంగళవారం 7న ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు 11కెవి మధురవాడ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం మధురవాడ మెయిన్ రోడ్ ఎంఎస్ఆర్ లే అవుట్, సాయి ప్రియా లే అవుట్, చంద్రంపాలెం, భాస్కర్ నగర్, సంపత్ నగర్ ఉజ్వల హాస్పిటల్ ఏరియా, వల్లీనగర్ మధురవాడ, ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్, ఆపరేషన్ ఏఇఇ ఎస్.వి.ఎస్.రామమూర్తి పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి కార్మికులకు పేస్‌యాప్ రద్దు చేయాలి :సిఐటియు డిమాండ్




అరకులోయ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త


అరకు ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులకు పేస్ యాప్ రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా జరిగింది. సిఐటియు మండల నాయకుడు పొద్దు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న కార్మికులకు చాలీచాలని వేతనాలు ఇచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నార న్నారు. పేస్ యాప్ తీసుకొచ్చి కార్మికులకు పని ఒత్తిడి గురి చేస్తున్నారని, తక్షణమే పేస్ యాప్ రద్దు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లించాలని కాంట్రాక్టు విధానం రద్దుచేసి వైద్య విధాన పరిషత్ నేరుగా పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులకు జీతాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రఘు, మోహన్, బాలన్న, ద్రౌపతి, సూర్య, వరహాలమ్మపాల్గొన్నారు.

## నేడు తగరపువలస మెయిన్‌రోడ్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు మంగళవారం 11కేవీ తగరపువలస ఫీడర్ ట్రీ కటింగ్, మరమ్మత్తుల నిర్వహణ కారణంగా ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 5గం.ల వరకు తగరపువలస మెయిన్ రోడ్, రాములమ్మ థియేటర్, తాత థియేటర్, లోకల్ ఆఫీస్ స్ట్రీట్, రాజువీధి, బంగ్లామెట్ట ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సర ఫరాకు అంతరాయం కలుగుతుందని బొట్ట రవి సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ ఏపిఈపిడిసిఎల్ కోరారు.

## 8న భీమిలి గ్రామ దేవత నూకాలమ్మ వారి చాటింపు



భీమునిపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ ఉత్సవాలు సందర్భంగా ఈనెల 8న జరుగుతుందని అధ్యక్షుడు వాసుపల్లి ఎల్లాజీ రావు(రంగ) చెప్పారు. సోమవారం ఉత్సవ కమిటీ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 23 వరకు జరుగుతాయని తెలిపారు. 20న తోలేళ్ళ ఉత్సవం, 21న అనుపు ఉత్సవం, 22న ఉగాది పండుగ, 23న పాపమ్మ ఉత్సవం జరుగునని తెలిపారు. ఈ మూడు రోజులు వివిధ సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. భీమిలి మెయిన్ రోడ్డు, చారిత్రక కట్టడాలను విద్యుత్ అలంకరణ చేస్తామన్నారు. దానికి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస రావు ఆదేశాలతో ఉత్సవాలను కమిటీ పర్యవేక్షణలో నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్ నాయుడు, కాసారపు పెద్ద ఎల్లాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ నమ్మి శేషాద్రి యాదవ్, కోఆర్డినేటర్ ముమ్మిడిశెట్టి సునీల్ పాల్గొన్నారు.


## భీమిలి జీవీఎంసీ స్పందనలో తొమ్మిది ఫిర్యాదులు

భీమునిపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

భీమిలి జీవీఎంసీలో సోమవారం స్పందనలో 9 ఫిర్యాదులు అందాయని కమిషనర్ బి.రాము చెప్పారు. టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి-4, యు.సి.డి.1, ఇంజనీరింగ్-3, రెవిన్యూ-1 ఫిర్యాదులు అందాయని చెప్పారు.

## మానవత్వం చాటుకున్న ఏపీ జెన్కో ఇంజనీరు దంపతులు

### గిరి పుత్రులకు దుస్తులు పంపిణీ



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం ఆంధ్రా సరిహద్దు గ్రామాల్లో ఏపీ జెన్కో సూపరింటెండెంట్ ఇంజనీరు అధికారి వెంకటేశ్వర రావు దంపతులు గిరిజనులకు వస్త్రాలను పంపిణీ చేసి మాన వత్వం చాటుకున్నారు. గత మూడేళ్లుగా ఏపీ జెన్కో ఎస్ఈగా పనిచేస్తున్న వెంకటేశ్వం రావు ప్రత్యేకమైన రోజులను గిరిజనులతో గడపడం అలవాటుగా మారింది. ఈ నేపథ్యంలో ఎస్ఈ వెంకటేశ్వరరావు దంపతులు కుమార్తె హారిక జన్మదినం సందర్భంగా ఆంధ్రా సరిహద్దు గ్రామం అలిగిరిలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో నివశిస్తున్న గిరిజనులకు దుప్ప ట్లు, చీరలు అందజేశారు. గిరి పుత్రులతో వ రెండు గంటలు పాటు ఆనందంగా గడిపి వారి యోగక్షేమా లను అడిగి పిల్లల్ని విధిగా పాఠశాలలకు పంపించాలని వారి అభివృద్ధికి ఇంటి పెద్దలుగా మీరు తోడ్పా టున అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఈ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏదైన ప్రత్యేక రోజులను గిరిజనులతో గడపాలని నిర్ణయించుకున్నానని, గతంలో అనేక సందర్భాల్లో ఈ ప్రాంతంలో ఉన్న పలు గిరి గ్రామలలో కార్యక్రమాలు చేపట్టానని, అయితే సమీపంలో ఉన్న ఒడిస్సా సరిహద్దు గ్రామాల్లో కూడా ఏదైనా కార్యక్రమం చేపట్టాలని అనుకున్నానని ఇందులో భాగంగా నా కుమార్తె హారిక జన్మదినం సందర్భంగా గిరిజనులకు వస్త్రదానం చేశానని ఆయన అన్నారు.



# నదుల అనుసంధానం...లింకులపై డీపీఆర్‌లు పూర్తి

## రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

దేశంలో నదుల అనుసంధానం ప్రక్రియలో భాగంగా గుర్తించిన మొత్తం 30 లింకులలో 8 లింకు ప్రాజెక్టులకు సంబంధించి సవివర ప్రాజెక్టు నివేదికలు పూర్తయ్యాయని జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర తుడు తెలిపారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ మరో 24లింకు ప్రాజెక్టులకు సంబంధించి ఫీజిబిలిటీ (సాధ్యాసాధ్యాల ) నివేదికలు కూడా పూర్తయినట్లు చెప్పారు. ప్రభుత్వ నేషనల్ పర్స్‌పెక్టివ్‌ప్లాన్‌కింద నదుల అనుసంధానం కోసం జాతీయ జలాభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడిఏ) దేశవ్యాప _ంగా 30లింకులను గుర్తించింది. ఈ లింకులన్నిటింటికీ ప్రీ ఫీజిబిలిటీ నివేదికలు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. నదులు అనుసంధాన ప్రాజెక్ట్ అమలు కోసం కేంద్రం 60 శాతం రాష్ట్రాలు 40 శాతం భరించాల్సి ఉంటుందని ఈ నిర్ణయంలతో ఎలాంటి మార్పు లేదని మంత్రి చెప్పారు. నదులు అనుసంధానం ప్రాజెక్టు అమలు దశలో మాత్రమే ప్రాజెక్ట్ నిర్మాణం వ్యయం నిధుల సమీకరణ వంటి తదితర అంశాలు చర్చకు వస్తాయని పేర్కొన్నారు.

# నెల్లిమర్ల, పూసపాటిరేగలో నాయకులు కార్యకర్తల సమావేశం

## - పార్టీ కార్యక్రమాల గురించి దిశనిర్దేశం చేసిన వై.వి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగలో నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా టీటీడీ చైర్మన్, విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లా ఇంచార్జి వై.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు. కార్యకర్తల కష్టసుఖాలు అడిగి తెలుసుకుని, పార్టీ కార్యక్రమాల గురించి దిశనిర్ధేశం చేశారు. రీజనల్ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పార్ట్ నాయకులు, కార్యకర్తలను ప్రతీ ఒక్కరిని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, స్ధానిక నెల్లిమర్ల ఎమ్మెల్యే అప్పలనాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# దిశ యాప్ మహిళలకు వరం

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య వార్షం



11లో

స్పందన అర్జీలను

# కాలపరిమితిలోగా పరిష్కరించాలి

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులకు ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి

- : జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లికార్జున



11లో

# రామచంద్రరావు మృతికి మంత్రి అమర్నాథ్ సంతాపం



విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

గాజువాక లక్ష్మి, లక్ష్మీకాంత్ సినీ కాంపెక్స్ థియేటర్స్ గ్రూప్ ఆఫ్ రామచంద్ర హోటల్స్ అధినేత సేవా కార్యకర్త గంటా రామచంద్రరావు మృతికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్ర సంతాపం తెలియజేశారు. సోమవారం రామచంద్రరావు మృతదేహం వద్ద ఆయనకు నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అమర్నాథ్ ప్రార్ధించారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రామచంద్రరావు వంటి సేవా తత్పరులు అరుదుగా ఉంటారని అన్నారు

2026 నాటికి పోలవరం

# హైడ్రోపవర్ ప్రాజెక్ట్

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్టులో భాగంగా 5338 కోట్ల వ్యయంతో చేపట్టిన 960 మెగావాట్ల హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం 2026 జనవరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఏపీజెన్‌కో తెలిపిందని కేంద్ర జలశక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ వెల్లడించారు. రాజ్యసభలో వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఏపీజెన్‌కో (ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు జరుగుతున్నట్టు వివరించారు. ఏపీజెన్‌కో ఇచ్చిన పునాది నిర్మాణం కోసం తవ్వకాల పనులు ఇప్పటికే పూర్తియ్యాయని అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తిగా అంధ్రప్రదేశ్ ప్రభుత్వం సొంత నిధులతోనే అమలు చేస్తోందని కేంద్ర ప్రభుత్వం అందుకు నిధులేమీ కేటాయించడం లేదని మంత్రి తెలిపారు.

# పోలీస్ స్టేషన్లు సెటిల్‌మెంట్ అడ్డాలు..!

## అధికారుల కనుసన్నల్లోనే పంచాయితీలు ▸▸ యధావిధిగా కొనసాగిస్తున్న మామూళ్ల పర్వం

## స్టేషన్ బెయిల్ పేరిట ముడుపుల పంట-హాడలిపోతున్న ఫిర్యాదుదారులు

## ▸▸ ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారో!




11లో

ఎవరైనా సివిల్ వివాదాల్లో తలదూరిస్తే ఉపేక్షించేది. లేదు, అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవంటూ పోలీస్ బాస్ ఎప్పటికప్పుడు కింద స్థాయి అధికారులను సిబ్బందిని హెచ్చరిస్తూనే ఉంటారు. కానీపట్టించుకునేది ఏవరు? చేయాల్సింది చేస్తారు. నడిపించాల్సింది నడిపిస్తారు. పోలీస్ స్టేషన్లనే సెటిల్‌మెంట్ అడ్డాలుగా మార్చుకొని అన్నీ రకాలు పంచాయితీలు జరుపుతూనే ఉంటున్నారు. ఉన్నతాధికారులు పట్టించుకోనేదెప్పుడు! కలెక్షన్ కింగ్‌లు మారేదెప్పుడు..!

# కొట్లాటలో పలువురికి గాయాలు

## - భూ వివాదంలో రౌడీలు అర్ధరాత్రి హాల్‌చల్





11లో

# జివిఎంసిలో స్పందనకు 70 వినతులు



11లో

# 19వ వార్డులో మౌలిక వసతులు కల్పిస్తాం

## - జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు



11లో

# అంగరంగ వైభవంగా భావనా ఋషి -భద్రావతి కళ్యాణం



5లో



అన్నపురెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

# 87వ వార్డు సీనియర్ నాయకులు, కన్వీనర్లు



11లో





ఎస్‌సిడబ్ల్యూ 7 రాష్ట్రాల మహిళా ఎమ్మెల్యేల కోసం జెండర్ రెస్పాన్సిప్ గవర్నెన్స్‌పై సోమవారం వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు (విశాఖపట్నం, ప్రభాతవార్త)

# సీఎం రుణం తీర్చుకోవడం కోసమే...



## వైసీపీ తరపున ప్రచారం నిర్వహిస్తున్నా..
## - వైసీపీలో టికెట్ ఇస్తే పోటీ చేస్తా
## - లేకపోతే టికెట్ ఇచ్చిన అభ్యర్థికి సహకరిస్తా
## : మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు

పాయకరావుపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మాజీఎమ్మెల్యే చెంగల వెంకటరావుకు అధిష్టానం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇస్తుందన్న హామీతో నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నారనే ప్రచారానికి మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు తెరదించారు. గత కొద్దిరోజులుగా మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు స్థానిక జిల్లాపరిషత్ అతిధిగృహంలో తిష్టవేసి అక్కడనుండి నియోజకవర్గం అంతా తిరుగుతూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని సమస్యలు పరిష్కరిస్థానని హామీ ఇస్తూ వైసీపీనివచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీంతో 2024 ఎన్నికల్లో చెంగలవెంకటరావుకే వైసీపీ టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం జోరందుకుంది. ఈ నేఫద్యంలో ప్రస్తుతం ఎమ్మెల్యేగా పనిచేస్తున్న గొల్లబాబూరావు ఆయన వర్గీయులు చెంగలవెంకట్రావుపై గుర్రుమని ఉన్నట్లు తెలిసింది. ఈఊహాగానాలను తెరదించేందుకుగాను సోమవారం జిల్లాపరిషత్ అతిధిగృహంవద్ద చెంగలవెంకటరావు విలేఖరుల సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పెట్టారు. టికెట్‌విషయమే అధిష్టానం నుంచి తనకు ఎలాంటి హామీరాలేదని ఒకసామాన్య కార్యకర్తగా వైసీపీ తరుపున ప్రజల్లోనికి వెళ్ళి ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఇతరత్రా వైసీపీ పెద్దల దృష్టికి సమస్యలు తీసుకువెళ్ళి వాటిపరిష్కారానికి కృషి చేస్తు న్నట్లు చెప్పారు. తాను ఆర్థికంగా చాలా కష్టాల్లో ఉన్నానని తనకుమారుడు చికిత్సనిమిత్తం ఆసుపత్రిలో చేర్పించినప్పుడు సుమారు రూ12 లక్షలకు పైగా బిల్లు అయ్యిందని సీఎం జగన్‌కు 2019లో తాను ఎలాంటిసహకారాలు అందించనప్పటికీ నాకష్టాలు గుర్తించి సీఎంరిలీఫ్ ఫండ్ కింద రూ12 లక్షలు చెల్లించి తనను ఆదుకున్నారని అన్నారు. తనను కష్టాల్లో ఆదుకున్న జగన్ రుణం తీర్చుకోవాలన్న ఉద్దేశ్యంతోనే అధిష్టానం తనకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వనప్పటికీ నియోజకవర్గంలో వైసీపీ గెలుపుకోసం కృషిచేస్తున్నానని అన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే గొల్లబాబూరావుగాని మరి ఏఇతర అభ్యర్థులుగానీ వైసీపీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినా వారిగెలుపుకోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. వైసీపీ తనకు టికెట్ ఇచ్చినా ఇవ్వకపోయినా ఆపార్టీ రుణం తీర్చుకోవడమే లక్ష్యంగా పనిచేస్తా నని అన్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా మెయిన్‌రోడ్ సమస్య పరిష్కరించాలని ఈరోడ్డు విస్తరణ చేయడంతో పాటు సెంట్రల్ లైటింగ్ అండర్‌గ్రౌండ్ డ్రేనీజీ సిస్టమ్ తదితర సౌకర్యాలు కల్పించాలన్నదే తనలక్ష్యమని అదేవిధంగా వైజంక్షన్‌లో వైఎస్సాఆర్ విగ్రహం ఏర్పాటుచేయాలని అలాగే నక్కపల్లిలోని ఉపమాక వేంకటేశ్వరస్వామి దేవస్థానం మరింత అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. బంగారుపాలెంలో నావెల్‌బేస్‌కోసం కృషిచేసి మత్సకారుల సమస్య పరిష్కరిస్థానన్నారు. జగన్ సీయం అయిన తరువాత స్థానికంగా ఉన్న ఫ్యాక్టరీలలో స్థానికులకు 75శాతం ఉద్యోగాలు కల్పిం చాలని చెప్పారని ఆమాటలు ఏఒక్క ఫ్యాక్టరీ నెరవేర్చడంలేదని ఆహామీ నెరవేర్చేందుకు కృషిచేస్తానని అన్నారు. ఈసమస్యలను సీయం దృష్టికి తీసుకువెళ్ళి తద్వారా సమస్యలు పరిష్కరించేందుకు తోడ్పడతానన్నారు. 2024 నాటికి దేవుడి దయవల్ల తనకోర్టు కేసులన్నీ క్లియరెన్సుఅయ్యి సీయం జగన్ తనకు టికెట్‌ఇస్తే పోటీచేస్తానని లేకపోతే ఒకసామాన్య కార్యకర్తగా టికెట్ ఇచ్చిన అభ్యర్థి గెలుపుకోసం కృషిచేస్థానని అన్నారు. త్వరలోనే పాయకరావుపేటలో కార్యాలయం ఏర్పాటుచేయనున్నట్లు తెలియచేసారు.

# ఎన్ఆర్‌డబ్లుఎస్ షెడ్‌ల పనులపై ఇఓపిఆర్‌డి పర్యవేక్షణ

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం అరట్ల కోట, మంగవరం, ఎస్‌డ్లపిసి షెడ్‌లను సోమవారం మండల పంచాయితీ విస్తర ణాధికారి చంద్రశేఖర్ పరిశీలించారు. ఎన్‌ఆర్‌డ్లఎస్ పథకంలో భాగంగా పనులపై పర్యవేక్షించారు.పనులు త్వరిగతిన జరగాలని మంగవరంలో ఏర్పాటుచేసిన ప్రత్యేకసమావేశంలో తెలిపారు. వారంలో ఒకసారి మండలంలో అన్నిపంచాయితీల కార్యదర్శులతో ఎంపీడీఓ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలియచేసారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నక్కపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం నక్కపల్లి సిహెచ్‌సినందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కంటిశస్త్రచికిత్స శిబిరం నుంచి 22మంది వృద్ధులను ఆపరేషన్ల కొరకు విశాఖపట్నం ప్రాంతీయ నేత్ర వైద్యశాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిం టెండెంట్ జి.జనార్దన్ మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని నక్కపల్లి సిహెచ్‌సి నుండి ప్రతినెలా అధికసంఖ్యలో ఎన్‌టిఆర్ ఆసుపత్రికి అలాగే శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రులకు శస్త్రచికిత్సల కొరకు అధికసంఖ్యలో వృద్ధులను తరలిస్తున్నారని తెలిపారు.నియోజకవర్గంలో కంటివెలుగు ఆప్తాల్మిక్ ఆఫీసర్ మజ్జిగణపతిరావు ఆధ్వర్యంలో జరిపిన ఈ క్యాంపు నందు సుమారు 46 మందికి నేత్రపరీక్షలు జరిపారు. విజన్‌సెంటర్ సిబ్బంది కన్నూరివంటి వైద్యసిబ్బంది తమ సేవలను అందచేసారు.

# రూ.93 లక్షలతో మాకవరపాలెంలో ఇంటింటికీ కొళాయిలు ప్రారంభం

మాకవరపాలెం ఫిబ్రవరి 6 ప్రభాత వార్త



మాకవరపాలెం గ్రామప్రజలకు రూ.93 లక్షల వ్యయంతో తాగునీరు కోసం ఇంటింటికి కుళా యి అందుబాటులో వస్తుందని స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు.ఈమేరకు సోమవారం మండల కేంద్రం మాకవరపాలెంలో ఇంటింటి కుళాయి ఏర్పాటును వైఎస్సార్ పనులు ప్రారంభించారు. మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు ఎంపీటిసి సభ్యులు రుత్తల సర్వేశ్వరరావు(సర్వం) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా మండలంలో చాలా గ్రామాలకు ఇంటింటి కుళాయి పథకం ఇప్పటికే ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మేజర్ పంచాయితీ మాకవరపాలెం ఈపథకం క్రింద రూ.93లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీంతో తాగునీరు కోసం మాకవరపాలెం ప్రజలకు పూర్తిస్థాయిలో మంచినీరు అందుబాటులోనికి వస్తుందన్నారు. ఈసందర్భంగా ఇంజనీరింగ్ అధికారులతో ఆయన మాట్లాడుతూ పనులు వేగవంతంగా జరపాలని రాబోయే వేసవికి ప్రతీ ఇంటికి కుళాయి ఏర్పాటు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్‌రావు మాకవరపాలెం పంచాయితీ కార్యదర్శి సుదర్శనరావు గ్రామీణ మంచి నీటిపారుదల ఇంజనీర్ శివకుమార్ వైసిపి సీనియర్ నాయకులు గొంతిన వరిబాబు పెట్ల బద్రాచలం కోళ ఈశ్వరరావు పెట్ల దొరబాబు రుత్తల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు, మేకలకు వ్యాక్సిన్ వేయించాలి



కశింకోట, జనవరి 6, ప్రభాతవార్త

గొర్రెలకు, మేకలకు పిపిఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని నర్సింగపల్లి పశువైద్య అధికారి డా.చైతన్య మని తెలిపారు. నూట్ల గుంటల పాలెం పంచాయితీ త్రిపుర వాని పాలెంలో 300 గొర్రెలకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారుడు వ్యాధి వలన ముక్కునుండి చీము రావడం,జ్వరం,బరువు తగ్గిపోవటం వంటి లక్షణాలు ఉంటాయన్నారు.నర్సింగపల్లి పశు వైద్యశాలలో 2700 డోసులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాజేష్, అశ్విని పాల్గొన్నారు.

# మలేషియాలో మెలకా విశ్వవిద్యాలయంతో విశాఖకు చెందిన ఆర్ఆర్‌బిటీ ఒప్పందం

గాజువాక, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



మలేషియాలో ప్రముఖ విశ్వ విద్యాలయం అయిన మెలకా విశ్వ విద్యాలయంలో జరిగిన బ్లాక్ చైన్ అంతర్జాతీయ సెమినార్‌లో బ్లాక్ చైన్, డిజిటల్ కరెన్సీ, క్రిప్టో పై అవగాహన కల్పిస్తూ చౌత్య ఒప్పం దం ఆర్‌ఆర్ గ్రూప్ తో చేసుకోవడం జరిగింది. సదస్సులో భారతదేశం నుండి డాక్టర్ రత్నరాజు, వంశీ, వీరామహా పాల్గొనగా, మలేషియా నుండి డాక్టర్ అబ్దుల్ రజాక్ బిన్ ఇబ్రహీం, డాక్టర్ దటిన్‌జం, డాక్టర్ మస్తకిర్ మున్ణా, డాక్టర్ వెస్సెల్ ఇటి, ఈ చౌత్య ఒప్పందంతో మలేషియాతో వాణిజ్యపరమైన మెలుకువలు నేర్పిస్తూ యువతకు ఎంతో మేలు జరుగుతుందని త్వరలో అంతర్జాతీయ వాణిజ్య, వ్యాపార సదస్సు కూడా మలేషియాలో ఏర్పాటు చేస్తున్నట్లు రత్నరాజు తెలిపారు.

# ఇళ్ల స్థలాల ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నక్కపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



ఇళ్ళస్థలాల ఆక్రమణలపై నక్కపల్లి మండలం చినతీనార్లకు చెందిన ఆంధ్రమత్సకార జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరియా సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదుపత్రం ద్వారా సమస్య తెలియచేసారు. మండలంలో చినతీనార్ల గ్రామంలో సర్వేనెంబర్ 145లో 8.82సెంట్లు శ్మశానభూమి ఉందని అందులో మాపూర్వీకులు కంబాల రాజన్న శ్మశానంనకు వాడుకొనేందుకు ఒకచెరువు కూడా తవ్వించినట్లు తెలిపారు. ఆచెరువు ఈమధ్య సుమారు 4 నెలల క్రిందట గ్రామసర్పంచ్ అధికారులు అనుమతులు లేకుండా జేసీబీతో కప్పేసారు. ఆభూమి ఇళ్ళస్థలాలకు వద్దని అదిశ్మశానం భూమని వేరే ఎక్కడైనా ఇళ్ళస్థలాలు ఇవ్వడంని రాష్ట్రహైకోర్టుకు గ్రామస్థులు వెళ్ళగా అప్పుడు ఉమ్మడి జిల్లాకలెక్టర్ 8.92సెంట్లు భూమిలో నుండి య3.50సెంట్లు మాత్రమే జగనన్న ఇళ్ళస్థలాలకు ఇవ్వమని నోట్‌పై చేసి కలెక్టర్ రాష్ట్రహైకోర్టుకు ఇవ్వగా కోర్టువారు 3.50 సెంట్లు భూమిమాత్రమే ఇవ్వగా అది దాటి చాలామందివారు వారు ఇష్టంవచ్చిన అనర్హులకు ఇళ్ళస్థలాలు ఇచ్చారు. ఆఇళ్ళస్థలాలు లబ్ధిదారులు స్థలం వద్ద పెట్టి విచారణ చెయ్యమని అలాగే చెరువు ఎవరి అనుమతులతో కప్పారని ఎంతభూమి ఇళ్ళస్థలా లకు ఇచ్చారో ఇంకా ఎంతభూమి శ్మశానంనకు ఉంచారో అన్న వాటిపై ఎంక్వయిరీ చేయమన్నామని ఈ విషయం జిల్లాఅధికారులు అలాగే మండలఅధికారులకు పిర్యాదులు చేసినా నేటికీ చర్యలు తీసుకోలే దన్నారు. ఈస్థలంలో రాజకీయం చేయడంతో అనర్హులకు ఇళ్ళస్థలాలు వచ్చినట్లు చెప్పారు. వాళ్ళు ఇళ్ళుకడితే అప్పుడు వాస్తవాలు బయటపడతాయన్నారు. శ్మశానం అన్న భయంతో వారు కట్టకుండా గ్రామంలో ఉన్న పేదలను ఇప్పుడు వెంటనే ఇళ్ళు కట్టకపోతే మీపేర్లు తొలగిస్థామని బెదిరిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే వారికి రాజకీయంగా వత్తాసు పలుకుతున్నారని అధికారులను అడిగితే వాళ్ళ నుండి కూడా స్పందన లేదన్నారు. జగన్మో హన్‌రెడ్డి కలలు గన్న గ్రామస్వరాజ్యం తీసుకువచ్చి కులాలకు మతాలకు పార్టీలకు సంభందం లేకుండా అన్నిపథకాలు అందాలని అన్నారు. తక్షణం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాల్సిందిగా వీరు కలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదుద్వారా కోరారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలిఃనాగిరెడ్డి



గాజువాక, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

టీఎన్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో నువ్వే మా జగనన్న కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. 66, 72, 73వార్డులో సచివాలయ కన్వీనర్, సచివాలయ గృహ సారధులు, ప్రతీ వార్డులో ప్రతీ ఇంటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథ కాలను ప్రచారం చేసి ఈ నాలుగు సంవత్స రాలలో చేసిన గాజువాక అభివృద్ధిని ప్రజలకు తెలియపరిచి 2024లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసే విధంగా ఈ పథకాలను ఇంటింటికి వెళ్లి తెలిపాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహ్మద్ ఇమ్రాన్, భూపతిరాజు సుజాత, 72వ వార్డు వైసీపీ ఇం చార్జి సిరట్ల శ్రీనివాస్, గాజువాక క్లస్టర్2 ఇంచార్జి రాజాన వెంకటరావు, రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎస్ ఎండీ గౌస్, వైసీపీ నాయకులు పెదిరెడ్ల ఈశ్వరరావు, మైనార్టీ మదీనాభాషా, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులు, పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# 75వ వార్డులో గడప గడపకు వైసీపీ ప్రభుత్వం



గాజువాక, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

జీవీఎంసీ 75వ వార్డు సచివాలయం పాత అయ్యన్నపాలెం, గొందేశి వీధి, ధర్మాల వీధి, అయ్యన్నపాలెం ప్రాంతాల్లో సోమవారం గడపగడపకు వైసీపీ ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించడం ఏ ఒక్క ఇంటిని ఏ ఒక్క లబ్దిదారుడుని వదలకుండా అందరినీ కలిశారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, మార్టుపూడి పరదేశి, గొందేశి మహేశ్‌రెడ్డి, కొయ్య భారతి, గొందేశి రమణారెడ్డి, ములకలపల్లి వెంకటేశ్, గొందేశి పెద్దిరెడ్డి, గేదెల మధుసూధన్‌రెడ్డి, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, పిట్టారెడ్డి, గొందేశి నాగిరెడ్డి, నీలాపు పెంటయ్యరెడ్డి, కోరుబిల్లి గోవింద్, గొందేశి పైడిరెడ్డి, కాకినాడ పెంటారావు, గొందేశి సుమన్‌రెడ్డి, ఉరుకూటి సింహాద్రి, గొందేశి ప్రకాశ్, గొందేశి రాము, వంశీకృష్ణ, రమణ, మారిటిపూడి ప్రదీప్‌చంద్ర, పలివేల మనోజ్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి...

గాజువాక,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విశాఖ జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచనల మేరకు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ సూచనలతో వార్డు సెక్రటరీ బి.సత్తిబాబు ఆధ ర్వర్యంలో ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా ఇంటికి వెళ్లి ప్రజలు పడుతున్న ఇబ్బందులు సమస్యలు గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ అధికార ప్రభుత్వం నిబంధనల పేరుతో పథకాలు తీసేసి పేద ప్రజలను ఇబ్బందులుకి గురి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెపుతారన్నారు. రాక్షస పాలన నుంచి విముక్తి రానున్న రోజుల్లో వస్తుందని రామరాజ్యం టీడీపీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్నరాజు, జిల్లా కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాస్, సూరిశెట్టి పెంటారావు, కొణతాల రామకృష్ణ, కాంద్రేగుల రామకృష్ణ, దేవుళ్లు, వార్డు మహిళ అధ్యక్షు రాలు భాగ్యలక్ష్మీ, మల్ల రాము, సుందరపు అప్పలరాజు, మింది గోవిందా తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై జోనల్ కమిషనర్‌కు వినతి



గాజువాక, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

గాజువాక జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలంకి గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కర్ణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు చోట్ల జనావాసాల మధ్య పందుల సంచారం నివారణ చేయాలని, నిలిపివేసిన వృద్ధాప్యఫించన్లు మంజూరు చేయాలని, గంగవరం పోర్టు రోడ్డు నుండి కణితిరోడ్డు పాతకర్ణవానిపాలెం వైజంక్షన్ మీదుగా జగ్గుజంక్షన్ రోడ్డు వరుకు గంగవరం పోర్టు నుండి వచ్చే భారీ లోడు వాహనాల రాకపోకల వలన విపరీతమైన కాలుష్యం, ట్రాఫిక్ సమస్య తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బొండా యల్లాజీరావు, గూటూరు శంకర్‌రావు, వెంటకరావు, రాజశేఖర్, రంజిత్, రాహూల్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్య నా సమస్యగా భావిస్తా

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



విద్యార్థుల సమస్యను నా సమస్యగా భావిస్తానని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, జెడ్పీచైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్రలు సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం మరల ముంచంగిపుట్టు రావడంపై విద్యార్థులంతా ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ విద్యార్థులు 18కి.మీ దూరంలో ఉన్న పెదబయలు వెళ్లి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు రాయడం తనకు తీవ్రంగా బాధించిందని, దీంతో ఇంటర్ ఉన్నతాధికారులతో తీవ్రంగా యుద్ధంచేసి మరలా పబ్లిక్ పరీక్షల ఇంటర్ కేంద్రం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అరకు అసెంబ్లీ పరిశీలకులు కొండలరావు, ఎంపీపీ అరిసెల సీతమ్మ, స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ సోశ సోమేశ్వరి, వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చెట్టి గంగాధర్ స్వామి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వెంగడ రమేష్, ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, వైసీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నేతలు పాల్గొన్నారు.

# రూ.962 కోట్లతో కాఫీ విస్తరణకు ప్రతిపాదనలు

## ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ

పాడేరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



రానున్న ఐదేళ్లలో ఏజెన్సీలో పెద్ద ఎత్తున కాఫీ విస్తరణకు రూ.962 కోట్లఓ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. కాఫీ అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. సోమవారం ఐటిడిఏ డా.బి.ఆర్.అంబేద్కర్ సమావేశ మందిరంలో కాఫీ అధికారులు, ప్రగతిశీల కాఫీ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో 2 లక్షల 13 వేల మంది గిరిజన రైతులు కాఫీ సాగు చేస్తున్నారని చెప్పారు. 2015లో మంజూరు చేసిన కాఫీ ప్రాజెక్టు 2023-24 ఆర్థిక సం.తో ముగిసిపోతుందన్నారు. లక్ష ఎకరాల్లో నీడతోటలు, 50వేల ఎకరాల్లో కాఫీ పునరుద్ధరణ, 75వేల ఎకరాల్లో కాఫీ తోటలు విస్తరణ చేయడం జరిగిందన్నారు. 2020 జూలై నుంచి 9 విడతల్లో 1.08 లక్షల ఎకరాలకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆయా భూముల్లో కొంత మేరకు కాఫీ సాగు చేస్తున్నారని, మిగిలిన భూముల్లో కాఫీ సాగు విస్తరించడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కాఫీ విస్తరణకు కాఫీ అధికారుల ఆలోచనలకు కాఫీ తోటల్లో ప్రగతి సాధిస్తున్న రైతుల సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకుని కాఫీ విస్తరణ, పునరుద్ధరణ, సిల్వర్ ఓక్, నీడనిచ్చే పనస, నేరేడు సంపంగి, కొండ మామిడి మొక్కలు రైతులకు అందించాలన్నారు. విస్తరణకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని చెప్పారు. కాఫీ రైతులు కాఫీ కల్లాలు నిర్మించుకోవడానికి రూ.1కోటి 35 లక్షలతో కాఫీ బోర్డుకు ప్రతిపాదనలు పంపించా మన్నారు. కాఫీ రైతుల పిల్లలు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఏడాదికి రూ.2250లు ఉపకార వేతనాలు, వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు రూ.3750లు ఉపకార వేతనాలు కాఫీ బోర్డు నుంచి అందించడానికి ప్రతిపాదిం చామన్నారు. గిరిజన కాఫీ రైతులు మాట్లాడుతూ మిక్సిడ్ షేడ్‌తో పాటు అధిక ఆదాయాన్నిచ్చే కమల, దాల్చిన చెక్క ముక్కలు, లవంగం, యాలికలు మొక్కలను రైతులకు పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వెంకటేశ్వరరావు, కాఫీ సహాయ సంచాలకులు ఎన్.అశోక్ 11 మండలాల కాఫీ ఎఇఓలు, హార్టీకల్చర్ కన్సల్టెంట్లు, కాఫీ రైతులు పాలిక లక్కు కంటా రాజారత్నం, లంకెల విశ్వేశ పాత్రుడు పాల్గొన్నారు.

# సచివాలయ కన్వీనర్లకు శిక్షణ తరగతులు

గాజువాక, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జీవీఎంసీ 74వ వార్డు పరిధిలో ఉన్న అన్ని సచివాలయాల పరిధిలో ఉన్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లుకు స్థానిక కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో వంశీరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వాటి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ ఉన్న వాలంటీర్ వ్యవస్థను మరింత పటిష్టం చేయడంలో భాగంగా సచివాలయం క్వీనర్‌లు, గృహసారధులను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడంలో అలాగే ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందవల్సిన పథకాలు, అత్యవసర సేవలు ఏ విధంగా అందించాలో శిక్షణ తరగతుల ద్వారా క్లుప్తంగా వివరించారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, కార్పొరేటర్ శంకుస్థాపన



గాజువాక, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నామని స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధిలో భాగంగా జీవీఎంసీ 74వ వార్డు పరిధిలో పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం చేశారు. కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం నియోజకవర్గంలో ఉన్న ప్రతీ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడమే కాకుండా పనులను పూర్తి చేయడం జరిగిందని మిగిలిన పనులు కూడా సత్వరమే పూర్తి చేస్తామని ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని చెప్పారు. కార్యక్రమంలోఎన్వై నాయుడు, గొందేశి సత్యారావు, దల్లి పైడికొండ, త్రినాధ్, జీవీ రమణ, కోననాయుడు, సీతారాం, రామకృష్ణ, జీవీఎంసీ ఏఈ ఎస్ వెంకటరావు, సచివాలయం సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంధ బాలికల పాఠశాలకు దివీస్ సహాయం

భీమునిపట్నం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



ప్రభుత్వ అంధ బాలికల ఆశ్రమ పాఠ శాలలో నాణ్యమైన విద్యను అందిం చేందుకు కావాల్సిన సహాయ సహకారా లు దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ అందిస్తుందని కార్పొరేట్ సామాజిక బాధ్యత అధికారి ఇఎస్ నాగరాజు అన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా పాఠశాలలో ఒక ఉపాధ్యాయురాలిని, ఇద్దరు విద్యా వాలంటీర్ ఒక సంగీత ఉపాధ్యాయురాలిని, ముగ్గురు సహాయకులను నియమించి నెలకు రూ.55వేలు గౌరవ వేతనాలను అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలకు వీరు సహకరిస్తారని, పాఠశాలలో దివీస్ చేఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి అన్ని ల్యాబ్, సైన్సు ల్యాబ్‌లను అంధ బాలికలు ఉపయోగించుకునేందుకు సహకరిస్తారని ఇఎస్. నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనవరి నెలకు సంబంధించి గౌరవ వేతనాలను ప్రధా నోపాధ్యాయులు ఎం.మహేశ్వరరెడ్డి చేతుల మీదుగా సిబ్బందికి అందజేశారు. గడిచిన తొమ్మిది సం. లుగా అదనపు సిబ్బందిని పాఠశాలకు కేటాయిస్తున్నామని, వీరికై సంవత్సరానికి రూ. 6.00 లక్షలు వెచ్చిస్తున్న దివీస్ యాజమాన్యానికి అంధ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# ముగిసిన ఆశ కార్యకర్తల శిక్షణ



పీఎం పాలెం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో గల శిక్షణా సమావేశ కార్యాలయంలో పట్టణ ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న ఆశా కార్యకర్తలకు 6,7 మాడ్యుల్స్‌పై శిక్షణా కార్యక్రమం 5 రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ మాతా, శిశు మరణాలు సంభవించకుండా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మాతా, శిశు సంరక్షణ బాధ్యతలను చేపట్టవలెనని ఆదేశించారు. ప్రతీ గర్భవతిని 12 వారాలలోపు నమోదు చేయవలెనని, హెల్త్ చెకప్ నిర్వహించవలెనని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు జరిగేటట్టు ప్రోత్సహించాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో 108 వాహనాల ద్వారా సమీప ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆదేశించారు. ప్రతీ ఆశా కార్యకర్త తమ పరిధిలో గల గృహాల సందర్శన చేయాలని, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కలగచేయాలని ఆదేశించారు. ప్రతీ ఆశా కార్యకర్త 10 ప్రగ్నన్సీ కిట్స్ అందుబాటులో ఉంచుకోవాలని, 12 వారాలలోపు గర్భవతులను నమోదు చేయవలెనని ఆదేశించారు. కిల్కారి మొబైల్ యాప్ ద్వారా డా.అనిత సలహాలు, సూచనలు అందచేయబడుతున్నాయని తెలిపారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కలుగ చేయాలని, మలేరియా, డెంగ్యూ నిర్ధారిత ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ శుక్రవారం, డ్రైడే - ఫ్రైడే కార్యక్రమం లో పాల్గొనవలెనని ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ మొదటి మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించి నెలవారీ నివేదిక వైద్యాధికారికి అందజేయాలని తెలిపారు. ఈ శిక్షణలో డా.బి.ఉమాపతి, సత్యవతి, కె.ధర్మేంద్ర, వై.స్వర్ణలత, లక్ష్మి, హెల్త్ ఎడ్యుకేషన్, మణికుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపిపిని సన్మానించిన మహిళా సంఘాలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి యంపిపి గోము వెంకట లక్ష్మిని మహిళా సంఘాలు ఘనంగా సన్మానించారు. సోమవారం రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య సమావేశం అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన జరిగింది. 10 సం.లు మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో మరుగుదొడ్లుకు నీటి సౌకర్యం, నీరు కోసం ఇబ్బందులు పడటం జరిగేది. మండలపరిషత్ నిధులు రూ.2.5 లక్షలతో నీటి సమస్యను పరిష్కారంకు బోరు, మోటార్, పైపు లైన్లను ఏర్పాటు చేయడంతో అద్యక్షురాలు వరలక్ష్మి అద్యక్షతన యంపిపిని ఘనంగా సన్మానించారు. పూల మాలలు వేసి శాలువాని కప్పి జ్ఞాపికలను అందించి మహిళలు సత్కరించారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, ఏపిఓ ఆదినారాయణ, మండల సమైఖ్య ప్రతినిధులు పూసం లింగమ్మ, తిర్రి వరలక్ష్మి, బీరబోయిన జోగారత్నం, సత్యవతి, సిసిలు సూర్యనారాయణ, నిర్మల, పూర్ణిమ, గౌరమ్మ, సింహాచలం, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, అనూష, విఓలీడర్లు అందరూ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## 25వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



25వ వార్డు సీతంపేట కృష్ణుడి గుడి, రాజేంద్రనగర్ పిండి మిల్లు, తదితర ప్రాంతాల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 25వ వార్డు కార్పొరేటర్, సీబీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవిందరావుతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూన్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా ఈ ప్రభుత్వం




పనిచేస్తుందని అన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి అర్హత గల ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలనే తపనతో వార్డు గ్రామ వాలంటీర , గృహ సారధులు సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసి అర్హత గల వారిని గుర్తించి సంక్షేమ ఫలాలను వారి వద్దకే వెళ్ళి అందించే విధంగా ఏర్పాట్లు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ నూకరాజు, రాయుడు శ్రీను, 25వ వార్డు నాయకులు, భోగవల్లి గోవింద్, సానబోయిన సురేష్, పోతు బంతి హరికృష్ణ, సారిపల్లి సంతోష్, లక్ష్మణ్‌కుమార్, ముప్పల రాజా, సారిపల్లి గంగరాజు, నమ్మి వెంకట్, బూర గోవింద్, కె వేణుగోపాల్, సేమట్ల వెంకటేష్, సీనియర్ నాయుకులు 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, కిరణ్‌రాజు షేక్ బాబ్జి, అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా ప్రభుత్వ కళాశాలలో ఇంటర్నెట్ షిప్, అప్రెంటిషిప్ నిర్వహణ



విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో ఇంటర్నెట్ షిప్, అప్రెంటిషిప్ నిర్వహణ, లర్నింగల్ మేనేజ్మెంట్ సిస్టంపై మూడు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రాము చివరి బ్యాచ్‌కి ప్రోగ్రామ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 6 నుంచి 8వ తేదీ వరకు జరుగును. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్మి నోడల్ రిసోర్స్ సెంటర్ అయినటువంటి కృష్ణా కళాశాల అధ్యాపకులు నోడల్ రిసోర్స్ సెంటర్ పరిధిలోని 12 కళాశాలల నుంచి అధ్యాపకులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డా.ఐ విజయబాబు మాట్లాడుతూ నైపుణ్యానికి పదును పెట్టి సరైన విధానంలో అమలుపరిచి విద్యార్థులకు అందించడంలో అధ్యాపకుల పాత్ర ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల రిసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్ డా.పి శ్రీవాణి, ఇంటర్న్‌షిప్, అప్రెంటిషిప్ కోఆర్డినేటర్స్ డా.జి రాజశేఖర్,మాస్టర్ ట్రెయినర్ డా. జి శ్రీనివాస్‌రావు, డా.సిహెచ్ లలిత, డా.కె రవిబాబు, డా. స్వామినాయుడు, డా.నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా కాలేజీ మోడల్ రిసోర్స్ సెంటర్ పరిధిలోని డిగ్రీ కళాశాలలో, ఇతర కళాశాలల నుంచి అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రిపబ్లిక్ పెరేడ్‌లో పాల్గొన్న వలంటీర్లను అభినందించిన ఏయూ వైస్ ఛాన్సలర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



ఎంతో ప్రతిష్టాత్మకంగా భారత ప్రభుత్వం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ముగ్గురు ఎయూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వలంటీర్ల జనవరి నెల 1వ తేదీ నుంచి 25వ తేదీ వరకు శిక్షణ పొంది జనవరి 26వ తేదీన రిపబ్లిక్ పెరేడ్ క్యాంప్‌లో పాల్గొని తిరిగి వచ్చి ఏయూ వైస్ ఛాన్సలర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ పివిజిడి ప్రసాదరెడ్డి వలంటీర్లను అభినందించారు. అదేవిధంగా జాతీయ అవార్డు అందుకున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్ల దనియాల సాయిని కూడా అభినందిస్తు ఇలాంటి గొప్ప శిబిరాలలో పాల్గొనడం వలన వలంటీర్లలో క్రమశిక్షణ అంకితభావం దేశభక్తి పెంపొందుతుందని అన్నారు. అదేవిధంగా ఎయు నుంచి ఇంతమంది వలంటీర్ల ఎంపిక కావడం, అవార్డులు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎస్ హరనాథ్ ఐటిఐ కోఆర్డినేటర్ డా. పి రామచంద్రరావు, పెరేడ్‌లో పాల్గొన్న వలంటీర్లు జె వాసు, ఏయూ కాలేజ్ వివిఎస్ఎన్ లక్ష్మణ్, సైన్స్ కళాశాల, పి రమ్య, ఆదిత్య పాల్గొన్నారు. అంతకుముందు వలంటీర్ల ఏయూ ఉపకులపతి ని కలిసి ఢిల్లీలో వారు పాల్గొన్న రిపబ్లిక్ డే పెరేడ్ విశేషాలు, వారు రాష్ట్రపతిని ఉపరాష్ట్రపతిని, ప్రధాన మంత్రిని, రాష్ట్ర గవర్నర్‌ను, మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి వారితో ముచ్చటించారు.

# గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి టెస్టులు వెంటనే చేయాలి

## నేషనల్ సర్వలైన్స్ డాక్టర్ పుష్పాంజలి



అగనంపూడి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి టెస్టు వెంటనే చేయాలని నేషనల్ సర్వేలెన్స్ డాక్టర్ పుష్పాంజలి అన్నారు. సోమవారం అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి పనితీరును పరిశీలించారు. దేశంలోని ఏ పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి సోకకూడదని కేంద్రం అనేక నిధులను కేటాయిస్తుందని, ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీకి హెచ్ఐవి టెస్టు సక్రమంగా చేయాలని ఆమె సూచించారు. ఆమెతో పాటు డిప్యూటీ డిఎంహెచ్ఓ పూర్ణదొరబాబు, స్థానిక సూపరింటెండెంట్ పి.ఉష, ఆర్ఎంఒ గోపికృష్ణ, డాక్టర్ ఆశాలత, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ శౌర్య ఎడ్యుకేషనల్ సొసైటీ లిటిల్ స్టెప్స్ స్కూల్ వార్షిక దినోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త




పిఎమ్‌పాలెం లోని శ్రీ శౌర్య ఎడ్యుకేషన్ సొసైటీ వారి లిటిల్ స్టెప్స్ స్కూలు వార్షిక దినోత్సవం శిల్పారామ కళ్యాణ మండపంలో అధ్యక్షులు జగదీష్‌వర్మ కార్యదర్శి శైలజ, ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణలక్ష్మి, ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. వార్షిక రిపోర్టును చదువుతూ తమ పాఠశాల భావనోద్దేశ్యాన్ని కారా్యచరణాత్మకంగా విద్య నందిస్తున్నదన్నారు. ప్రత్యేక అతిధులుగా రాజీవ్‌గాంధీ యానవసేవ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, సాలూరు వెంకటేశ్వరరావు, విశ్రాంతి స్పెసల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ అల్లూరి సుబ్బరాజు, విశ్రాంతి ఉపకలక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసు నుంచి పాఠ్యాంశాలతో పాటు మనసులో నాటుకున్న లలిత, కళ క్రీడభావం, నైతిక విలువలు సమాజానికి మంచి ఫలాలనిస్తుందన్నారు. వివిద సందేశాత్మక అంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనతరం వివిధ అంశాలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు పతకాలు సర్టిఫికేట్లును అందజేశారు.

# సంతూర్ ఆరెంజ్ ఆల్-ఇన్-వన్ స్కిన్‌కేర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

శీతాకాలం రంగురంగుల వసంతకాలం ఆనందం ఉత్సవాలు ,సంతోషాలను తీసుకువస్తుంది. హాట్ చాక్లెట్ తాగుతూ దుప్పటి కింద ఉండాలనే కోరికతో పాటు అవకాశం లభిస్తే ప్రయాణించాలని కూడా కోరుకుంటాము ఈ ఉత్సవాలతో పాటు సీజన్ పొడి చర్మాన్ని కూడా తెచ్చిపెట్టడం పొడి చర్మం దురద కలిగిస్తుంది. పొలుసులతో చర్మం నిస్తేజంగా డీహైడ్రేట్ అయ్యేలా చేస్తుంది. మెరుగైన సంతూర్ శాండల్ టరమరిక్ సబ్బును మెరుగైన మాచిశ్చరైజేషన్ అందమైన సువాసనతో పరిచయం చేస్తోంది. ఈక్లాసిక్ సంతూర్ సబ్బు గంధం , పసుపుల శక్తితో నిండుగా వినియోగదారులకు మృదువైన మరింత హైడ్రేటెడ్ , యవ్వనంగా కలిపించే చర్మాన్ని అందించేలా మెరుగుపరచి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆధునిక వ్యాపార దుకాణాలు ఇ-కామర్స్ ప్లాట్‌ఫారాలలో రూ 100 గ్రాములకు రూ. 34కు లభిస్తుంది.

# కేంద్రప్రభుత్వ బడ్జెట్‌పై మేధావులతో సమావేశం

## -దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న ప్రధాని మోడీ
## -ప్రజల హృదయాలను దోచుకున్న బడ్జెట్
## -రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు



విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

దేశంలోని అన్ని రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మేధావులతో వ్యాపార రంగ ప్రతినిధులతో పారి శ్రామిక వేత్తలతో యువతతో బిల్డర్స్ తో బడ్జెట్ పై చర్చ సదస్సులు నిర్వహిస్తున్నామని విశాఖలో జరిగిన సమావేశంలో ఈ చర్చల ద్వారా సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని జి వి ఎల్ నరసింహారావు అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. నేడు 3వ స్థానం దిశగా అడుగు వేస్తున్నదని అన్నారు.

కోవిడ్ ప్రపంచాన్నే వణికించిన కరోనాను అతి తక్కువ వ్యవధిలో కట్టడి చేసి కోవిడ్ పై విజయం సాదించిన ఘనత ప్రధాని మోడీ అన్నారు. రైల్వే అభివృద్ధి మనదేశంలో రైల్వే అభివృద్ధి పదంలో పయనించుటకు ప్రధాని కృషి హర్షనీయమని అన్నారు. రైల్వే రంగ అభివృద్ధికి 8,406 కోట్ల నిధులు కేటాయించారని అన్నారు.

**ఆదాయపు పన్ను మినహాయింపు:**

ప్రధాని మోడీ దేశంలోని మధ్యతరగతి, దిగువ తరగతి ఉద్యోగ వర్గ ప్రజలకు బడ్జెట్ 7లక్షల వరకు వ్యక్తిగత ఆదాయ పన్ను మినాహాయింపు. **మహిళా పొదుపు:** మహిళా సాదికారత దృష్టిలో ఉంచుకొని మహిళా అభ్యుదయమే ధ్యేయముగా మహిళా పొదుపు ఖాతాలకు 7.5/శాతం వడ్డీ ప్రకటించడం హర్షదాయకం అని అన్నారు. **సీనియర్ సిటిజన్స్:** పండుటాకులు, వృద్ధాప్య కోరలు నుంచి రక్షణకై వారి పోదుపు ఖాతా పరిమితి 15లక్షల రూపాయల నుంచి 30 లక్షలకు పెంచిన ఘనత మోడీది. **యువత నైపుణ్య అభివృద్ధి** యువత దేశ సంపద అని భావించి దేశ జనాభాలో సగభాగమైన యువత కోసం వారిలో దాగివున్న నైపుణ్యమును వెలికి తీసి నేటి బడ్జెట్లో యువత కొరకు విదేశాల్లో విద్య ఉపాది నిమిత్తం భారత్‌లో 30 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్‌ని ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. **వ్యవసాయ, ఆరోగ్య:** ఈ రంగాలే కాక, ఇతర రంగాలలో 5జి అప్లికేషన్లను అభివృద్ధి చేయడానికి ఇంజనీరింగ్ కళాశాలలో 100 ప్రయోగశాలలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. **ఐటీ అభివృద్ధి:** ఆధునిక యుగములో పరుగులు తీసున్న ఐటీ రంగ అభివృద్ధిపై ప్రధాని దృష్టి సారించి భారతావనిలో ఐటీ రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఏపీ లో వెనకబడిన ఐటీ రంగ అభివృద్ధి కోసం కొత్త ఐటీ కేంద్రాలను ఏర్పాటు చేయాని సంకల్పముతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు ప్రతిపాదనలును కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. **పర్యాటక అభివృద్ధి:** భారతావనిలో 50 నగరాలను అంతర్జాతీయ స్థాయికి తగ్గట్టుగా విదేశీ పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రధాని మోడీ అభివృద్ధి చేస్తున్నారని ఏపీ పర్యాటకరంగా అభివృద్ధి కోసము రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని కోరారు. **మత్స్యకారుల అభివృద్ధి:** మనదేశంలోనే మత్స్యకారులను దృష్టిలలో ఉంచుకొని ప్రధాని బడ్జెట్‌లో అధిక శాతం నిధులను కేటాయించారు. ఏపీలో ముఖ్యంగా విశాఖలోని మత్స్యకారులకు సుమారు 50వవే మంది వరకు గుర్తింపు కార్డులు ఇవ్వడానికి బిజెపి కార్యకర్తల కృషి చేయాలని అన్నారు.

**జన్‌దన్ యోజన:** దేశంలోని నిరక్షరాస్యులు మధ్యతరగతి కుటుంబీకులకు మురికవాడలో నివసించు ప్రజలకు బ్యాంకింగ్ రంగంపై అవగాహన కల్పించి ఈ రంగంలో వీరిని కూడా అనుసంధానం చేయుటకు ప్రారంబించిన పథకమే జన్‌ధన్ యోజన అని జోరో బ్యాలెన్స్ కాతాలు అని అన్నారు.

**ఉజ్వల పథకం** దేశములోని నిరుపేద మహిళల కోసము ప్రారంభించిన ఉజ్వల పథకము ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్స్, 10 కోట్ల మందికి పైగా లబ్దిదారులకు అందించిన ఘనత ప్రధానిది అన్నారు.

**ఆత్మ నిర్భర్ భారత్:** కరోనా అత్యవసర పరిస్థితిలలో దేశ ప్రజలకు మనోధైర్యం కల్పించి దేశ ప్రజలకు కోసం 22లక్షల కోట్ల రూపాయలను ఆత్మ నిర్భర్ భారత్ కేటాయించారు. దీని ద్వారా అన్ని రంగాలలో దేశభివృద్ధి కి కేటాయించారని అన్నారు. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా కరోనా కష్టకాలం నుంచి నేటివరకు పేద ప్రజలకు గత రెండు సంవత్సరాలుగా ఉచితముగా బియ్యం గోధమలు, కందిపప్పు, నూనె పంచదార, అందజేయచున్న ప్రధాని అని అన్నారు. ప్రపంచ పటములోనే భారతదేశమునకు గుర్తింపు తెచ్చి గత ఎనిమిది సంవత్సరాలుగా దేశ అర్థిక వ్యవస్థను అబివృద్ధినపరిచి దేశ పటిష్టత కోసము ప్రజల సమైక్యత కోసము నిరంతరం కృషి చేస్తున్న దేశ ప్రధాన సేవకుడు మన మోడీ అని కీర్తించారు.



# డైరెక్టర్ సుకుమార్‌ను కలిసిన మళ్ళ సురేంద్ర

అనకాపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

అనకాపల్లి మాజీ శ్రీనూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ మళ్ళ సురేంద్ర మర్యాదపూర్వకంగా డైరెక్టర్ సుకుమార్ కలిసి అభినందించి శ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా 'దర్శకుడు సుకుమార్‌తో మళ్ళసురేంద్ర మాట్లాడుతూ శ్రీనూకాంబిక అమ్మవారి ఆశీస్సులతో మంచి విజయం సాధించాలని తెలియజేశారు. అనంతరం మళ్ళ సురేంద్రకు దర్శకులు సుకుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారికి ఘన స్వాగతం

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



మాడుగులలో నూతనంగా విశాఖ డెయిరీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆడారి ఆనంద్ కుమార్‌కు మాడుగులలో ఘన స్వాగతం లభించింది. మాడుగుల మోదకొండమ్మ ఆలయంలో సోమవారం ఉదయం ఆలయ చైర్మన్ పుష్పాల అప్పలరావు. మండలపరిషత్ అధ్యక్షులు పెదబాబు, సర్పంచ్ యడ్ల కళావతి, కమిటీ సభ్యులు దంగేటి సూర్యాఆరవు విశాఖ డెయిరీ డైరెక్టర్ శ్రీరంరెడ్డి సూర్యనారాయణ వైసీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పుల్లేటికుర్తి శ్రీనివాస్‌శర్మ జరుగుబిల్లి సుబ్బారావు నున్న వాసు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ మోదకొండమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లో ఘనంగా శాలువ కప్పి అమ్మవారి మెమెంటో అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపిపి పెదబాబు, సర్పంచ్ కళావతి, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, పెరుమాళ్ల వెంకట్రావు, కొరుకొండ చల్లంనాయుడు, ఆద్వర్యంలో ఘనంగా ఆనందకుమార్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం మాడుగుల, చీడికాడ, దేవరపల్లి మండలాలకు సంబందించి పాల సంఘం అధ్యక్షులు కార్యదర్శులు సిబ్బందితో ఆత్మీయ సమావేశం తులసి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ జీఎం పాండిరాజన్ డిఎం జి రాము, సూపర్‌వైజర్ సన్యాసిరావు, దేవరాపల్లి జెడ్పిటిసి కర్రి సత్యం, ఎంపిటిసి పొలిమేర విజయలక్ష్మి, బి గంగాధర్ పలువురు పాల సంఘం అధ్యక్షులతో పాటు రావలపూడి సూరిబాబు గండి జోగినాయుడు పలువురు పాల్గొన్నారు.

# ట్రావెన్‌కోర్ ఆయుర్వేదకు ఎన్ఏబీహెచ్ అక్రిడిటేషన్

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని ట్రావెన్‌కోర్ ఆయుర్వేద పంచకర్మ క్లినిక్‌కి ఎన్ఏబీహెచ్ గుర్తుంపు లభించిందని ట్రావెన్‌కోర్ ఆయుర్వేద విశాఖ సెంటర్ హెడ్ జి ప్రియాంక ముళ్లపూడి తెలిపారు. రోగులకు భద్రత, అధిక నాణ్యత గల ఆరోగ్య సంరక్షణను అందిచడంలో ఉన్నత ప్రమాణాలను పాటించడంతో ఈ గుర్తింపు లభించిందన్నారు. ఎన్ఏబీహెచ్ నుంచి వచ్చిన ఈ అక్రిడిటేషన్ ఆసుపత్రి క్లినిక్ బోర్డు నిర్ధేశించిన నాణ్యత, భద్రత కచ్చింతమైన ప్రమాణాలకు అనుగుణంగా ఉందనే వాస్తవాన్ని తెలుపుతుందన్నారు. ఆరోగ్య సంరక్షణ వినియోగ అవసరాలను తీర్చడానికి బోర్డు నిర్మింతమైందని పేర్కొన్నారు. కంపెనీ హైదరాబాద్ లో రెండు పంచకర్ల క్లినిక్‌లతో కార్యకలాపాలనుప ప్రారంభించింది 12శాఖలు, ఒక ఫార్మసి, స్వంత క్లాసికల్ ఔషధాలు, యాజమాన్య ఔషధాలను కూడా కలిగి ఉంది. తక్కువ వ్యవధిలో భారతదేశాన్ని విస్తరించాలని యోచిస్తోంది. వివిధ రకాల ఆరోగ్య కర్యాక్రమాలకు చికిత్స లను అందిస్తోందన్నారు. విశాఖ సమీపంలోని ప్రజలకు ఆయుర్వేదంపై అవగాహన కల్పించడానికి మా జ్ఞానాన్ని అభ్యాసాన్ని అంకితం చేస్తున్నామన్నారు. క్రమమైన ఫాలో అప్‌లు, ఆరోగ్య సంరక్షణ, నివారణపై అవగాహనను వ్యాప్తి చేయడంపై అధిక దృష్టితో ప్రామానికమైన ఆయుర్వేద చికిత్సలను అందించడం మా సంపూర్ణ విధానం అని అన్నారు. నిరంతర నాణ్యత మెరుగుదల, రోగి భద్రతను ప్రోత్సహించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# సమాజంలో న్యాయవాది పాత్ర ఎంతో కీలకం

## అ.ఆ ఫౌండేషన్ చైర్మన్ పినిపే వెంకటరామకృష్ణ

జగదాంబ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

సమాజంలో న్యాయవాది పాత్ర ఎంతో కీలకమైనదని అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ (అ.ఆ ఫౌండేషన్) చైర్మన్ పినిపే వెంకటరామకృష్ణ పేర్కొన్నారు.నగరంలోజరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుచూపుతో మార్గాలుచూపే న్యాయవాదులు మన సమాజానికి ఎంతో అవసరం ఉందని అన్నారు. ఆంధ్రపదేశ్ 26 జిల్లాల్లోనుసుమారు 36 వేల మంది న్యావాది వృత్తిలో ఉనానరు.వ్యక్తిగతంగా న్యావాది వృత్తిలోఉన్న న్యాయవాదులు మనసమాజానికి మంచిచేయాలనిపిస్తే, పేదప్రజల సమస్యల పరిష్కారం కోసం, చేయగలిగినంత లీగల్ సహాయం చేద్దాం.వత్తిపరమైన నీతి మర్యాద కలిగి ఉన్న న్యాయవాదులు స్వతంత్రులుగా ఆలోచించి, మన సమాజ శ్రేయస్సుకోసం నిర్మాణమ చేయగలరనే ఆత్మ విశ్వాసం నాకు ఉందన్నారు.న్యాయవాది వృత్తిలోఉన్న 7 వేల మంది ఎస్సీ,ఎస్టీన్యాయవాదులకు, హైకోర్టులోగాని, జిల్లాకోర్టులలో గాని, సబారి ఢనేటకోర్టుల్లోగాని, స్టాండింగ కౌన్సిల్స్ నియామకాల్లోగాని, బ్యాంకింగ్‌రంగంలోగాని ఉన్న నామినేటెడ్ పోస్ట్ల భర్తీలో రూల్‌ఆఫ్ రిజర్వేషన్ అమలు కావడంలేదు. భారత రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధమైన పరిపాలననుసమర్థించడం ద్వారా న్యాయవాదులుచట్టబద్ధమైన శక్తి (జ్ఞానాన్ని) కల్గి, మన సమాజాన్ని ప్రభావితం చేయగలరనే నా అభిప్రాయాన్ని తెలియచేస్తున్నానన్నారు.న్యాయస్థానాల ద్వారా వ్యవస్థనుసరిదిద్దాలనుకునే సాజమాక స్పృహ కలిగిన న్యాయవాదులు-పౌరులకు ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) ఒక శక్తివంతమైన సాధనం. ఆంధ్రప్ర దేశ్‌లో ఒక మార్పుకోసం మాత్రమే అ.ఆ ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా; మార నాతోపాటుఏకీభవిస్తే...నలుగురికీ ఈ మెసేజ్‌ను షేర్‌చేయండని చైర్మన్ రామకృష్ణ పేర్కొన్నారు.

# 9న స్వర గీతిక సినీ సంగీత విభావరి

జగదాంబ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

స్వరగీతిక సాంస్కృతిక సంగీత సంస్థ సమర్పణలో 'ఒకసారి కలలోకి రావావయ్య' పేరిట సినీ సంగత విభావరిని నగరంలోని డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఈనెల 9వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.రాజారావు తెలిపారు. ఈ సినీ సంగీత విభావరిలో నగరానికి చెందిన గాయనీ, గాయకులు పాల్గొని పలు చిత్రాల్లోని పాటలను ఆలపిస్తారని తెలిపారు.

# చౌడవాడలో వాడ వాడకు వెళ్ళి ప్రజల సమస్యలు పరిష్కారం చేసిన డిప్యూటీ సీఎం బూడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం కె కోటపాడు మండలం చౌడవాడ గ్రామ సచివాలయం పరిధిలోని చౌడవాడ, గొరుగుబిల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి బుడి ముత్యాలనాయుడు. ఊరంతా పూలవర్షంతో కనివిని ఎరుగని రీతిలో మంత్రికి ఘనస్వాగతం పలికారు. దివంగత నేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 4.68 కోట్ల రూపాయలతో 1400 ఇళ్లకు ఇంటింటి కుళాయిలు ఏర్పాటు కు శ్రీకారం చుట్టారు. భవిష్యత్‌లో నీటి ఎద్దెడి లేకుండాఉండటానికి ముందుస్తు ప్రణాళికతో బావి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి చిన్నారుల బాగోగులు అడిగి తెలుసుకుని వారితో



సరదాగ గడిపిన మంత్రి. ఎటువంటి జీవనాధారం లేని మహిళకు ప్రతినెల తమ సొంత డబ్బుతో ప్రతినెల పించన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో 18.43లక్షల రూపయాలతో ఆధునికరించిన నాడు-నేడు పనులను ప్రారంభించారు. మండల పరిషత పాఠశాలలో చదువుతున్న 8సంవత్సరాల చిన్నారి కుసుమకు తలసెమియా అనే అనారోగ్య సమస్యతో భాదపడుతునందున తనకు 10వేల రూపయాల పింఛను మంజూరు చేశారు. ప్రభుత్వం ఏర్పాడిన నాటి నుంచి నేటి వరకు గ్రామంలోని వందల మంది లబ్ధిదారులకు కొట్ల రూపాయలలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చమని మంత్రి అన్నారు. గ్రామంలోసిసి రోడ్లు డ్రైన్లు, సంపూర్ణ నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సామాజిక భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. విద్యుత్ సదుపాయం సరిగా లేని కాలనీ వారి సమస్య తర్వరితగతిన పరిస్కరించాలని సదరు ఆధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త మండల జడ్పిటిసి అనురాధ, ఎంపీపీరెడ్డి జగన్మోహన్, ఎమ్మార్వో ఎంపీడీవో గ్రామమండలస్థాయి ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# గృహ సారథులే గెలుపు వారధులు

## -గడప గడపకు జగనన్న సంక్షేమ పథకాలు వివరించండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం పరిధిలోని గృహ సారధుల శిక్షణా కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్యేయు వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) పాల్గొని సోమవారం మునగపాక మండలం పార్టీ క్యాంపు కార్యాలయంలో వ్యాప్తంగా వున్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో నిర్వహించిన గృహసారధుల శిక్షణ కార్యక్రమంనకు ముఖ్యఅతిధిగా హాజరై మా నమ్మకం నువ్వే జగనన్న అని కార్యక్రమంపై గృహ సారధులకు



సచివాలయం కన్వీనర్లుకు దిశ నిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు రొంగలి జగన్నాధం, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్‌వర్మ (తేజ), రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను వేగంగా పరిష్కరించాలి

## -ఉద్యోగులకు ఎఫ్ఆర్ఎస్ హాజరు తప్పనిసరి
## -ఈ-ఆఫీస్ శతశాతం అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



అనకాపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

స్పందన అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మీరు కేసులు పునరావృతం కాకుండా స్పష్టమైన సమాధానం ఇవ్వాలన్నారు. ఈ రోజు స్పందనకు 200 అర్జీలు వచ్చాయి. త్వరలో 'జగనన్నకు చెబుదాం' అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయం సిబ్బంది ముఖ ఆధారిత హాజరు (ఎఫ్ఆర్ఎస్ హాజరు) తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. కార్యాలయాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ పి.వెంకటరమణ అర్జీలను స్వీకరించారు. డిఆర్ఓ విభిన్న ప్రతిభావంతుల వద్దకు వెళ్ళి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరు పాల్గొన్నారు.

# గీతం వర్సిటీలో అఖిలభారత టార్గెట్ బాల్ పోటీలు

రుషికొండ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ( ఎ ఐ యు) ఆద్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఫిబ్రవరి 8 నుంచి 10వ తేదీ వరకు అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల టార్గెట్‌బాల్ పోటీలను (పురుషుల విభాగం) నిర్వహిస్తున్నట్లు గీతం క్రీడా విభాగం డైరెక్టర్ అరుణకార్తిక్ తెలిపారు.సోమవారం గీతం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీల వివరాలను వెల్లడించార. హ్యాండ బాల్ , బాస్కెట్‌బాల్ క్రీడలను కలిపి భారతీయ క్రీడగా 2012లో టార్గెట్‌బాల్ అభివృద్ధి చేశారని 2017నుంచి భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం ( ఎ ఐ యు) దేశంలోని విశ్వవిద్యాలయాలలో ఈ క్రీడను ప్రొత్సహింస్తోందని తెలిపారు. ఒకే జట్టులో 6గురు క్రీడకారుల చొప్పున రెండు బృందాలుగా ఈ పోటీలో పాల్గొని రెరండు వైపులా ఉండే నెట్ లలో బాల్ పడే విధంగా నైపుణ్యాలతో క్రీడాకారులు పోటీ పడతారని తెలిపారు. గీతంలో జరిగే పోటీలకు దేశంలోని 29 విశ్వవిద్యాలయాల నుంచి 350మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి గీతం ఆంధ్ర, నాగార్జున కె ఎల్ యు విశ్వవిద్యాలయాలతో పాటు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎండ ఎనర్జీ జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు విలేకర్ల సమావేశంలో గీతం క్రీడ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, మేనేజర్ రితేష్ సిన్హ తదితరులు పాల్గొన్నారు.

# నమ్ముకున్న వారికి కష్టం అంటే చాలు మీకంటూ నేనున్నానంటూ ముందుండే ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త




ఆనందపురం మండలం వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మజ్జీ వెంకట్రావు సోదరులైన మజ్జి అప్పారావు మజ్జీ సత్యనారాయన లు ఎంవికె కంపెనీ వ్యాపార పని నిమిత్తం హైదరాబాద్ వెళ్ళి తిరిగి ప్రయాణమై వస్తుండగా మ్గా మధ్యంలో అనుకోకుండా ప్రమాదానికి గురై హైదరాబాద్ (అమిర్‌పేట)లో గల వెల్‌నెస్ హాస్పిటల్ చికిత్స అందించాలని హాస్పిటల్ యాజమాన్యం తో మాట్లాడి ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్‌లు చెప్పాక త్వరగా కోలుకొంటారని వారి కుటుంబ సభ్యులు కి ధైర్యం చెప్పి వారితో కాసేపు గడిపి ఎలాంటి అవసరం ఉన్నా నేనున్నాని భరోసా ఇచ్చిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు.

# సెన్సోడైన్ కొత్త కంప్లీట్ ప్రొటెక్షన్ ప్లస్ టూత్‌పేస్ట్

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

సెన్సోడైన్ తయారీదారులైన హెలన్ తన సరికొత్త ఉత్పదన సెన్సోడైన్ కంప్లీట్ ప్రోటక్షన్ ఆవిష్కారాన్ని ప్రకటించింది. వినియోగదారులు తమ సమస్తమైన నోటి సంరక్షణ అవసరాలను నిర్వహించుకోవడానికై ఒక ఆల్-ఇన్-వన్ సెన్సోడైన్ ఉత్పాదనను అందించాలని ఈ ఆవిష్కరణ లక్ష్యంగా చేసుకొంది. ఈటూత్‌పేస్ట్ దంతాలను ధృడంగా ఉంచి కుహరాలపై రక్షణ కల్పించే ఫ్లోరైడును కూడా కలిగి ఉంటుంది. సెన్సోడైన్ కంప్లీట్ ప్రొటెక్షన్ ఆవిష్కరణ గురించి మాట్లాడుతూ ఇండియా ఉపఖండపు హెలన్ ఇంతకు మునుపు గెలాక్స్ స్మిత్ క్లైన్ కన్జ్యూమర్ హెల్త్ కేర్ ఓరల్ కేర్ ఏరియా మార్కెట్ లీడ్ భావనషెక్కే ఇలా అన్నారు. దేశంలోని అగ్రగామి నోటి రక్షణ బ్రాండులలో సెన్సోడైన్ ఒకటి అని అన్నారు.

## ప్రహరీని నిర్మించాలని జోన్-2 కమిషనర్‌కి వినతిపత్రం



పీఎం పాలెం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జోన్-2 మధురవాడలో ఏఎస్ఆర్ కాలనీలో అల్లూరి సీతారామరాజు కాలనీలో యూపీహెచ్‌సీలో ఆవరణలో రాళ్లతో నిండి పోవడంతో హాస్పటల్‌కి వచ్చే వారికి నడిచేటప్పుడు ఇబ్బందిగా ఉందని రాళ్లును చదును చేయాలని, పశువులు హాస్పిటల్ ఆవరణలోనికి వచ్చి పాడు చేయకుండా తక్షణమే ప్రహరీని నిర్మించాలని, కొమ్మాది నుండి క్రికెట్ స్టేడియం వరకు ఫుట్‌పాత్‌ల మీద పలకలు విరిగిపోయి ఉండడంతో పాదచారులు నడిచేటప్పుడు ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి వాటి మీద చర్యలు చేపట్టాలని పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్‌కి వినతిపత్రం ఇచ్చారు. పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగోత సూర్య ప్రకాష్ పౌర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్, జగన్మోహన్ రావు, బెల్లపు పాపారావు, సుందర్‌రావు, లోకవరపు బాబ్జి, బ్రిక్స్ శ్రీనివాస్, కాకి నాగేశ్వరరావు, వై.శంకర్‌రావు అషాస్వరూప్ కావ్య రెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## సత్య కళాశాల పూర్వ విద్యార్థి సురేఖకు రసాయన శాస్త్రంలో డాక్టరేట్

మాధవధార, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల పూర్వ విద్యార్థి పి.సురేఖకు ఇటీవల ఆంధ్ర యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ వచ్చింది. ఈమె చిత్తూరులో సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఈమె నోవల్ కేటాలిక్ అప్లికేషన్స్ ఆఫ్ కాపర్ ఫైరేట్ నానో పార్టికల్స్ అండ్ ఆప్టికల్ అప్లికేషన్ ఆఫ్ నానో కాంపోజిట్ అనే అంశంపై పరిశోధనలు చేశారు. ఆంధ్ర యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డా.పాల్ డగ్లస్, డా.హిమబిందు గైడెన్స్‌లో పరిశోధనలు చేశారు. సురేఖ సత్య కళాశాలలో 2001-03 విద్యా సంవత్సరాలలో ఇంటర్మీడియట్, 2003-06 విద్యా సం.లో బిఎస్సి ఎంపీసీ గ్రూపులో డిగ్రీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మీ, సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డా.ఎం.వి సాయి దేవమణి అధ్యాపకులు సురేఖను అభినందించారు. సురేఖ మా కళాశాలలో చదివినప్పుడు నుంచి చదువులో బాగా రాణించేది అని, ఎన్సిసిలో కూడా సి సర్టిఫికెట్ పొందిందని, ఇప్పుడు ఈ విధంగా డాక్టరేట్ రావడం చాలా ఆనందంగా ఉందని, తన కెరీర్‌లో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఝాన్సీలక్ష్మీ ఆకాంక్షించారు. సురేఖ మాట్లాడుతూ సత్య కళాశాల నాకు ఎంతో ప్రోత్సహించిందని, నేను చదివినప్పుడు నాకు మెరిట్ అవార్డ్స్ కూడా ప్రధానం చేశారని, కళాశాల అధ్యాపకులు నాకు మంచి గైడెన్స్ ఇచ్చారని, మేనేజ్మెంట్, అధ్యాపకులు ప్రోత్సాహం నా కెరీర్‌కు ఎంతో దోహదపడిందని, అందరికీ ధన్యవాదాలు అని చెప్పారు.

### సీతంలో జియో ప్రాసెసింగ్ వర్క్‌ఫ్లోస్ అండ్ స్పేషియల్ డేటా మేనేజ్‌మెంట్

## బియాండ్ ది బేసిక్స్ వారం రోజుల కార్యశాల ప్రారంభం



మాధవధార, ఫిబ్రవరి 6ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జియోప్రాసెసింగ్ వర్క్‌ఫ్లోస్ అండ్ స్పేషియల్ డేటా మేనేజ్‌మెంట్ - బియాండ్ ది బేసిక్స్ అనే అంశంపై ఒక వారం కార్యశాల సోమవారం ప్రారంభమైనది. ఈ కార్యశాలకు రిసోర్స్‌పర్సన్లుగా హైదరాబాద్‌కు చెందిన గరుడలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, సీఈఓ డా.వి.ఎస్.ఎస్. కిరణ్, ఎగ్జిక్యూషన్ హెడ్ - జిఐఎస్ ఎ.రాజేష్ కుమార్, ఇన్‌సైడ్ సేల్స్ మేనేజర్ కుమారి నందిని చౌదరి, క్యూజి ఐఎస్ సాఫ్ట్‌వేర్‌పై విద్యార్థులకు అవగాహన కలిగించారు. మొదటి రోజు సెషన్‌లో భాగంగా, రిసోర్స్ పర్సన్ ఎ.రాజేష్ కుమార్ జిఐఎస్ అనేది భూమిపై ఫీచర్ ఈవెంట్‌లను మ్యాపింగ్ చేయడానికి, విశ్లేషించడానికి కంప్యూటర్ ఆధారిత సాధనం అని, రిమోట్ సెన్సింగ్ అనేది ఉపగ్రహాలపై సెన్సార్లను ఉపయోగించి భూమిని కొలిచే కళ, శాస్త్రమని వివరించారు. ఆర్ఎస్ అండ్ జిఐఎస్ డొమైన్‌లో సివిల్ ఇంజనీరింగ్‌ను ఆశించే వారి కోసం, ఈ కార్యక్రమం అత్యంత ఆశాజనకమైన పర్జినం అందజేస్తుందని, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆర్ఎస్ అండ్ జిఐ ఎస్ ప్రాథమిక అంశాలను పరిచయం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సీతం డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు, తమ విద్యార్థుల ప్రయోజనాల కోసం ఈ రకమైన అధునాతన కార్యశాలలు నిర్వహించడంలో సీతం ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని తెలిపారు. ప్రతి సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి ఈ సాంకేతికతలతో తమ ప్రస్తుత నైపుణ్యాన్ని సమన్వయం చేసుకోవడానికి తప్పనిసరిగా తెలుసుకోవాలని ఆయన అన్నారు. సీతం ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి వర్ధమాన ఇంజనీర్లకు సమాజం, మానవజాతి అభివృద్ధికి సాంకేతికత వినియోగంపై తగినంత నైపుణ్యం, అవగాహన కల్పించడానికి ఈ రకమైన అధునాతన హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్న సివిల్ ఇంజనీరింగ్ విభాగాన్ని అభినందించారు. రిజ్యూమ్‌ను రూపొందించుకోవడానికి అకడమిక్స్‌తో పాటు సర్టిఫికేషన్ కోర్సులు అవసరమని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ సివిల్ విభాగాధిపతి డా.జి.రవికిషోర్, భౌగోళిక సమాచార వ్యవస్థతో రిమోట్ సెన్సింగ్‌ను అనుసంధానం చేయడం వల్ల మానవజాతి ఎదుర్కొంటున్న అనేక సవాళ్లు, సమస్యలను పరిష్కరించవచ్చని, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలు అమలు చేయడం, హాని కలిగించే జోన్‌ల గుర్తింపు మొదలైన వాటి గురించి ఉద్ఘాటించారు. ఈ వర్క్‌షాప్‌లో సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోదమ్మను దర్శించుకున్న డైరీ చైర్మన్ ఆనంద్



మాడుగుల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ సోమవారం మాడుగుల మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం కమిటీ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశాఖ డైరీ చైర్మన్ అయిన తర్వాత మొదటిసారిగా మాడుగుల వచ్చిన ఆయనకు ఆలయ కమిటీతో పాటు వైసీపీ శ్రేణులు పాడి రైతులు విశాఖ డైరీ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మండపంలో పండిత ఆశీర్వచనం అందజేసి సాలువతో సత్కరించి అమ్మవారి జ్ఞాపికను ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు అందజేశారు. వైసీపీ తరఫున పట్టణ వైసిపి అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు తదితరులు ఆనంద్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి.రామధర్మజ, గ్రామ సర్పంచ్ ఎన్ఎ కలావతి, ఎంపీటీసీలు వి.విజయలక్ష్మి కె.మహేశ్వరి షేక్ ఉన్నీసా, దేవరాపల్లి జడ్పిటిసి కర్రీ సత్యం, సహకార సంఘ అధ్యక్షుడు పి.వెంకట్రావు, డైరీ డైరెక్టర్ సూర్యనారాయణ పలువురు నాయకులు డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రెలకు మేకలకు వ్యాధి నిరోధక టీకాలు



మాడుగుల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

వ్యాధి నిరోధక టీకా మాస ఉత్సవాలలో భాగంగా సోమవారం మాడుగుల మండలంలో నిర్వహించిన ప్రత్యేక వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంలో మొత్తం 693 మేకలు గొర్రెలకు పిపిఆర్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. మాడుగుల ప్రాంతీయ పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు ఆధ్వర్యంలో మూడు మాసాలు దాటిన గొర్రెలకు మేకలకు ఈ టీకాలు వేస్తున్నారు. దానిలో భాగంగా సోమవారం జాలంపల్లిలో 100 గొర్రెలకు 200 మేకలకు జి అగ్రహారంలో 87 గొర్రెలకు పోతనపూడిలో 80 గొర్రెలకు 26 మేకలకు శంకరంలో 60 గొర్రెలకు 140 మేకలకు మొత్తం 693 మేకలు గొర్రెలకు పిపిఆర్ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని డా.చిట్టి నాయుడు తెలిపారు. మేకలు గొర్రెల పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాడేరులో అంగన్వాడీల భారీ ర్యాలీ

### అల్లూరి కలెక్టరేట్ వద్ద ధర్నా- కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి -ఉద్యోగ భద్రత కల్పించాలి



పాడేరు, ఫిబ్రవరి6,ప్రభాతవార్త

అల్లూరి ఏజెన్సీలోని అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు తమ సమస్యలపై పరిష్కారం కోసం పాడేరులో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. స్థానిక మోదకొండమ్మ ఆలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీలకు ఫేస్ యాప్ రద్దు పరచాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, జీతంలో సగం పెన్షన్ చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తమపై వేధింపులు అరికట్టాలని తదితర సమస్యల పరిష్కారం కోసం ఈ ధర్నా నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగమ్మ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో నిత్యావసర ధరలు భారీగా పెరిగిపోయినప్పటికీ అంగన్వాడీలకు ఇచ్చే జీతం నామమాత్రంగా ఉందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక అంగన్వాడీలపై పని ఒత్తిడి పెంచిందని జీతాలు మాత్రం పెంచలేదని అన్నారు. అంగన్వాడీ వర్కర్లకు ప్రభుత్వ యాప్‌లు చూడాలో ఈ ప్రభుత్వం పెడుతున్న కొత్త యాప్‌ల పనులే చూడాలో తెలియక సతమతమవుతున్నారన్నారు. అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు అరికట్టాలని, సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేసి గ్రాట్యుటీ ఉద్యోగులుగా గుర్తించి అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ 2 నెలలుగా అంగన్వాడీలకు జీతాలే లేవన్నారు. అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేదంటే అసెంబ్లీ ముట్టడి చేపడతామని ఆయన అన్నారు. కలెక్టరేట్ వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ జె శివ శ్రీనివాస్‌కు అంగన్వాడీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ సమస్యలపై ఆందోళనను ప్రభుత్వానికి వివరిస్తామని అలాగే జిల్లా స్థాయిలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్‌తో అంగన్వాడీ ముఖ్య నాయకుల సమస్యలను సమావేశం ఏర్పాటు చేస్తామని జేసీ హామీ ఇచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బాలదేవ్ జిల్లా కార్యదర్శి సభ్యుడు ఎల్ సుందర్రావు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్లు కళావతి, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో గడపగడపకి మన ప్రభుత్వం



యలమంచిలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో తులసినగర్ సచివాలయం భూలోకమాంబ గుడి వద్ద గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి గడపగడపకి పర్యటిస్తూ జగనన్న పరిపాలనలో కుటుంబా లకు అందించిన సంక్షేమ పథకాలు ద్వారా వారి చేకూరిన లబ్ధిని వివరిస్తూ గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హత ఉండి ఏమైనా పథకాలు అందని కుటుంబాలకు తక్షణమే ఆ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. తులసి నగర్ వీధికి చెందిన ఒక కుటుంబంలోని అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న వ్యక్తికి ఆర్థిక ఇబ్బందులు తెలు సుకొని ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. తులసినగర్ సచివాలయ పరిధిలో గడపగడపకు ముగింపు కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన వాలంటీర్ల సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ వాలంటీర్లు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా ఉంటారని వాలంటీర్లు ఎప్పటికప్పుడు తమ పరిధిలోనున్న కుటుంబాలను పరివేక్షిస్తూ ఉండా లని తెలిపారు. వాలంటీర్లకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్ చిరుకానుక అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాణి అమ్మాజీ ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్తా వైసిపి పట్టణ అధ్యక్షుడు దొర మాజీ జడ్పిటిసి మెంబర్ శ్రీధర్, బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ, మల్ల కొండబాబు, సచి వాలయ సిబ్బంది ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు అండగా జగనన్న : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



చింతపల్లి ఫిబ్రవరి6 ప్రభాతవార్త

ఏ ఒక్క వర్గానికీ అన్యాయం చేయకుండా రాష్ట్రంలో అన్ని వర్గాలకు రాజకీయాలు అతీతంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా నిలుస్తున్నారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లి మండలం తాజంగి గ్రామ సచివాలయ పరిధిలోని సోమవారం, చెరువు వీధి, చీమల బయలు, తాళ్లకోట, రాజేంద్రపురం, గుత్తంపాకలు, బలభద్రం, సప్పిడిమెట్ట, గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి 290 గడపలను సందర్శించారు. ప్రతి గడపకు తిరగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలు అక్కడికి అక్కడికే పరిష్కరించే ప్రయత్నం చేశారు. ఏ గడపలకు ఎంతెంత సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి చేకూరిందన్న వివరాలను గణాంకాలతో సహా వివరించారు. గతంలో చంద్రబాబు వర్గ విభేదాలు రెచ్చగొడుతూ కొన్ని వర్గాలపై వివక్ష చూపేవారని విమర్శించారు. అంతేకాకుండా జన్మభూమి కమిటీల పేరుతో కొందరికే సంక్షేమాన్ని అందించేవారన్నారు. నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. వాలంటీర్ వ్యవస్థతో పారదర్శక పాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందిస్తున్న వాలంటీర్లపై టిడిపి బురద జల్లుతూ దుష్ప్రచారం చేస్తుందన్నారు. వాలంటీర్లకు ప్రజల నుంచి అందుతున్న ప్రశంసలు చూసి ఓర్వలేకపోతుందని ఆమె తెలిపారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్ని పాదయాత్రలు చేసినా రాష్ట్ర ప్రజల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంట ఉన్నారన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించడమే చంద్రబాబు కర్మ అయితే ఆ సంక్షేమాన్ని ఓ తపనగా ధ్యేయంగా అమలు చేయడమే జగన్మోహన్ రెడ్డి ఆలోచన అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్భ నర్సింగరావు, స్థానిక సర్పంచ్ వంతల మహేశ్వరి, వైస్ సర్పంచ్ గెమ్మెల రవి, ఎంపీపీ కోరాబు అనూషదేవి, మండల అధ్యక్షులు మోరి రవి, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, కోఆప్షన్ సభ్యు లు నాజర్ వల్లీ, మండల కన్వీనర్ కురసా తిరుపతి, సీనియర్ నాయకులు అంగదరావు, బాబూరావు, రఘునాథ్, నూకరాజు, వార్డ్ మెంబర్ కిల్లో సదాశివ, లువ్వాసింగి ఎంపిటిసి గబ్బాడి సన్యాసిదొర, నాయకులు కార్యకర్తలు, అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి



అడ్డతీగల, ఫిబ్రవరి6, ప్రభాతవార్త

అడ్డతీగల మండలం కేంద్రంలో గల ఆశ్రమ బాలికల పాఠశాల, ఆశ్రమ బాలుర పాఠశాలలను అడ్డతీగల మండల విద్యాశాఖ అధికారి వై.మల్లేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఫేషియల్ యాప్ నమోదును తప్పనిసరిగా ప్రతి రోజు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్స్, డైరీలను పరిశీలించారు. పాఠశాలలలో అమలు చేస్తున్న లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాంకు సంబంధించి బేస్ లైన్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం విద్యార్థుల అభ్యసనా స్థాయి పరిశీలించి వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదును ఇవ్వాలని, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆశ్రమ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి మతి, ఆశ్రమ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వరప్రసాద్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్ర పశువైద్య చరిత్రలో నూతన అధ్యాయం



ఎస్.రాయవరం,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

రాష్ట్ర పశువైద్య చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమైందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. సోమవారం కొరుప్రోలులోని క్యాంపు కార్యాలయం వద్ద కోటఉరట్ల మండలానికి చెందిన డా.వైఎస్సార్ సంచార పశువైద్యసేవ వాహనాన్ని ఆయన లాంఛనంగా రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. వాహనం పనితీరును పశువైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సింహాద్రప్పడు ఎమ్మెల్యేకు వివరించారు. 108,104 తరహాలోనే 1962 కాల్ సెంటర్ నెంబరుకు ఫోన్ చేస్తే ఆ ప్రాంతానికి వెళ్ళి పశువులకు వైద్యం అందిస్తారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన నుండి పుట్టినదే సంచార పశువైద్య సేవ అని ఎమ్మెల్యే కితాబునిచ్చారు. ఈ వైద్యసేవ ద్వారా పాడి రైతాంగానికి గొర్రెలు, మేకల పెంపకందార్లకు సత్వర వైద్యసేవలందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కోటఉరట్ల మండలం తంగేడు పశువైద్యాధికారి ప్రతాప్, పాములవాక పశు వైద్యాధికారి హరిప్రియ, వెంకటాపురం పశువైద్యాధికారి పడాల్, కొరుప్రోలు పశువైద్యాధికారి అనూష వైసిపి నాయకులు సిద్ధాబత్తుల సత్యన్నారాయణ, తుమ్మలపల్లి ఆంజనేయులరావు, పోలిశెట్టి పెదఈశ్వరరావు, మాతా గుర్నాధరావు పాల్గొన్నారు.

## పద్మాపురం పంచాయితీలో వీధి దీపాలు ఏర్పాటు



అరకులోయ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ పరిధిలో సోమవారం ఆ పంచాయితీ సర్పంచ్ పెట్టేలి సుస్మిత ఆధ్వర్యంలో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా పంచాయితీ పరిధిలోని యండపల్లివలస పద్మాపురం, ప్రధాని పుట్, గత్తరగూడ తదితర గ్రామాల్లో వీధిదీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుస్మిత మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో పలు గ్రామాల్లో వీధి దీపాలు లేకపోవడం వల్ల రాత్రి సమయాల్లో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యను పరిశీలించే దిశగా చర్యలు చేపట్టి ఆయా గ్రామాల్లో వీధిదీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని, ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి అక్కడి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నట్లు ఈ సందర్భంగా సర్పంచ్ సుస్మిత విలేకరులకు తెలిపారు. వైసిపి నాయకులు సుక్ర పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థులకు పతకాలు



భీమునిపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

తగరపువలసకు చెందిన పి.ఎన్.ఆర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ శిక్షణా కేంద్రానికి చెందిన విద్యార్థులు ఇటీవల విశాఖపట్నం అంబేద్కర్ భవన్‌లో జరిగే రాష్ట్ర కరాటే ఛాంపియన్ 2023 పోటీలలో బంగారు, రజిత, కాంస్య పతకాలు సాధించారు. జూనియర్ బాయ్స్ విభాగంతో పాటు, కుమేతి విభాగాలలో ఈ పతకాలు సాధించారు. వీరిలో తమ్మిన పవన్ తేజ్ బంగారు, రజిత పతకాలు సాధించగా మైనపు తేజేష్ రెండు బంగారు పతకాలు, జి.చైతన్య రెండు రజిత పతకాలు, లియోనల్ మెస్సి రజిత, కాంస్య పతకాలు, బొల్లి ఇషా శర్వాని రజిత, కాంస్య పతకాలు సాధించారు. వీరిని పి.ఎన్.ఆర్ మార్షల్ ఆర్ట్స్ చీఫ్ పి.నరసింగరావు, నిర్వాహక కోచ్ జి.శివరామకృష్ణ, కోచ్ కం బ్లాక్ బెల్ట్ గ్రహీతలు బంగారు పరదేశి, బంగారు గౌతమ్‌లు అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో తమ్మిన అశోక్ కుమార్, బోణి ఈశ్వర్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు దసలవారీగా వైద్య పరీక్షలు చాలా అవసరం

### దారకొండ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డీకే హిమబిందు



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి ప్రభుత్వ ఆసుపత్రులో గర్భిణులు దసలవారీగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. సోమవారం గూడెంకొత్తవీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు వైద్యాధికారి వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఇద్దరు సెలవు పెట్టారు. దీంతో రోగులను పరీక్షించేందుకు దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమీల్ బాషా జీకేవీధి పంపించారు. ఈ మేరకు వైద్యాధికారి రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గర్భిణీలతో మాట్లాడుతూ గర్భిణీలు పోషకాహారం తీసుకోవడంతో పాటు తరచూ ఆసుపత్రికి వచ్చి తనిఖీలు చేయించుకోవాలన్నారు. వైద్యాధికారి సూచనల మేరకు చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేయించుకోవాలన్నారు. ప్రసవ సమయానికి పది రోజులు ముందే చింతపల్లి గర్భిణీల వరసకు గృహంలో చేరాలని ఆమె తెలిపారు. గర్భిణులు కచ్చితంగా ఆసుపత్రిలోనే పుష్పం పొందాలని ఆమె తెలియజేశారు.

## డాక్టరేట్ పొందిన సామవేద బాలసుబ్రహ్మణ్యంకు ఎంపీపీ దంపతుల సత్కారం



పద్మనాభం,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం మద్ది గ్రామానికి చెందిన సామవేద బాలసుబ్రమణ్యంకు సాహితీరంగంలో డాక్టరేట్ పుచ్చుకున్న సందర్భంగా పద్మనాభ మండల ఎంపీపీ కే.రాంబాబు దంపతులు ఘనంగా సత్కారం చేశారు. ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ మన గ్రామానికి సంబంధించిన వ్యక్తికి డాక్టరేటు పొందడం మన గ్రామ ప్రజల అదృష్టమని సాహితీరంలో 40సం.లు పాటు అతని చేసిన కృషిని కొనియాడారు. ఇటువంటి అవార్డులు మరెన్నో పొందాలన్నారు.

## గృహ సారధుల సమావేశంలో పాల్గొన్న కరణం ధర్మశ్రీ



నర్సీపట్నం ఫిబ్రవరి 6ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్ల కోఆర్డినేటర్ల భుజస్కందాలపై మహోన్నతమైన బాధ్యతను ఉంచారని, చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, జిల్లా వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ అన్నారు. ఆదివారం నర్సీపట్నం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో జరిగిన మున్సిపాలిటీ సచివాలయాల కన్వీనర్లు, గృహ సారధుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వాలంటీర్లకు ప్రభుత్వం ప్రత్యేక స్థానం కల్పించిందని, ప్రతి సంక్షేమ పథకం అమల్లోనూ వారిదే కీలక పాత్ర అని అన్నారు. గత ప్రభుత్వం పరిపాలనలో వారికి ఓటు వేసిన వారికే పథకాలు అందేవని, నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హతే కొలమానమని, పార్టీలకతీతంగా అర్హులకు పథకాలు అందజేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారంటే, అది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన తీరుకు నిదర్శనమన్నారు. ఈనెల 11వ తేదీ నుండి ఇంటింటికి వెళ్లి నర్సీపట్నం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రతి కుటుంబానికి వివరించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ముఖ్య అతిథి కరణం ధర్మశ్రీని ఘనంగా సన్మానించి, జ్ఞాపకను అందజేశారు. పట్టణ వైసిపి అధ్యక్షుడు యాకా శివ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసి పాత్రుడు, వైస్‌చైర్మన్ తమరాన నాయుడు, సచివాలయాల కో-ఆర్డినేటర్ తమరాన శ్రీను, కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ, కార్పొరేషన్ డైరెక్టర్ చోటి తదితరులు ప్రసంగించారు. గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లు, వాలంటీర్లు, మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## సెకండ్ ఇంటర్ స్టేట్ రయాన్ కరాటి ఛాంపియన్షిప్ విజేతలను అభినందించిన డీఎస్పి



నర్సీపట్నం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం టౌన్‌లోని టౌన్ పోలీస్ స్టేషన్ నందు నర్సీపట్నం డిఎస్పి ప్రవీణ్ కుమార్ సెకండ్ ఇంటర్ స్టేట్ రయాన్ కరాటి ఛాంపియన్షిప్ విజేతలను అభినందించారు. కాకినాడలో జరిగిన కరాటే పోటీల్లో పాల్గొన్న ఆర్‌సి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ తరుపున పదిమంది పాల్గొనగా ఆరుగురుకు మెడల్స్ వచ్చాయి. గోల్డ్ మెడల్ సాధించిన డాన్ బాస్కో స్కూల్ అమ్మాయి అనన్య సిల్వర్ మెడల్ సాధించిన మనోజ్, రామ్ చరణ్, దీక్షిత్ ముగ్గురికి మెడల్ వచ్చాయి బ్రౌన్ మెడల్స్ హేమంత్ మోక్షితకి ఇద్దరికీ వచ్చాయి వీరందరినీ నర్సీపట్నం డిఎస్పి ప్రవీణ్ కుమార్ అభినందించి భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మెడల్ సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ సిఐ నమ్మి గణేష్, వెలగ నారాయణరావు, కోచ్ చిన్న, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడారి ఆనంద్‌కు ఆత్మీయ అభినందన



మాడుగుల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

విశాఖ డైరీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా మాడుగుల వచ్చిన ఆడారి ఆనంద్ కుమార్‌కు సోమవారం మాడుగులలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. మాడుగుల తులసి కళ్యాణ మండపంలో మాడుగుల చీడికాడ మండలాలు చెందిన విశాఖ డైరీ పాల సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు పాలకవర్గ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు తన తండ్రి ఆడారి తులసిరావుకు ఇచ్చిన సహకారాన్ని తనకు అందజేసి విశాఖ డైరీ మరింత అభివృద్ధికి సహకరించాలని సభ్యులను ఉద్యోగులను కోరారు. సొసైటీ అధ్యక్షులను కార్యదర్శులను పరిచయం చేసుకున్నారు. రెండు మండలాల వారు కూడా చైర్మన్ ఆనంద్ కుమార్‌ను గజమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. డైరీ డైరెక్టర్ సీరం రెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నది వైసిపి ప్రభుత్వం

### వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ప్రతి గడపలోను సంక్షేమ బాటలు -అరకు నియోజకవర్గ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ -ముంచంగిపుట్టు మండలం సుజనకోట పంచాయితీ గొడ్డి పుట్టు, తోటాపుట్టు, బీటా, తల్లాబు తోట గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమం -172 గడపలను సందర్శించిన అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ -ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు అసెంబ్లీ పరిశీలకులు కొండలరావులు



ముంచంగిపుట్టు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే కుల మత రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో మరింత వేగంగా పారదర్శకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు శాసనసభ పరిశీలకులు కొండలరావులు అన్నారు. సోమవారం ముంచింగిపుట్టు మండలం సుజన కోట పంచాయితీ గొడ్డిపుట్టు తోటా పుట్టు, బీటా, తల్లాబు తోట గ్రామాల్లో 172 గడపలను సందర్శించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారులను కలిసి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందుతున్న తీరును అడిగి తెలుసుకోవడమే కాకుండా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైసిపి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం జగనన్న ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు గడపగడపకు తమ గ్రామాలకు వచ్చిన అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అరకు శాసనసభ పరిశీలకులు కొండలరావులను ఆయా గ్రామాల గిరిజనులు పూలమాలలు దుస్సాలువాలు కప్పి ఘనంగా ఆహ్వానం పలికి వారి సేవలను కొనియాడుతూ వారికి బ్రహ్మరథం పట్టారు. అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో కుల మత రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ప్రతి గ్రామానికి రోడ్డు త్రాగునీరు వైద్యం విద్య విద్యుత్తు వంటి సౌకర్యాలు ఈ మూడేళ్ల పాలనలో అందించామన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వైసిపి ప్రభుత్వం జగనన్న అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేసి గ్రామస్థాయిలోనే అధికారులను ప్రజలకు అందుబాటులో ఉంచారని ఆమె అన్నారు. అరకు అసెంబ్లీ పరిశీలకులు కొండలరావు ఎంపీపీ అరి సెల సీతమ్మ సర్పంచ్ రమేష్ ఎంపీటీసీ సుబ్బలక్ష్మి భాగ్యవతి కొండమ్మ స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ శోభ సోమేశ్వరి వైసిపి మండల అధ్యక్షులు మల్లికార్జున్ ఎంపీడీవో రమేష్ వైసిపి రాష్ట్ర ఎస్టీసెల్ ప్రధాన కార్య దర్శి చెట్టి గంగాధర స్వామి వైసీపీ మండల నేతలు గంగారావు ఉదయ్ జయదేవ్ సురేష్ రాంప్రసాద్ నాగేశ్వరరావు శంకరరావు రామ్మూర్తి సుందర్రావు, అధికారులు సచివాలయ సిబ్బంది వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలుపే ధ్యేయంగా పని చేయండి : జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

### అరకు నియోజకవర్గ పరిశీలకులు కొండబాబుకి ఘన సన్మానం



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

గెలిపే ధ్యేయంగా 2024లో మరోసారి సంక్షేమ సారధి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలనే తపనతో ప్రతి ఒక్కరూ పని చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచింగిపుట్టు మండలంలోని సోమవారం జరిగిన వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారుథుల సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడారు. దేశంలో ఎక్కడా చూడని సంక్షేమ పాలనను ఆంధ్రప్రదేశ్‌లో చూడగలుగుతున్నామని జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడి ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గ పరిశీలకులు కొండపల్లి కొండబాబుకి, ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణకి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఘనంగా సన్మానించారు. కొండపల్లి కొండబాబు నియోజకవర్గ పరిశీలకులుగా నియమితులైన తర్వాత తొలిసారిగా ముంచింగిపుట్టు వచ్చిన సందర్భంగా సన్మానించారు. సుభద్ర మాట్లాడుతూ కొండబాబు సూచనలను, సలహాలను తాను నిబద్ధతగా పాటిస్తానని ఆయన మార్గంలో నడిచేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. స్వచ్ఛంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మనవరాలు, 6వ వార్డు కార్పొరేటర్ (జీవిఎంసి చీఫ్ విప్) ప్రియాంక శ్రవణ్ ముద్దుల కుమార్తెకి ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో తలనీలాలు కుటుంబ సమేతంగా సమర్పించారు. (భీమునిపట్నం, ప్రభాతవార్త)

## కొట్లాటలో పలువురికి గాయాలు

### భూ వివాదంలో రౌడీలు అర్ధరాత్రి హల్ చల్

ఆనందపురం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండలంలోని సొంత్యాం పంచాయితీ ఎన్ జీఆర్ పురం-1లో ఆదివారం అర్ధరాత్రి భూ వివాదంలో జరిగిన కోట్లాటలో పలువురికి గాయాలై విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి సొంత్యాం పంచాయితీ గొంతివానిపాలెం గ్రామానికి చెందిన ప్రసాదు నాయుడు, సారిపల్లి నూకమ్మ ప్రసాదు కన్నమ్మ, ప్రసాదు రాము, సారి పిల్లి అప్పలరాజులకు ఎన్.జి.ఆర్ పురం సర్వే నెంబరు 12/8లో 25 సెంట్లు స్థలం కలదు. ఈ స్థలం పక్కన రవిరాజు పెట్రోల్ బంక్ యజమాని పర్వతనేని సురేష్ బంకు ఉంది. ఈ బంకు పక్కన ఉన్న ఈ స్థలంపై కన్ను పడిన సురేషు గతంలో అనేకసార్లు బాధితులను బెదిరించినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి 1:30 సమయంలో సుమారు వందమంది గుండాలను తీసుకొచ్చి స్థలంలో ఉన్న ప్రసాద్ నాయుడు కుటుంబ సభ్యులను స్థలంలో ఉన్న మరి కొంతమందిని గుండాలతో బెదిరించి కర్రలతో దాడి చేశారు. ఈ క్రమంలో ప్రసాద్ నాయుడుతో పాటు వారి కుటుంబ సభ్యులను, మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితులు ప్రసాద్ నాయుడు అర్ధరాత్రి హండ్రెడ్‌కు డయల్ చేయగా స్పందించకపోవడంతో ఏసీపిని సంప్రదించారు. ఏసీపి ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు సంఘటనా స్థలం చేరుకొని క్షతగాతులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలంలో ఎలాంటి సంఘటన జరగకుండా చర్యలు చేపట్టారు. ఈ మేరకు దౌర్జన్యంపై కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.



## స్పందన ఫిర్యాదులు సత్వరం పరిష్కారం

నర్సీపట్నం ఫిబ్రవరి 6ప్రభాతవార్త

స్పందన ఫిర్యాదులు సత్వర పరిష్కారం చూపుతామని నర్సీపట్నం ఆర్డీవో జయరాం పేర్కొన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పలువురి నుండి వినతులు స్వీకరించారు. ఆర్డీవో మాట్లాడుతూ స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫొటో ప్రదర్శన కార్యక్రమ ప్రచార వాహనం ప్రారంభం

నర్సీపట్నం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



ఆజాదిక అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కేంద్ర బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7,8 తేదీల్లో నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించబోయే ఫోటో ప్రదర్శన కార్యక్రమం ప్రచార వాహనాన్ని సోమవారం నర్సీపట్నం ఆర్డీవో హెచ్వి.జయరాం జెండా ఊపి ప్రారంభించారు. ఆర్డీవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 75వ స్వతంత్ర సందర్భంగా నిర్వహిస్తున్న అజాదికా అమ్రుత్ మహోత్సవంపై స్వంతంత్ర సమరయోదుల ఫోటో ప్రదర్శనను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో వివిధ ప్రభుత్వ విభాగాలు తమ తమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రదర్శనలు నిర్వహిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ మహమ్మద్ షఫీ, మున్సిపల్ కమిషనర్ కనకారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## శ్మశాన వాటికల అభివృద్ధి చేయాలి

నర్సీపట్నం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో గల స్మశాన వాటికలను పరిశుభ్రత, అభివృద్ధి చేయడంతో పాటు మరమ్మత్తులకు గురైన అంతిమ రథయాత్ర వాహనాన్ని వాడుకలోకి తీసుకురావాలని నర్సీపట్నం పట్టణ బిజెపి అధ్యక్షులు వెలగ జగన్నాథ్, నర్సీపట్నం బీజేపీ మండల అధ్యక్షులు బోలెం శివ, నర్సీ పట్నం నియోజకవర్గం సంయోజిక్ అడిగర్ల సతీష్ సోమవారం స్పందన కార్యక్రమంలో ఆర్డీవో జయ రాంకు వినతిపత్రం అందజేశారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో పెదబడ్డేపల్లి ఆంధ్ర బ్యాంక్ వెనుక ఉన్న హిందూ స్మశాన వాటిక అనేకమంది హిందువులు అనగా ఆర్యవైశ్యులు, బ్రాహ్మణులు, విశ్వబ్రాహ్మణు లు, ఈ స్మశానంలో అంతిమ సంస్కారాలు నిమిత్తం వాడుతున్నారని, కానీ ఈ స్మశానం చాలా అధ్వాన స్థితిలో ఉందని ప్రహరీ గోడ కానీ పరిశుభ్రత కానీ లేదన్నారు. పూర్తిగా ఈ స్మశాన వాటిక తుప్పలతో నిండి ఉందని, కాబట్టి ఈ స్మశాన వాటికతో పాటు నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని స్మశ నాలు పరిశుభ్రత చేసి అభివృద్ధి చేయాలని, అదేవిధంగా అంతిమ రథయాత్ర తరుచూ మరమ్మత్తులకు గురవుతుందని, కావున ఈ అంతిమ రథయాత్రను మరమ్మత్తులు చేసి అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## యువతా మేలుకో.. భవితను మలచుకో.. డ్రగ్స్‌ను వదులుకో కార్యక్రమం

నర్సీపట్నం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



1987 నుండీ ప్రతి సంవత్సరం జూన్ ఇరవై ఆరున మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నేషనల్ డే ఎగినెస్ట్ డ్రగ్ ఎబ్యూజ్ ఎండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ జరు పుకుంటున్నామని ఈ సంవత్సరపు థీం స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో కాల్ సెంటర్ నంబర్- 14500 డ్రగ్ ఎబ్యూజ్ లేని సమాజాన్ని సాధించటమే ఈ రోజు యొక్క లక్ష్యం అని ఈ లక్ష్య సాధన ప్రభుత్వాలు, సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులు అందరు కలిసి పని చేయాలి. ఆ అవ గాహనని అందరికీ కల్పించే ఉద్దేశంతోనే హెల్ప్‌లైన్స్ ద్వారా ప్రజలకు తెలియపరుస్తున్నామని సిఐ నమ్మి గణేష్ అన్నారు. ఏ డ్రగ్‌నైనా వాడకూడని విధంగా వాడితే అది డ్రగ్ ఎబ్యూజ్ కిందకే వస్తుందని మీకు ప్రిస్కైబ్ చేసిన డ్రగ్‌ని ప్రిస్కైబ్ చేసిన డోస్ కంటే బాగా ఎక్కువగా తీసుకుంటే అది డ్రగ్ ఎబ్యూజ్ అని అవి మీకు ప్రిస్కైబ్ చెయ్యని యూజ్ చేస్తే, అది కూడా డ్రగ్ ఎబ్యూజ్ అని ఇలా చెయ్యడం ద్వారా మీకు ఆనందం కలుగుతున్నా, లేదా వాస్తవ పరిస్థితుల నుంచి తప్పించుకోడానికి ఇలా చేస్తున్నా దాన్ని డ్రగ్ ఎబ్యూజ్ అంటామని ఇది ఒక వ్యసనం కింద మారనంత వరకూ ఇందులోనుంచి బైట పడడం అంత కష్టమేమీ కాదని డ్రగ్ ఎబ్యూజ్ వల్ల ఆరోగ్యం పాడౌతుందని కుటుంబ సభ్యులతో ప్రేమానుబంధాలు తగ్గిపోతాయని కుటుంబంలో వారికి కానీ, ఫ్రెండ్‌కి కానీ ఈ సమస్య ఉందని తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్‌కి కాల్ చేసి తగిన సమాచారం, సలహాలు పొందగలరని నమ్మి గణేష్ తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

చోడవరం ఫిబ్రవరి6 ప్రభాతవార్త



ఈనెల 11న చోడవరం కోర్టుల సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని 9వ అదనపు జిల్లా జడ్జి ఎస్ఏం పాణి కుమార్ అంగులక్ష్మి విజ్ఞప్తి చేశారు. సోమవారం చోడవరం కోర్టుల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జిల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈనెల 11న నిర్వహించనున్న నేషనల్ లోక్ అదాలత్ జయప్రదం చేయాలని కోరారు. కోర్టు పరిధిలో ఉన్న పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్సైలు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఈ జాతీయ లోకదాలత్‌లో రాజీ జరుపుకునేందుకు ఇరు పక్షాల వారికి గ్రామాలలో కౌన్సిలింగ్ ఇచ్చి ఏ విధమైన కక్షలు లేకుండా రాజీ కుదుర్చుకొని రాజీ పడుటకు అవకాశం ఉన్నందున ఇరు పార్టీల వారు ఈ లోక్ అదాలత్‌ను వినియోగించుని ఎక్కువ కేసులు రాజీచేయాలని సూచించారు.

## అందరి సంక్షేమమే జగనన్న లక్ష్యం : కొత్తకోట గడపలో ధర్మశ్రీ

చోడవరం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



రాష్ట్రంలో గల ప్రతి ఒక్కరు సంక్షేమమే జగనన్న ధ్యేయమని ఆ దిశగా కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం రావికమతం మండలం కొత్తకోట సచివాలయం పరిధిలో మూడో రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలతో ముచ్చటించారు. కొత్తకోటలో మహిళల ఆర్థిక అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. తొలుత గ్రామస్తులు ధర్మశ్రీకి అఖండ స్వాగతం పలికారు. ఉత్సాహభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో గ్రామంలో విస్తరాకుల మీద ఆధారపడుతున్న మహిళా కార్మికులకు ఉద్దేశించి వారితో మమేకమయ్యారు. అంతకాక మహిళా కార్మికులకు డ్వాక్రా ద్వారా మరింత లబ్ధి చేకూరే విధంగా తగుచర్యలు చేపట్టగలనని హామీ ఇచ్చారు. అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందనవారిపై తన దృష్టికి తీసుకురావాలని, అర్హులకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తనదేనని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే సందర్శిస్తున్న ప్రతీ గడపలో ప్రజలను పేరు పెట్టి మరీ పలకరిస్తూ ముందుకు సాగారు. జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ లబ్ధి చేకూరడం సంతృప్త స్థాయిలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందడంపై నిండు మనసుతో గ్రామస్తులు శాసనసభ్యులు ధర్మశ్రీని ఆశీర్వదించి ఇన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతుగానుంటామని ఆకాంక్షను తెలియజేశారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వం ద్వారా ఈ కుటుంబానికి ఎంత లబ్ది చేకూరిందో వివరించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా వివరించారు. రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు చేరువ కావాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని దీవించాలని కోరారు. స్థానిక వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు, గ్రామ సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, గృహసారథులు, వివిధ శాఖల అధికారులు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12న స్వచ్ఛంద రక్తదానంలో ప్రతి పూర్వ విద్యార్థి పాల్గొనాలి

జగదాంబ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ మాజీ ప్రధానోపాధ్యాయులు ఫాదర్‌జోజిబాబు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఫిబ్రవరి 12న స్వచ్ఛంద రక్తదాన శిబిరము స్కూలు ఆవరణలో 12వ తేదీ 8 గంటలకుప్రారంభమై 12 గంట వరకు కొనసాగుతుంది. సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ పూర్వ విద్యార్థులంతా సయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. రక్త సమయానికి దొరక ఎంతో మంది నిండు ప్రాణాలు రోజు బలైపోతున్నాయి. విద్యాబుద్ధలు నేర్పినమనల్నియోజకులుగా తయారుచేసిన గురువుగారుజోజిబాబు వర్ధంతిని పురస్కరించుకుని రక్త దానంచేయడం ద్వారా సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందజేసినవారం అవుతాము. సెయింట్ ఆంథోనీ హైస్కూల్ పూర్వవిద్యార్థులందరూ ఈ రక్తదాన శిబిరానికి అన్నిప్రాంతాల వారు పెద్ద ఎత్తున పాల్గొని ఫాదర్‌జోజిబాబుకు ఘనమైన నివాళి తెలపాల్సిందిగా నిర్వాహకులు తెలిపారు.

## రధ సారథులుగా గృహ సారథులుగా పనిచేయాలి

### మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు శాసనసభ పరిశీలకులు కొండలరావులు



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

రానున్న 2024 ఎన్నికల్లో వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా మరోసారి జగనన్న ముఖ్యమంత్రి అయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రతి వైసిపి కార్యకర్తపై ఉందని అంతేకాకుండా అందరూ సమిష్టిగా ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం 175 స్థానాలకు 175 స్థానాలు గెలిచేలా అందరూ నిరంతరం కష్పించి పార్టీ గెలుపునకు అందరూ కృషి చేయాలని అందుకు రథసారదులుగా వాలంటీర్లు గృహ సారథులు పనిచేయాలని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ. ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మరియు అరకు అసెంబ్లీ పరిశీలకులు కొండపల్లి కొండలరావులు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో సోమవారం మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం వైసిపి మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు అసెంబ్లీ పరిశీలకులు కొండలరావులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న పార్టీలకు అతీతంగా సంక్షేమ పాలనను అందిస్తున్నారని మూడున్నర ఏళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాలు అమలుపై వాలంటీర్లు గృహసారథులు కన్వీనర్లు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా గృహ సారధులు కన్వీనర్లు వాలంటీర్లు పనిచేయాలని ప్రతి గృహాన్ని సందర్శించి ప్రభుత్వ పథకాలు అమలుపై పర్యవేక్షించాలని అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత లోతుగా వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె అన్నారు. అరకు అసెంబ్లీ పరిశీలకులు కొండలరావు మాట్లాడుతూ వైసిపిలో కష్టపడి పని చేసే వారికి సముచితస్థానం ఉంటుందని అంతేకాకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేసే వారిని పార్టీ గుర్తుపెట్టుకుని ఉంటుందని వారికి సముచిత స్థానం కల్పిస్తుందని ఆయన అన్నారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చెట్టి వినయ్ స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చెట్టి గంగాధర స్వామి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వెంగడ రమేష్ వైసిపి సర్పంచులు ఎంపీటీసీలు మండల నేతలు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రతి గడపలోనూ సంక్షేమం

### గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 6ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం, జనసేన, వైఎస్ ఆర్సిపి అనే బేధం లేకుండా ప్రతి గడపలోనూ సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. అర్హత ఒకటే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చెప్పారు. సంక్షేమ సారథికి ప్రజలు మద్దతు ఎప్పుడూ ఉండాలని ఆమె కోరారు. ముంచంగిపుట్టు మండలం సుజన కోట గ్రామ సచివాలయం పరిధిలోని గొడ్డిపుట్టు, బీటా, తోటాపుట్టు, సుజనపేట గ్రామాలలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జలపల్లి సుభద్ర స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరై గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఏ గడపకు ఎన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయో, సంక్షేమ పథకాలు రూపంలో ఇప్పటివరకు ఎన్ని డబ్బులు వచ్చాయో గణంకాలతో సహా వివరించారు. అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు. గొడ్డిపుట్టు, తోటాపుట్టు గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి జిల్లా పరిషత్ నుంచి రూ.25 లక్షల నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర హామీ ఇచ్చారు. నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర దేనికోసం చేస్తున్నట్టో తెలియజేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర నిలదీశారు. ఎప్పుడైనా సరే రాష్ట్రంలో సమస్యలు పెరిగిపోతున్నప్పుడు ప్రభుత్వాలు సరిగా పనిచేయలేనప్పుడు మాత్రమే ఇటువంటి పాదయాత్ర చేస్తారు కానీ భారతదేశంలోని అత్యంత ప్రజాదరణ కలిగినటువంటి సంక్షేమ సారథి జగనన్నకు ప్రశంసలు లభిస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై చెడ్డపేరు తేవాలని ఉద్దేశంతో లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని ఆమె విమర్శించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం మండల కేంద్రంలో వాలంటీర్లు, కన్వీనర్లు గృహసారధుల సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే సారథులు మీరేనని ఆమె అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లు.. సెటిల్‌మెంట్ అడ్డాలు..!

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

భారతదేశానికి, రాజ్యాంగానికి విధేయుడిగా ఉంటానని రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో నిజాయితీగా వ్యవహరిస్తానని నిష్పక్షపాతంగా, నిర్భయంగా, రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తానని రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజల హక్కులను గౌరవిస్తూ, అప్పగించిన విధులను, కర్తవ్యాలను సక్రమంగా నిర్వర్తిస్తానని మనఃపూర్వకంగా ప్రమాణం చేస్తున్నా ఉద్యోగంలో చేరే టైమ్‌లో ప్రతీ పోలీస్ చేసే ప్రమాణం ఇది. కానీ కొందరు ఖాకీలు దీనికి పూర్తి భిన్నంగా ప్రవర్తిస్తున్నారు. విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే కొందరు ఖాకీలు కలెక్షన్ కింగ్‌లుగా మారి పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతున్న బాధితులను హడలెత్తిస్తున్నారు. అంతే కాకుండా నేరుగా పోలీస్ స్టేషన్లలోనే సిటిల్‌మెంట్స్ నిర్వహిస్తూ కాసులు వెనకేసుకొంటున్నారు. న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌లకు వెళ్తే ఎలాగోలా కాసులకు కక్కుర్తి పడుతున్నారు. నేరస్తులతో చేతులు కలిపి డబ్బులు దండుకుంటుంటే ఇంకొందరు స్టేషన్ బెయిల్ ఇస్తామంటూ దొచుకుంటున్నారనే విమర్శలు కోకొల్లలు. ముఖ్యంగా సివిల్ కేసులు కేసు ఎప్పుడొస్తాయా అంటూ కొందరు పోలీసులు ఎదురు చేస్తుంటారని ఆరోపణలు లేకపోలేదు.

### సెటిల్‌మెంట్ అడ్డాలు..

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న దాదాపు అన్నీ పోలీస్ స్టేషన్లు సెటిల్ మెంట్ అడ్డాలుగా మారాయనే విమర్శలు చాలా బలంగా వినిపిస్తున్నాయి. బాధితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు మధ్యవర్తులు (స్థాయికి పెద్ద మనుషులు, రాజకీయ నాయకులు, మీడియా పేరిట హడావిడి చేసే వాళ్ళు) చేతులు కలిపి ప్రజల జేబులకు చిల్లు పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. న్యాయం కోసం స్టేషన్లకు వస్తే వెళ్తే ఎందుకు వెళ్లమురా బాబు అనేలా బాధితులు, ఫిర్యాదుదారులు హడలిపోయే విధం గా అవినీతి ఖాకీలు రెచ్చిపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సివిల్ పంచాయితీలు, స్టేషన్ బెయి ల్ పేరిట అందినకాడికి వసూలు చేస్తున్నారే విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.నేరాలు చేసే వాళ్ళ కు, సెటిల్ మెంట్ బ్యాచ్‌లకు పోలీస్ స్టేషన్లు సొంత ఇల్లులు మాదిరిగా మారిపోయాయని పోలీస్‌శాఖ లో పనిచేసే ఉద్యోగులే చర్చించుకోడం ఆశ్చర్యం కలిగిస్తుంది. పలు స్టేషన్ల అధికారులు మధ్యవర్తులతో సం బంధాలు ఏర్పర్చుకొని, వారు ఎంత చెబితే అంత అన్నట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా లేకపోలేదు

### కొనసాగిస్తున్న మామూళ్ల పర్వం..

కొందరు పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతీ నెల నెలా జీతాలు తీసుకొంటున్నా అవినీతికి పాల్పడడం మాత్రం మానేయడం లేదు. గతంలో కొనసాగిన మామూళ్ల పర్వానికి తెరలేపి మళ్ళీ వసూళ్లకు పాల్పడుతున్నారనీ ఆరోపణలు ఎక్కువైయ్యాయి. అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారి నుండి నెల నెలా మామూళ్లు తీసుకోవడం కొనసాగిస్తూనే ఉన్నారని సొంత శాఖలోనే చర్చించుకొవడం విస్మయం చెందిస్తుంది. ఆగిపోయిన మామూళ్ళన్నీ తిరిగి నడుస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా బార్ అండ్ రెస్టారెంట్లు, స్క్రాప్ దుకాణాలు, ఖైనీ, గుట్కా వ్యాపారులు, ఆయిల్ మాఫియా, పేకాట స్థావరాలు నిర్వహించే వాళ్ళ నుండి నెల వారీ మామూళ్లు యధావిధిగా తీసుకొంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### స్టేషన్ బెయిల్ పేరిట ముడుపుల పంట..

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న కొందరు పోలీస్ అధికారులు, సిబ్బంది స్టేషన్ బెయిల్ పేరిట ప్రాణాలు తోడేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేసును బట్టీ నిందితుల సంఖ్యను బట్టీ స్టేషన్ బెయిల్ పేరును ఉపయోగించి డబ్బులు లాగేస్తున్నట్టు అందరికి తెలిసిన బహిరంగ సత్యమే. ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్టు వ్యవహరించడంతో అవినీతి ఖాకీలు పెట్రేగిపోతున్నారని విమరసాలు వెల్లువెత్తుతున్నాయి. అడిగిందంతా ఇస్తే ఓకే.. లేదంటే రోజుల పాటు స్టేషన్‌కి తిప్పించి, హడలెత్తించి, అరెస్ట్ బూచిని చూపించి డబ్బులు కాజేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి

### హడలిపోతున్న ఫిర్యాదుదారులు..

మీకు మేమున్నామంటూ ప్రజలకు పోలీస్ ఉన్నతాధికారులు భరోసా కల్పిస్తూ ప్రకటనలు ఇస్తుంటారు. కానీ అదే ప్రజలు పోలీస్ స్టేషనలకు వెళ్తే మాత్రం జరగాల్సిన న్యాయం జరగకపోగా అవినీతి ఖాకీల బారిన పడి హడలిపోతున్నారని తెలుస్తుంది. క్షేత్ర స్థాయి పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వలనే కొందరు పోలీసులు కలెక్షన్ కింగ్ లుగా మారుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారో..?

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న సెటిల్ మెంట్ల, మామూళ్ల కోసం ఉన్నతాధికారులకు తెలిసిన చూసి చూడనట్టుగా వదిలేయడంతో అవినీతి ఖాకీలు పెట్రేగిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ దీనిపై దృష్టి సారించి చర్యలు చేపడితేనే తప్పా విశాఖ పోలీస్ శాఖపై వస్తున్న ఆరోపణలను చెరిపేయలేరని సర్వత్రా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 59 ఫిర్యాదులు

### -స్వయంగా ఫిర్యాదులను పరిశీలించిన సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. డి.సి.పి(క్రైమ్స్) జి.నాగన్న, ఏ.డి.సి.పి(అడ్మిన్) ఎం.ఆర్.కే. రాజుతో కలిసి నగర పోలీసు అధికారులు, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్పందనలో కార్యక్రమానికి 59 మంది ఫిర్యాదుదారులు అందజేశారు. సి.పి శ్రీకాంత్ స్వయంగా ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యభర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించి కాలుష్య నియంత్రణకు సహకరించండి

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

విశాఖపట్నం, ఫిబ్రవరి6 ప్రభాతవార్త

ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించి వారంలో ఒక్క రోజు కాలుష్య నియంత్రణకు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె కాలుష్య నియంత్రణలో భాగంగా జివిఎంసి తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోనికి ఎటువంటి వాహనాలకు అనుమతి లేనందున తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా అయిన ఆర్టీసీ బస్సులో ప్రయాణించి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని, స్పందనతో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహించి తిరిగి బస్సులో తమ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో విపరీతంగా కాలుష్యం పెరిగిపోతుందని, కాలుష్య నియంత్రణ కొరకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, నగర ప్రజలు, వివిధ వ్యాపార సంస్థలు, విద్యా సంస్థల యాజమాన్యం వారి పరిధిలో ఉన్న ఉద్యోగులకు వారంలో ఒక్క రోజు ప్రజా రవాణాను ఉపయోగించేలా చర్యలు చేపట్టాలని, అలాగే ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలుష్య నియంత్రణ కొరకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## స్పందన అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి

### ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులకు ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి : జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున

విశాఖపట్నం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ పిటీషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులకు అందరూ ముఖ ఆధారిత హాజరు యాప్ నందు వివరాలు నమోదు చేసుకుని, ప్రతి రోజు తప్పకుండా ఆ యాప్ నందు హాజరు వేయాలన్నారు. ప్రతి శాఖ విభాగాధిపతులు ఉద్యోగుల హాజరు వివరాలను యాప్ నందు నమోదు చేసేటట్లు చూడాలన్నారు. స్పందన గ్రీవెన్సు ద్వారా ప్రజలకు మరింత మేలు చేసే విధంగా జగనన్నకి చెబుదాం అనే ప్రభుత్వ కార్యక్రమాన్ని త్వరలో ప్రభుత్వం రూపకల్పన చేయనుందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సంబందించి ఆమోదించబడిన పనులు వెంటనే పూర్తి చేసి, వాటి యొక్క బిల్లులు సంబంధిత వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయాలన్నారు. నాడు-నేడు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. తదుపరి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ కె.యస్. విశ్వనాధన్, డీఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జివియంసి అధికారులు, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో మౌళిక వసతులు కల్పిస్తాం : జివిఎంసి కమిషనర్ పి.రాజబాబు

విశాఖపట్నం, ఫిబ్రవరి6 ప్రభాతవార్త

19వ వార్డులో మౌళిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు పేర్కొన్నారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్, 19వ వార్డు పరిధిలోని పెదజాలారి పేట, శివగణేష్ నగర్, రేసవానిపాలెం, తదితర ప్రాంతాలలో వార్డ్ కార్పొరేటర్ నొల్లి నూకరత్నంతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులో మౌళిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నామని 19వ వార్డు పరిసర ప్రాంతాలలో ఉన్న గెడ్డలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలైన పెదవాల్తేరు లోని పెదజాలారీపేట గెడ్డ నిర్మాణం, వీధి దీపాలు సరిగా వెలగడం లేదని, ప్రజా మరుగుదొడ్లు గత రెండు నెలల నుండి సరిగా నిర్వహించడం లేదని, వార్డులో ఇపిడిసిఎల్ వారు తీసిన గోతులు పూడ్చలేదని, ఆర్టీసీ డిపో వెనుక భాగం గుండా ఒక కాలువ నిర్మించాలని, ఈ ప్రాంతంలో ఉన్న బరియల్ గ్రౌండుకు ప్రహరీ నిర్మాణం, కాపలాదరుని గది, విద్యుత్తు, మంచినీరు ఏర్పాటు చేయాలని, అలాగే ఫిషర్ మెన్ కొరకు షెడ్డు, ఐస్ కోల్డ్ స్టోరేజీ రూమ్ నిర్మించాలని, రేసవానిపాలెం గెడ్డ నుండి అధికంగా చెత్త వస్తుందని అందుకు గేడ్డకు అడ్డంగా ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, పెద జాలారీ పేటలో 9 టిడ్కో గృహాల నిర్మాణం పూర్తి చేయ్యాలని, అంగన్వాడి కేంద్రానికి గేట్లు, ఫ్లోరింగు, మరుగుదొడ్లు నిర్మించాలని, బీచ్ రోడ్డుకు ఆనుకుని ప్రవహిస్తున్న కాలువలన్నీ 20 మీటర్లు పొడుగున కట్టాలని స్థానిక కార్పొరేటర్ తెలిపారని వీటన్నింటినీ ఆధునికరిం చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యంగా ఇపిడిసిఎల్ వారు తీసిన గోతులను పూడ్చాలని, టిడ్కో గృహాల పనులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కుర్పాం సర్కిల్ వద్ద రోడ్డును వెడల్పు చేయుటకు ఆ ప్రాంతాన్ని పరిశీలించి తగిన సూచనలు అధికారులకు ఇచ్చారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి కెఎస్ఎల్జి శాస్త్రి, డిసి(రెవెన్యూ) ఫణిరామ్, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు, ఎఎంఓహెచ్ డాక్టర్ సునీల్, కార్యనిర్వాహక ఇంజినీర్, డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## జివిఎంసిలో స్పందనకు 70 వినతులు

విశాఖపట్నం, ఫిబ్రవరి6 ప్రభాతవార్త

జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు స్పందన కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు సోమవారం నిర్వహించారు.

### స్పందన కార్యక్రమంలో స్వీకరించిన 70 ఫిర్యాదులు

స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 2, రెండవ జోనుకు 8, మూడవ జోనుకు 10, నాలుగవ జోనుకు 9, అయిదవ జోనుకు 10, ఆరవ జోనుకు 16, ఎనిమిదవ జోనుకు 3, మెయిన్ ఆఫీసునకు 12, మొత్తము 70 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా, అక్కౌంట్స్ విభాగానికి 4, రెవెన్యూకు 7, ప్రజారోగ్యానికి 7, టౌన్ ప్లానింగ్‌కు 30, ఇంజినీరింగ్ /హార్టికల్చర్ కు 16, యుసిడికి 6 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 3 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో ఆ తరువాత వారం వచ్చే స్పందన కార్యక్రమానికి అరగంట ముందుగా సమర్పించవలసిన వివరాలతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు. అలాగే నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నిర్వహిస్తున్న డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో కూడా అదే మాదిరిగా ప్రజా వినతులపై చేపట్టిన చర్యల వివరాలతో తరువాత నిర్వహించబోయే డయల్ యువర్ మేయర్ కార్యక్రమానికి అరగంట ముందుగా కూడా ఆయా వివరాలతో సంబంధిత విభాగాధిపతులు సమాచారాన్ని సిద్ధం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతు న్నాయో తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని కమిషనర్ అధికారులకు సూచించారు. అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ఎస్ ఎస్ వర్మ, ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి బి.సురేష్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డా.కెఎస్ఎల్జి శాస్త్రి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, జెడి(అమృత్) విజయ భారతి, సెక్రెటరి పి.నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) ఎం.దామోదరరావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్‌రెడ్డి, ఎఫ్.ఎ,ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్యకళ, పర్యవేక్షక ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డి హార్షవర్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన 87వ వార్డు సీనియర్ నాయకులు, కన్వీనర్లు

గాజువాక, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం పరిధిలోగల 87వ వార్డులోకి తొలిసారిగా విచ్చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల సచివాలయాల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి హార్షవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్సిపీ ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డిని కలిసి శాలువతో పూలబోకేతో ఘనంగా సత్కరించి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందించే ఏకైక ప్రభుత్వం వైఎస్సార్సీపీ జగనన్న ప్రభుత్వం అని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యత సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు మండల కన్వీనర్లుపై ఉందని అలాగే ప్రతిపక్షాల సృష్టించే అపోహలను మండల కన్వీనర్లు సచివాలయం కన్వీనర్లు తిప్పుకొట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 87వ వార్డు వైఎస్ఆర్సిపీ సీనియర్ నాయకులు, వార్డు కన్వీనర్లు, ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు బొండా గోవిందరాజులు, సరపు పాపారావు, ఆడారి శ్రీను, పూడి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## దిశ యాప్ మహిళలకు వరం

విశాఖ క్రైం, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన దిశ యాప్‌పై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం విశాఖలో జరిగిన జాతీయ స్థాయి మహిళా సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు ఏర్పాటు చేసిన దిశ స్టాల్‌ను సందర్శించారు. వెంకయ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలకు దిశ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ యాప్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ కౌన్సెల్ ఫర్ ఉమెన్ చైర్మన్ రేఖాశర్మ, పలు రాష్ట్రాలకు చెందిన మహిళా ప్రజాప్రతినిధులకు మంత్రి ఉషాశ్రీచరణ్, ఎమ్మెల్యే రెడ్డిశాంతి దిశ యాప్ ప్రాముఖ్యత గురించి వీడియో ద్వారా వివరించారు.

## ఘనంగా ఆంజనేయస్వామి వార్షికోత్సవం

నక్కపల్లి, ఫిబ్రవరి6, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం గోకులపాడు అభయాంజనేయస్వామి 28వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. స్వామివారిని ఎంపిపి కోన లోవలక్ష్మి, జెడ్పిటిసి కాకర దేవి, సర్పంచ్ కర్రి సత్యనారాయణ, శ్రీను, ఎంపిటిసి బైపా శ్రీను, వార్డు సభ్యులు సింహాద్రియాదవ్ దర్శించుకున్నారు.

## జగనన్న ఇంటి నిర్మాణానికి ఐదులక్షలు ఇవ్వాలి

### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు డిమాండ్



**పార్వతీపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** జగనన్న గృహ నిర్మాణానికి లబ్ది దారులకు ఐదు లక్షలు మంజూరు చేయాలని,జగనన్న కాలనీలో మౌళిక సదుపాయాలను కల్పించాలని, లబ్దిదారుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వర రావు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో జగనన్న గృహ పథకం లబ్దిదారులతో కలసి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో పార్వతీపురం మన్యం జిల్లాలో 15 మండలాల్లో జగనన్న గృహ సముదాయాలను సీపీఐ బృందం పర్యటించడం జరిగిందన్నారు. ఎక్కడా సవ్యంగా పనులు జరగటం లేదన్నారు , ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సాయం సరిపోక లబ్దిదారులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. జగనన్న కాలనీలలో చాలా గృహాలు పునాదులకే పరిమితం అయ్యాయని అన్నారు. సీపీఐ తరఫున అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వ సహాయం సరిపోక అదనపు భారం భరించలేక చాలామంది ఇళ్ల కట్టుకోలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 1,80,000 నుండి 5 లక్షల రూపాయలు పెంచాలని సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ఆందోళనలు చేయనున్నామని అన్నారు. లబ్ధిదారులతో గృహాలను పరిశీలించామని ఇంకా చాలామందికి ఇల్లు ఇవ్వాలని, కొన్ని ప్రాంతాల్లో ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని ఆయన కోరారు. జగనన్న గృహ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం లక్షా ఎనభై వేలు ఉపాధి హామీ పథకం ద్వారా ముప్పై వేలు ఇస్తున్నది, మరి రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇల్లు నిర్మాణంలో ఎంత ఇస్తున్నదని ప్రశ్నించారు,ఇవ్వక పోగా విస్తృతమైన ప్రచారం చేసుకుంటుందన్నారు. జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు 5లక్షలు మంజూరు చేయాలని, ఇసుక, సిమెంట్, ఇనుమును ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఛలో విజయవాడ కార్యక్రమం చేపడతామని అన్నారు, జగనన్న కాలనీలో మంచినీరు, మురుగు నీటి పారుదల, తదితర మౌళిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ.భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ కోసం సూచనలు, సలహాలు తీసుకొనేందుకు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో కూరంగి మన్మధరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇ.వి.నాయుడు, కుంచంది లింగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య,పువ్వల ప్రసాద్, మండంగి సింగన్న, పైడెశెట్టి, బీటీనాయుడు నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్‌గా డాక్టర్ మక్కేన



**గరివిడి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** గరివిడి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్‌గా డాక్టర్ మక్కేన శ్రీను నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. గన్నవరం పశు వైద్యకళాశాలలో శస్త్రచికిత్స విభాగాధిపతిగా విధులు నిర్వర్తిస్తూ ఇక్కడ అసోసియేట్ డీన్‌గా పదోన్నతి పొందారు. గతంలో స్థానిక పశువైద్య కళాశాల డీన్‌గా విధులు నిర్వర్తించిన వి.వంగల్యరాయలు పదోన్నతిపై తిరుపతి విశ్వవిద్యాలయానికి బదిలీపై వెళ్లారు. గత మూడు నెలలుగా ఇన్‌ఛార్జ్ అసోసియేట్ డీన్‌గా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్ కుమార్ నుంచి డాక్టర్ మక్కేన శ్రీను సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేనకు అధ్యాపకుల బృందం సత్కరించారు. పశువైద్య కళాశాల పురోభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తానని, తన విధులు నిర్వహణలో నిబద్ధత తో వ్యవహరిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## ఉపకరణాల కోసం దివ్యాంగుల పిల్లలకు ఎంపిక



**సాలూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** సాలూరు పట్టణం రామాకాలనీలో ఉన్న భవిత కేంద్రంలో సోమవారం ఉదయం మండల విద్యాధికారి బి. రాజకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లల (దివ్యాంగుల) కు ఉచిత ఉపకరణముల ఎంపిక శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు ఉపకరణముల ఎంపిక శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో సాలూరు, మక్కువ, పాచిపెంట మండలాల నుంచి 40 మంది ప్రత్యేక అవసరాల పిల్లలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మన్యం పార్వతీపురం జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ పి.భానుమూర్తి, డాక్టర్లు ఎం. మహేశ్వరరావు,ఎస్. కోటేశ్వరరావు, పి.సురేష్ ఇంకా మూడు మండలాల సహిత విద్యా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** జనసేన పార్టీ మూడో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 10నుంచి 28 తేదీవరకు నిర్వహించనున్నామని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఒబ్బిన సత్యనారాయణ తెలిపారు. గతంలో సభ్యత్వం నమోదు చేసుకున్న వారు మళ్లీ వార్షిక సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని అలాగే నూతనంగా పార్టీలో చేరేవారు తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలన్నారు. జనసైనికుల కుటుంబాలకు భరోసా కల్పించేలా, ప్రమాదవశాత్తూ గాయపడిన వారిని ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా ఈ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఎస్ కోట నియోజకవర్గంలో అయిదు మండలాల్లో సభ్యత్వ నమోదు ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. జనసేన పార్టీ ఆదేశాలు మేరకు ఈసభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించనున్నామని నాయకులు ఒబ్బిన సత్యనారాయణ తెలిపారు.

## మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన శివరామకృష్ణ



**బొండపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మండలంలోని కనిమెరక మాజీ ఎంపిటిసి సభ్యుడు గొర్లె సత్యవతి, కుటుంబాన్ని, అలాగే ఎం.కొత్తవలస గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు కొవ్వాడ బాలరాజులను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ పరామర్శించారు. ఈ మేరకు సోమవారం ఉదయం కనిమెరక ఎంపిటిసి సభ్యురాలు గొర్లె సత్యవతి మేనత్త అల్లు సింహాద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దరిమిలా శివరామకృష్ణ సత్యవతి కుటుంబానిని పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈయన వెంట సీనియర్ నాయకులు దాసరి శ్రీను, తదితరులు ఉన్నారు.

## తాగునీటి సౌకర్యం కల్పించాలి

### మాజీ ఎంపిపి ద్వారపురెడ్డి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** తోటపల్లి బ్యారేజ్ -నాగావళి కుడి,ఎడమ కాలువల ద్వారా పశువులకు, మనుషులకు చెరువులు నింపుకొనుటకు తాగునీరు నీరు సౌకర్యం కల్పించాలని సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గరుగుబిల్లి మండల పరిషత్ మాజీ ఎంపిపి ద్వారపురెడ్డి ధనుంజయరావుతో పాటు ఆయకట్టు రైతులందరూ కలిసి వినతి పత్రం అందించారు. వివరాల్లోకి వెళితే తోటపల్లి బ్యారేజ్ నాగావళి కుడి, ఎడమ కాలువలు ఆధునీకరణ పనులు చేయాల్సి ఉందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌కు చెప్పడంతో రైతులు ఏం చేయాలో తోచక రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి దర్మాన ప్రసాదరావు సహకారంతో సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు గ్రీవెన్స్‌లో వినతి పత్రం ద్వారా తాగునీరు విషయం తెలియజేయడమైంది. రబీసీజన్‌కు ఆరుతడి పంటలకు సాగునీరు రబీ సీజన్‌కు ఆరుతడి పంటలకు సాగునీరు అందించకపోగా, నాగావళి కుడి, ఎడమ కాలువల పరిధిలో ఐదుమండలాలు గరుగుబిల్లి, పాలకొండ, వీరఘట్టం, బలిజిపేటలకు సంబందించి సుమారు 150 గ్రామాల పశువులు, మనుషులకు చెరువు నింపుకొనుటకుగాను సుమారు 20 రోజులు తాగునీరు విడుదల చేసి, మూగజీవుల జీవనానికి ఎంతో దోహదపడతారని కలెక్టర్‌ని కోరడమైంది. ఈ క్యాక్రమంలో పెద్దింటి సింహాచలంనాయుడు, గుంట్రెడ్డి అప్పలనాయుడు, ద్వారపురెడ్డి రాము, జగన్నాథంనాయుడు, బొంగు నారాయణ స్వామి పాల్గొన్నారు.


## శివరాత్రి జాతర విజయవంతం బాధ్యత అధికారులదే

### - ఎమ్మెల్యే బడ్డుకొండ



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం లో ఈ నెల 18,19 తేదీల్లో జరుగునున్న మహా శివరాత్రి జాతరను విజయవంతం చేయాల్సి న బాధ్యత అధికారులపైనే ఉందని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. రామతీర్థంలో సోమవారం నిర్వహించిన శివరాత్రి జాతర ముందస్తు ఏర్పాట్లు సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. జాతర నిర్వహణను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలన్నారు. ఏర్పాట్లును పక్కాగా చేయాలని, భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. దర్శనం క్యూలైన్‌లు, బారికేడ్‌లు పక్కాగా, పగడ్బందీగా ఉండాలని అన్నారు. గత ఉత్సవాల్లో ఎదుర్కొన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలని అన్నారు. వాహనాలను జాతరలోనికి అనుమతించకుండా గతంలో వలే సీతారామునిపేట వద్ద నిలువరించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని అన్నారు. భక్తులకు తాగు నీటిని పుష్కలంగా ఏర్పాటు చేయాలని, స్నానాలకు ప్రత్యేక కుళాయిలను ఏర్పాటు చేయాలని అన్నారు. పారిశుద్య మెరుగుకు సత్వర చర్యలు చేపట్టే విధంగా పారిశుద్య కార్మికులను సిద్దంగా ఉంచాలని అన్నారు. కొండపైకి వెళ్లే భక్తులకు దిశామార్గదర్శకం చేసే విధంగా వలంటీర్‌లు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి డివివి ప్రసాదరావుతో పాటు ఎంపీపీ అంబల్ల సుధారాణి, దక్షిణ మధ్యరైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, ట్రస్టు బోర్డు సభ్యులు తిరుమరెడ్డి శ్రీనివాసరావు, బూర్లె సత్యం, ధవళ నాగ ఇందులక్ష్మి, విజయనగరం, చీపురుపల్లి ఆర్‌డిఓలు సూర్యకళ, ఎం.అప్పారావు, డిసిసిబి వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, సర్పంచ్ కంచరాపు సూర్యకళ, మాజీ సర్పంచ్ కంచరాపు రాము, వైసిపి నాయకుడు తర్లాడ దుర్గారావు, స్థానాచార్యులు గొడవర్తి నరసింహాచార్యులు, ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, అర్చకులు రేజేటి మల్లిఖార్జున శర్మ, ఖండవిల్లి కిరణ్, పాణంగిపల్లి ప్రసాదరావు, పవన్‌కుమార్, రామ్‌గోపాల్, ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, భోగాపురం సిఐ కెకెవి విజయానాథ్, నల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు, విద్యుత్ శాఖ ఎఇ తదితరులు పాల్గొన్నారు.

## లోకాయుక్తలో ఫిర్యాదు ఏఇపై అధికారులు విచారణ



**బొబ్బిలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** విద్యుత్ ఏఇ సాంబశివరావుపై లోకాయుక్తలో పట్టణాకి చెందిన ఆర్ జోగారావు మాస్టార్ ఫిర్యాదుతో విజిలెన్స్ అధికార్లు విచారణ చేపట్టారు. విద్యుత్ ఏఇ సాంబశివరావు 15వేలరూపాయులు కాలనీలో వీధి విద్యుత్ లైన్ వేయడానికి డిమాండ్ చేసారని కర్నూల్ విద్యుత్ లోకాయుక్తకు ఫిర్యాదు చేయగా నేడు మున్సిల్ ఆఫీసు నందు విజిలెన్స్ సిఐ కె కృష్ణ, ఎస్ఐ డిడి నాయుడు.శ్రీనులు మున్సిపల్ అధికార్లునుండి కొన్ని వివరాలు శాఖరించారు.అనంతరం జోగారావు మాష్టర్‌వద్ద పిర్యాదు ఎందకు చేసారు. అసలు ఏమి జరిగింది తెలుసుకున్నారు. పూర్తిగా వివరాలు లిఖిత పూర్వకంగా తెలుసుకుని వెళ్ళిపోయాను. గతంలో విద్యుత్ విజిలెన్స్ విచారణ చేసిన ఇంతరంవరకు లైన్ ఇవ్వకపోవడం ఏమిటని దీనిపై కోర్టును ఆశ్రయిస్తానని జోగారావు అన్నారు.

## కిశోర బాలికల్లో రక్తహీనత నివారణకు కృషి చేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు



**పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** కిశోర బాలికల్లో రక్తహీనత నివారణకు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు అన్నారు. జిల్లా ఆసుపత్రి సమావేశ భవనంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు ఆధ్వర్యంలో ఆశా నోడల్ అధికారులు పలు ఆరోగ్య కార్యక్రమాలపై సోమవారం సమీక్షా సమ ఆవేశం జరిగింది. ఈ సందర్భంగా జగన్నాథరావు మాట్లాడుతూ పిహెచ్‌సిల వారీగా హెల్త్ ప్రోగ్రాంల ప్రగతి నివేదికలు పక్కాగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా హై రిస్క్ గర్భిణీలను గుర్తించడం, ఆరోగ్య తనిఖీల వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రసవ సమయానికి వారం రోజుల ముందుగానే సంబందిత రిఫరల్ కేంద్రంలో అడ్మిట్ అయ్యేలా చూడాలన్నారు. కిశోర బాలికలో రక్తహీనత నివారణ దిశగా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. యుక్త వయస్సు వివాహాలపై తద్వారా ప్రభావితమయ్యే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని పలు ఆరోగ్య కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు, ఎపిడి మియాలజిస్ట్ డాక్టర్ నవీన్‌కుమార్, డిపిఒ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ క్వార్టర్స్‌లో వృధాగా భారీ టేకు చెట్లు



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మండలంలోని బొడ్డవరలో ఉన్న ఏపి ట్రాన్స్‌కో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సంబంధించి విద్యుత్ క్వార్టర్స్‌లో ఉన్న బారీ టేకుచెట్లు వృధాగా పడివున్నాయి. 1957-60 ప్రాంతంలో విద్యుత్ ఉద్యోగుల నివాసం కోసం క్వార్టర్స్‌ను ఏర్పాటు చేశారు. అప్పట్లో క్వార్టర్స్ చుట్టూ టేకుమొక్కలను నాటినట్లు సమాచారం. అయితే ప్రస్తుతం క్వార్టర్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో గతకొన్నేళ్ళుగా క్వార్టర్స్‌లో విద్యుత్ ఉద్యోగులు లేకపోవడంతో అక్కడ ఉన్న బారీ టేకుచెట్లు వృధాగా పడివున్నాయి. గతంలో కొన్ని టేకుచెట్లు దొంగలు అపహరించుకు పోయినట్లు సమాచారం. మరికొన్ని టేకుచెట్లు గాలులు, వర్షాలకు నేలకూలి వృధాగా పోయినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిగిలివున్న లక్షల విలువ చేసే బారీటేచెట్లకు తగిన రక్షణ కల్పించాలని, చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## రైతులు బహుళ మిశ్రమ పంటల విధానాన్ని అలవర్చుకోవాలి



**పాచిపెంట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** రైతులు బహుళ మిశ్రమ పంటల విధానాన్ని అలవర్చుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మండలంలో పాంచాలి పాంచాలి రైతు భరోసాకేంద్రంలో సోమవారం ఆయన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంట ఎక్కువగా ఎరువులు గ్రహించే పంట అని ప్రతి సీజన్లో కూడా అదే పంటను పండించడం వల్ల భూమి నిస్సారం అవుతుందని కాబట్టి రైతులు పంట మార్పిడి విధానాలను అవలంభించాలని ఆయన రైతులకు సూచించారు. వ్యవసాయం లాభసాటిగా మారుతుందని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు రైతులు పండించిన ప్రతి పంటను ఇక్రాప్ లో నమోదు చేసుకుని ఈ కేవైసీ చేయించుకోవాలని అన్నారు .పాంచాలి పరిధిలో ఎక్కువగా మొక్కజొన్న మరియు పత్తి పంటలు సాగులో ఉంటాయని పత్తి వరుసల మధ్యలో అపరాలు లేదా చిరుధాన్యాలు వేసుకోవాలని భూమి ఎక్కువగా సూర్యుని వేడికి లోను కాకూడదని కాబట్టి వీలైనంతవరకు 365 రోజులు ఏదో ఒక పంటతో భూమి కప్పి, ఉంచినప్పుడే భూమిలో సేంద్రీయ కర్బనం వృద్ధి చెంది భూమి సారవంతమవుతుందని ఆయన అన్నారు. అనేక రకాలైన బ్యాక్టీరియా వానపాములు వృద్ధి చెందాలంటే భూమి లోపల పొరలు చల్లగా ఉండాలని అప్పుడే భూమిలో జీవవైవిద్యం పెరిగి పంటలకు కావలసిన అన్ని పోషకాలు పంటకు లభించే స్థితిలోనికి మారుతాయి అని తెలిపారు. వరి పంట కు నీరు అధికంగా అవసరమని ఒక ఎకరా వరి పంట కు కావలసిన నీటితో సుమారు మూడు ఎకరాల అపరాలు లేదా చిరుధాన్యాలు పండించవచ్చని ఖర్చు బాగా తగ్గి అధిక ఆదాయం పొందవచ్చుని తెలిపారు రబి సీజన్లో మొక్కజొన్న పంటను పండించుకుని ఖరీఫ్ సీజన్లో అపరాలు మరియు చిరుధాన్యాలు సాగు చేసినప్పుడే భూమి భౌతిక స్థితి దెబ్బ తినకుండా ఉంటుందని ,చిరుధాన్యాల విత్తనాలు వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై సరఫరా చేస్తామని కాబట్టి రైతులు సాగులో ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక మెలకువలను తెలుసుకొని ఖర్చులు తగ్గించుకుని లాభదాయకమైన వ్యవసాయాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఈదుబిల్లి శ్రీను, రైతులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
మంగళవారం, 07 ఫిబ్రవరి 2023

## ప్లాస్టిక్ విక్రయషాపులపై దాడులు

### - పెద్దఎత్తున ప్లాస్టిక్ స్వాధీనం - రెండుషాపులు సీజ్





**విజయనగరం, కార్పొరేషన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** నగరంలోని పిడబ్ల్యు మార్కెట్‌లో పెద్దఎత్తున ప్లాస్టిక్ విక్రయాలు చేపడుతున్న దుకాణాలపై నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కంటుభుక్త వెంకట సూర్య సత్య నారాయణ ఆధ్వర్యంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ లావేటి బాలకృష్ణ, సూపర్‌వైజర్లు, వార్డు శానిటేషన్ సెక్రటరీలు సోమవారం సాయంత్రం దాడులు చేశారు. పెద్దఎత్తున ప్లాస్టిక్ విక్రయాలు చేయపడుతున్న షాపులను సీజ్ చేశారు. ప్లాస్టిక్ నిషేధం అమల్లోకి వచ్చినా నగరంలో పాస్టిక్ అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి. అయితే సంబంధిత అధికారులు దాడులు చేసినా ప్లాస్టిక్ విక్రయదారులు అడ్డదారుల్లో అమ్మకాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం ఎక్కువ సంఖ్యలో ప్రజారోగ్య సిబ్బంది, శానిటేషన్ సెక్రటరీలు దాడులు చేసి భారీ ఎత్తున ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని షాపులను సీజ్ చేశారు. నగరంలో జరుగుతున్న ప్లాస్టిక్ అమ్మకాలను నిషేధించేందుకు అధికారులు చేపడుతున్న చర్యలకు పాలకులు అడ్డుతగులుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది నాయకులు అధికారులకు ఫోన్ చేసి వత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్న అధికారులు, ఉద్యోగులు మనస్థాపం చెందుతున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తే, మరోవైపు నాయకులు అడ్డుపడటం అధికారులకు ఇబ్బందిగా మారుతోంది.

## సఖి గ్రూపులు సమర్థవంతంగా పని చెయ్యాలి



**గంట్యాడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** సఖి గ్రూపులు సమర్థవంతంగా పని చేయాలని ఎంపీపీ హైమావతి అన్నారు. మండల కేంద్రమైన గంట్యాడలో గల మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సఖి మండల స్థాయి సమావేశంసోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు నిర్మించేందుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని పది సంవత్సరాల నుండి 19 సంవత్సరాల లోపు వయస్సు గల బాల బాలికలకు రక్తహీనత సమస్య పౌష్టికాహార లోపం వంటి వి లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జైహింద్ కుమార్, ఐసిడిఎస్ పిఓ ఉమాభారతి, గంట్యాడ పీహెచ్సీ వైద్యాధికారిణి శీతల్ వర్మ, ఎంఈఓ విజయలక్ష్మి, ఈఓపిఆర్‌డి భానుజీరావు, వైయస్సార్ కాంతి పథకం ఏపీఎం శ్రీనివాస్, కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, మహిళా సంరక్షణ పోలీసులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి గెలుపునకు కృషి

### - మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** టీడీపీ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించేందుకు కృషి చేస్తామని ఎస్ కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.సోమవారం విశాఖలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర టీడీపీ పార్టీ ఇన్ ఛార్జ్ లతో పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు.టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాలు మేరకు విశాఖ టీడీపీ పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనువాసరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వేపాడ చిరంజీవిని అధిష్టానం నియమించడం అభినందనీయమని ఆయన గెలుపుకు అందరూ కృషి చేయాలని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో టీడీపీ పార్టీ ఉత్తరాంధ్ర నియోజకవర్గ ఇన్ ఛార్జ్ లు ,టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలాజీ అప్పలరాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ జీసీడీఓ పర్యటన



**మక్కువ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మండలంలో సోమవారం ములక్కాయవలస, మక్కువ ఆదర్శపాఠశాలను అసిస్టెంట్ జీసీడీఓ సమగ్రశిక్షణ అధికారిణి కె.రోజారమణి తనిఖీ చేయడం జరిగింది. పాఠశాల అన్ని రికార్డులను, టీచర్ లెసెన్ ప్లాన్స్, టి.డి.ఎస్.ఎస్.ఎ -1 పేపర్స్, సిసిఈ, పిఎంఆర్, ఫ్లోలెర్నర్, యాక్షన్‌ప్లాన్, జగనన్న గోరుముద్ద మధ్యాహ్నం భోజనం తరగతులు పరిశీలన హాస్టల్ పరిసరాలు మెనూ పరిశీలన చేశారు. స్టాఫ్ అందరిని సమావేశ పరచి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## 'కనకల' ఆర్థిక సాయం



**గజపతినగరం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మండలంలోని భూదేవిపేట గ్రామానికి చెందిన కనకల చంద్రావు, తిరుపతిరావు పేదింటి ఆడపిల్ల వివాహానికి తమవంతుగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం సోమవారం అందించారు. తమ తాత స్వర్గీయ కనకల రామునాయుడు జ్ఞాపకార్థం ఈ సాయాన్ని అందించినట్లు వారు తెలిపారు. గ్రామంలో చాకలి, మంగలి ,ఎస్సీ కులాలకు చెందిన ఆడపిల్లలకు వివాహ సమయంలో తమ తాత స్వర్గీయ రామునాయుడు పేరిట ఈ రకమైన ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

**MISSING DOCUMENTS**

The Gadula Satish Kumar S/o Venkata Ramana, 27 Yrs, K.Palavalasa Village, Garividi Mandal, Vizianagaram Dist while he was travelling in Vizianagaram town he lost his original sale deed document No.204/2022 in spite of his best effort he was could not trace it. Basing on his report enquiries have been made about the sale deed document No.204/2022, but in vain. Memo No.09/Gan-B-1 PS/2023 dated 28.01.2023 of SHO, VZM 1 Town PS, The same is published in C&O Sheet No.04/2023 Weekend date 28.01.2023 of S.P., Vizianagaram for enquiries. Hence, issued this certificate.

## ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలి

### – డాక్టర్ కె.ఏ.నాయుడు డిమాండ్



**గజపతినగరం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**
రైతుల వద్ద నుంచి పండించిన మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని, లేని పక్షంలో తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు హెచ్చరించారు. మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గజపతినగరంలో ర్యాలీ కార్యక్రమం జరిగింది. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ధాన్యం మూటలు మోసుకుంటూ ర్యాలీగా జాతీయ రహదారి, సిమెంట్ రోడ్, బజార్ వీధుల మీదగా తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రభుత్వ వ్యతిరేక నిధానధాలతో ర్యాలీ చేపట్టారు. అనంతరం ఉపతహాశీల్దార్ సత్యనారాయణకు ధాన్యం కొనుగోలు సమస్యపై వినతిపత్రం అందజేశారు. అనంతరం డాక్టర్ కె.ఎ. నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వము సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల రైతు తీవ్రంగా నష్టపోతున్నార న్నారు. రైతు పండించిన ధాన్యం దళారుల పాలవుతుందన్నారు. గజపతినగరం, బొండపల్లి మండలాల్లో 37,500 క్వింటాలకు గాను 23 వేల క్వింటాళ్ల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారన్నారు. ఒక గజపతినగరం మండలంలో ఇంకా కళ్లాల్లో ఏడు నుంచి ఎనిమిది వేల క్వింటాళ్ల ధాన్యం ఉందన్నారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఈ సమస్యపై దృష్టి పెట్టకుండా ఇసుక దందా, భూదందా చేసుకుంటున్నారని ఆరోపించారు. అప్పలనరసయ్య ఓ సారి రైతు కోసం ఆలోచన చేయాలని హితవు పలికారు. ఓ శాసనసభ్యుడిగా మీరు ఏమి చేస్తున్నారు అని ప్రశ్నించారు. రైతు వద్ద నుంచి చివర ధాన్యపు గింజ కొనుగోలు చేసే వరకు ఊరుకునేది లేదన్నారు. ఈ క్రాప్ నమోదులో కూడా అధికార పార్టీ రాజకీయం చేసిందని, ఇందుకు ముచ్చర్ల గ్రామంలో జరిగిన సంఘటనను ఉదహరించారు. తమ పార్టీ రైతు పక్షపాతని, ప్రస్తుతం ప్రతిపక్షంలో కూడా రైతు కోసం అహర్నిశలు పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు పి వి వి గోపాలరాజు, మాజీ జడ్పిటిసి బండారు బాలాజీ, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మి నాయుడు ,కోరాడ కృష్ణ ,పెద్దింటి మోహన్ రావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు వేమలి చైతన్య బాబు, రాంజీ రాజు ,వైకుంఠం మైధిలి ప్రియాంక, వైకుంఠం ప్రదీప్ కుమార్, కన్నబాబు, గొర్లె బంగారు నాయుడు, మజ్జి గోవింద, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పప్పుల చీటీల ఏజెంట్లు 8న హాజరు కావాలి

### – డిఎస్పీ మోహనరావు



**విజయనగరం క్రైం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**
ఎ.ఆర్.బెనిఫిట్ ఫుడ్ సంక్రాంతి కానుకల పేరుతో ప్రజలను కోట్లాది రూపాయలు వసూలు చేసిన ఏజెంట్లు ఈ నెల 8న గుర్ల పోలీస్టేషన్‌కు హాజరు కావాలని చీపురుపల్లి ఇన్‌చార్జి డిఎస్పీ మోహనరావు చెప్పారు. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వీరి ద్వారా 200 మంది ఏజెంట్లు ద్వారా సేకరించిన సొమ్ములో రూ.యాభై లక్షలు ఏజెంట్లు వద్ద, డిపాజిట్లు వద్ద ఉండి పోయాయని, ఈ మేరకు ఏజెంట్లు ఆయా వివరాలతో 8న గుర్ల పోలీస్టేషన్‌కు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని కోరారు. ఎవరైనా ఏజెంట్లు డిపాజిట్ సొమ్మును తమ వద్ద ఉంచితే శిక్షార్హులవుతారని డిఎస్పీ మోహనరావు హెచ్చరించారు.

## సంక్షేమ పథకాలు అమలులో మన ప్రభుత్వం ప్రథమం



**బొబ్బిలి, జనవరి 6 ప్రభాతవార్త :**
గడప గడపకు కార్యక్రమం ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు పట్టణంలో3వ సచివాలయం పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పథకాలు అందరికీ అందుతు న్నాయా లేవా అని ఆరా తీశారు. ప్రతీ గడపకు వెళ్లి పథకాలు మీకు అందుతున్నాయోనని, అవి ఎవరి వల్ల వస్తూన్నాయని అది మా ప్రభుత్వ లక్ష్యంతోనే వస్తుందని తెలుసుకోవాలని అన్నారు. కులమతాలకు రాజకీయాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణరావు, మండలపార్టీ అధ్యక్షులు శంబంగి వేణు గోపాలనాయుడు .వైస్ చర్మన్ చెలికాని మురళీకృష్ణ, బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ తెంటుపార్వతి, రేజేటి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**
ఐసిడిఎస్ నెల్లిమర్ల ప్రోజెక్టు పరిధిలోని నెల్లిమర్ల , గుర్ల మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు , హెల్పర్లు, మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జ్ సిడిపిఓ సత్యవతి చెప్పారు.సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. గుర్ల మండలం గొర్లెపేటలో ఒక అంగన్‌వాడీ కార్యకర్త (ఎస్‌సి), నెల్లిమర్ల మండలం చినబూరాడపేట 2 (ఎస్‌సి), నారాయణపట్నం (ఎస్‌టి)ల్లోనూ, గుర్ల మండలం మన్యపురిపేట (ఓసి డబ్ల్యుఎస్), కలవచర్ల (ఒసి ఒహెచ్)ల్లో అంగన్‌వాడీ సహాయకులుపోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు.అలాగే గుర్ల మండలం సదానందపురంలో మిని అంగన్‌వాడీ కార్యకర్త (బిసి ఇ)ఖాళీగా ఉన్నాయని అన్నారు. దరఖాస్తులను ఈ నెల 10వ తేదీ సాయంత్రం ఐదు గంటలో లోపు నేరుగా గాని, పోస్టు ద్వారాగాని తమ కార్యాలయానికి సమర్పించాలని సత్యవతి సూచించారు.

## శరీరంలో హిమోగ్లోబిన్ అవసరం

### – డాక్టర్లు విద్యార్థులకు, సిబ్బందికి పలు సూచనలు



**వంగర, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**
మానవునికి హిమోగ్లోబిన్ ఎంతో అవసరమని డాక్టర్లు సుస్మితా దయాన, సి.హెచ్.జ్యోతి, సిహెచ్‌వో చొక్కాపు రామారావులు సూచించారు. సోమవారం వంగర కస్తూరీభా బాలికల కాలేజీల్లో 290 మంది విద్యార్థులకు, కాలేజీ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర 30 మంది సిబ్బందికి వంగర ప్రాథమిక ఆరోగ్య డాక్టర్ల ఆధ్వర్యంలో రక్తపరీక్షలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు, సిబ్బందికి ఆరు పోయింట్లు, అంతకంటే స్వలపంగాను,కొంత ఎక్కువుగా అంటే 7,8 పోయింట్లు,కొంతమంది విద్యార్థులకు,అక్కడ ఉపాధ్యాయ సిబ్బందికి హీమోగ్లోబిన్ తక్కువ, సరిపడేవిధంగాఉన్నటువంటివిద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి,రక్తం పెరిగేందుకుఆహారంలో మార్పులు, తదితరవాటిని వారికి పలు సూచనలు రూపంలో వివరించారు. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నవారు రోజూ ఖర్జూరం తీసుకుంటే ఎర్ర రక్త కణాలు పెరుగుతాయి, రక్తహీనత దూరమవుతుందని ఒక అధ్యయనంలో.. ఖర్జూరాలను పాలలో వేసి మరిగించి, వాటిని పదిరోజుల పాటు 18 నుంచి 55 ఏళ్ల వారికి పరగడుపున ఇచ్చారన్నారు. ఆ తర్వాత రక్త పరీక్షలు చేయగా.. రక్తంలో హిమోగ్లోబిన్ గణనీయంగా పెరిగినట్టు గుర్తించినట్లు వివరించారు. నువ్వులు తో తయారు చేసే ఆహార పదార్థాలు ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు కస్తూరీభా బాలలికల విద్యార్థులు,ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది,హెల్త్ అసిస్టెంట్ వెంకన్న,పలువురు ఏఎన్ఎంలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించాలి

**వంగర, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో సోమవారం ఎంపిడిఓ రఘునాధ ఆచారి ఏపీఓకి ఫీల్డ్‌కి టెక్నికల్ అసిస్టెంట్‌లకి ఫీల్డ్ అసిస్టెంట్‌లకి సమావేశం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పనులు అన్ని గ్రామంలో ప్రారంభించాలని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరికి కూడా పనికి తగ్గ వేతనం రావాలని కోరారు. మస్తర్‌లో సంతకాలు హాజరు చక్కగా జరుగుతుందో లేదో చూడాలని చెప్పారు. ఎన్ఎంఎంఎస్ యాప్‌పై చెప్పడం జరిగింది. అందరికీ ఆధార్ సీడింగ్ చేయాలని సూచించారు. ఎక్కడ ఎక్కడ వర్క్ లో ఉన్నాయో పనికి అంచనా వేయాలని కోరారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### – సెబ్ జిల్లా ఎఎస్‌పి అస్మా పర్వీన్




**నెల్లిమర్ల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**
విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంటు బ్యూరో (సెబ్) జిల్లా అదనపు ఎస్‌పి అస్మా ఫర్వీన్ అన్నారు. స్థానిక బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలల్లో సోమవారం నెహ్రూ యువకేంద్రం ఆద్వర్యంలో కెరీర్ గైడెన్స్ అండ్ మోటివేషన్ అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలయితే జీవితం నాశనమవుతుందని సూచించారు. మంచి భవిష్యత్తును లక్ష్యంగా చేసుకుని పట్టుదలతో చదవాలని సూచించారు. మత్తు పదార్థాలు వినియోగించినా, రవాణా చేసినా, కొనుగోలు, అమ్మకం చేసినా చట్ట పరంగా శిక్షలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన శాఖ అధికారి విక్రమాదిత్య,సైకాలజిస్టు రాజశేఖర్, సెబ్ సర్కిల్ ఇనస్పెక్టర్ జిఎస్ రాజశేఖర్ నాయుడు, ఎస్ఐ నాగలక్ష్మి, సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, ఉపాధ్యాయినిలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రం

### – కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్



**వీరఘట్టం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**
వీరఘట్టం, పాలకొండ మండలాల్లో పలు సమస్యలు వున్నాయని వాటిని పరిష్కరించాలని కోరుతూ సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌ను ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పాలకొండ, వీరఘట్టం రైతులకు సంబంధించి 17వేలు మెట్రిక్ టన్నుల ధాన్యం యాప్‌లో నమోదు కాగా ఇటీవల 7వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సరఫరా కాగా మిగిలిన 10వేలు మెట్రిక్ టన్నుల ధాన్యం సరఫరాకు మంజూరు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అలాగే సిఎస్పి రోడ్డు నుంచి వీరఘట్టం మండలంలోని చిదిమి గ్రామం వరకు, సిఎస్పీ రోడ్డు నుంచి పాలకొండ మండలంలోని ఆర్‌బిఆర్‌పేట మీదుగా జంపరకోట వరకు రహదారి మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. విక్రాంత్‌తో పాటు వీరఘట్టం ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు, కోట అజయ్‌కుమార్, పాలవలస దవళేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## తాగునీటి కొళాయి పనులకు శంకుస్థాపన



**వంగర ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**
మండలంలో కొట్టిశ, గ్రామంలో ప్రజలకు సోమవారం నుంచి స్వచ్ఛమైన తాగు నీటిని అందిస్తున్నారు. సోమవారం ఎంపిపీ సురేష్ ముఖర్జీ ఈ గ్రామంలో ఇంటింటి కుళాయిలు నుండి తాగు నీటిని విడుదలను ఆయన చేశారు. కొట్టిశ గ్రామంలో ఇంటింటికి కొళాయిలు నుంచి తాగునీరు అందించగా, ఆ పక్కనే ఉన్నటువంటి లక్ష్మీపేట గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి పనులను ఈ దినమే శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్టిశ, లక్ష్మీపేట గ్రామాలను అన్నివిధాలగా అభివృద్ధి చేసి చూపిస్థానన్నారు. ఈ రెండు గ్రామాల్లో గడిచిన గత కొన్నేళ్లుగా ఫ్లోరైడ్ వాటర్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలియ జేశారు.ఈ విషయం తనకు చాలా బాదనుకల్గించిందన్నారు. మంచి నీటి కోసం నిత్యం ఇబ్బందులు పడేవారని, ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ అంతగా ఫలితాలు అప్పట్లో రావటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. డబ్ల్యూ ఎస్ జెఇ సూర్యనారాయణ ,కొట్టిశ గ్రామ ప్రజలు, భాస్కర రావు, చిన్నం నాయుడు, లక్ష్మీపేట మాజీ సర్పంచ్ ప్రతినిధి గంగులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన టిడిపి నేత రవిశేఖర్



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**
చిత్తూరు జిల్లాలో యువగళం పాదయాత్రలో ఉన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవి శేఖర్ సోమవారం కలిసి తన సంఘీభావం ప్రకటించారు. అంతకు ముందు పాదయాత్ర విజయవంతం కావాలని తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లోకేష్‌ను కలిసిన వారిలో రవిశేఖర్‌తో పాటు పార్టీ విజయనగరం జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు,నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, పార్టీ నాయకులు కురిమినేని దివాకర్, బెల్లాన అప్పలనాయుడు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## జగనన్న ఇంటి నిర్మాణానికి 5 లక్షలు కేటాయించాలి

### – టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు అప్పగించేవారకు సిపిఐతో కలిసి పోరాడుతాం
### – సిపిఐ ధర్నాలో సీపీఎం, టీడీపీ, ఆమ్ ఆద్మీ, లోక్ సత్తా, జనసేన పార్టీలు సంఘీభావం



**విజయనగరం (ప్రభాత వార్త) :**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా రాష్ట్రంలో 'అందరికీ ఇళ్ళు' పేరుతో నిర్మాణం చేపట్టిన జగనన్న కాలనీల అవసరమైన నిర్మాణ సామగ్రి ధరలు విపరీతంగా పెంచి సరిపడా డబ్బులు ఇవ్వకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను ఏమాత్రం కల్పించకుండా అబద్దాలు ప్రచారాలతో ప్రజలను మభ్య పెడుతున్నారు కాబట్టి సిపిఐ నేతృత్వంలో చేపట్టిన ఉద్యమానికి సంఘీభావంగా ధర్నాలో సీపీఎం, తెలుగుదేశం, ఆమ్ ఆద్మీ, లోక్ సత్తా, జనసేన పార్టీల నేతలు దుయ్యబట్టారు. సోమవారం విజయనగరం జిల్లా కలెక్టరేట్ దగ్గర సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్రావు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు కె.దయనంద్, లోక్ సత్తా జిల్లా నాయకులు రాజారావు, జనసేన పార్టీ జిల్లా నాయకులు త్యాడ రామకృష్ణలు మీడియాలో మాట్లాడుతూ నిర్మాణ సామగ్రి సిమెంట్, స్టీల్, ఇటుకలు, ఇసుక, కంకర, కిటికీలు, తలుపుల మొదలైన ధరలు కూలీల రేట్లు కూడా విపరీతంగా పెరిగిన ధరలకు అనుగుణంగా జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న 1 లక్ష 80 వేలను 5 లక్షలకు పెంచాలని, టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు తక్షణం స్వాధీనం చేయాలని, రోడ్లు, కాలువలు, విద్యుత్తు లైట్లు, మంచినీటి పైపు లైన్లు వేసి కుళాయి కనెక్షన్లు లాంటి మౌళిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న పోరాటంలో మా పార్టీలు కూడా భాగస్వామ్యం అవుతాయన్నారు. రాష్ట్రంలో ఒక తుగ్లక్ పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్సులు బుగత అశోక్, అలమండ ఆనందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్ది కృష్ణ, ఎస్.రంగరాజు, కోట అప్పన్న, ఎన్.నాగభూషణం బాయి రమణమ్మ, బుగత పావని, జిల్లా సమితి సభ్యులు పొందూరు అప్పలరాజు, ఎస్.సునీల్, కె.భీముడు, మధు, స్వామి, అప్పలరాజు, డేగల అప్పలరాజు, పురం అప్పారావు, మునకాల శ్రీను, టి.ఎండు దొర, కాళ్ళ కృష్ణ, షేక్ చంద్ బీబీ, లలిత, శారద, లెంక లక్ష్మీ, పొదుగు అశోక్, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కారానికి

## కదం తొక్కిన అంగన్‌వాడీలు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
కనీస వేతనాలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చెయ్యాలని, అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు కదం తొక్కారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన సోమవారం కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ధర్నా చేశారు. ఉదయం 10గంటలకే వందలాది మంది కార్యకర్తలు కలెక్టరేట్‌కు చేరుకొని ప్రధాన గేటు వద్ద బైఠాయించారు.ధర్నాను ఉద్దేశించి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పైడిరాజు, అనసూయ, సిఐటియు జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శంకరరావు, కె.సురేష్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు అనేక సేవలు అందిస్తున్నారన్నారని, కానీ ఆయా కేంద్రాల్లో మౌలిక వసతులు లేవని తెలిపారు. కొన్ని కేంద్రాలలో, అసలు విద్యుత్ సౌకర్యం లేదని, ఉన్న చోట ప్రభత్వం బిల్లులు చెల్లించడం లేదన్నారు. గత ఐదేళ్లుగా ప్రబుత్వం టిఎ, డిఎలు చెల్లించడం లేదన్నారు. వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ అమలుకు కొన్ని ప్రాజెక్టుల్లో గత 6నెలల నుండి బిల్లులు చెల్లించలేదని, ఫలితంగా అంగన్వాడీలు అప్పులుచేసి లబ్దిదారులకు ఆహారం వండి పెడుతున్నారన్నారు. రకరకాల యాప్‌లు తీసుకొచ్చి పనిభారం పెంచారని, కనీస వేతనాలు మాత్రం పెంచడం లేదన్నారు. గ్రామాల్లో నెట్ సౌకర్యం ఉండటం లేదని, అయినా ఫేస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని అధికారులు ఒత్తిడి చేయడం తగదన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సభలను నిషేదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబరు 1ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సిఐటియు నాయకులు వి.లక్ష్మి, టి.వి.రమణ, బి.సుధారాణి, ఎం.రమణ తదితరులు పాల్గొన్నారు.

### పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు

## ప్రజల చెంతకు తీసుకువెళ్లాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :**
ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల చెంతకు తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో వైసిపికి అఖండ విజయం చేకూరే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లపై ఉందని ఉత్తరాంధ్ర జెసిఎస్ కోఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం నగరంలోని సుజాత కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన గృహసారథులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి కుల, మత, వర్గ, పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చుతూ ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాలనపట్ల ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు చేయలేక వాలంటీర్ వ్యవస్థను అడ్డుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల ఏర్పాటుకు రంగం సిద్ధమైనట్లు చెప్పారు. ప్రతి ఇంటికి గృహసారథులు వెళ్లి ప్రభుత్వ పథకాలను, అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు. గతంలో బూత్ కమిటీల స్థానే గృహ సారథులు వ్యవహరిస్తారన్నారు. పార్టీ అందించిన కరపత్రాలు ఇతర సామగ్రిని ప్రతి ఇంటికి అందిస్తూ పార్టీ పట్ల ప్రజలు మరింత ఆకర్షితులయ్యే విధంగా కృషి చేయాల్సి ఉంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా 175 స్థానాలు స్థానాల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అందరి సమిష్టి సహకారంతో రానున్న ఎన్నికలలో అఖండ విజయం చేకూరే విధంగా ఉద్యుక్తులు కావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఆయన ప్రతినిధులుగా గృహసారథులు ప్రజలకు వివరించి చైతన్య పరచాల్సిన బాధ్యత ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. కరోనా సమయంలో కూడా ఆర్థిక సమస్యలు ఎదురైన లెక్కచేయకుండా ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వ పథకాలు అందించారన్నారు. గత ప్రభుత్వ పాలనా తీరును, ప్రస్తుత ప్రబుత్వ పాలన తీరును వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతిపక్ష విమర్శలను తిప్పికొడుతూ, జగన్మోహన్ రెడ్డి చేస్తున్న పాలనను విశద పరుస్తూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో గృహ సారథుల మండల కమిటీ అధ్యక్షుడు మజ్జి అప్పారావు, మండల అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, మాజీ ఏఎంసీ ఛైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ నారాయణ, కెళ్ల త్రినాథ్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కంటోన్మెంట్ జోనల్ పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడారు. ప్రబుత్వ పాలనను, విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జోనల్ ఇన్‌ఛార్జీలు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ముందుకు రండి

### – విద్యార్థినులు రక్తహీనతను అధిగమించేలా చూడాలి
### – ఎస్బీసీసీ జిల్లా కోఆర్డినేటర్ బి.రామకృష్ణ



**గంట్యాడ (ప్రభాత వార్త) :**
సమాజంలో బాల్య వివాహాల నిర్మూలనకు అందరు ముందుకు రావా లని సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ మయూర అశోక్ సూచనలతో సోమవారం గంట్యాడ మండలంలోని లక్కిడాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన, రక్తహీనతకు కారణాలు, పౌష్టికాహారం, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, చేతుల పరిశుభ్రత, ఉన్నత లక్ష్యాలు తదితర అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలంటే బాల్య వివాహాలు జీరోకు చేరుకోవాలన్నారు. బాల్య వివాహాల వల్ల రాష్ట్రంలో 59 శాతం మంది గర్భిణీలు ప్రసవ సమయంలో రక్తహీనతతో మరణిస్తొన్నారని వివరించారు. అలాంటి మరణాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలంటే బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాల నిర్మూలన చట్టం ప్రకారం ఎక్కడైన బాల్య వివాహాలు జరిగితే రెండేళ్లు జైలు, లక్ష రూపాయలు జరీమానా విధించే అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 112 లేదా 1098 నంబరునకు సమాచారం అందించాలన్నారు. ఇదిలా ఉండగా సాధారణంగా ప్రతి ఒకరికి హీమోగ్లోబిన్ 1215 శాతం ఉండాలన్నారు. అంతకంటే తక్కువ ఉంటే రక్తహీనతగా గుర్తించాల న్నారు. హీమోగ్లోబిన్ 7 శాతం కంటే తక్కువ ఉంటే తీవ్ర రక్తహీనతగా గుర్తించి డాక్టర్ల సలహా మేరకు మందులు తీసుకోవాలన్నారు. రక్తహీనత ఉన్న విద్యార్థులు వేగంగా అలసటకు గురి కావడం, నీరసం వంటి లక్షణాలు కలిగి ఉంటారన్నారు. రక్తహీనతను అధిగమించేందుకు ప్రతిరోజు మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాల న్నారు. కాగా, అబ్బాయి, అమ్మాయిల మధ్య లింగ వివక్ష ఉండకూడదన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం అమ్మాయిల వివాహ కనీస వివాహ వయస్సు 21 ఏళ్లకు పెంపుదల చేస్తూ పార్లమెంట్ లో బిల్లును ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.చిన్నంనాయుడు, ఉపాధ్యాయులు అవతారంతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'రావణాసుర' నుంచి థీమ్ సాంగ్

మాస్ మహారాజా రవితేజ , క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ హై-ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర.. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టీ టీమ్‌వర్క్స్‌తో కలిసి ఈచిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. అభిషేక్ నామా , రవితేజ నిర్మాతలు.. సోమవారం ఈచిత్రం నుంచి థీమ్‌సాంగ్‌ను విడుదల చేశారు. హర్షవర్ధన్ రామశ్వర్ ఈ థీమ్‌సాంగ్‌ను హైలీ



ఎనర్జిటిక్‌గా కంపోజ్‌చేశారు. ఇప్పటికే గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. సుధీర్‌వర్మ ఈసినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ లేనివిధంగా హై యాక్షన్‌లోప్రజెంట్ చేస్తున్నారు.. సుశాంత్ కీలకపాత్రలోకన్పించనున్నారు.. అను ఇమ్మాను య్యేల్, మేఘా ఆకాష్, ఫిరియా అబ్దుల్లా, దీక్షానగార్కర్,పూజితపొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది..

# నా మనసుకి ఎంతో దగ్గరైన మూవీ 'శ్రీదేవి శోభన్‌బాబు': సుస్మిత కొణిదెల

సంతోష్‌శోభన్, గౌరి జి.కిషన్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం శ్రీదేవి శోభన్ బాబు.. ప్రశాంత్‌కుమార్ దిమ్మల దర్శకత్వం వహిస్తున్నారు. గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని సుస్మిత కొణిదెల, విష్ణుప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈసినిమాను ఈనెల 18న



విడుదల చేస్తున్నారు. ఈసందర భ్ంగా హైదరాబాద్‌లోమీడియాతోమాట్లాడారు.. నిర్మాత సుస్మిత కొణిదెల మాట్లాడుతూ, ఈచిత్రం నామనసుకు దగ్గరైన సినిమా అన్నారు. సంతోష్, ప్రశాంత్‌ని అనుకోకుండా ఓ కాఫీ షాప్‌లో కలిశానని, అలా స్టార్ట్ అయిన మా ప్రయాణం ఇక్కడిదాకా వచ్చిందన్నారు. చిన్న ఆలోచనతో ప్రారంబమైన ఈసినిమా కోసం అందరం మనసుపెట్టి పనిచేశామని తెలిపారు. సిటీలోపుట్టిపెరిగిన సంతోష్‌లాంటి హీరో ఇలాంటి విలేజ్ బ్యాక్‌డ్రాప్ పాత్రను అద్భుతంగా చేశాడని అన్నారు. గౌరికి తెలుగు రాకపోయినా, నాతో కూర్చుని తమిళంలో అర్థం తెలుసుకుని దాన్నితెలుగులో నేర్చుకుని నటించిందన్నారు.. కమ్రాన్ అద్భుతమైన సంగీతం అందించారని తెలిపారు. నిర్మాత విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 18న రిలీజ్ అవుతుందన్నారు. ఆడియెన్స్ సరదాగా ఎంజాయ్ చేస్తారన్నారు. కార్యక్రమంలో సంతోష్ శోభన్, దర్శకుడు ప్రశాంత్ కుమార్ దిమ్మల , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శరణ్య పొట్ల , గౌరి జి.కిషన్, ఎడిన్ శశి, మహబూబ్ బాషా, మెయిన్, డాలీ, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.నారాయణమూర్తి 'యూనివర్సిటీ' టైటిల్ లోగో ఆవిష్కరణ

ఆర్.నారాయణమూర్తి నటించిన తాజాచిత్రం టైటిల్ లోగోను తాజాగా పద్మశ్రీ బ్రహ్మానందం విడుదల చేశారు.అసంతరం ఆయన మాట్లాడారు.. నారాయణమూర్తిగారు గత 35 సంవత్స రాల అపుడు ఎలా ఉన్నారో ఇపుడూ అలాగేఉన్నారన్నారు.. స్నేహచిత్ర పిక్చర్స బ్యానర్ పెట్టి ఎన్నో అద్భుతమైన సినిమాలు నిర్మించారని అభినందించారు.. ఎపుడూ సినిమా సినిమానే



ప్రాణం ఆయనకుఅన్నారు. కళా దర్శకుడు అని పేర్కొన్నారు. నారాయణమూర్తి నిజంగా అరుదైన వ్యక్తి అన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పాటుపడే వ్యక్తి అన్నారు. ఆర్,నారాయణమూర్తి మాట్లాడుతూ, 40 ఏళ్లుగా సినిమాలు తీస్తున్నానని, యూనివర్సిటీ అనే ఈసినిమా తనకు 30వ సినిమా అన్నారు. ఒక జ్ఞాని, ఒక ప్రొఫెసర్ అయిన బ్రహ్మానందం వారు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎడ్యుకేషన్ పై ఈసినిమాను తీయటం జరిగిందన్నారు.. విజయనగరం పార్లకిమిడి పరిసరప్రాంతాల్లో షూటింగ్ చేశామని, సహకరించిన ఎపి మంత్రం బొత్స సత్యనారాయణకు ధన్యవాదాలు అన్నారు. భారతదేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈచిత్రాన్ని తీయటం జరిగిందన్నారు.

# 'ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ'



యశ్వంత్, రాకింగ్ రాకేష్, అనన్య, హిందోలా చక్రవర్తి, పూజ, సిమ్రాన్ ముఖ్యతారలుగా రేలంగి నరసింహారావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న కామెడీ హారర్ మూవీ ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ... తుమ్మల ప్రసన్నకుమార్‌నిర్మిస్తున్నారు. ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 18న విడుదలకానుంది.. నిర్మాత తుమ్మల మాట్లాడుతూ, ఈసినిమాను కాశ్మీర్ , హైదరాబాద్ పలుచోట్ల షూటింగ్ జరిపామన్నారు. ఫస్ట్ కాపీ చూశామని మంచి అద్భుతమైన కంటెంట్ వచ్చిందన్నారు. రేలంగి నరసింహారావు గురించి చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తను ఇప ్పటి వరకు సినిమా ఇండస్ట్రీకి 76 సూపర్ హిట్స్ ఇచ్చారన్నారు. అలాంటి ఆయన దర్శకత్వంలో వస్తున్న ఈచిత్రం కూడ బిగ్ హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 18న రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.

# మెగాస్టార్‌చే 'వసంత కోకిల' ట్రైలర్



మధుర ఫిలింస్ ఫ్యాక్టరీ, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై జాతీయ అవార్డు గ్రహీత, విలక్షణ నటుడు బాబీ సింహా హీరోగా రమణన్ దర్శకత్వంలోవస్తున్న చిత్రం వసంత కోకిల.. ఇందులో బాబీ సింహా సరసన కశ్మీర హీరోయిన్‌గా నటిస్తోంది. నలభై ఏళ్ల క్రితం కమల్‌హాసన్, శ్రీదేవి నటించిన సూపర్‌హిట్ మూవీ వసంతకోకిల టైటిల్‌లో ఈసినిమారూపొందుతోంది.. ఈ సినిమాను తెలుగులో రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. తెలుగు, తమిల, కన్నడ భాషల్లో రూపొందుతోంది.. ఈచిత్రం ట్రైలర్‌ను అధికారికంగా విడుదల చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది.. బాబీ సింహా, కశ్మీర పరదేశి లవ్‌ట్రాక్‌తోపాటు వారి చుట్టూ జరిగే సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సినిమా సాగనున్నట్టు ట్రైలర్‌ను చూస్తే చెబుతోంది.. మిస్టరీ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతోంది.. ఈచిత్రంలో బాబీ సింహా రుద్రపాత్రలోకన్పించనున్నారు. ప్రముఖ నటుడు ఆర్య కూడ కీలకపాత్రలోనటిస్తున్నారు. రమణన్ పురుషోత్తమ్ దర్శకత్వం వహిస్తున్నారు. రేష్మి సిన్హా, రజనీ తల్లూరి , రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'రైటర్ పద్మభూషణ్' యూనిట్‌కు సూపర్‌స్టార్ అభినందన

రైటర్ పద్మభూషణ్ చిత్రాన్ని సూపర్‌స్టార్ మహేష్ బాబు వీక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, హార్ట్‌చార్మింగ్ ఫిల్మ్ అన్నారు.. చాలా బాగా ఎంజాయ్ చేశానని తెలిపారు. ఫ్యామిలీస్



తప్పనిసరిగా చూడాల్సిన సినిమా అన్నారు. సినిమాలో సుహాస్ నటన నచ్చిందన్నారు. ఘనవిజయం సాధించిన శరత్ , అనురాగ్‌రెడ్డి, షణ్ముఖ ప్రశాంత్, టీంకు అభినందనలు అని అన్నారు. అలాగే సుహాస్, దర్శకుడు, నిర్మాతలతో కలిసి ఉన్న ఫొటోను ఆయన షేర్ చేశారు. ఈచిత్రం బాక్సాఫీసువద్ద అద్భుతాలు చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటోంది.

# పాన్‌ఇండియా కాదు. గ్లోబల్ 'కబ్జా' చేస్తున్నాం: ఉపేంద్ర

ఇండియన్ రియల్ స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కబ్జ'... పాన్‌ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈచిత్రం మార్చి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఆర్ చంద్రు దర్శక, నిర్మాణంలో రూపొందిన ఈచిత్రం తెలుగులో ప్రముఖ నిర్మాత ఎస్.సుధాకర్ రెడ్డి సమర్పికుడిగా వ్యవహరిస్తున్నారు.. హీరో నితిన్ సొంత బ్యానర్స్ రుచిలా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్‌సినిమాస్ పతాకాలపై తెలుగులో రిలీజ్ అవుతోంది.. ఈసినిమా టైటిల్ సాంగ్‌ను తాజాగా హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఉపేంద్ర, శ్రియాశరణ్, ఆర్.చంద్రు తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొ న్నారు.. ఉపేంద్ర మాట్లాడుతూ, కబ్జ చిత్రం తర్వాత నా టీం గురించి నేను మాట్లాడు తానని అన్నారు. ఇపుడు చంద్రు గురించి మాత్రమే మాట్లాడగలనని అన్నారు. ఈసినిమా స్టార్ట్ అయిన తర్వాత కరోనా కూడ వచ్చిందని, అయితే చంద్రు వెనక్కి తగ్గలేదన్నారు.. మూడే ళ్లు ఇష్టపడి భగీరథుడిలా సినిమాను ఇక్కడి దాకా తీసుకొచ్చా రన్నారు.. శ్రియశరణ్ ఇపుడు తనతో యాక్ట్ చేయటం ఆనందంగా ఉందన్నారు. అలాగే జానీమాస్టర్, నేను తెలుగు ఇండస్ట్రీని చూసి నేర్చుకుని, రాసుకుని సినిమాలు చేశానని అన్నారు. అందరి సహకారానికి ధన్యవాదాలు అన్నా రు. మార్చి 17న ఇండియానే కాదు గ్లోబల్‌ను కబ్జ చేయబోతు న్నామని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, నా కెరీర్‌లో పాన్‌ఇండియా మూవీని ఉపేంద్రగారితో చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంత పెద్ద సినిమా చేస్తానని ఊహించలేదన్నారు. కార్యక్రమంలో



నిర్మాత సాయినాథ్ మాట్లాడుతూ, థియేటర్లలో అందరి అంచనాలకు మించి సిని మా ఉంటుందన్నారు. ఉపేంద్రగారు అద్భుతంగా నటించార న్నారు. దర్శకుడు చక్కగా తెరకెక్కించారని అన్నారు. కార్యక్రమం లో నిర్మాత హనుమంతారెడ్డి, అలంకార్, శ్రియాశరణ్, విశ్వక్‌సేన్, డివివి దానయ్య, వరదరాజులు, రైటర్ చంద్రబోస్, లగడపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# 'సంగీత శిఖరం కృంగిపోయింది'

సంప్రదాయ కళలైన సంగీతాన్ని, నృత్యాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మహానుభావుడు కె. విశ్వనాథ్ అని తెలంగాణ రాష్ట్రటూరిజమ్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. తాజాగా వనస్థలిపురంలోని హిల్ కాలనీలో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలోప్రముఖ దర్శకుడు కె.విశ్వనాథ్, ప్రముఖ గాయనీమణి వాణీజయరామ్‌సంస్మరణ సభను నిర్వహించారు.. ముఖ్యఅతిగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడారు.. తొలుత విశ్వనాథ్,



వాణీజయరామ్‌చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.. విశ్వనాథ్‌గారి సినిమాల్లో మానవ సంబంధాలకు పెద్దపీట వేసేవారన్నారు. జాతీయస్థాయిలో ఆయన ప్రతి చిత్రం ఏదో ఒక అవార్డును పొందిందని అనానరు.. మరో సంప్రదాయ గాయనీ వాణీ జయరామ్ మనల్ని విడిచి వెళ్లిపోవటం బాధాకరమని అన్నారు. విశ్వనాథ్, వాణీజయరామ్ నిష్క్రమణతో సంగీత శిఖరం క్రుంగిపోయిందన్నారు.. కార్యక్రమంలో కేంద్ర ఫిల్మ్ సెన్సా ర్‌బోర్డు సభ్యుడు సిరిపురం అప్పారావు మాట్లాడారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు.. శంకర్, శివ , షిప్పింగ్ కార్పొరేషన్ మాజీ అధికారి సుబ్రహ్మణ్యంతోపాటు పలువురు సంగీతాభిమానులు పాల్గొన్నారు.

# ట్విన్స్ హీరోలుగా కొత్త సినిమా

కవలలు హీరోలుగా ఓ కొత్త సినిమా రాబోతోంది.. టిఎస్ఆర్ మూవీ మేకర్స్ బ్యానర్ ప్రారంభోత్స వం సందర్భంగా తిరుపతి శ్రీనివాసరావు నిర్మాణంలో ప్రొడక్షన్ నెం1 చిత్రానికి శ్రీకారం చుట్టారు.. ఈసందర భ్ంగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. నిజజీవితంలోని కవలలు రామకృష్ణ, హరికృష్ణ హీరోలుగా నటిస్తున్నారు.. ఈసంరద్భంగా నిర్మాత మాట్లాడుతూ, టాలీవుడ్ ఇండస్ట్రీలో



మా కంటూ ఓస్థానం ఏర్పరచుకునేందుకు టిఎస్ఆర్ మూవీ మేకర్స్ సంస్థను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈసందర్భంగా ప్రొడక్షన్ నెం1కు శ్రీకారంచుట్టినట్టు తెలిపారు. మా పిల్లలు రామకృష్ణ, హరికృష్ణ ఇద్దరినీ ఈసినిమాద్వారా ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నామని తెలిపారు. అందరూ వీరిద్దరినీ ఆదరించాలని కోరుతున్నానని అన్నారు. కార్యక్రమంలో స్టంట్ మాన్ బద్రీ, బస్‌స్టాప్ కోటేశ్వరరావు, హీరోలు రామకృష్ణ, హరికృష్ణ, ప్రముఖ నిర్మాత కుప్పిలి శ్రీనివాస్ ప్రసంగించారు. మీలో ఒక్కడు సినిమా నిర్మాత కుప్పిలి శ్రీనివాసరావు, అశోక్‌కమార్, బస్టాప్ కోటేశ్వరరావు, రచ్చరవి, అరుందతి శ్రీనివాస్, టివి5 వి.వెంకటేశ్వర్లు, నటుడు విజయభాస్కర్, గబ్బర్‌సింగ్ బ్యాచ్ పాల్గొన్నారు.

# 'ఐపిఎల్' ప్రీరిలీజ్ ఈవెంట్

బీరం వరలక్ష్మీ సమర్పణలో అంకిత మీడియా హౌస్ బ్యానర్‌పై విశ్వకార్తికేయ, శరణ్, అవంతిక, అర్చన గౌతమ్ హీరోహీరోయిన్లుగా , సురేష్ లంకపల్లి దర్శకత్వంలో బీరం శ్రీనివాస్ నిర్మిస్తున్న చిత్రం ఐపిఎల్. ఫిబ్రవరి 10న విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్




ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు,. హీరో విశ్వకార్తికేయ మాట్లాడుతూ, నేనెపుడూ మా అమ్మ నాన్నలకు కృతజ్ఞతలు చెప్పుకుంటానని, ఒక మూవీ పూర్తిచేయటం ఒక టాస్క్ అన్నారు. అది 200 థియేటర్లలో రిలీజ్ చేస్తున్నారని అన్నారు. సంగీత దర్శకుడు వేంగి అందించారన్నారు. క్రికెట్‌ను, ఉగ్రవాదాన్ని మిక్స్‌చేసి దర్శకుడు బాగా తెరకెక్కించారన్నారు.. కార్యక్రమంలో నిర్మాత డిఎస్‌రావు, కొరియోగ్రాఫర్ గణేష్‌మాస్టర్, ఉదయ భాస్కర్., విక్రమాదిత్య , నిర్మాత బెక్కం వేణుగోపాల్, రచ్చ రవి, నిర్మాత బీరం శ్రీనివాస్, రాహుల్‌సిప్లిగంజ్, సంగీత దర్శకుడు వేంగి సుధాకర్, దర్శకుడు సురేష్ లంకలపల్లి, హీరోయిన్ అవంతిక, హీరో నితిన్ నాష్ తదితరులు ప్రసంగించారు.

శ్రీకాకుళం వార్త
మంగళవారం, 07 ఫిబ్రవరి 2023



## ఉద్దండపాలెంలో గడపగడపకు ఎమ్మెల్సీ దువ్వాడ



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం పాలతలగాం సచివాలయం 1 పరిధి, పాలతలగాం పంచాయతీ ఉద్దండపాలెం గ్రామంలో సోమవారం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సమస్యలపై స్పందిస్తూ కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఒక్కొక్క ఇంటికి ఎన్నెన్ని అందాయో వివరించారు. గ్రామంలో ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఉన్న చిన్నారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కిల్లి గోవింద్, స్థానిక సర్పంచ్ నక్కెట్ల అప్పన్న, మండల కన్వీనర్ కోత సతీష్, మండల సచివాలయ కన్వీనర్ల కోఆర్డినేటర్ మోడి భాస్కర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీరంగం వీరాస్వామి, ఎంపిడిఓ ఉమాసుందరి, ఎంపిటిసి అప్పలనాయుడు, చింతల రాజులు, వైస్ సర్పంచ్ రామారావు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం



**ఆమదాలవలస, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**

ఆమదాలవలస మండలం బొబ్బిలిపేట అక్కులపేట గ్రామాల్లో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు సోమవారం యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో భాగంగా కళాజాత ప్రోగ్రాం ద్వారా సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్ బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబడ్స్‌మన్ టోల్‌ఫ్రీ 14448కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్.పుష్పలత, పంచాయతీ సెక్రటరీ ఎ.పూర్ణిమ, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్.వెంకటేష్ (చిన్నా), రామారావు నిర్వహించారు.

## పింఛను తొలగింపుపై మండిపడ్డ శిరీష



**మందస, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**

మండలంలో బుడార్సింగి పంచాయతీ కురదాల గ్రామంలో గిరిజనుల పింఛను తొలగింపుపై అధికార పార్టీ నాయకులుపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం గిరిజన గ్రామాల్లో పర్యటించిన శిరీష ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు పింఛను వచ్చేటట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిరీషతో పాటు మండల అధ్యక్షులు బావన దుర్యోధన, రుద్రయ్య, ధనుంజయ పాల్గొన్నారు.

## పాత్రికేయుడు 'ముద్దాడ'కు ఘన నివాళి



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి మండలం అంట్లవరం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు ముద్దాడ మోహనరావు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో పాత్రికేయులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాత్రికేయుడు సనపల రమేష్ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసే వ్యక్తి మోహనరావు అన్నారు. ఉదయం పత్రికతో ప్రారంభమైన తన పాత్రికేయ వృత్తి సాక్షి దినపత్రిక వరకు కొనసాగిందన్నారు. సుమారు 40 సంవత్సరాలుపాత్రికేయ వృత్తిలోకొనసాగడం విశేషమన్నారు. ఆయన లేని లోటు పూడ్చలేని దన్నారు. ఆయనతో తనకున్న అనుభవాలను వివరించారు. అలాగే పాత్రికేయులు వెలమల సీతారాం (సాయి), టి.శశిభూషణ్ పట్నాయక్, డి.వి.రమణ, ఎస్‌పిఎన్.రాజు, గంటా అప్పన్న, రొక్కం రమేష్, కల్లేపల్లి శివప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి రామారావులు ప్రసంగించారు.

## ఐకెపి విఓఎ భారతిపై చర్యలు తీసుకోవాలి



**కంచిలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

కంచిలి మండలం బొగాబెణి పంచాయతీ పరిధిలో గల వైఎస్సార్ క్రాంతి పథకం విఓఎ (సిఎఫ్) పని చేస్తున్న సీర భారతి డ్వాక్రా సంఘాల మహిళల సొమ్ములను వివిధ రకాలుగా తీసుకుంటూ అక్రమాలకు పాల్పడుతుందని బొగాబెణి పంచాయతీ సర్పంచ్ జిల్లా కలెక్టర్ శ్రీకేష్‌లాఠకర్‌కు సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఈ పంచాయతీ పరిధిలో గల మహిళా సంఘాల గ్రూపులో నిరక్షరాస్యులకు వివిధ రకములుగా మోసం చేస్తూ వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, జగనన్న తోడు సంక్షేమ పథకాలకు అర్హులుగా ఉండి వారి నుంచి అనేక రకములుగా మోసం చేస్తూ డబ్బులు తీసుకుంటుందని అలాగే గ్రూపుల్లో గల మహిళల సంతకాలను తనంత తానే తీసుకుని పొదుపు సొమ్ములను, స్త్రీనిధి సొమ్ములు రాయితీలను లబ్ధిదారులకు అందకుండా తానే తీసుకుంటుందని దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవల్సిందిగా జిల్లాకలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు కోరారు.

## ఆరోగ్య బహుమతిగా బాదములు

**సరుబుజ్జిలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

ఆరోగ్య బహుమతిగా బాదములు నిలుస్తాయని పలువురు ఆరోగ్య రంగ నిపుణులు వెల్లడించారు. చక్కటి ఆరోగ్యం వెల్‌నెస్‌ను సైతం ప్రోత్సహించడానికి ఆల్మండ్స్‌ను ఎంపిక చేసుకోవాలన్నారు. బాదములలో పలు ఆరోగ్య ప్రయోజనాలున్నాయని, అత్యంత సహజసిద్ధమైన 15 పోషకాలు అయిన జింక్, ఫోలేట్, ఐరన్, విటమిన్ ఈ, మెగ్నీషియం, ప్రోటీన్ మొదలైనవి ఉన్నాయన్నారు. ఇవి పలు ఆరోగ్య ప్రయోజనాలను గుండె ఆరోగ్యం, చర్మ ఆరోగ్యం, బరువు నియంత్రణతో పాటుగా బ్లడ్ షుగర్ నిర్వహణలోనూ అందిస్తాయన్నారు. అందువల్ల ఈ ప్రేమికుల దినోత్సవ వేళ మీ ప్రేమ అభిరుచిని ఆలోచనాత్మకం ఆరోగ్యవంతమైన బహుమతితో చూపాలన్నారు. బాదములతో ఆకలి తీర్చే గుణం ఉందని, కడుపు నిండిందన్న భావన కలుగుతుందని, మొత్తం మీద ఆకలిని అతి తక్కువగా ఉండేలా చేస్తుందని ఆరోగ్యవంతమైన లక్ష్యాలకు మద్ధతు అందించేందుకు ఎంపిక చేసుకోదగ్గ ఆహారంగా నిలుస్తుందని చెప్పారు.

## రైతులను ఆదుకోండి : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష



**పలాస, జనవరి 6 ప్రభాతవార్త**

నియోజకవర్గ పరిధిలో రైతులు ధాన్యం అమ్మకం విషయంలో ప్రభుత్వం యొక్క అనాలోచిత నిర్ణయాలతో తీవ్రమైన ఇబ్బందులకు గురి అగుచున్నారని గౌతు శిరీష ఆరోపించారు. సోమవారం గ్రీవెన్స్‌లో పలాస రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముందస్తు ఇకెవైసి విధానంతో రైతులు సంవత్సరం పొడుగున పండించిన వరి పంట అమ్మకమునకు తీవ్రమైన సమస్యలు ఎదురై నష్టపోతున్నారని పేర్కొన్నారు. కుటుంబ పోషణ నిమిత్తం ఇతర ప్రదేశాలకు ఉపాధి కొరకు తాత్కలిక వలస పోవడం వలన ఇకెవైసి చేయుటకు అందుబాటులో లేక ధాన్యం అమ్మకం కొరకు నమోదు కాబడడం లేదు. తద్వారా రైతు భరోసా కేంద్రాల్లో అమ్మకమునకు కావలసిన ట్రక్కు సీట్లు దొరకక ఇబ్బంది పడుతున్నారని, ఇకెవైసి నమోదైనా దూర ప్రాంతాల్లో మిల్లర్లకు ధాన్యం అమ్ముటకు అనుమతులు ఇస్తుండడంతో రవాణా ఖర్చులు మరియు సకాలంలో సదరు మిల్లర్లు తీసుకోకపోవడంతో నిరీక్షణతో పాటు వ్యయ భారం రైతులపై పడి నష్టపోతున్నారని తెలియజేశారు. పండించిన ధాన్యంకు రాత్రింబవళ్ల రైతులు కాపలా కాస్తున్నారు. ఆ సందర్భంలో పలు చోట్ల అగ్నిప్రమాదాలు కూడా సంభవించి ఇప్పటికే అనేక మంది రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రష్ట్ర కార్యదర్శ వజ్జ బాబూరావు, లోడగల కామేష్, విఠల్ నాగరాజు, నవీన్, గాలి కృష్ణ, శశిభూషణ్, సూర్యనారాయణ, అంబటి కృష్ణమూర్తి, పాపారావు, గుప్తా, సూరాడ మోహనరావు, అప్పారావు, నాగార్జున, కూర్మారావు పాల్గొన్నారు.

## మంత్రి డాక్టర్ సీదిరికి ఘన స్వాగతం



**పలాస, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పలాస మండలం గరుడఖండి పంచాయతీ పరిధిలో సర్పంచ్ బొత్స రాజేశ్వరి షన్ముఖరావు ఆధ్వర్యంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. మంత్రి డాక్టర్ సీదిరికి ఘనంగా స్వాగతం పలికిన గరుడఖండి పంచాయతీ పెద్దలు, మహిళలు మరియు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి తర్వాత గోపాలపురం గ్రామంలో ఘనంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మొదలైంది.

### సెంచూరియన్ యూనివర్శిటీ
## నాలెడ్జ్ వెహికల్‌ని ప్రారంభించిన స్పీకర్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**

సెంచూరియన్ యూనివర్శిటీ యొక్క నాలెడ్జ్ వెహికల్‌ను సోమవారం ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెంచూరియన్ యూనివర్శిటీ యాజమాన్య ప్రతినిధి, అడ్మిషన్ హెడ్ ఎస్.ఫాల్గుణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ వివిధ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వరించే ఆధునిక విజ్ఞానాన్ని అందజేసేందుకు సెంచూరియన్ యూనివర్శిటీ చేసిన ఆలోచన ఎంతో అభినందనీయం. కాగా సెంచూరియన్ మరియు అశోక్ లేలాండ్ కంపెనీతో కలిసి ఈ నాలెడ్జ్ వెహికల్‌ని ఒక డెమో పోస్టులు ఒక మెకానికల్ రిలేటెడ్ హెవీ ఇంజన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అదే విధంగా దశీల్డ్ కంపెనీ వారుకూడా మరో వాహనాన్ని సెంచూరియన్‌కు అందజేశారని, దీని ద్వారా వ్యవసాయానికి సంబంధించిన ఆధునిక మెలకువలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. సెంచూరియన్ వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థుల ద్వారా తయారు చేయబడిన డ్రోను, దాని యొక్క ఉపయోగాల గూర్చి వివిధ వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించి రైతులకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. నేటి తరం విద్యార్థులు ఎక్కువ శాతం కంప్యూటర్ కోర్సులపైన మొగ్గ చూపుతున్నారని, అందువలన కళాశాల విద్యార్థులకు ఇతర రంగాలు వాటి ఆవశ్యకత విషయాలపై అవగాహన కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య జూనియర్ కళాశాల మరియు ప్రజన జూనియర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అది ప్రభుత్వ స్థలమేనని నిర్ధారించిన తహశీల్దార్



**ఎచ్చెర్ల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

ఎస్ఎంపురం గ్రావతులో గల 112 సర్వే నెంబరులో ఉన్న49 సెంట్లు కొండ పోరంబోకు భూమిని ఎస్ఎం పురం గ్రామానికి చెందిన చౌదరి గజపతిరావు మరియు ఆయన కుమార్తె చౌదరి సంధ్య గణపతి అక్రమంగా స్వాధీనం చేసుకుని 49 సెంట్లు భూమిని అమ్మకం చేయడానికి ప్రయత్నించగా ఆ గ్రామానికి చెందిన ప్రజలు కలుగజేసుకుని వారిని వారించి తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వెంటనే ఎచ్చెర్ల తహశీల్దార్ స్పందించి మండల సర్వేయర్, సచివాలయం సర్వేయర్‌ని పంపించి సర్వే చేయించగా సదరు భూమి అక్రమంగా స్వాధీనం చేసుకున్న భూమి కొండ పోరంబోకు అని మండల సర్వేయర్ తేల్చారు. మండల సర్వేయర్ తహశీల్దార్‌కు నివేదిక పంపిస్తానని గ్రామస్తులకు తెలియజేశారు.

## మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

మండల కేంద్రం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం పనితీరును ఎంఈఓ జె.చిన్నవాడు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇటీవల ఇదే పాఠశాలలో ఎంఈఓ, ఎంపీడీఓ తనిఖీ చేయగా రుచి పచి లేని భోజనాలు పెడుతున్నారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన విషయం తెల్సిందే. ఈ మేరకు ఎంఈఓ మరోసారి ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ఏజెన్సీ మహిళలు వండిన ఆహారం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పిల్లలకు దగ్గరుండి వడ్డించారు. ఇలానే ఇక మీదట వండి పెట్టండని వంట చేసే మహిళలకు సూచించారు. అలాగే ఐదవ తరగతి విద్యార్థులు సామర్థ్యాన్ని పరిశీలించి వారి ప్రగతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆరంగి గోవిందరాజులు, ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, సుదర్శనరావు, భవాని, రజిని, కోఆర్డినేటర్, అశోక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా తెలియాలి



**కంచిలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు ప్రజలకు నేరుగా తెలియజేయాలని ఇచ్ఛాపురం నియోజకవర్గం వైకాపా ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తు రామారావులు పేర్కొన్నారు. సోమవారం కంచిలి వ్యవసాయశాఖ మార్కెట్‌యార్డులో కంచిలి మండల పరిధిలో గల 22 జగనన్న సచివాలయాల కన్వీనర్లు, గృహసారధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న నవరత్నాలు చెప్పిన విధంగా అందరికీ పథకాలు అందజేస్తున్నారని అయితే ఇది పూర్తిస్థాయిలో ప్రజలకు తెలియజేసేందుకు కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లతో కలిసి 50 కుటుంబాలకు ఒక కన్వీనరు, ఇద్దరు గృహసారధులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు తెలియజేసి ఇంకా అవసరమైన సేవలు అందజేస్తారని అన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా అందరం కలిసికట్టుగా పని చేస్తే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ తిరిగి విజయం సాధిస్తుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పేదవాడికి, పెత్తందారుకు మధ్య పోటీ ఉంటుందని, పేదవారు గెలవాలంటే జగన్మోహన్‌రెడ్డి విజయం సాధించాలని అన్నారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ దేవదాసురెడ్డి, జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, వజ్జ మృత్యుంజయం, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, దుర్గాశి ధర్మారావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు యారాడ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## జెండర్ రెస్పాన్సివ్ గవర్నెన్స్ ఫర్ ఎలెక్టెడ్ ఉమెన్ రిప్రజెంటేటివ్స్ సదస్సులో ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

భారతదేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలను చూసి చలించి పోయి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తన అక్క చెల్లెమ్మలకు మరింత రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన దిశ చట్టం, దిశ పోలీస్ స్టేషన్ వ్యవస్థ మరియు పనిఈరును గూర్చి విశాఖపట్నంలోని రాడిషన్ బ్లూ హోటల్‌లో జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో 3వ వరోజు నిర్వహిస్తున్న జెండర్ రెస్పాన్సివ్ గవర్నెన్స్ ఫర్ ఎలెక్టెడ్ ఉమెన్ రిప్రజెంటేటివ్స్ సదస్సులో పాల్గొన్న భారతదేశ పలు రాష్ట్రాల మహిళా శాసనసభ్యులకు పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి వివరించారు.

### ఆర్‌అండ్‌బి అధికారులు
## రహదారి వేశారు - డ్రైనేజీ మరిచారు



**కొత్తూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

కొత్తూరు మండలం వంశధార నదీతీర గ్రామమైన నివగాం హరిజన వాడలో ప్రధాన రహదారి మార్గానికి ఇరువైపులా సరైన డ్రైనేజీ సదుపాయం లేక రక్షిత మంచినీటి పథకం ద్వారా హరిజనవాడలో కుళాయిల ద్వారా అందజేస్తున్న త్రాగునీరులో కొంత భాగం వృధాగా ప్రధాన రహదారిపై నిల్వ ఉండడంతో చాలా వరకు ప్రమాదాలు జరుగుతున్నాయని నివగాం మాజీ ఎంపీటీసీ రాడ రాజు స్థానిక విలేకర్లకు తెలిపారు. అయితే కుళాయిలు వేసిన ప్రాంతాల్లో డ్రైనేజీలు లేకపోవడం పట్ల ఇది వరకు పలువురు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లినా ఫలితం మాత్రం శూన్యమన్నారు. రక్షిత మంచినీరు విడుదల చేసిన సమయంలో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా దీనంతటికీ ప్రధానకారణం గతంలో ఆర్‌అండ్‌బి అధికారుల నిర్వాకమేనని ఆయన ఆర్‌అండ్‌బి తీరును తప్పు బట్టారు. డ్రైనేజీలు వేస్తామని చెప్పి రహదారి మార్గాన్ని వేసి డ్రైనేజీలు మరిచారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గ్రామ శివారున పది అడుగులు మేర రోడ్డుకిరువైపులా డ్రైనేజీ వేసి అర్ధాంతరంగా ఆర్‌అండ్‌బి అధికారులు విడిచి వెళ్లిన సంగతిని గుర్తు చేశారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి హరిజన వాడకు చెందిన మహిళలు యువత తీసుకెళ్లినా అరణ్యరోదనగానే మిగిలిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాలు జోక్యం కల్పించుకుని హరిజన వాడలో డ్రైనేజీ సదుపాయం కల్పించాలని కోరారు. అలాగే వీధుల్లో వాడుక నీరు కుళాయిలు పట్టగా వస్తున్న అదనపు నీరు నిల్వ ఉండి దోమలు బెడద ఎక్కువై పలువురు జబ్బులు పాలవుతున్నారని మాజీ ఎంపిటిసి రాడ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే డ్రైనేజీ పనులు చేపట్టాలని పలువురు మహిళలు డిమాండ్ చేశారు. లేని పక్షంలో హరిజన వాడకు చెందిన కుటుంబాలన్నీ రాస్తారోకో చేయడానికి వెనుకాడేది లేదని హెచ్చరించారు.

## శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు



**సారవకోట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

సారవకోట గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధిలో ఫిబ్రవరి నెల 5వ తేదీ ఆదివారం ఉదయం ఐదు గంటల నుంచి 7 గంటల వరకు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, 9 నుంచి గోమాత పూజా కార్యక్రమం, 10 గంటల నుంచి ఒంటి గంట వరకు ఆధ్యాత్మిక సత్సంగ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రవచనకారులు బడాన అప్పారావు, కొబకాపు రాంబాబు, హనుమంతు దాందాసు, జయేంద్రలు పాల్గొన్నారు. బాదన కృష్ణ దంపతులు, బైరి అప్పారావు దంపతులు, తత్ర చెన్నారావు దంపతులు, కిన్నెరవాడ గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంచరెడ్డి పద్మావతి, గ్రామ ప్రజలు, పరిసర గ్రామ భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామి వారి దివ్య ఆశీస్సులుపొందారు.

## గ్రామగ్రామానికి తెలుగుదేశం ఇంటింటికి ఎంజీఆర్ కార్యక్రమం



**పాతపట్నం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

పాతపట్నం మండలం రామన్న గూడ, బమ్మిడిగూడ, చాపరాయిగూడ, పుతికగూడ, సున్నాపురం, గొంటిపేట, బైదాలపురం, మామిడిపల్లి, రౌతు లక్ష్మిపురం, ఎఎస్ కవిటి గ్రామాల్లో ఎంజీఆర్ ప్రశేణులు గ్రామగ్రామానికి తెలుగుదేశం ఇంటింటికి ఎంజీఆర్ కార్యక్రమం చేపడుతూ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు (ఎంజీఆర్)ను రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎంజీఆర్ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ నిరుపేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ సేవా ధృక్పదంతో ముందుకు నడుస్తున్న ఎంజీఆర్‌ను ప్రజలు ఆశీర్వదించాలని కోరుతూ కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎంజీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి తీసుకు వెళ్లాలి



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాల్సిన వారు గృహ సారధులేనని ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. స్థానిక బోయిన గోవిందరాజులు వైశ్య కళ్యాణ మండపంలో సుమారు నది సచివాలయాల పరిధిలో గల గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు మా నమ్మకం నీవే జగనన్న అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మీపై పెట్టిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించాలని ఆయన కోరారు. ఈసమావేశంలో పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారామకృష్ణారెడ్డి, జెఎస్‌సి కోఆర్డినేటర్ గడ్డవలస నాగభూషణరావు, వైసిపి మండల కన్వీనర్ నూక సత్యరాజు, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, కవిటి రామరాజులతో పాటు అక్కయ్యవలస పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఎస్.జనార్ధనరావు, కిష్టుపురం, విశ్వనాధపురం, కస్తూరిపాడు తదితర గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులుపాల్గొన్న వారిలో ఉన్నారు.

## కొత్తూరులో వైఎస్సార్ కంటి వెలుగు ఉచిత వైద్య శిబిరం



**కొత్తూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

కొత్తూరు మండలం కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మండల కేంద్రమైన కొత్తూరు శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో జిల్లా అంధత్వ నివారణాసంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ త్రినాధరావు కంటి విభాగం అధిపతి టి.జ్యోతిర్మయి సహకారంతో ప్రముఖ ఆప్తాలమిక్ అధికారి డాక్టర్ ఇప్పిలి జానకిరామయ్య ఆధ్వర్యంలో కంటి కుసుమాలు తనిఖీలు జరిపారు. ఈ మేరకు హాజరైన కంటి రోగుల్లో 30 మందికి అంతర కుసుమాలు ఉన్నట్లు నిర్ధారించారు. వీరందరినీ కంటి శస్త్ర చికిత్సల కోసం సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి (రిమ్స్)కు ప్రత్యేక వాహనంలో తరలించారు. కంటి రోగులతో పాటు సహాయకులు కూడా ఉచిత భోజనం, రవాణా సదుపాయం కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే శస్త్రచికిత్సలు అందించిన 30 మంది కంటి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు మరో ప్రకటనలో ఇప్పిలి జానకిరామయ్య స్థానిక విలేకర్లకు తెలిపారు. కార్యక్రమంలో కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఈఓ పక్కి బుజ్జిబాబు, ఎఎన్ఎం మంగమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

# రోహిత్ శర్మకు అగ్ని పరీక్ష

## అయిదు టెస్ట్‌లతో తేలనున్న భవితవ్యం!



**న్యూఢిల్లీ:** విరాట్ కోహ్లి వారసత్వాన్ని కొనసాగిస్తూ టీమిండియా పగ్గాలు అందుకున్న రోహిత్ శర్మకు అసలు సిసలు పరీక్ష ఎదురైంది. ప్రతిష్టాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ అతని కెప్టెన్సీ భవితవ్యానికి పరీక్షగా మారింది. ఆసియాకప్ 2022, టీ20 ప్రపంచకప్ వైఫల్యంతో ఇప్పటికే టీ20 సారథ్య బాధ్యతలను కోల్పోయిన రోహిత్ శర్మ టెస్ట్ కెప్టెనీ కూడా కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఓ వైపు టీమిండియా ప్రతిష్టాత్మక బోర్డర్, గవాస్కర్ ట్రోఫీ కోసం రెడీ అవుతుంటే మరోవైపు రోహిత్ శర్మ టెస్ట్ కెప్టెన్సీపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఈ నెల 9 నుంచి మొదలయ్యే ఈ మెగా సిరీస్‌ను గెలవడంతో పాటు ఐసిసి వరల్డ్ టెస్ట్ చాంపిన్‌షిప్ ఫైనల్లోనూ టీమిండియా విజయం సాధించి తీరాలి. అలా జరిగితేనే హిట్‌మ్యాన్ టెస్ట్ కెప్టెన్‌గా మరికొన్ని రోజులు ముందుకు సాగుతాడు. లేదంటే అతని ప్లేస్‌లో మరెవరైనా రావచ్చనే సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని బిసిసిఐ ఇప్పటికే రోహిత్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. నాయకత్వంతో పాటు రోహిత్ బ్యాటింగ్‌తోనూ ఈ సిరీస్‌లో మెప్పించాల్సి ఉంది. కెరీర్ ప్రారంభంలో టెస్ట్‌ల్లో మిడిలార్డర్‌లో ఆడిన రోహిత్ మొదట్లో అదరగొట్టినా ఆ తర్వాత విఫలమయ్యాడు. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి శతకాలు సాధించాడు. కానీ ఆ తర్వాత మూడో శతకం కోసం మరో 19 మ్యాచ్‌ల వరకు ఎదురు చూడాల్సి వచ్చింది. ముఖ్యంగా విదేశాల్లో పేలవ ప్రదర్శన చేశాడు. స్వదేశంలో 2019 సౌతాఫ్రికాతో సిరీస్‌లో టెస్టుల్లోనూ ఓపెనర్‌గా మారడంతో అతని దశ తిరిగింది. విశాఖలో ఓపెనర్‌గా తొలి టెస్టులోనే రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు చేశాడు. మూడో మ్యాచ్‌లో ఏకంగా ద్విశతకం బాదేశాడు. 2021 ఇంగ్లాండ్ సిరీస్‌లోనూ రాణించాడు. కానీ గాయాల కారణంగా ఇటీవల అతని టెస్టు కెరీర్ సజావుగా సాగడంలేదు. టీమిండియా ఆడిన గత 10 టెస్టుల్లో 8 మ్యాచ్‌లకు దూరంగానే ఉన్నాడు. చివరగా నిరుడు మార్చిలో శ్రీలంకతో రెండు టెస్టుల్లో కలిపి 90 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో అతను బ్యాట్‌తోనూ రాణించి సహచరుల్లో స్ఫూర్తి నింపాల్సిన అవసరం ఉంది. డబ్ల్యుటిసి ఫైనల్‌తో 2021,23 సైకిల్ పూర్తవుతున్న నేపథ్యంలో కొత్త కెప్టెన్ హయాంలో 2023,25 సైకిల్‌ను మొదలుపెట్టాలని బిసిసిఐ భావిస్తోంది. కెప్టెన్సీ మార్పు గురించి చర్చించలేదు. కానీ కొత్త సైకిల్‌లోనూ కెప్టెన్‌గా కొనసాగాలంటే ఖచ్చితంగా ఫలితాలు చూపెట్టాలి. ఆ రిజల్ట్స్‌ను బట్టే సారథిని కొనసాగించాలా? వద్దా? అనేది డిసైడ్ అవుతుంది అని బిసిసిఐ అధికారి పేర్కొన్నాడు. 2013కు ముందు భారత్ చివరిసారి ఐసిసి ట్రోఫీని నెగ్గింది. ఆ తర్వాత 2018లో ఆసియా కప్‌ను సొంతం చేసుకుంది. రోహిత్ కెప్టెన్ అయ్యాక టీమిండియా వన్డే, టి20ల్లో నంబర్‌వన్ ర్యాంక్‌ను సాధించింది. టెస్ట్‌ల్లోనూ టాప్ ర్యాంక్‌కు చేరువవుతోంది. కానీ రోహిత్ ఒక్క ఐసిసి ట్రోఫీని మాత్రం సాధించిపెట్టలేకపోతున్నాడు. అందుకే బిసిసిఐ కూడా ఐసిసి ట్రోఫీ కోసం ఆతృతగా వెయిట్ చేస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో మరో ఐసిసి ట్రోఫీని కోల్పోలేం. ఈ విషయాన్ని రోహిత్‌కు తెలిపాం. మనం వరల్డ్‌కప్ గెలవకపోతే ద్వైపాక్షిక సిరీస్‌లో ఎన్ని విజయాలు సాధించినా వృథాయే. అందుకే ఈ సారి ఆ కరువు నుంచి బయటపడాలని భావిస్తున్నాం అని బిసిసిఐ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.



## బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ అంటే కోహ్లికి పూనకాలే

**న్యూఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న ప్రతిష్టాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి మరో మూడు రోజుల్లో తెరలేవనుంది. నాగ్‌పూర్ వేదికగా గురువారం ప్రారంభం కానున్న ఈ ట్రోఫీలో పరుగుల వరద పారించడానికి ఇరు జట్ల బ్యాటర్లు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. విజయం కోసం తమ వ్యూహాలను సైతం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ సిరీస్‌లో వరల్డ్ బెస్ట్ టీమ్స్ తలపడుతుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ సిరీస్‌కు సంబంధించిన చర్చలు జోరుగా జరుగుతుండగా మాజీ క్రికెటర్లు తమ అంచనాలను వెల్లడిస్తున్నారు. అభిమానులు గత రికార్డులను పరిశీలిస్తూ పరుగుల వరద పారించిన ఆటగాళ్ల వివరాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ నిలిచాడు. ఈ ట్రోఫీలో మొత్తం 34 మ్యాచ్‌ల్లో 65 ఇన్నింగ్స్‌లు ఆడిన సచిన్ 56.24 సగటుతో 3262 పరుగులు చేశాడు. ఇందులో 9 సెంచరీలు, 16 హాఫ్‌సెంచరీలున్నాయి. సచిన్ రిటైర్మెంట్ ప్రకటించి 9 ఏళ్లు అవుతున్నా ఈ రికార్డు చెక్కు చెదరలేదు. ఆ తర్వాత రికీ పాంటింగ్, వివిఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రావిడ్, మైకేల్ క్లార్క్ ఉన్నారు. ప్రస్తుతం క్రికెట్ ఆడుతున్న ఆటగాళ్లలో చతేశ్వర్ పుజారా అగ్రస్థానంలో ఉండగా స్టీవ్ స్మిత్, విరాట్ కోహ్లి తర్వాతి స్థానంలో ఉన్నారు. 2010,21 వరకు 20 మ్యాచ్‌ల్లో 37 ఇన్నింగ్స్‌లు ఆడిన చతేశ్వర్ పుజారా 54.08 సగటుతో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలతో పాటు 10 హాఫ్ సెంచరీలు ఉండగా అత్యధిక స్కోర్ 2.4. ఇక 2013,2021 వరకు 14 మ్యాచ్‌ల్లో 28 ఇన్నింగ్స్‌లు ఆడిన స్మిత్ 72.58 సగటుతో 1742 పరుగులు చేశాడు. ఇందులో 8 సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉండగా 192 అత్యధిక స్కోర్. విరాట్ కోహ్లి 20మ్యాచ్‌ల్లో 36 ఇన్నింగ్స్‌లో 48.5 సగటుతో 1682 రన్స్ చేశాడు. ఇందులో ఏడు సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉండగా, అత్యధిక స్కోర్ 169. ఆసీస్‌పై ఇప్పటికే ఏడు సెంచరీలు బాదిన విరాట్ కోహ్లి తాజా సిరీస్‌లో చుక్కలుచూపిస్తాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఆస్ట్రేలియా అంటే విరాట్ కోహ్లికి పూనకాలే వస్తాయని, బౌలర్లకు చుక్కలు కనిపించడం ఖాయమని జోస్యం చెబుతున్నారు. అభిమానులే కాదు సంజయ్ బంగర్, ఆకాశ్ చోప్రా వంటి మాజీ క్రికెటర్లుసైతం ఆసీస్‌పై కోహ్లి చెలరేగుతాడని బంగర్ తెలిపాడు. టెస్ట్ ఫార్మాట్‌తో విరాట్ కోహ్లి అసలు సిసలు సత్తా బయట పడుతోంది. గత రెండున్నరేళ్లుగా అతను ఇబ్బందిపడ్డాడు. ప్రస్తుతం తనబ్యాటింగ్ అప్రోచ్ చాలా ఫ్రెష్‌గా ఉంది. టీ20, వన్డేల్లో తన బ్యాటింగ్‌ను ఆస్వాదించాడు. టెస్ట్ క్రికెట్‌లోనూ అదే ఫామ్‌ను కొనసాగించ గలడు. తన బ్యాటింగ్‌తో ఈ సిరీస్‌పై ప్రభావం చూపగలడు అని సంజయ్ బంగర్ పేర్కొన్నాడు.

## సూర్యను ఆడించడం కరెక్ట్ కాదు : బిసిసిఐ



**ముంబయి:** టీమిండియాకు కీలకమైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి సమయం దగ్గర పడింది. రెండు జట్లు ఈ ట్రోఫీ కోసమే కాదు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరాలన్నా ఈ సిరీస్ గెలవాల్సిందే. పలువురు కీలక ఆటగాళ్లు ఈ సిరీస్‌కు దూరమవడంతో సూర్యకుమార్ యాదవ్ టెస్టు అరంగేట్రం చేస్తాడని వార్తలు వస్తున్నాయి. కానీ సూర్యను టెస్టులు ఆడించడం అంత మంచి నిర్ణయం కాదని నిపుణులు అంటున్నారు. దానికి కారణాలు ఏంటంటే సూర్యకుమార్ యాదవ్‌కు టెస్టు క్రికెట్‌లో ఎలాంటి అనుభవం లేదు. అసలు ఆడితే కదా అనుభవం వచ్చేది అనే వాదన సరైందే కానీ ఇలాంటి కీలకమైన సిరీస్‌లో చాలా ముఖ్యమైన స్థానంలో సూర్యకు అవకాశం ఇవ్వడం అంత సబబు కాదు. టీ20ల్లో అద్భుతంగా రాణించే సూర్య వన్డేల్లోపే ఆ ఫలితాలను పునరావృతం చేయలేకపోయాడు. అలాంటి వాడు టెస్టు క్రికెట్‌లో కష్టమైన స్థానంలో బ్యాటింగ్ చేస్తూ రాణించడం చాలా కష్టమనే చెప్పాలి. ఎందుకంటే ఇతర ఫార్మాట్లలో అద్భుతంగా రాణించిన చాలా మంది టెస్టుల్లో చేతులెత్తేసిన ఘట నలు చాలానే ఉన్నాయి కాబట్టి. సాధారణంగా టీమిండియాలో అరంగేట్రం చేసే ఆటగాళ్ల దేశవాళీ రికార్డులు చాలా మెరుగ్గా ఉంటాయి. అయితే సూర్యకుమార్ ఫస్ట్‌క్లాస్ రికార్డులు అంత గొప్పగా ఏం లేవు. టీమిండియాలో టెస్టు క్రికెట్ ఆడే బ్యాటర్లందరూ కూడా దేశవాళీల్లో 50పైగా సగటుతో పరుగులు చేసిన వాళ్లే. దీనికితోడు సర్ఫరాజ్ వంటి వాళ్లు కూడా భారీ సగటుతో టీమిండియాలో చోటు కోసం చూస్తున్నారు. ఇక సూర్య రికార్డు చూస్తే మొత్తం 79 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతను 44.75 సగటుతో 5549 పరుగులు మాత్రమే చేశాడు. వీటిలో 14 సెంచరీలు, 28 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ప్రస్తుతం టీమిండియాలో ఉన్న వాళ్లందరిలో ఫస్ట్‌క్లాస్ రికార్డు ఇంత ఘోరంగా ఉన్న ఆటగాడు సూర్య ఒక్కటే కావడం గమనార్హం. అంటే అతను తనకు దక్కిన ఆరంభాలను ఉపయోగించుకోవడంలో ఏ మాత్రం సక్సెస్ కాలేకపోతున్నాడన్న మాట. శ్రేయాస్ అయ్యర్ లేకపోయినా సూర్యను జట్టులోకి తీసుకోకుండా మరొకరికి అవకాశం ఇచ్చే ఛాన్స్ కూడా టీమిండియా వద్ద ఉంది. టీమిండియాకు యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం సూపర్ ఫామ్‌లోఉన్నాడు. అతన్ని మిడిలార్డర్‌లో ఆడించాలని ఎప్పటినుంచో నిపుణులు సూచిస్తున్నారు. అయినా టీం మేనేజ్‌మెంట్ ఎప్పుడూ అతనితో ఈ ప్రయోగం చేయలేదు. అలా చేయడానికి ఇదే మంచి సమయంకూడా. ఎందుకంటే ప్రస్తుతం గిల్ ఉన్న ఫామ్‌కు ఇప్పుడయితే అతను ఏ స్థానంలో అయినా రాణించడం గ్యారంటీగా కనిపిస్తోంది. లేదంటే గిల్‌ను ఓపెనర్‌గా పంపి కెఎల్ రాహుల్‌ను మిడిలార్డర్‌లో పంపొచ్చు.

## వాళ్లు వస్తే ఎంత? రాకుంటే ఎంత?

### పాక్ మాజీ ప్లేయర్ సంచలన వ్యాఖ్యలు

**ఇస్లామాబాద్:** ఆసియా కప్ 2023 నిర్వహణ, వేదిక తదితర అంశాలపై చిక్కుముడి వీడలేదు. బహ్రెయిన్ వేదికగా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో ఈవిషయంపై మండలి ఓ నిర్ణయానికి వస్తుందని భావించినా అలాజరగలేదు. దీంతో వచ్చే నెలలో మరోసారి సమావేశమైన తర్వాత ఈ మెగా టోర్నీ ఎక్కడ జరుగుతుందన్న అంశంపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ ఈవెంట్ ఆడేందుకు భారత జట్టు పాక్‌కు వెళ్లదని బిసిసిఐ కార్యదర్శి, ఎసిసి అధ్యక్షుడు జైషా వ్యాఖ్యానించగా పాక్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మాజీ కెప్టెన్ జావేద్ మియాందాద్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. భారత్ మద్దతు తమకేమీ అవసరం లేదని వాళ్లు పాకిస్తాన్‌లో ఆడకపోయినా ఫర్వాలేదని పేర్కొన్నాడు. పాక్ మీడియాతో మాట్లాడుతూ ఇండియా తనకు ఇష్టం వచ్చినట్లు చేసుకోనివ్వండి వాళ్లు వస్తే ఏంటి? రాకపోతే ఏంటి? వాళ్లతో మాకేం పనిలేదు. నిజానికి ఇక్కడ తప్పు బట్టాల్సింది ఐసిసిని. ప్రతి జట్టుకు ఒకే రకమైన నిబంధనలు ఉండాలి కదా. టీమిండియా పటిష్ట జట్టే కావచ్చు. అయినంత మాత్రాన వాళ్లొక్కటే క్రికెట్ ప్రపంచాన్ని నడిపించడం లేదు కదా. ప్రపంచం మొత్తం మీద వాళ్ల మాటే నెగ్గాటంలే కుదరదు. అయినా పాకిస్తాన్‌కు వచ్చి మీరెందుకు ఆడరు? ఒకవేళ ఇక్కడికి వచ్చి ఓడిపోతే ఆ దేశ ప్రజలు సహించరు. అందుకేనా అంటూ కవ్వింపు మాటలు మాట్లాడాడు.

## తండ్రిని మించిన కొడుకు

### డబుల్ సెంచరీ బాదిన విండీస్ క్రికెటర్!



**హైదరాబాద్:** వెస్టిండీస్ యువ ప్లేయర్, దిగ్గజ క్రికెటర్ శివ్ నరేన్ చంద్రపాల్‌తనయుడు తేజ్‌నరేన్ చంద్రపాల్ అరుదైన ఘనతను సాధించాడు. జింబాబ్వేతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో తేజ్‌నరేన్ చంద్రపాల్ డబుల్ సెంచరీతో చెల రేగాడు. తేజ్‌నరేన్‌కు ఇది తొలి డబుల్ సెంచరీ కాగా ఈ ఇన్నింగ్స్‌తో అరుదైన ఘనతఖాతాలో వేసుకున్నాడు. క్రికెట్ చరిత్రలోనే డబుల్ సెంచరీలు బాదిన తండ్రీ కొడుకులుగా ఈ ఇద్దరూ నిలిచారు. క్రికెట్ చరిత్రలోనే ఏ తండ్రీ కొడుకులుకూడా ఈ ఘనతను అందుకోలేదు. భారత్‌కు చెందిన తండ్రికొడుకులు లాలా అమర్నాథ్, మొహిందర్ అమర్నాథ్, విజయ్ మంజ్రేకర్, సంజయ్‌మంజ్రేకర్, ఇఫ్తికార్, మన్సూర్ అలీఖాన్ పటౌడీ టెస్ట్‌ల్లో సెంచరీలు చేసినప్పటికీ తండ్రి కొడుకుల ఇద్దరూ డబుల్ సెంచరీలు చేయడం ఇదే తొలిసారి. అంతేకాకుండా అత్యుత్తమ వ్యక్తిగత స్కోర్ విభాగంలో తేజ్‌నరేన్ తండ్రి శివ్ నరేన్‌ను మించిపోయాడు.

## 6,650 ఉద్యోగులకు డెల్ ఉద్వాసన

**ముంబై, ఫిబ్రవరి 6:** టెక్ ఉద్యోగులకు మరో చేదు వార్త. గ్లోబల్ ఆర్థిక మాంద్యం భయాలు, ఆదాయాల క్షీణత పలు టెక్ కంపెనీ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. దీంతో ఖర్చుల నియంత్రణలో భాగంగా వేలాది ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా ఈ జాబితాలో కంప్యూటర్ల సంస్థ డెల్ నిలిచింది. పిసి అమ్మకాలు పడిపోవడంతో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 6,650 ఉద్యోగాలను తొలగించనుంది. ఈ మేరకు కంపెనీ ఉద్యోగులను ఇ-మెయిల్ సమాచారం అందించింది. బ్లూమ్‌బెర్గ్ కథనం ప్రకారం, మొత్తం సిబ్బందిలో 5శాతం ఉద్యోగులను ఉద్వాసన పలుకుతోంది. కంపెనీ మార్కెట్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోందనీ ఈ అనిశ్చితి భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని కో-చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జెఫ్ క్లార్క్ ఉద్యోగులకు తెలిపారు. కొవిడ్ సంక్షోభం తర్వాత, కంప్యూటర్లు ఇతర హార్డ్‌వేర్ ఉత్పత్తుల డిమాండ్ పెరిగినప్పటికీ, 2022 నాల్గవ త్రైమాసికంలో వ్యక్తిగత కంప్యూటర్ షిప్‌మెంట్‌లు బాగా పడిపోయాయని పరిశ్రమ విశ్లేషకులు అంటున్నారు. ప్రధానంగా డెల్ కంపెనీ అమ్మకాలు భారీగా క్షీణించాయని ఐడిసి పేర్కొంది. తొలగింపుల తర్వాత డెల్ ఉద్యోగుల సంఖ్య కనీసం ఆరేళ్లలో కనిష్టంగా 1,26,300గా ఉంటుందని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. కాగా 2021లో ఇదే కాలంతో పోలిస్తే డెల్ తన పర్సనల్ కంప్యూటర్ షిప్‌మెంట్‌లలో 37శాతంతో అతిపెద్ద క్షీణతను నమోదు చేసింది. డెల్ ఆదాయం దాదాపు 55శాతం పిసిల నుంచే వస్తుంది. ప్రఖ్యాత అకౌంటింగ్ సేవల సంస్థ ప్రైస్‌వాటర్‌హౌస్‌కూపర్స్ తన సేవలను భారీగా విస్తరించాలని నిర్ణయించింది. రానున్న 5యేళ్ల కాలంలో 30వేల కోట్ల ఉద్యోగాలను కల్పించాలని నిర్ణయించింది. ప్రస్తుతం కంపెనీ తన ఉద్యోగుల సంఖ్యను 50వేల నుంచి ఈ చర్య ద్వారా 80వేలకు పెంచుకోవాలని చూస్తోంది. అనేక సంవత్సరాలుగా కంపెనీ ఇండియాలో తన వ్యాపారాన్ని క్రమంగా విస్తరిస్తూ పోతోంది.



## భారత్‌లోకి రష్యా ముడిచమురు

**బెంగళూరు, ఫిబ్రవరి 6:** రష్యా నుంచి మన దేశానికి క్రూడాయిల్ దిగుమతులు అంతకంతకూ పెరుగుతున్నాయి. తక్కువ ధరకే లభిస్తుండడంతో భారత్ భారీస్థాయిలో ముడి చమురును కొనుగోలు చేస్తోంది. కొన్ని నెలలుగా ఈ పరిస్థితి కొనసాగుతుండగా, జనవరి నెలలో ఎప్పుడూ లేని స్థాయికి చేరింది. ఒకప్పుడు ఒక శాతం కూడా లేని దిగుమతులు ఇప్పుడు ఏకంగా 28శాతానికి చేరినట్లు ఎనర్జీ కార్గో ట్రాకకర్ వోర్టెక్సా వెల్లడించింది. ఉక్రెయిన్‌పై సైనిక ర్యకు ముందు రష్యా నుంచి మన క్రూడాయిల్ దిగుమతులు కేవలం 0.2శాతం మాత్రమే. ఉక్రెయిన్‌పై దాడి తర్వాత పశ్చిమ దేశాలు ఆ దేశంపై ఆంక్షలు విధించాయి. దీంతో ఆదాయం కోసం ముడి చమురును డిస్కౌంట్ ధరకే ఆ దేశం అందిస్తోంది. దీంతో చైనా, భారత్ ఆ దేశం నుంచి తక్కువ ధరకే క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే జనవరిలో రష్యా ముడి చమురు వాటా 28శాతానికి చేరింది. డిసెంబర్‌లో ఈ వాటా 26 శాతంగా ఉంది. రష్యా తర్వాత ఇరాక్ 20శాతం, సౌదీ అరేబియా 17శాతం, అమెరికా 9శాతం, యుఎఇ 8శాతం అత్యధికంగా మన దేశానికి క్రూడాయిల్‌ను ఎగుమతి చేస్తున్నాయి. దేశీయ అవసరాలు తీర్చుకోవడానికి ప్రపంచంలో ఎక్కడి నుంచైనా ముడి చమురును దిగుమతి చేసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని ఇండియా ఎనర్జీ వీక్ కార్యక్రమానికి హాజరైన అధికారులు తెలిపారు. ఇరాన్, వెనిజులా మినహాస్తే రష్యా ఆయిల్‌ను దిగుమతి చేసుకున్న విషయంలో భారత్‌పై ఎలాంటి ఆంక్షలూ లేవని పేర్కొన్నారు. మరోవైపు రష్యా ఆయిల్‌పై బ్యారెల్‌కు 60డాలర్ల పరిమితిని జీ7 దేశాలు విధించగా, భారత్ అంతకంటే తక్కువకే కొనుగోలు చేస్తోందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. రష్యా ఆయిల్‌ను చైనా, భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాయి.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే ధోరణిలో కొనసాగాయి. దీంతో సెన్సెక్స్‌లో ఐదు సెషన్ల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావంచూపాయి. చివరికి సెన్సెక్స్ 334.98 పాయింట్లు క్షీణించి 60,506.90 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 89.45 పాయింట్లు క్షీణించి 17,764.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.72 వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఇన్ఫోసిస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, విప్రో, రిలయన్స్, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ మినహా అదానీ గ్రూప్‌నకు చెందిన మిగిలిన అన్ని షేర్లు క్షీణించాయి.



## 'దమానీ' 28 లగ్జరీ హౌసింగ్ యూనిట్ల కొనుగోలు


**ముంబై, ఫిబ్రవరి 6:** ప్రముఖ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా గురువు డీమార్ట్ వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ. ఆయన ఏం చేసినా అందుకు వెనుక పెద్ద కారణమే ఉంటుంది. పైగా ఈయన ప్రఖ్యాత స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ కూడా. తాజాగా ముంబైలో దమానీ 28 లగ్జరీ హౌసింగ్ యూనిట్లను కొనుగోలు చేశారు. సమాచారం ప్రకారం ఇది దేశంలోనే అతిపెద్ద ఆస్తి ఒప్పందాల్లో ఒకటిగా నిలుస్తోంది. కొన్ని రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం తన వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతూ లాంగ్ టర్మ్ కేపిటల్ గెయిన్స్ టాక్స్ విషయంలో మార్పులను ప్రకటించింది. దీని ప్రకారం ఏప్రిల్ 1 నుంచి లగ్జరీ ప్రాపర్టీల విక్రయం ద్వారా వచ్చే మూలధన ఆదాయాన్ని తిరిగి పెట్టుబడిగా పెట్టేందుకు గరిష్ట పరిమితిని రూ.10 కోట్లకు పరిమితం చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బయటకు వచ్చిన వివరాల ప్రకారం అదానీ కుటుంబసభ్యులతో పాటు కంపెనీల పేరుపై ఈ ప్రాపర్టీలను కొనుగోలు చేసినట్లు తెలిసింది.



ఈ డీల్ ద్వారా 1,82,084 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాను దాదాపుగా రూ.1,238 కోట్లు ఖర్చు చేసి కొనుగోలుచేసినట్లు తెలిసింది. మార్చి 31, 2023 నాటికి ఇలాంటి మరిన్ని డీల్స్ వెలుగులోకి రావొచ్చని రియాల్టీ నిపుణులు అంచనా వేస్తున్నాయి. ఇంతకుముందు కూడా రూ.400 కోట్ల విలువైన 7 ఆస్తులను దమానీ కొనుగోలు చేశారు. దమానీ నిర్వహిస్తున్న రిటైల్ వ్యాపారం డీ-మార్ట్ దేశంలోని 11 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో 11 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో సొంత స్టోర్లను కలిగి ఉంది. దమానీ సొంత ప్రాపర్టీల్లో స్టోర్లను ఏర్పాటు చేస్తుంటారు. ఈ క్రమంలో ఆయన బెంగళూరు, హైదరాబాద్, పుణె, ముంబై వంటి నగరాల్లో రియాల్టీ ప్రాపర్టీలను కూడా కొనుగోలు చేసినట్లు తెలిసింది.

## రిటైల్ వాహనాల అమ్మకాలు రయ్..రయ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ప్రస్తుత యేడాది జనవరి నెలలో భారత వాహన పరిశ్రమలో మెరుగైన అమ్మకాలు నమోదయ్యాయి. ముఖ్యంగా ప్యాసింజర్, ద్విచక్ర, ట్రాక్టర్ విభాగాల్లో విక్రయాలు గణనీయంగా పుంజుకోవడంతో గత నెలలో 14శాతం వృద్ధి నమోదైనట్లు ఆటోమొబైల్స్ డీలర్స్ అసోసియేసన్స్ (ఫాడా) సోమవారం ప్రకటనలో వెల్లడించింది. 2022, జనవరిలో మొత్తం 16.08 లక్షల యూనిట్లతో పోలిస్తే గత నెలలో మొత్తం 18.27 లక్షల యూనిట్ల విక్రయాలు జరిగాయి. ఇక మొత్తం అమ్మకాల్లో ప్యాసింజర్ వాహనాల విభాగం 22శాతం పెరిగి 3.40 లక్షల యూనిట్లు, ద్విచక్ర వాహనాలు 10శాతం పెరిగి 12.65 లక్షలు,త్రీ-వీలర్ రిటైల్ అమ్మకాలు 59శాతం పెరిగి 65,796 యూనిట్లకు పెరిగాయి. కమర్షియల్ వాహనాల విభాగంలో అమ్మకాలు 16శాతం వృద్ధితో 70,853 యూనిట్లుగా పెరిగాయి. ట్రాక్టర్ అమ్మకాలు గత నెలలో 8శాతం పెరిగి 73,156 యూనిట్లకు చేరాయి. గతేడాది జనరిలో మొత్తం 67,764 యూనిట్ల ట్రాక్టర్లు విక్రయించబడ్డాయి. సమీక్షించిన నెలలో మొత్తం రిటైల్ వాహనాల అమ్మకాలు గతేడాది కంటే ఎక్కువగా నమోదయ్యాయి. అయితే 2020, జనవరికి ముందు కొవిడ్ సమయంతో పోలిస్తే ఇంకా 8 శాతం తక్కువగానే ఉన్నాయని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా అన్నారు. మెరుగైన డిమాండ్, బుకింగ్‌లు, సానుకూల సరఫరా కారణంగా అమ్మకాలు పుంజుకున్నప్పటికీ, ఎంట్రీ-లెవల్ వాహనాలపై కొంత ప్రభావం ఉందని ఆయన తెలిపారు. ఇక ద్విచక్ర వాహనాల అమ్మకాల్లో ఇంకా ఒత్తిడి ఉందని, కానీ గతేడాది కంటే మెరుగైన అమ్మకాలు కొంత ఉత్సాహాన్నిస్తున్నాయని మనీష్ రాజ్ పేర్కొన్నారు.



# వాణిజ్యం

## అదానీ డాలర్ బాండ్లకు షాక్

**ముంబై, ఫిబ్రవరి 6:** క్రెడిట్ సూయిస్, సిటీ గ్రూప్ బాటలోనే మరో అంతర్జాతీయ బ్యాంకు అదానీ బాండ్లను అంగీకరించేందుకు విముఖత చూపింది. హిండెన్ బర్గ్ నివేదిక సృష్టిస్తున్న అల్లకల్లోలం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకు సీనియర్ ఉద్యోగి వెల్లడించారు. బ్రిటన్‌కు చెందిన ప్రఖ్యాత స్టాండర్డ్ చార్టెడ్ బ్యాంకు తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం అదానీ గ్రూప్‌కు చెందిన డాలర్ బాండ్లను అంగీకరించడాన్ని నిలిపివేసింది. అయితే ప్రస్తుతం బ్యాంకు తకునకవ ఎక్స్పోజర్ కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. బ్యాంకు అదానీ బాండ్లను కొలేటరల్ సెక్యూరిటీలుగా అంగీకరించడాన్ని నిలిపివేయడం తాత్కాలిక నిర్ణయంగా తెలుస్తోంది. ప్రస్తుతం బ్యాంకు తీసుకున్న ఈ చర్యలు కేవలం రక్షణ చర్యల్ల భాగమని, దీని ద్వారా తమ బ్యాంకుతో పాటు ఖాతాదారుల ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయంగా తెలుస్తోంది. పరిస్థితులు ప్రస్తుతానికి ప్రతికూలంగా ఉండడంతో విదేశీ బాండ్ల ద్వారా ఫండ్స్ సేకరించాలని ఇటీవల అదానీ గ్రూప్ ఆలోచించినప్పటికీ వెనక్కి తగ్గింది. దీనికి ముందు రూ.20వేల కోట్లతో ఎఫ్‌పిఓ నిర్వహించి పూర్తిచేసినప్పటికీ, నైతిక బాధ్యతగా వెనక్కి తీసుకుంటున్నట్లు ఇటీవల అదానీ ఒక వీడియో విడుదల చేస్తూ వెల్లడించారు. షేర్లను తాకట్టు పెట్టి తీసుకున్న రుణాల విషయంలో గౌతమ్ అదానీ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే వీటికి సంబంధించి రూ.7000-రూ.8000 కోట్లను ముందుగానే చెల్లించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇది నిజంగా చాలా పెద్ద నిర్ణయంగా చెప్పుకోవచ్చు. రానున్న 30-45 రోజుల్లో షేర్ల తాకట్టు ద్వారా తీసుకున్న అప్పులను సున్నాకు తీసుకురావాలని అదానీ నిర్ణయించినట్లు సమాచారం. రేటింగ్ ఏజెన్సీలతో సహా అదానీ గ్రూప్ కంపెనీల్లోని పెట్టుబడిదారులు, గవర్నెన్స్ కారణాలపై ఒత్తిడి తీవ్రమవుతుందని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో మార్కెట్లో షేర్ల ధరల స్థిరీకరణ, అధిక ఓలటాలిటీని తగ్గించేందుకు అదానీ గ్రూప్ చర్యలు చేపడుతోంది. అయితే ఈ ఓలటాలిటీకి సంబంధించిన వ్యవహారాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు ఇటీవల ఆర్‌బిఐ కూడా వెల్లడించింది. సోమవారం కూడా అదానీ కంపెనీ షేర్లు నష్టాల్లోనే కొనసాగాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.